ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
17-8-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 198, పేజీలు : 10+6 వెల : 6.50

## హిమాచల్, ఉత్తరాఖండ్‌లో వరదలకు 66 మంది మృతి 5లో

## కృష్ణ జన్మభూమిలో కూల్చివేతలపై సుప్రీంకోర్టు ఆంక్షలు

## గుండెపోటు మరణాలకు

# 'స్టెమి'తో చెక్



### ● ఇప్పటికే రూయా ఆస్పత్రిలో అమలు ● వచ్చే జనవరి నాటికి రాష్ట్రమంతా విస్తరణ ● సెప్టెంబర్ 29 నుంచి కర్నూలు, గుంటూరు, విశాఖలో అమలు: సిఎం జగన్

**విజయవాడ, ఆగస్టు16, ప్రభాతవార్త ప్రతినిధి:** గుండె పోటు సమస్యలు, మరణాలు పెరుగుతున్న క్రమంలో వాటి నివారణకు సిఎం వైఎస్. జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను చేపట్టింది. ఎస్‌టి ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్‌ఫార్క్షన్(స్టెమి) పేరుతో ఈ ప్రణాళికను రాష్ట్రమంతటా అమలులోకి తీసుకుని వస్తారు. గ్రామీణ ప్రజలకు గోల్డెన్అవర్ (గుండెపోటు లక్షణాలుకన్పించే మొదటి 40 నిమిషాల్లో)లోపు చికిత్స నుఅందిస్తారు. ప్రస్తుతం తిరుపతిలో పైలెట్ ప్రాజెక్టు అమలవున్న స్టెమి వచ్చేఏడాది జనవరి నాటికి రాష్ట్రమంతటి విస్తరిస్తారు. ఈ కార్యక్రమాన్ని విలేజీ క్లినిక్ స్థాయి నుంచి జిజిహెచ్‌లు, బోధనాస్పత్రి స్థాయి అమలు చేసేందుకు అన్ని చర్యలు వేగవంతంగా చేపట్టాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్యారోగ్యశాఖ కీలక యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసారు.

ఎపి సమాచార, పౌరసంబంధాలశాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వ ఆస్పత్రులను ఆధునీకరణ సహా అనేక కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేయాలని సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్రంలో పెరుగుతున్న గుండె జబ్బులు, క్యాన్సర్‌పై ప్రత్యేక దృష్టిని పెట్టి కార్డియాలజీ, కార్డియో వాస్కులర్ సేవలను మరింత విస్తృతం చేయాలని ≫2

## 169 నగరాల్లో

# 10వేల ఇ-బస్సులు

### రూ. 57,613 కోట్లు కేటాయింపు
### రెండు విడతల్లో 'విశ్వకర్మ' సాయం
### 5% వడ్డీకే గ్రామీణ వృత్తులకు రుణాలు
### కేబినెట్ ఆమోదం: కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్



**న్యూఢిల్లీ,ఆగస్టు 16:** దేశవ్యాప్తంగా పదివేలకుపైగా ఇ-బస్‌ల కొనుగోలుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందుకోసం 57,613 కోట్లరూపాయలు ఖర్చవుతుంది. ఈ మొత్తంలో 20 వేల కోట్లను కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుంది. మిగిలిన మొత్తాలు రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాలు భరించాల్సి ఉంటుంది. ఇ-బస్‌ల రాకపోకలు పదేళ్లపాటు కొనసాగే విధంగా కేంద్ర కేబినెట్ ఈప్రతిపాదనను ఆమోదించింది. అయితే పిఎం ఇ-బస్‌సేవ కింద ఈపథకం ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్యంతోనడుస్తుంది. ఈపథకం వల్ల 45 వేలనుంచి 55 వేల ప్రత్యక్ష ఉపాధిలభిస్తుంది. పదివేల బస్సులను సిటిబస్ ఆపరేషన్స్‌కోసం నడిపించేందుకు ఈపథకం కింద కొనుగోళ్లు జరుగుతాయి. రెండు విభాగాల్లో ఈస్కీంను అమలు చేస్తారు. మొదట సిటీబస్ సర్వీసులు నడపడం, గ్రీన్ అర్బన్ మొబిలిటీకింద మౌలికవనరులు అభివృద్ధిచేయడం రెండు విభాగాలుగా ఈపథకం అమలవుతుంది. గ్రీన్ మొబిలిటీ కార్యాచరణ కింద బస్‌ల ప్రాధాన్యతలు, మౌలికవనరులు, మల్టి మోడల్ ఇంటర్‌ఛార్జ్ సౌకర్యాలు ఇతర అంశాలన్నీ ఈ స్కీం కిందకు వస్తాయి.

ఈస్కీం కింద రాష్ట్రాలు, నగరాలు అంటే స్థానిక సంస్థలు ఈ బస్సుల నిర్వహణకు బాధ్యత వహిస్తాయి. బస్ ఆపరేటర్లకు కూడా ప్రభుత్వాలనుంచే చెల్లింపులు జరుగుతాయి. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో మద్దతిచ్చి ఈ బస్ ఆపరేషన్లను ప్రోత్సహిస్తుంది. కేబినెట్ వివరాలను సమాచార మంత్రి అనురాగ్‌ఠాకూర్, కేంద్రఐటిమంత్రి అశ్విని వైష్ణవ్‌లు వివరించారు. మొత్తం 169 ≫2

## ఏడు రైల్వే ప్రాజెక్టులకు రూ. 32,500 కోట్లు 2లో


# రైతును రాజు చేసే బాధ్యత నాదే

### 'రివర్స్'కు బలైపోయిన పోలవరం
### టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు16, ప్రభాతవార్త:** రైతును రాజు చేసే బాధ్యత నాదేనని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గం ఏడిద గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా రైతులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు మాట్లాడారు. రైతు లేనిదే దేశం లేదన్నారు. రైతు ఆరోగ్యం గురించి ఆలోచించకుండా సెలవులు తీసుకోడని అన్నారు. రైతు కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ దేశమంతా లాక్‌డౌన్ విధించి ఫ్యాక్టరీలు, ఆఫీసులు, షాపులు అన్నింటిని మూసివేస్తే రైతు మాత్రం పంటలు పండించి దేశంలో ఆహార కొరత లేకుండా చేసినఘనత రైతులదేనన్నారు. గోదావరి జిల్లాలలో జాతీయ రహ ≫2



బుధవారం ఏడిద గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న చంద్రబాబు




### జాబిల్లికి చేరువగా చంద్రయాన్-3
అందరి దృష్టి '23' పైనే! 2లో

## ఎమ్మెల్యే అనంతబాబు కేసు: 2లో
## తీర్పు రిజర్వుచేసిన హైకోర్టు





బుధవారం భువనేశ్వర్‌లో టీచర్ల మహాప్రదర్శనను అడ్డుకుంటున్న పోలీసులు

# జాబిల్లికి చేరువగా చంద్రయాన్-3

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 16 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రయాన్-3 ప్రయోగం పూర్తిగా విజయవంతం కావడానికి కేవలం వారంరోజుల వ్యవధి మాత్రమే ఉంది. ప్రస్తుతం చంద్రుని కక్ష్యలో తిరుగుతున్న చంద్రయాన్-3 చంద్రుడికి అత్యంత సమీపంలో చేరింది. బుధవారం ఈ ఉపగ్రహం చంద్రుని చుట్టూ 153 కిలోమీటర్ల దగ్గర దూరం, 163 కిలోమీటర్ల ఎక్కువదూరంలో పరిభ్రమిస్తోంది. ఇది చంద్రునికి అన్ని వైపులా 100 కిలోమీటర్ల దూరంలో పరిభ్రమించడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. గురువారం కీలకమైన ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ మాడ్యూల్ వేరు కానుంది. అంటే గతంలోలాగా విక్రమ్ ల్యాండర్ మాడ్యూల్ నుంచి వేరుపడి చంద్రుని వైపు దిగడానికి ఇది అత్యంత కీలకదశ. ల్యాండర్ సాఫ్ట్‌గా చంద్రుని దక్షిణ ధ్రువం వైపు ఈ నెల 23న దిగితే అందులో నుంచి బుల్లి రోవర్ బయటకు వచ్చి 14 రోజుల పాటు చంద్రుని దక్షిణ ధ్రువంపై పరిశోధనలు చేస్తుంది. ఈ సాఫ్ట్ ల్యాండింగ్‌కు ముందు జరిగే కీలక విన్యాసాలను ఇస్రో శాస్త్రవేత్తలు సహజంగానే బెంగళూరుకు సమీపంలోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి వరుసగా విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఎప్పటికప్పుడు చంద్రయాన్ వేగాన్ని తగ్గిస్తూ, అవసరమైనప్పుడు ఉపగ్రహంలోని ఇంధనాన్ని మండిస్తూ వివిధ విన్యాసాల తర్వాత చంద్రుడికి దగ్గరగా చేర్చారు. జూలై 14న మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి ఎల్‌విఎం3 ఎం4 బాహుబలి రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశించిన చంద్రయాన్-3 నెలరోజులకు పైగా లక్షల కిలోమీటర్లు ప్రయాణించి చంద్రుని వద్దకు చేరుకుంది. దీనితో దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాలలో ఉన్న శాస్త్రవేత్తలు, ప్రత్యేకించి శ్రీహరికోట శాస్త్రజ్ఞులు కూడా బుధవారం తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ చంద్రయాన్-3 పరిశోధన భారత శాస్త్రవేత్తల నిర్విరామ కృషికి నిదర్శనంగా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# గుండెపోటు మరణాలకు ‘స్టెమి’తో చెక్

≫ సిఎం జగన్ ఆదేశించారు.ప్రజలు గుండెపోటుకు గురైన పరిస్థితుల్లో తక్షణ సేవలు ఇంటికి సమీపంలోనే అందుబాటులో ఉండాలి.వారికి సత్వరవైద్య సేవలు అందాలి.వారిని ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడేందుకు వీలుగా మన ప్రభుత్వ ప్రణాళిక ఉండాలి.రాష్ట్రంలో సంభవిస్తున్న మరణాల్లో 32.4శాతం గుండె సంబంధిత వ్యాధుల కారణంగానే ఉంటున్నాయి. రాష్ట్రంలో వైద్యాధికారులు అందజేసిన అనుసరించి 38లక్షల మందికిపైగా హృద్రోగ బాధితులున్నారు.నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ)లో గుండె జబ్బులదే అగ్రస్థానం. ఇందుకే ప్రభుత్వం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో వక్షాల ప్రణాళిక ఎన్‌సీడీ అమలు చేయాలి.ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా బీపీ, షుగర్,ఇతర ఎన్‌సీడీ వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంపై నిరంతర ఫాలోఅప్ ఉంచుతున్నారు. ముఖ్యంగా గుండెజబ్బులు, క్యాన్సర్ వ్యాధులపై దృష్టిపెడుతూ.సత్వరమే నాణ్యమైన చికిత్సను అందించడం ద్వారా మరణాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నారు.ఇక రాష్ట్రంలో ఇప్పటికే ఎస్టీ ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్‌ఫార్క్షన్ (స్టెమి) తిరుపతి రుయా ఆస్పత్రిలో దీనిని పైలెట్ ప్రాజెక్టుగా వైద్య,ఆరోగ్య శాఖలో అమలులో పెట్టింది. రెండో దశ పైలెట్ ప్రాజెక్టు వచ్చే నెల 29 నుంచి కర్నూలు,గుంటూరు,విశాఖపట్నం కేంద్రంగా ప్రాజెక్టును అమలు చేస్తారు. వచ్చే ఏడాది జనవరి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తారు.ఈ లోగా 11 హబ్ బోధనాస్పత్రుల్లో కార్డియాలజీ, కార్డియో వాస్కులర్ (సిటిఐఎస్) విభాగాలను బలోపేతం చేస్తారు.ఈ విభాగాల్లో పనిచేసేందుకు 94 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది.కార్డియాలజీ,క్యాథ్‌ల్యాబ్ సిటీవీఎస్ విభాగాల్లో వీరు పనిచేస్తారు.వివిధ ఆస్పత్రుల్లో రూ.120 కోట్లతో క్యాథ్‌ల్యాబ్‌లను సమకూర్చింది.విద్య,వైద్య వ్యవస్థల్లో ప్రజ ప్రయోజిత సంస్కరణలు తీసుకుని రావాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు. అందులో భాగంగానే దేశంలోనే ఎక్కడా లేని రీతిలో వైద్య ఆరోగ్యంలో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చామన్నారు.ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా కార్యక్రమాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి ముంగిటికే వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.పరిధిలో ఎన్నడులేని రీతిలో రూ.వేలకోట్లు వ్యయం చేసి వైద్యరంగంలో అనుహ్యమార్పులు తీసుకుని వచ్చామన్నారు.

వైద్యఆరోగ్యశాఖ వైద్యులనుంచి అన్ని స్థాయిల ఉద్యోగుల పోస్టులను దాదాపు 53వేల వరకు భర్తీ చేసామన్నారు. నాడు-నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు.దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంతక్లినిక్‌లను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఈ విలేజ్/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు.24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. ఇప్పుడు గుండె జబ్బుల ప్రాథమిక చికిత్సను అందించనున్నామని సిఎం జగన్ స్పష్టం చేసారు. అత్యవసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల (పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడికక్కడ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్సలసంఖ్యను గణనీయంగా పెంచామన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జిఎంపి, డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు. తొమ్మిది రకాల దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి నెలకు రూ.మూడు నుంచి రూ.10వేల వరకు లబ్ధి చేయూతను అందిస్తున్నట్టు తెలిపారు. కుష్టురోగులకు నెలకు రూ.మూడు వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్టు తెలిపారు. బోదకాలు,పక్షవాతం, గుండె ఆపరేషన్, కిడ్నీ మార్పిడి, తలసేమియా, డయాలసిస్ రోగులు,హీమోఫీలియా బాధితులకు నెలకు రూ.అయిదు వేలనుంచి రూ.10వేలు ఫించను వాలంటీర్ల ద్వారా పంపిస్తున్నామన్నామని తెలిపారు.



‘ఆడి’ అమావాస్య సందర్భంగా బుధవారం రామేశ్వరంలో సముద్రస్నానం చేస్తున్న భక్తులు

## ఎమ్మెల్యే అనంతబాబు కేసు:

# తీర్పు రిజర్వుచేసిన హైకోర్టు

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** శాసన మండలి సభ్యుడు అనంత్‌బాబు కేసులో ఏపీ హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. కేసును సిబిఐకి అప్పగించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హత్యకు గురైన డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు ఈ కేసులో హైకోర్టులో ఇరువర్గాలు వాదనలు జరిగాయి. ఎమ్మెల్సీ అనంత్‌బాబు తరపున ప్రభుత్వం తరుపు న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరపు న్యాయవాదికి పలు ప్రశ్నలను ఎపి హైకోర్టు సంధించింది. ఈ కేసులో ఎమ్మెల్సీ అనంత్‌బాబు భార్యను ఎందుకు నిందితురాలిగా చేర్చలేదని ప్రశ్నించింది. సిసి ఫుటేజ్‌లో ఉన్న వారిని ఎందుకు కేసులో చేర్చలేదు. కేవలం అనంత్‌బాబును మాత్రమే చేర్చడం ఏంటని ప్రశ్నించింది. ఈ కేసులో పోలీసులు లోతుగా దర్యాప్తు చేయలేదంటూ పిటిషనర్ తరపు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ వాదనలు వినిపించారు. కేసును నీరుగార్చే విధంగా పోలీసులు వ్యవహరించారని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్సీ అనంతబాబు తరుపున సీనియర్ న్యాయవాది రఘు వాదనలు వినిపించేందుకు ప్రయత్నించారు. అయితే ఆయన వాదనలు వినేందుకు న్యాయస్థానం అంగీకరించలేదు. ఇప్పటికే ఈ కేసు వివరాలను ప్రభుత్వం సీల్డ్ కవర్‌లో న్యాయస్థానానికి ప్రభుత్వం సమర్పించింది.

ఈ పరిణామాల నడుమ అనంత్‌బాబు కేసులో హైకోర్టుతీర్పును రిజర్వు చేసింది. అనంత్ బాబు తన కారు డ్రైవరును దారుణంగా హత్య చేసి, ఆ తరువాత తానే తిరిగి ఆ శవాన్ని స్వయంగా కారులో తీసుకుని వచ్చి అతని ఇంటి వద్ద పడవేసినట్లు అభియోగం. ఈ ఆరోపణపై హతుని కుటుంబసభ్యులపై పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు. అయితే పోలీసులు కేసు నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నారని, సిబిఐతో దర్యాప్తు చేయించాలని అనంత్‌బాబుపై నేరాభియోగదారులు హైకోర్టును ఆశ్రయించారు.

# ‘తిరుమల కాలినడకదారిలో ఇరువైపులా కంచె ఏర్పాటుచేయాలి’

**తిరుపతి,ఆగస్టు16 ప్రభాతవార్తప్రతినిధి:** గోవిందా గోవింద అంటూ కాలినడకన తిరుమలకు వెళ్లే భక్తులపై గత కొంతకాలంగా చిరుతపులులు దాడులు చేయడం,మరణాలు సంభవించడం చాలా ఆవేదన కలిగించే విషయమని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ తిరుపతి నగర కార్యదర్శి పి.వెంకటరత్నం తెలిపారు. కాలినడక మార్గాల్లో మొన్న బాలుడిపైన నిన్న బాలికపైన చిరుతలు విరుచుకుపడుతున్నాయని వీటిభారినుంచి బయటపడాలంటే టిటిడి తక్షణమే కాలినడక మార్గంలోబలమైన కంచే ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశాడు. ఇటీవల టిటిడి ఛైర్మన్‌గా రెండవసారి నియమితులైన భూమన కరుణాకర్ రెడ్డి కాలిబాటన వెళ్లే భక్తులకు క్రూరమృగాలనుంచి రక్షణకు కర్రలు ఇచ్చి పంపుతామని చెప్పడం ఆచరణకు సాధ్యంకానీ అంశమని పేర్కొన్నారు. శాశ్వత పరిష్కారం దిశగా టిటిడి తక్షణమే చర్యలు చేపట్టాలని సూచించారు. నడకమార్గంలో ఆహారవ్యర్థాలను ఎప్పటికప్పుడు సేకరించి శుభ్రంచేసేవిధంగా అటవీశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అలిపిరి నుంచి మోకాళ్లపర్వతం వరకు భక్తులకు రక్షణకవచంగా ఇనుపకంచెను ఏర్పాటు చేయడం పెద్ద సమస్యకాదని చెప్పారు.టిటిడి ఆత్మవిమర్శచేసుకుని శ్రీవారి దర్శనానికి వచ్చే పేదభక్తుల ప్రాణాల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పెద్దపులుల సంతతి పెరగడానికి శ్రీశైలం నుంచి శేషాచలం అటవీ ప్రాంతం వరకు పెద్ద పులుల కారిడార్ ఏర్పాటు చేయాలనుకుంటున్న రాష్ట్రప్రభుత్వ అటవీశాఖ నిర్ణయాన్ని పున:సమీక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో శేషాచలం అటవీ ప్రాంతంలోకి పెద్దపులులు కూడా ప్రవేశిస్తే పరిస్థితి మరింత ప్రమాదంగా మారే అవకాశాలు అధికంగా ఉన్నాయని, దీనిపై సంపూర్ణ అధ్యయనంతో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేయాలని వెంకటరత్నం విజ్ఞప్తి చేశారు.

## లింగమార్పిడి శస్త్రచికిత్సకోసం మహిళా కానిస్టేబుల్‌కు అనుమతి

**భోపాల్, ఆగస్టు 16:** మధ్యప్రదేశ్‌లో పోలీస్ శాఖలోపనిచేస్తున్న ఒక మహిళా కానిస్టేబుల్ దీపికా కొఠారి లింగమార్పిడి చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతించింది. రత్లాం జిల్లాలో ఆమె మహిళా కానిస్టేబుల్‌గా పనిచేస్తోంది. ఆమెచేసిన దరఖాస్తుకు స్పందించిన హోంశాఖ పరిశీలనచేసి అనుమతించింది. కొఠారికి లింగ గుర్తింపు డిజార్డర్ ఉందని అందువల్లనే లింగమార్పిడి చేసుకుంటానని గత ఏడాది దరఖాస్తుచేసినట్లు హోంశాఖ తెలిపింది. వైద్యఆరోగ్యశాఖ నివేదికలను పరిశీలించిన తర్వాత అమెకు అనుమతించింది. అయితే అప్పటికే కొఠారి సర్జరీచేయించుకున్నట్లు తేలింది. డా.రాజీవ్‌శర్మ ఈ శస్త్రచికిత్సను నిర్వహించారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు లింగమార్పిడి చేసుకునేందుకు నిర్దిష్టమైన నియమనిబంధనలేవీ లేవని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లోపేర్కొంది. ఈ ఉత్తర్వుల తర్వాత కొఠారి మహిళా ఉద్యోగులకుఇచ్చే సదుపాయాలన్నీ వదులుకోవాల్సి ఉంటుంది. అయినా కూడా కొఠారి తన న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపింది. 2021లో ఆర్తి యాదవ్ అనే మహిళా కానిస్టేబుల్‌కు కూడా ఇదేవిధమైన అనుమతులు మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:16/08/23

| DAY - SINGAM SERIES Dr No:200 | DAY - KUIL SERIES Dr No:200 |
|---|---|
| 1st Prize Rs.100000/- 784639 | 1st Prize Rs.100000/- 247696 |
| 2nd Prize Rs.7000/- 45338 | 2nd Prize Rs.7000/- 67153 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06852 07577 53093 63385 64590 | 19581 21086 31579 55602 55824 |
| 65156 68002 95632 96642 98946 | 68418 76717 78784 79285 81065 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0264 1703 4516 4716 6473 6610 6793 | 0006 2153 5031 5279 8378 9022 9117 |
| 7167 8247 9773 | 9333 9635 9723 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 4085 4790 5213 5960 7342 7393 7636 | 0431 0724 1078 2790 4232 4557 5355 |
| 8976 9260 9325 | 7421 8510 9971 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0056 1689 3477 4655 5861 7461 8826 | 0177 2535 4508 5321 6236 7782 9189 |
| 0231 1717 3559 4671 5930 7511 8869 | 0305 2590 4540 5374 6272 8169 9296 |
| 0260 1794 3598 4682 6360 7530 9330 | 0307 2638 4544 5492 6288 8227 9353 |
| 0352 2049 3617 4692 6365 7536 9367 | 0560 2685 4587 5538 6420 8350 9369 |
| 0426 2069 3621 4843 6676 7537 9425 | 0730 3078 4637 5541 6478 8396 9384 |
| 0433 2130 3668 4853 6693 7564 9720 | 0739 3442 4713 5554 6663 8457 9547 |
| 0607 2757 3813 4860 6696 7585 9777 | 0768 3468 4958 5656 6747 8568 9621 |
| 0627 2823 3903 4979 6752 7779 9778 | 0893 3514 4987 5716 7002 8569 9677 |
| 0726 2847 3961 5167 7074 7859 9796 | 1011 3657 4992 5764 7016 8666 9869 |
| 0923 2985 4277 5249 7154 7942 9884 | 1422 4007 5044 5872 7039 8686 9965 |
| 1051 3068 4319 5281 7174 7968 | 1503 4122 5088 5884 7136 8782 |
| 1156 3080 4374 5343 7208 8165 | 1929 4127 5114 5932 7312 8786 |
| 1188 3230 4556 5518 7314 8374 | 2351 4245 5147 6049 7447 8973 |
| 1312 3265 4584 5584 7406 8396 | 2445 4317 5171 6103 7668 9017 |
| 1464 3318 4623 5604 7429 8629 | 2508 4377 5293 6203 7753 9126 |

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:16/08/23

| DAY - ROSA SERIES Dr No:200 | DAY - DEAR SERIES Dr No:200 |
|---|---|
| 1st Prize Rs.100000/- 697921 | 1st Prize Rs.100000/- 479158 |
| 2nd Prize Rs.7000/- 03640 | 2nd Prize Rs.7000/- 99570 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17748 36361 39360 40546 52427 | 01523 07490 09206 24946 24964 |
| 55673 61188 68028 85945 88313 | 41767 53255 77679 83861 83970 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0617 0908 1897 3129 3373 6490 9193 | 0008 0175 0608 0880 1625 1958 2962 |
| 9311 9346 9809 | 3638 5544 7050 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0912 1260 2922 3454 4006 4093 4632 | 1375 3997 4330 4958 4997 5217 7495 |
| 5031 5919 9101 | 7870 8770 9473 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0086 1999 3889 5302 6247 7623 9001 | 0013 1097 2175 3299 4984 6385 8543 |
| 0259 2062 3993 5303 6320 7915 9013 | 0055 1278 2229 3521 5017 6537 8579 |
| 0311 2106 3999 5339 6333 8089 9359 | 0061 1413 2385 3534 5051 6542 8855 |
| 0437 2233 4103 5393 6392 8235 9381 | 0355 1440 2487 3598 5060 7004 8893 |
| 0496 2323 4151 5652 6497 8278 9391 | 0371 1530 2525 3702 5281 7020 9087 |
| 0524 2492 4276 5711 6611 8321 9702 | 0434 1544 2581 3775 5363 7194 9211 |
| 0841 2585 4467 5812 6905 8357 9750 | 0453 1553 2601 3782 5442 7307 9407 |
| 0936 2624 4486 5822 6964 8454 9767 | 0532 1687 2610 3848 5501 7854 9468 |
| 0975 2670 4532 5892 7172 8520 9801 | 0645 1784 2672 3867 5658 7866 9586 |
| 1047 2958 4829 5931 7191 8626 9983 | 0674 1799 2751 3884 5845 8051 9673 |
| 1286 3427 4907 5951 7199 8736 | 0738 1910 2927 4040 5895 8359 |
| 1409 3540 5059 5962 7323 8747 | 0817 1989 2967 4162 5917 8365 |
| 1500 3590 5127 6025 7384 8775 | 0857 2010 3039 4165 6089 8401 |
| 1509 3744 5169 6100 7548 8833 | 0972 2047 3067 4205 6115 8445 |
| 1886 3873 5273 6212 7613 8898 | 1023 2161 3149 4649 6216 8476 |

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:16/08/23

| DAY - THANGAM SERIES Dr No:200 | DAY - VAIRAM SERIES Dr No:59 |
|---|---|
| 1st Prize Rs.100000/- 165872 | 1st Prize Rs.50000/- 824742 |
| 2nd Prize Rs.7000/- 39942 | 2nd Prize Rs.7000/- 97606 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02950 13825 22294 43959 48126 | 02757 18381 35080 43573 53559 |
| 66877 78404 84120 84908 88111 | 53659 62086 78876 79858 98356 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0034 0722 0766 1072 3638 3737 6187 | 0142 1599 1846 3738 5223 5438 7712 |
| 6310 8581 8610 | 8210 8439 9553 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0379 1222 2059 3197 4366 5904 6744 | 0766 2529 3428 3962 4683 5000 5049 |
| 7417 7705 9077 | 6185 7072 8498 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1429 3116 4799 5855 7073 9113 | 0033 1648 2698 3850 5178 7165 8914 |
| 0109 1449 3351 4978 5902 7143 9306 | 0255 1996 2708 4115 5267 7321 8944 |
| 0137 1606 3424 5030 5968 7190 9316 | 0388 2021 2746 4136 5328 7451 9034 |
| 0148 1714 3560 5094 5971 7255 9320 | 0433 2088 2838 4310 5357 7705 9036 |
| 0339 1890 3636 5203 6070 7277 9389 | 0437 2142 2849 4349 5577 7908 9080 |
| 0534 1956 3663 5219 6162 7362 9510 | 0476 2219 2865 4361 5739 7976 9361 |
| 0539 1966 3808 5232 6226 7363 9530 | 0524 2304 2919 4382 5868 7981 9461 |
| 0559 1986 4028 5236 6230 7376 9631 | 0855 2311 2920 4399 5945 8005 9810 |
| 0624 2058 4044 5316 6477 7779 9639 | 0862 2321 3156 4532 6099 8194 9923 |
| 0644 2210 4108 5376 6560 7955 9804 | 0982 2329 3274 4717 6386 8299 9956 |
| 0649 2344 4178 5499 6792 8692 | 1219 2561 3461 4888 6665 8494 |
| 0760 2355 4295 5521 6849 8849 | 1240 2631 3467 5005 6992 8637 |
| 0940 2384 4428 5566 6914 8879 | 1374 2637 3517 5022 7069 8719 |
| 0948 2719 4512 5568 6996 8951 | 1378 2676 3525 5113 7091 8723 |
| 1316 3051 4607 5785 7053 9039 | 1379 2696 3848 5119 7112 8820 |

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:16/08/23

| DAY - NALLANERAM SERIES Dr No:200 | DAY - MANI SERIES Dr No:59 |
|---|---|
| 1st Prize Rs.50000/- 344425 | 1st Prize Rs.50000/- 965471 |
| 2nd Prize Rs.7000/- 74002 | 2nd Prize Rs.7000/- 07251 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 26408 34710 34796 44689 46711 | 01595 30171 32413 53797 58074 |
| 56892 60283 62629 67459 75437 | 58842 61737 78326 84090 98616 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0032 0647 1167 1822 2130 4288 7646 | 0396 1713 2753 3529 3862 6391 6587 |
| 8039 9479 9635 | 6768 8260 8537 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0099 0469 1471 2294 3708 4245 4454 | 0398 0800 1116 2512 3020 3299 3609 |
| 6311 9739 9937 | 4189 6169 8214 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0030 1649 2541 3518 5597 6764 9191 | 0000 1647 2949 4017 6575 8313 9104 |
| 0050 1711 2598 3723 5659 7284 9297 | 0143 1651 3023 4183 6724 8321 9336 |
| 0074 1745 2628 3888 5721 7356 9308 | 0304 1875 3029 4249 6839 8387 9355 |
| 0307 1781 2685 3918 5869 7537 9341 | 0507 1937 3058 4414 6931 8404 9561 |
| 0316 1789 2699 4011 5913 7607 9565 | 0589 1950 3313 4427 7278 8411 9619 |
| 0659 1862 2800 4113 6074 7822 9583 | 0633 1975 3398 4524 7318 8595 9649 |
| 0788 1901 2926 4160 6106 7827 9589 | 0711 2017 3471 4556 7508 8598 9664 |
| 0939 1988 2982 4249 6121 7831 9628 | 0751 2086 3514 4683 7527 8760 9731 |
| 1028 2023 3021 4326 6154 7935 9829 | 0864 2339 3571 4800 7920 8790 9789 |
| 1260 2118 3044 4525 6204 8133 9924 | 0942 2555 3667 5015 8025 8816 9897 |
| 1309 2164 3119 4805 6236 8356 | 1303 2653 3838 5026 8072 8923 |
| 1350 2279 3218 5089 6307 8695 | 1326 2693 3876 5030 8130 9005 |
| 1363 2375 3294 5170 6313 8700 | 1343 2737 3960 5785 8151 9020 |
| 1534 2429 3346 5288 6460 8754 | 1409 2798 4004 6129 8273 9025 |
| 1592 2501 3455 5389 6707 8941 | 1607 2919 4010 6358 8281 9038 |

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:16/08/23

| DAY - KUMARAN SERIES Dr No:200 | DAY - VISHNU SERIES Dr No:200 |
|---|---|
| 1st Prize Rs.50000/- 184938 | 1st Prize Rs.50000/- 772838 |
| 2nd Prize Rs.7000/- 62211 | 2nd Prize Rs.7000/- 46902 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08240 24771 25064 39319 44821 | 14820 19643 19769 63265 66216 |
| 61364 73669 73839 73891 83042 | 68470 75843 80541 95701 97905 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1590 3171 3750 4315 6523 7610 7868 | 1729 1990 2794 2800 2842 2932 4043 |
| 8487 8562 9728 | 5880 9474 9999 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0065 1525 3797 3915 4222 5062 5656 | 0967 1955 3645 5536 6667 6852 7099 |
| 7056 8119 8184 | 7266 7591 8861 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0031 1476 2541 4430 5879 7378 8773 | 0137 2100 3779 5156 6042 7780 9119 |
| 0086 1478 2710 4739 5923 7393 8868 | 0150 2126 3890 5158 6339 7814 9243 |
| 0118 1535 2766 5068 6247 7543 9177 | 0440 2190 4076 5287 6694 7904 9254 |
| 0156 1627 2846 5141 6281 7545 9493 | 0614 2304 4166 5296 6760 7975 9334 |
| 0230 1651 2953 5224 6441 7643 9646 | 0628 2351 4216 5413 6873 7978 9648 |
| 0521 1659 3114 5244 6511 7662 9762 | 0669 2421 4278 5541 6918 8131 9686 |
| 0683 1817 3163 5317 6605 7822 9888 | 0844 2739 4314 5560 7083 8196 9843 |
| 0799 2046 3348 5424 6830 7832 9911 | 0925 2764 4386 5710 7243 8249 9879 |
| 0849 2052 3495 5468 6841 7836 9975 | 1170 2905 4425 5745 7457 8354 9880 |
| 0953 2210 3504 5499 6924 7871 9999 | 1279 3028 4539 5849 7503 8369 9921 |
| 1087 2239 3557 5738 6967 7876 | 1413 3168 4542 5905 7515 8374 |
| 1126 2343 3566 5814 6975 8057 | 1567 3221 4558 5907 7521 8536 |
| 1143 2396 3724 5823 7134 8336 | 1783 3347 4778 5995 7564 8582 |
| 1199 2453 3935 5828 7201 8375 | 2047 3379 4832 6003 7626 8654 |
| 1260 2532 4263 5861 7243 8542 | 2084 3706 5067 6018 7701 8817 |

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:16/08/23

| SWARNALAXMI SERIES Dr No:200 | DAY - LION SERIES Dr No:59 |
|---|---|
| 1st Prize Rs.50000/- 258569 | 1st Prize Rs.50000/- 513190 |
| 2nd Prize Rs.7000/- 93103 | 2nd Prize Rs.7000/- 68706 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14648 25503 36703 47518 58226 | 13644 24520 35172 46278 57303 |
| 69232 71102 71818 82316 93503 | 68223 79314 81313 81722 92667 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1329 2063 2257 3395 3504 5498 5830 | 0519 0871 2235 3311 4073 6345 7479 |
| 6704 7858 8818 | 7800 8509 9238 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1148 4714 4741 5190 7883 8212 8483 | 1635 2270 3323 4645 4974 5100 5438 |
| 8675 8975 9814 | 7741 9525 9715 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0055 1266 3022 4826 5929 7730 9161 | 0158 1815 3307 5153 6709 8224 8921 |
| 0068 1486 3112 4893 6075 7856 9234 | 0645 1823 3381 5187 6850 8268 8961 |
| 0279 1639 3306 4913 6300 7958 9283 | 0736 1944 3495 5255 6991 8361 8979 |
| 0323 1671 3380 4921 6462 8117 9284 | 0949 1995 3525 5406 7210 8367 9355 |
| 0368 1712 3434 5083 6496 8128 9446 | 0952 2132 3587 5608 7218 8414 9387 |
| 0379 1986 3462 5118 6638 8178 9471 | 1025 2190 3652 5638 7254 8500 9626 |
| 0571 2031 3468 5125 6787 8298 9515 | 1149 2362 3832 5783 7307 8588 9656 |
| 0720 2079 3656 5291 7021 8333 9616 | 1165 2382 4058 5900 7368 8621 9759 |
| 0746 2250 3720 5306 7289 8381 9653 | 1411 2728 4172 6045 7374 8660 9760 |
| 0797 2338 3766 5336 7425 8422 9966 | 1463 2735 4378 6179 7575 8696 9989 |
| 0869 2355 4026 5387 7487 8610 | 1568 2751 4409 6201 7577 8723 |
| 1013 2490 4095 5409 7558 8798 | 1576 2753 4537 6442 7621 8751 |
| 1098 2530 4210 5418 7589 8870 | 1640 3187 4777 6497 7689 8840 |
| 1158 2777 4551 5595 7673 9018 | 1676 3226 4849 6553 7788 8865 |
| 1256 2919 4695 5682 7675 9020 | 1713 3266 4862 6556 8116 8904 |

## ఏడు రైల్వే ప్రాజెక్టులకు

# రూ. 32,500 కోట్లు

## కేంద్ర కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ 32,500 కోట్ల రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ప్రధాని అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో రైల్వేశాఖలోని ఏడు కీలక ప్రాజెక్టులకు అనుమతినిచ్చింది. నూరుశాతం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఈప్రాజెక్టులు అమలవుతాయి. రైళ్ల రాకపోకల రద్దీని క్రమబద్ధీకరించి మల్టీ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసే ప్రతిపాదనలున్నాయి. మొత్తం తొమ్మిది రాష్ట్రాల్లోని 35 జిల్లాలపరిధిలో ఈ కొత్తప్రాజెక్టులుంటాయి. ఉత్తరప్రదేశ్ బీహార్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలపరిధిలో మొత్తం 2339 కిలో మీటర్లమేర ఈప్రాజెక్టులు అమలవుతాయి. ఈ ప్రాజెక్టులవల్ల 7.06 కోట్ల పనిదినాలు కార్మికులకు కల్పించవచ్చని కేబినెట్ తెలిపింది. గోరఖ్‌పూర్ కంటోన్మెంట్ వాల్మీకినగర్ ట్రాక్ డబ్లింగ్, సోన్‌నగర్; అండల్ మల్టీట్రాకింగ్ ప్రాజెక్టు, నెర్గుండి బారంగ్ ఖుర్దారోడ్ విజయనగరం, ముద్ఖేడ్, మేడ్చల్, మహబూబ్‌నగర్ ధోన్ డబ్లింగ్‌పనులు, గుంటూరు బీబీనగర్ డబ్లింగ్, చోపాన్ చునార్ డబ్లింగ్, సమాఖియాలి, గాంధీధామ్ వద్ద లైన్ల ట్రిప్లింగ్ వంటి వాటికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టువల్ల ఆహార ధాన్యాలు, ఎరువులు, బొగ్గు, సిమెంట్; ఫ్లైయాష్, ఇనుము, శుద్ధిచేసిన ఉక్కు, క్లింకర్లు, ముడిచమురు, లైమ్ స్టోన్, వంటనూనెలు వంటి వాటి రవాణా సులభతరం అవుతుంది. ఈప్రాజెక్టులు పూర్తి అయితే సాలీనా 200 మెట్రిక్ టన్నులు రవాణాచేసేందుకు కూడా అదనంగా వెసులుబాటు కల్పించినట్లవుతుందని రైల్వేమంత్రి అశ్వినివైష్ణవ్ తెలిపారు. మల్టీ మోడల్‌కనెక్టివిటీని ఏర్పాటుచేసేందుకు ఈప్రాజెక్టులుదోహదంచేస్తాయని కేంద్రమంత్రి వివరించారు.

# 10వేల ఇ-బస్సులు

≫ నగరాల్లో ఇందుకు సంబంధించిన మౌలిక వనరులు కూడా అప్‌గ్రేడ్‌చేసారు. 181 నగరాల్లో గ్రీన్ అర్బన్ మొబిలిటీ కార్యాచరణను అమలుకు తస్తామని కేంద్ర మంత్రి ఠాకూర్ తెలిపారు. పంద్రాగస్టురోజున ప్రధానిమోదీ ప్రకటించినట్లు పిఎం విశ్వకర్మ స్కీం కింద 13వేల కోట్లు కేటాయింపును కేంద్ర కేబినెట్ ఆమోదించింది. ఐదేళ్లపాటు అంటే 2028వరకూ ఈస్కీం అమలవుతుంది. మొత్తం 18 సాంప్రదాయక వృత్తులకు సంబంధించి మొదటి విడతలో సాయం అందిస్తారు. ఈ పథకం వల్ల మొత్తం 30 లక్షలమంది చేతివృత్తుల కుటుంబాలు సాంప్రదాయ వృత్తుల కుటుంబాలకు సెక్యూరిటీలేని రుణాలను వడ్డీ రాయితీతో అందిస్తారని కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు. గ్రామీణప్రాంత చేతివృత్తుల కార్మికులకు ఈపథకంసర్టిఫికేట్‌ద్వారా గుర్తింపు లభిస్తుంది. ఐడి కార్డులు, రుణపరపతి లక్షరూపాయలవరకూ మొదటి విడత లభిస్తుంది. రెండోవిడత రెండు లక్షలు ఐదుశాతం వడ్డీకి అందుతుంది. ఈ స్కీంనుంచి వృత్తినైపుణ్యంపై తర్ఫీదునివ్వడం, టూల్‌కిట్‌ప్రోత్సాహకం, డిజిటల్ లావాదేవీలు, మార్కెటింగ్ మద్దతు వంటివి ఉంటాయి. పిఎం విశ్వకర్మ కింద మొదటి విడత ఈ పథకం పరిధిలోనికి వచ్చేవారిలో వడ్రంగిపనివారు, పడవ తయారీ కార్మికులు, కమ్మరి, తాళాలు తయారీ కార్మికులు, స్వర్ణకారులు, కుమ్మరివృత్తివారు, శిల్పులు, తాపీ మేస్త్రీలు, చెప్పులు కుట్టేవారు అందరూ ఈపథకం పరిధిలోనికవస్తారని కేంద్ర మంత్రి వివరించారు. పిఎం ఇబస్ సేవా వల్ల ఇ-మొబి లిటీపెరుగుతుందని కేంద్రం విశ్వసిస్తోంది.

# రైతును రాజు చేసే బాధ్యత నాదే

≫ దారి వెంబడి కాటన్ దొర విగ్రహాలు ఉన్నాయంటే నాడు వృధాగా పోతున్న నీటి వనరులను ధవళేశ్వరం బ్యారేజీ నిర్మించి భీడు భూములను పంట భూములుగా మార్చిన ఘనత కాటన్ దొరదేనన్నారు. అదేవిధంగా నాడు పోలవరం ప్రాజెక్టును నిర్మించి ఉంటే తెలుగు రాష్ట్రాలు దేశంలోనే అగ్రగామిగా నిలిచేయన్నారు. నేడు సైకో ముఖ్యమంత్రి జగన్ పాలనలో రివర్స్ టెండరింగ్ రివర్స్ గేర్ పాలనతో పోలవరం బలైపోయిందని దుయ్యబట్టారు. కాలువలలో పూడికలు తీయడం లేదని విమర్శించారు. తన పాలనలో సాగునీటి ప్రాజెక్టులు తీసుకువచ్చి మూడంచెల విధానంతో రైతులకు అప్పగించి చివరి ఎకరాకు సాగునీరు అందించే విధంగా బాధ్యతలు రైతులకే ఇచ్చామన్నారు. ఈ జగన్ అసమర్థ, దద్దమ్మ పాలనతో రైతుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించకపోవడం వల్ల వృధాగా నీరు సముద్రంలోకి కలిసి పోతుందని, పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ పనిచేయకుండా పోయిందని, చాగల్నాడు, పుష్కర ఎత్తిపోతల పథకాల మెయింటెనెన్స్ డబ్బులు ఇవ్వకపోవడంతో వాటిని ఇప్పటివరకు ప్రారంభించలేదన్నారు. ఐదేళ్ల పాలనలో ఏ రైతన్న ఆనందంగా ఉన్నారా అంటూ ప్రశ్నించారు.పండించిన ధాన్యానికి సరైన ధర ఇవ్వకుండా తీసుకున్న ధాన్యానికి కూడా డబ్బులు చెల్లించటం లేదంటూ విమర్శించారు. ఆర్బీకే కేంద్రాలు రైతులు పాలిట శాపంగా మారాయన్నారు. దేశానికే అన్నపూర్ణగా ఉభయ గోదావరి జిల్లాలు పేరొందాయన్నారు. మీరు ఓటు వేస్తేనే ఐదేళ్ల పాలన చేస్తాం.. ఆలోచించి ఓటు వేయండి.. పట్టం.. కట్టండి పనిచేసి చూపిస్తా.. భవిష్యత్తుకు నేనే గ్యారంటీ అంటూ చంద్రబాబు రైతులకు భరోసా ఇచ్చారు.

## వారం - వర్జ్యం

**17-8-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ

పాడ్యమి మ.03-23; మఖ రా.07-07

శే.వర్జ్యం ఉ.07-34

వర్జ్యం తె.03-57 ల 05-43

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉన్నతాధికారం లభిస్తుంది. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలు. వాహన యోగం.

**మిథునం:** అనారోగ్య సమస్యలుంటాయి. కుటుంబ సమస్యలు పరిష్కారం.

**కర్కాటకం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. ఇతరులకు యథాతథం.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య:** పనుల్లో ఆటంకాలుంటాయి. సామాన్య ధన లాభాలు పొందుతారు.

**తుల:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

**వృశ్చికం:** చిరకాల కోరిక తీరుతుంది. నూతన విషయాలు తెలుసుకుంటారు.

**ధనుస్సు:** కుటుంబంలో మనస్పర్థలు. వాహన యోగం. శుభ వార్తలు వింటారు.

**మకరం:** ముఖ్యమైన పనులు పూర్తవుతాయి. స్వల్ప ధన లాభ సూచనలున్నాయి.

**కుంభం:** రుణాలు తీరుస్తారు. అనుకోని సంఘటనలు జరుగుతాయి.

**మీనం:** కుటుంబంలో కలతలు. వృథా ఖర్చులు చేస్తారు. పనివత్తిడి ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# జగనన్నకు దేవుని ఆశీస్సులు మెండు

## రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

## హిందూత్వాన్ని వదలి 'మతాన్ని పట్టుకొని' రాజకీయం: దేవాదాయశాఖ మంత్రి కొట్టు



శ్రీకాళహస్తిలో ప్రచారానికి ఏర్పాటుచేసిన రథం మాసోత్సవం సభలో మాట్లాడుతున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 16 ప్రభాతవార్త:** జగనన్నకు దేవుని ఆశీస్సులు మెండుగా ఉన్నాయని, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి ఒక్క జగనన్నతోనే సాధ్యమని, కొన్ని రాజకీయ పార్టీలు హిందూత్వాన్ని వదలి మతాన్ని పట్టుకొని రాజకీయ లబ్ది కోసం ప్రయత్నించటం శోచనీయమని దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మప్రచార మాసోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ పరిపాలనా భవనం ఎదురుగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో ఎవ్వరూ ఊహించని రీతిలో నవరత్నాలతో అభివృద్ధి సాధిస్తుంటే ప్రతిపక్షాలు పని గట్టుకొని విమర్శలు ఆరోపణలతో ప్రజల దృష్టిని మరల్చుటకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. వారి ఆరోపణలకు తెర పడే రోజులు దగ్గరున్నాయన్నారు. తాను దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డితో పని చేసానని కానీ జగనన్నలా జవాబుదారితనంతో పనిచేసే నాయకుని చూడలేదన్నారు. నాడు పాదయాత్ర చేసినపుడు ఆయన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యనూ పరిష్కరిస్తూ ప్రజారంజకంగా పరిపాలనా చేస్తూ రాష్ట్రాభివృద్దిని సాధిస్తున్నారన్నారు.

**సనాతన ధర్మాన్ని కాపాడటమే లక్ష్యంగా:** ఆంధ్రప్రదేశ్‌లో సనాతన హిందూ ధర్మాన్ని కాపాడటమే ప్రధాన లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుంటే కొన్ని రాజకీయ పక్షాలు ధర్మాన్ని గాలికి వదలిపెట్టి హిందూ మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ లబ్ది పొందుటకు ప్రయత్నించటం శోచనీయం అన్నారు. అయితే ప్రజలు అమాయకులు కాదన్నారు. మతం ముసుగులో నేడు గిరిజన తండాల్లో కూడా మత మార్పిడులు చోటు చేసుకుంటున్నాయని మంత్రి సత్యనారాయణ వివరిస్తూ ఈ ప్రమాదం నుంచా కాపాడటానికి ధర్మాన్ని కాపాడటానికి జగనన్న ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అందుకే ఆలయాల తరపున ప్రతి నెల ఒక్కొక్క దేవాలయానికి సంబంధించిన సమాచారంలో ప్రచార రథాలను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రతి దేవాలయం నుంచి ప్రచార రథాలను రాష్ట్ర నలుమూలలకు పంపుతున్నాయని ఈ నేపథ్యంలో 'శ్రీకాళహస్తీశ్వరుని ఆలయం' నుంచి శ్రీకారం చుట్టామన్నారు. దీని ద్వారా భావి తరాలకు మన హిందూత్వం ప్రాధాన్యతను గుర్తించుటకు చైతన్యం కల్గిస్తున్నట్లు మంత్రి కొట్టు సత్యనారాయణ వివరించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే లక్ష్యంతో 750 మంది రుత్వికులను ఏర్పాటు చేసి విజయవాడలో యాగాలు నిర్వహించామన్నారు. ఇలా రాష్ట్రాభివృద్దికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పట్టుదలగా కృషి చేస్తున్నారని మంత్రి వివరించారు.

**రాబోవు రోజుల్లో తిరుమల కన్నా భక్తులు పెరుగుతారు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి రాబోవు రోజుల్లో తిరుమలేశుని కన్నా రద్దీ పెరుగుతుందని కాబట్టి ఇందుకు అనుగుణంగా అభివృద్ధి చేపట్టామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు. కనీసం 50వేల మంది రోజూ వస్తారని ఇందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేయాల్సి అవసరం ఉందన్నారు. ధర్మప్రచారానికి శ్రీకాళహస్తీశ్వరాలయానికి మరో ప్రచార రథాన్నిమంజూరు చేయాలని ఎంఎల్‌ఏ మంత్రి కొట్టు సత్యనారాయణ దృష్టికి తెచ్చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గుడిమల్లాం, బొక్కసంపాళెం, తొండమనాడు, వేయిలింగాల కోనలను పర్యాటక కేంద్రాలుగా ఉచిత బస్సులను కల్పించుటకు అనుమతించాలని ఎంఎల్ఏ కోరారు. ఇప్పటికే స్వర్ణముఖి ఆధునీకరణను రూ.7కోట్లు వెచ్చించామని మిగిలిన పనులకు ప్రభుత్వం ప్రత్యేక నిధి మంజూరు చేయాలని కోరారు.

**33 సంవత్సరాల్లో చేపట్టని రీతిలో అభిషేకాలు జరిపాం:** శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని దీర్ఘకాలం పరిపాలించిన పాలకులు చేపట్టని విధంగా తాము అధికారం చేపట్టిన తరువాత శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సహకారంతో 9 దేవాలయాలను జీర్ణోద్ధారణ గావించి కుంభాభిషేకాలు జరిపించామన్నారు. మరో ఆరు దేవాలయాల కుంభాభిషేకానికి సిద్ధం చేసామని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. అయితే తాము ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా కొన్ని సమస్యలు మీకు బహిరంగ సభలో చెప్పలేనని చైర్మెన్ మంత్రి దృష్టికి తెచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మృతి చెందిన నాగేంద్ర కుటుంబాన్ని ఆదుకోవాలని మంత్రికి విన్నవించారు.

**నభూతో అన్నట్లు స్వాగత ఏర్పాట్లు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ రాక సందర్భంగా గతంలో ఏ మంత్రికి ముఖ్యమంత్రికి లభించని స్వాగతంను స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఏర్పాటు చేసారు. సుమారు కిలో మీటర్ దూరంలో వేల బ్యానర్లు రోడ్డుకు ఇరువైపుల ఏర్పాటు చేసారు. గతంలో ఎవ్వరికి లభించని స్వాగతం కొట్టు సత్యనారాయణకు ఏర్పాటు చేసారు. అయితే ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్థానికులు కానీ, భక్తులు కాని లేదు.

కేవలం కళాకారులతోనే సభ జరగటం గమనించదగ్గ విషయం. మంత్రి రాక సందర్భంగా ఎప్పుడూ రద్దీగా ఉండే నాల్గవ గేటు గుండా ప్రవేశాలు నిషేధించారు. ఇక్కడున్న సుమారు వంద దుకాణాలను మూయించారు. దాంతో ఇంత హంగామా చేసి ఏం ప్రయోజనం అనే చర్చ చోటు చేసుకుంది. సభలో తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తి, దేవా దాయశాఖ కమిషనర్ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్ బాబు, శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓ కెవి సాగర్‌బాబు, ఆర్‌డిఓ కెయస్ రామారావు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



బుధవారం ముఖ్యమంత్రి జగన్‌ను సన్మానిస్తున్న స్వామినారాయణ్ ట్రస్టు సభ్యులు

## స్వామినారాయణ్ ట్రస్టు సభ్యులు సిఎం జగన్‌తో భేటీ

**విజయవాడ, ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని స్వామినారాయణ్ గురుకుల్ ట్రస్ట్ సభ్యులు, ప్రతినిధులు బుధవారం కలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్‌ను ఆయన కార్యాలయంలో స్వామినారాయణ్ గురుకుల్ ట్రస్ట్ సభ్యులు సుఖ్‌వల్లభ్ స్వామి, ధర్మ్‌సాగర్ స్వామి, మాజీ మంత్రి జలగం ప్రసాదరావు కలుసుకుని తిరుపతిలో వచ్చే నెలలో నారాయణ్ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్ శంకుస్థాపనకు ఆహ్వానించారు. స్వామినారాయణ్ గురుకుల్ ట్రస్ట్ ఎపిలో విశాఖపట్టణం, పులివెందుల, తిరుపతిల్లో అంతర్జాతీయ స్థాయిలో సంప్రదాయక విధానంలో పాఠశాలల ఏర్పాటుకు సిద్ధమైంది. వీటి గురించి ట్రస్టు సభ్యులు సిఎం జగన్‌తో కొద్ది సేపు మాట్లాడారు. తిరుపతి పాఠశాల శంకుస్థాపనకు తప్పని సరిగా రావాలని కోరారు.

సిఎం జగన్‌ను కలిసిన అనంతరం గురుకుల్ ట్రస్ట్ సభ్యులు సుఖ్‌వల్లభ్ స్వామి, ధర్మ్‌సాగర్ స్వామి మీడియితో మాట్లాడుతూ తమ గురుకుల్ గ్రూప్‌కి ఎపి, తెలం గాణ, మహారాష్ట్ర, గుజరాత్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్, న్యూఢిల్లీ, యూఎస్ఎ, యూకే, కెనడా, ఆస్ట్రేలియా లలో 53కుపైగా విద్యా సంస్థలు, 40 వేలమందికి పైగా విద్యార్థులు ఈ గురుకులాల్లో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. తమ పాఠశాలల్లో ఆధునీక విద్యతో పాటు, విలువలతో కూడిన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి బోధించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## సిపిఎస్ ఉద్యోగులకు 50 శాతం పెన్షన్

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** సిపిఎస్ (కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్) ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త ఉందని తెలిపింది. ప్రభుత్వం అమలు చేసే గ్యారంటీ పెన్షన్ స్కీం(జీపీఎస్)లో మరిన్ని ప్రయోజనాలు కలగనున్నాయి. రిటైర్‌మెంట్ నాటి బేసిక్ పేలో 50శాతం పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగి వార్షిక చెల్లింపుల్లో లోటు ఉంటే ప్రభుత్వమే భర్తీ చేయాలని నిర్ణయించింది. జిపిఎస్ ఉద్యోగులు జీవిత భాగస్వామికి 60 శాతం పెన్షన్, యాన్యుటిలో లోటు ఉంటే ప్రభుత్వమే భర్తీ చేయాలని నిర్ణయిం చింది. ద్రవ్యోల్భణం, అప్పటి ధరల ఆధారంగా బేసిక్ పే నిర్ధారించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సిపిఎస్ (కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్) ఉద్యోగులు తమకు గతంలో మాదిరిగా ఓటీఎస్‌ను వర్తింపచేయాలని ఆందోళన చేస్తున్నారు. ఈ క్రమంలో వారు ఓటిఎస్‌ను తిరిగి అమలు చేయాలని వారికి సిఎం జగన్ పాదయాత్ర సందర్భంలో విజ్ఞప్తి చేసారు. ఈ విషయంలో వారికి సిపిఎస్ రద్దు చేస్తామని సిఎం జగన్ వాగ్దానం చేసారు.

దీనికి సంబంధించి గతంలో ప్రభుత్వంతో ఉద్యోగ సంఘాలు జరిపిన సమావేశంలో ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేస్తామని వెల్లడించింది. జిపిఎస్ ప్రతిపాదన తెచ్చింది. దీనిపై ఉద్యోగ సంఘాలుతో చర్చలు జరిపింది. స్వయంగా ముఖ్యమంత్రి జగన్ ఉద్యోగులతో సిపిఎస్ స్థానే జిపిఎస్ అమలు చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటీఎస్‌తో సమాంతరం జిపిఎస్ ద్వారా ప్రయోజనం లభిస్తుంది.

## విద్యుత్తు శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల

# జీతం పెంపు

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం విద్యుత్తు శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. వారి ఉద్యోగుల జీతాలను భారీగా పెంచుతూ ఎపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎపిలో విద్యుత్తు శాఖ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు 37శాతం ప్రభుత్వం పెంచింది. ఈ మేరకు విద్యుత్తు శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసారు. ఈ నేపథ్యంలో 27వేల మంది విద్యుత్తు శాఖ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు లబ్ది చేకూరునుంది. సిఎం జగన్ సూచనలతో విద్యుత్తు శాఖ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతం రూ.21వేలు దాటింది. గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం కాంట్రాక్ట్ ఏజెన్సీలను ఆదేశించింది.

సుదీర్ఘకాలం నుంచి విద్యుత్తు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తమ జీతం పెంచాలని ఆందోళన చేస్తున్నారు. సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి వారికి వేతనాలను పెంచుతామని ఇంధనశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విద్యుత్తు శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనం పెంచుతామని వాగ్దానం చేసారు. ఆ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# వరలక్ష్మీవ్రతం పూజకు స్వయంగా, వర్చువల్‌లో రేపు ఆన్‌లైన్ టికెట్లు



## 25న తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వేడుకలు

**తిరుమల,ఆగస్టు 16ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో శ్రావణమాసంలో వచ్చేతొలిశుక్రవారం "వరలక్ష్మీవ్రతం"ఘనంగా నిర్వహించనున్నారు. 25వతేదీ ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వరలక్ష్మీవ్రతం నిర్వహిస్తారు. ఆరోజు సాయంత్రం 6 గంటలకు పద్మావతి అమ్మవారు స్వర్ణరథంపై ఆలయ మాడవీధులలో ఊరేగి భక్తులకు దర్శన మిస్తారు. ఈ వ్రతంలో పాల్గొనేందుకు 18న రేపు (శుక్రవారం)ఉదయం 9 గంటలకు ఆన్‌లైన్‌లో 150 టికెట్లు జారీ చేస్తారు. అలాగే తిరుచానూరు ఆలయం వద్ద ఉన్న కుంకుమార్చన కౌంటర్‌లో ఈనెల 24 వ తేదీ ఉదయం 9గంటలకు కరెంట్ బుకింగ్‌లో 150 టికెట్లు విక్రయిస్తారు. భక్తులు 1000రూపాయలు చెల్లించి టికెట్లు కొనుగోలు చేయవచ్చు. ఒక టికెట్‌పై ఇద్దరు గృహస్తులను అనుమతిస్తారు. శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా వర్చువల్ విధానంలో భక్తులు పాల్గొనేందుకు వీలుగా ఆగస్టు 18న ఉదయం 9 గంటలకు టిటిడి ఆన్‌లైన్ టికెట్లను విడుదల చేయనుంది. వర్చువల్ టికెట్లు పొందిన భక్తులకు ఈ నెల 26 నుంచి 90 రోజులలోపు అమ్మవారి దర్శనానికిఅనుమతిస్తారు.



## 22నుండి తిరుమలలో కారీరిష్టి, వరుణ యాగం

**తిరుమల,ఆగస్టు 16 ప్రభాతవార్తప్రతినిధి:** దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని... సకాలంలో మంచి వర్షాలు కురవాలని కలియుగప్రత్యక్షదైవం తిరుమలేశుని ప్రార్థిస్తూ ఈనెల 22వతేదీ మంగళవారం నుండి 26 వతేదీ శనివారం వరకు కారీరిష్టి యాగం, వరుణజపం, పర్జన్యశాంతి హోమాలు టిటిడి నిర్వహించనుంది. తిరుమల ధర్మగిరి వేదవిజ్ఞాన పీఠంలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 32 మంది వేద, శ్రౌత, స్మార్థపండితులు యాగ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈనెల 26న మహాపూర్ణాహుతి జరగనుంది. ధర్మగిరి వేద విజ్ఞానపీఠం ప్రిన్సిల్ కెఎస్ఎస్ అవధాని ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## స్నానానికి దిగి చిన్నారులు మృతి

### పెద్దరెల్లివీధిలో విషాదం

**శ్రీకాకుళం, ఆగస్టు 16 ప్రభాతవార్త:** పుట్టిన రోజు వేడుక ఆ ఇంట విషాదాన్ని నింపింది. నదిలో స్నానానికి దిగి చిన్నారులు మృత్యువాత పడ్డారు. ఒక్కసారిగా నది ఉధృతి పెరగడంతో నీటిలో కొట్టుకుపోయారు. స్థానికులు వారిని ఒడ్డుకు తీసుకువచ్చినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగి పోయింది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక రెల్లివీధిలోని బంధువుల ఇంటిలో పుట్టినరోజు వేడుకల కోసం విశాఖ ఎన్‌ఎడికి చెందిన కోన ఆనందరావు కుటుంబం ఇటీవల వచ్చింది. బుధవారం ఉదయం తన ఇద్దరు కుమారులు కార్తికేయ (11), గణేష్ గౌతమ్ (7)తో మరికొందరు బంధువులను వెంట పెట్టుకుని నాగావళి నదిలో స్నానానికి ఆనందరావు వెళ్లారు. ఒక్కసారిగా నది ఉధృతి పెరగడంతో ఆయన కుమారులు కార్తికేయ, గణేష్‌గౌతమ్‌లు ఆ ప్రవాహంలో కొట్టుకుపోయారు. పెద్దరెల్లివీధి యువకులు స్పందించి నదిలో దిగి కార్తికేయ, గణేష్ గౌతమ్‌లను ఒడ్డుకు చేర్చారు. స్థానికులు వెంటనే టూటౌన్ పోలీసులకు సమాచారం అందించారు.

కొనఊపిరితోఉన్న ఆ ఇద్దరినీ హుటా హుటిన రిమ్స్‌కు తరలించినా ఫలితం లేకపోయింది. అప్పటికే చిన్నారులు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఘటనా స్థలాన్ని టూటౌన్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై ఎస్.లక్ష్మణ రావులు పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేశారు. మృతదేహాలకు రిమ్స్ వైద్యులు పోస్టు మార్టం నిర్వహించారు. వేడుకకు వచ్చిన ఆనందరావు ఇంట విషాదం నెలకొంది.

## గ్రాండ్ ట్రంక్ రైలు మార్గంలో అభివృద్ధి పనులు..

### భారీ స్థాయిలో రైళ్ల రద్దు, మరికొన్ని పాక్షికం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 16 ప్రభాతవార్త:** దక్షిణాది నుంచి తూర్పు వెళ్లే గ్రాండ్ ట్రంక్‌ప్రధాన రైలు మార్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టినందున, దక్షిణాది ప్రాంతాల నుంచి తూర్పు వైపు వెళ్లే అనేక రైళ్ల రాకపోకలను రైల్వే శాఖ రద్దు చేసింది. అలాగే మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తూర్పు తీర రైల్వే జోన్, ఖుర్దా రోడ్డు డివిజన్ పరిధిలోని.. భువనేశ్వర్-మాంచేశ్వర్, హారిదాస్ పూర్-ధన్ మండల్ రైల్వే స్టేషన్‌ల మధ్య తాజా నిర్మాణం పూర్తి చేసిన మూడవ (ట్రిప్లింగ్) రైలు మార్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే ప్రీ-ఇంటర్ లాకింగ్/ ఇంటర్ లాకింగ్ పనుల వల్ల రైళ్ల రాకపోకల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. ఈ నెల 24 నుంచి 30 వరకు భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్లే నెంబర్ 11020 కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 22 నుంచి 28 వరకు ముంబై నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 11019 కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, ఈ నెల 24 నుంచి 30 వరకు భువనేశ్వర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17015/16 విశాఖ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 23 నుంచి 29 వరకు విశాఖపట్నం నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 22820 ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 24 నుంచి 30 వరకు భువనేశ్వర్ నుంచి విశాఖ పట్నం వెళ్లే నెంబర్ 22810 ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌ను భువనేశ్వర్-ఖుర్దారోడ్ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. అలాగే ఈ నెల 16 నుంచి 29 వరకు సికింద్రాబాద్ నుంచి హౌరా వెళ్లే నెంబర్ 12704 ఫలక్ నుమా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 17 నుంచి 30 వరకు హౌరా నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 12703 ఫలక్ నుమా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను బరంపురం-హౌరాల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

ఈ నెల 16, 19, 20, 23, 26 తేదీల్లో అమృతసర్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 20808 హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 18, 19, 22, 25, 26, 29 తేదీల్లో విశాఖపట్నం నుంచి అమృతసర్ వెళ్లే నెంబర్ 20807 హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను సంభల్పూర్, తిత్లాఘర్, రాయగడ, విజయనగరంల మీదుగా మళ్లించారు.

## విజన్ పేరిట చంద్రబాబు ప్రజలను వెర్రివాళ్లుగా మార్చాలనుకుంటున్నారు: మాజీమంత్రి పేర్ని నాని

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** విజన్‌లు పేరిట ప్రజలను వెర్రివాళ్ళుగా మార్చేందుకు అసెంబ్లీలో విపక్షనేత చంద్రబాబు చేసే ప్రయత్నాలు ఫలించవని మాజీ మంత్రి,.ఎంఎల్ఎ పేర్ని వెంకట్రామయ్య(నాని) అన్నారు. వైఎస్సార్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా మాట్లాడుతూ చంద్రబాబు 2047 విజన్ డాక్యుమెంట్ అని హడావిడి చేస్తున్నాడన్నారు. ఇండియా, ఇండియన్స్, తెలుగియన్ అని చంద్రబాబు అన్నారన్నారు. తాను అధికారంలోకి వస్తే విద్యుత్తు చార్జీలు తగ్గిసా_నన్నారు. మరి తన హయంలో విద్యుత్తు చార్జీలు తగ్గించమని ఆందోళనలు చేస్తే కాల్పులు చేయించిన వ్యక్తి చంద్రబాబు కాదా?అన్నారు. 22వేల విద్యుత్తు కొనుగోలు బకాయిలను ప్రజలపై పెట్టి వెళ్ళిన వ్యక్తి చంద్రబాబేనని విమర్శించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి రైతులకు ఉచిత విద్యుత్తు ఇస్తానంటే బట్టలు ఆరేసుకోవడానికి తీగలు పనికి వస్తాయ న్నారు. ప్రజలు ఈ విషయం ఎప్పటికి మరిచిపోలునన్నారు. విజన్ 2020లో వ్యవసాయాన్ని తగ్గిస్తానన్నారు. మరి ఇవాళ 63 శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారన్నారు. మరి చంద్రబాబు విజన్ ఏమైందన్నారు. ఎన్టీఆర్ గొప్ప నాయకుడని చంద్రబాబు పొగుడుతున్నారు. అలా అయితే ఎందుకు వెన్నుపోటు పొడిచారన్నారు. చంద్రబాబు తంతు ఉట్టికి ఎగరలేనమ్మ, ఆకాశానికి ఎగిరిందన్నట్లుగా ఉందని ఏద్దేవా చేసారు. 14ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు తాను పూర్తి చేసిన ఒక్క ప్రాజెక్ట్ పేరు అయినా చెప్పగలడా? చంద్రబాబు పథకం అని చెప్పటానికి ఒకటైనా ఉందా?, సొంత ఊరు నారావారి పల్లెలో అయినా ప్రభుత్వ స్కూల్‌ను బాగు చేసాడా?, ఒక్క కొత్త స్కూల్ అయినా తెరిచాడా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రభుత్వ స్కూళ్ళు మూసివేయడటమే చంద్రబాబు విజన్ అని



ఆరోపించారు. విద్యన వ్యాపారం చేసి, ప్రభుత్వ పాఠశాలలను నారాయణ విద్యాసంస్థకు అప్పగించిన ఘనత చంద్రబాబుదన్నారు. తన విజన్‌తో గతంలో చంద్రబాబు రాష్ట్రాన్ని లిటరసీ (అక్షరాశ్యత)లో లాస్ట్, స్కూల్ డ్రాపవుట్స్‌లో టాఫ్‌గా రాష్ట్రాన్ని మార్చారన్నారు. చంద్రబాబు ఎన్ని తిప్పలు పడ్డా అధికారంలోకి రాలేరన్నారు.


**IBC, 2016 క్రింద ఇ-వేలం విక్రయ ప్రకటన**

శారదాంబిక పవర్ ప్లాంట్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో), CIN U40100AP2004PTC050048
సమోదిత కార్యాలయం (MCA రికార్డుల ప్రకారం): ప్లాట్ నం.15, రాధా కృష్ణా నగర్ కాలనీ, కొన్నా వీధి దగ్గర, PSNMH స్కూల్ ఎదుట, శ్రీకాకుళం, ఆం.ప్ర. 532001లో
లిక్విడేటర్ యొక్క కార్యాలయం: గోమెడ్, 915, ఖేర్ ధరంపేట్, నాగపూర్-440010 MSలో

రుణం తీర్చలేని మరియు దివాళా కోడ్ 2016 ఏర్పాట్ల క్రింద C.P. (IB)-4/7/AMR/2021లో తేది 03.02.2023 ఉత్తర్వు ప్రకారం, గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ అమరావతి బెంచ్‌చే నియమింపబడిన లిక్విడేటర్‌చే, లిక్విడేషన్ ఎస్టేట్ యొక్క భాగం రూపంగా శారదాంబికా పవర్ ప్లాంట్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) యొక్క ఆస్తుల యొక్క విక్రయం. ఈ దిగువ సంతకందారునిచే లింక్ స్టార్ ఇన్ఫోసిస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఇ-వేలం ప్లాట్‌ఫాం https://www.eauctions.co.in/ ద్వారా విక్రయం నిర్వర్తించబడును.

| కార్యక్రమాల వివరాలు | తేదీ మరియు సమయం |
|---|---|
| ఆసక్తి వ్యక్తీకరణ/డాక్యుమెంట్‌ల సరఫరా మరియు దాఖలుకు చివరి తేదీ | శనివారం, 26-ఆగస్టు-2023 |
| అర్హత పొందిన బిడ్డర్‌ల ప్రకటన తేది | ఆదివారం, 27-ఆగస్టు-2023 |
| ఆస్తుల శ్రద్ధగా పరిశీలన లేదా తనిఖీ | 27వ ఆగస్టు, 2023 నుండి 3వ సెప్టెంబర్ 2023 వరకు (ఉ.10.00 గం.నుండి సా.5.00 గం.కు) |
| అర్హులైన బిడ్డర్‌లచే బయానా (EMD) డిపాజిట్‌కు చివరి తేది | సోమవారం, 04-సెప్టెంబర్-2023 |
| ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం | బుధవారం, 06-09-2023 (ఉ.11.30 గం. నుండి మ.01.30 గం.కు) 5 నిమిషం ఒక్కంటికీ పరిమితి లేని పొడిగింపుతో) |

విక్రయానికి ఆస్తుల మరియు సొత్తుల మూలాల వివరణ

| వివరణ | వివరణ | రిజర్వు ధర (INR) | బయానా మొత్తం దాఖలు | బిడ్ ఇంక్రిమెంటల్ విలువ |
|---|---|---|---|---|
| శారదాంబికా పవర్ ప్లాంట్ ప్రైవేట్ లిమిటెడ్-లిక్విడేషన్‌లో నిష్క్రమణ సంబంధిత ఆధారంగా | శారదాంబికా పవర్ ప్లాంట్ ప్రైవేట్ లిమిటెడ్-లిక్విడేషన్‌లో CD యొక్క అన్ని ఆస్తులు కలుపుకొని నిష్క్రమణ సంబంధిత ఆధారంపై, ఈ క్రింది వాటితో సహా కలుపుకొని 1) చంద్రపూర్ 442903, చిమూర్, చిమూర్ MIDC ప్రాంతం, ప్లాట్ నం.B1 వద్ద ఉన్న శాశ్వత స్వభావం గల ప్లాంట్ మరియు నాన్‌ప్లాంట్ భవనాలు నిర్మాణం మరియు సివిల్ కట్టడాలతో సహా కలిపి. 2) 10 MW బయోమాస్ ఆధారిత విద్యుత్ ప్లాంట్, దాని జనరేటర్‌ల ట్రాన్స్‌ఫార్మర్‌లు, కూలింగ్ టవర్‌లు, స్విచ్ గేర్‌లు ఇతరములు అన్నింటితో సహా. 3) రుణాలు మరియు అడ్వాన్స్‌లు, వ్యాపార స్వీకరణలు మరియు ఇతర ప్రస్తుత ఆస్తులు. | ₹9,63,00,000/- | ₹48,15,000/- | ₹10,00,000/- |

ఇ-వేలం, లింక్ స్టార్ ఇన్ఫోసిస్ ప్రైవేట్ లిమిటెడ్ సర్వీస్ ప్రొవైడర్ ద్వారా "ఏది ఎక్కడ ఎలా ఉన్నవీ" "ఏవి ఎలా ఉన్నవీ", "అక్కడ అలా" మరియు "రికోర్స్‌లేని బేసిస్"పై నిర్వర్తించబడును మరియు ఇ-వేలం విధాన సంబంధిత డాక్యుమెంట్ సర్వీస్ ప్రొవైడర్ https://www.eauctions.co.in/ వెబ్‌సైట్ వద్ద అప్‌లోడెడ్ అయిన దాని సమగ్ర నియమ నిబంధనలను తప్పనిసరిగా రిఫర్ చేయవలెను. సీరియస్ మరియు ఆసక్తి గల కొనేవారు ఎవరైనా వాటికి బిడ్‌ను దాఖలు చేయవచ్చును. ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ (లింక్ స్టార్ ఇన్ఫోసిస్ ప్రైవేట్ లిమిటెడ్) యొక్క తరపు వ్యక్తిని సంప్రదించండి. శ్రీ ఇస్తిహక్ అహ్మద్ / శ్రీ విజయ్ పిపాలియా, ఇ-మెయిల్: admn@eauction.co.in మొబైల్ నం: +91-9870099713.
లిక్విడేటర్ తరపు సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ సచిన్ మిశ్రా
ఇ-మెయిల్: liquidator.saradambika@gmail.com, మొబైల్ నం: +91-9175516744.

చారుదత్ మరాఠే, లిక్విడేటర్
మొబైల్: +91-9371432369.
శారదాంబిక పవర్ ప్లాంట్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
IBBI నమోదిత నం: IBBI/IPA-001/IP-P00350/2017-18/10651,
AFA చెల్లుబడి: 26.01.2024 వరకు

తేది: 16.08.2023 అడ్రస్: గోమెడ్, 915, ఖేర్ టౌన్, ధరంపేట్, నాగపూర్-440010 MS IN
ప్రదేశం: నాగపూర్ ఇ-మెయిల్ ID: liquidator.saradambika@gmail.com, charuduttm@yahoo.co.in

17-8Pg4 :Layout 1 1/1/02 6:16 AM Page 1



వార్త

నాలుకకు అతిగా స్వాతంత్ర్యం ఇస్తే అది నిన్నే ఖైదీగా చేయవచ్చు.

- ఫ్రాన్సిస్ క్వార్లెస్

# వన్యప్రాణులను కాపాడలేమా?

దేశంలో వన్యప్రాణుల సంరక్షణకు యేటా వేలాది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చిస్తున్నా ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. అన్నింటి కంటే ముఖ్యంగా యేడాదియేడాదికి అడవుల విస్తీర్ణం తగ్గిపోతుండడం,వన్యప్రాణులకే కాదు పర్యావరణానికి కూడా తీవ్ర విఘాతం కలుగుతుంది. ఈ అడవులనే స్థావరాలుగా చేసుకొని నివసిస్తున్న అనేక వన్యప్రాణుల పరిస్థితిప్రశ్నార్థకంగా మారుతున్నది. ఆహారం దొరక్క వన్యప్రాణులు జనారణ్యంలోకి ప్రవేశిస్తున్నాయి.మొన్నతిరుమల నడకదారిలో ఆరేళ్ల బాలిక చిరుత దాడిలో మరణించడంతో చర్చకు తెరలేచింది. అంతకుముందు జూన్‌లో నాలుగేళ్ల బాలునిపై చిరుత దాడిచేసింది. కానీ అదృష్టవశాత్తు ఆ దాడి నుండి గాయాలతో ఆ బాలుడు బయటపడ్డాడు. మంగళవారం మళ్లీ ఒక చిరుత శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంగణంలో తిరుగాడుతుండడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. అంతకుముందు తెలంగాణలో కొమురం భీం జిల్లా దహేగామ్ మండలం దిగడ గ్రామంలో 22 యేళ్ల యువకుడిపై పెద్దపులి దాడిచేసింది. ముగ్గురు స్నేహితులతో కలిసి చేపలు పట్టేందుకు సమీపంలో ఉన్న వాగు వద్దకు వెళ్లగా ఆ యువకుడిపై దాడికి యత్నించింది. చెట్టు ఎక్కేందుకు ఆ యువకుడు ప్రయత్నిస్తున్న సమయంలో వేగంగా వచ్చిన పులి విసిరిన పంజాకు తీవ్రగాయమై కిందపడ్డాడు. అతని మెడను నోట కరుచుకొని అడవుల్లోకి తీసుకువెళ్లింది. మిత్రులు గ్రామానికి వెళ్లి జనాన్ని తీసుకువచ్చి పెద్దపెద్ద శబ్దాలు చేయడంతో పులి వెళ్లిపోయినా ఆ యువకుడు అప్పటికే మరణించాడు. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాల్లో ఏనుగు గుంపులు ఆహారం కోసం వచ్చి గ్రామాలపై తరచుగా దాడులు చేస్తున్నాయి. అప్పుడప్పుడు ఏనుగుదంతాలను స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడుతున్నారు. మొన్న ఆ మధ్య నాలుగు ఏనుగుదంతాలతో పట్టుబడడంతో అటవీశాఖ అధికారులే విస్తుపోయారు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా నలభైకిపైగా ఏనుగులను వేటగాళ్లు మట్టుపెట్టినట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా క్రిమిసంహారక మందులు పేలుడు పదార్థాలతో ఏనుగులను చంపే కార్యక్రమం పెరిగిపోయింది. మూడేళ్ల క్రితం కేరళలో పాల్‌కాట్‌జిల్లాలో అట్టకుడి గ్రామం సమీప సైలెంట్‌వ్యాలీ అటవీ ప్రాంతం నుంచి పదిహేనేళ్ల చుని ఏనుగు ఆహారం కోసం వచ్చింది. తిండికోసం ఆకలికి ఏదైనా దొరుకుతుందని ఎదురుచూస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు పేలుడు పదార్థాలు కుక్కిన పైనాపిల్‌పండును ఏనుగుకు చూపించారు. ఆకలితో ఆ మూగజీవి దానిని నోటికందుకొని కొరకడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించి నోరు, దవడ, నాలుక పూర్తిగా ఛిద్రమైపోయాయి. ఆ గాయాల నొప్పి,మంట తాళలేక ఆ ఏనుగు పసిపాపలా అల్లాడిపోయింది. ఎలాంటి విధ్వంసానికి పాల్పడకుండా చల్లటినీరు కోసం గ్రామంలోని వీధుల గుండా పరుగెత్తి సమీపంలో ఉన్న విలియార్ నదిలో పడి గిలగిల్లాడుతూ ప్రాణాలు వదిలింది. ఆ అమాయక ఏనుగును క్రూరంగా అంతమొందించిన సంఘటన కలచివేసిందని, అమాయక జంతువుల హత్యను సాటిమానవుల హత్యగా భావించాలని చనిపోయిన ఏనుగుకు న్యాయం చేయాలని ప్రముఖ వ్యాపారవేత్త రతన్‌టాటా తన ట్విట్టర్‌లో పేర్కొన్నారు. బాలీవుడ్ నటులు, క్రికెట్ క్రీడాకారులు ఎందరో ఈ దుశ్చర్యకు పాల్పడిన నిందితులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వన్యప్రాణుల విభాగ నేరపరిశోధనా బృందం దర్యాప్తు చేపట్టనుందని కేరళ ప్రభుత్వం ప్రకటించింది. కొందరు అనుమానితులను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేశారు.అంతకముందు కూడా పల్లామ్ జిల్లా వదనపురం అడవుల్లో అలాగే నోటిపై తీవ్ర గాయాలతో ఒక ఏనుగు మరణించింది. మరొక ఏనుగుఆహారం కోసం వచ్చి బావిలో పడిపోయింది. అటవీశాఖ అధికారులు ఎంతో శ్రమించి కాపాడారు. ఏనుగులనే కాదు ఎన్నో వన్యప్రాణులు ఆహారంకోసం జనారణ్యంలోకి వచ్చేస్తున్నాయి. మరొకపక్క తెలంగాణలోనూ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తదితర రాష్ట్రాల్లోని అడవుల్లో పులుల వేట జరుగుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. ఉచ్చులద్వారానో, విద్యుత్ షాక్‌తోనో లేక మేకలు, గొర్రెలు లాంటి జంతువులను ఎరగావేసి వాటికి ప్లాస్టిక్ సంచుల్లో నింపిన క్రిమిసంహారక మందులను కట్టి మట్టుపెడుతున్నారు. అంతర్జాతీయంగా పులుల శరీర భాగాలకు గిరాకీ పెరుగుతుండడంతో ముఖ్యంగా దండకారణ్య ప్రాంతంలో పులుల వధ పెరిగిపోతున్నది.దేశవ్యాప్తంగా 2012 నుండి 2019 వరకు ఎనిమిదేళ్లలో 750పైగా పులులు మృతిచెందినట్లు జాతీయ పులుల సంరక్షణ సంస్థ గతంలో వెల్లడించింది. వీటిలో ప్రకృతి కారణంగా 369, అక్రమ వేటకు 168, అసహజ మరణాలతో 42బలయ్యాయని ఆ సంస్థ అధ్యయనంలో బయటపడింది. ఆ ఎనిమిదేళ్లలో అత్యధికంగా మధ్యప్రదేశ్‌లో 173, మహారాష్ట్రలో 125, కర్ణాటకలో 111,ఆంధ్రప్రదేశ్‌లో ఏడు,తెలంగాణలో ఐదు మృతిచెందినట్లు ఆ సంస్థ వెల్లడించింది. మరొకపక్క కలప స్మగ్లర్లు ముఖ్యంగా శేషాచలం అడవుల్లో మాత్రమే లభించే అరుదైన ఎర్రచందనం స్మగ్లింగ్ కూడా పెరిగిపోయింది. గతవారంలో కూడా పెద్దఎత్తున స్మగ్లర్లు పట్టుబడ్డారు. వాహనాలను కూడా సీజ్ చేశారు. మొత్తం మీద అటు కలప స్మగ్లర్లు, ఇటు వేటగాళ్ల ఉధృతి అడవుల్లో పెరిగిపోవడంతో ఎన్నో వన్యప్రాణులు అరణ్యాలను వదలి తప్పని పరిస్థితుల్లో ఆహారం కోసం మైదానప్రాంతాలకు వస్తున్నాయి. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అడవుల సంరక్షణపై దృష్టిసారించాలి. అవసరం అనుకుంటే చట్టానికి మరింత పదును పెట్టాలి.

మరణం కన్నా, మరణించబోతున్నామన్న భావన భయంకరమైనది.



హెన్రీఫీల్డింగ్

నిరుపేదల కష్టాలను చూచి ద్రవించే గుండె కలవాడే మహాత్ముడు. అది లేనివాడు దురాత్ముడు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు

### చట్టానికి తూట్లు

వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి వినియోగించుకోవడానికి ముందు ఆయావ్యక్తుల బేషరతు అంగీకారాన్ని కంపెనీలు తీసుకోవడం తప్పనిసరి అని 'డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్' చట్టం స్పష్టం చేస్తోంది. సదరు వ్యక్తులకు తమ వివరాలను దేనికోసం వినియోగిస్తున్నారన్న దానిపై కంపెనీలు పూర్తి స్పష్టత ఇవ్వాల్సి ఉంటుంది. దేనికోసం వివరాలను సేకరించారో ఆ పనికోసమే వినియోగించాలి. పనిపూర్తి అయిన తర్వాత ఆవివరాలను తొలగించాలి. అయితే వినియోగదారుల వ్యక్తిగత డేటాను అనధికారికంగా సేకరిస్తున్న కొన్ని సంస్థలు వాటిని ఇతర కంపెనీలకు అమ్ముకుంటూ డిపిడిపి చట్టానికి తూట్లు పొడుస్తున్నాయి. కొన్నిసార్లు ఈ డేటా విదేశాలకు కూడా అక్రమంగా తరలిపోయిందని పలు ఘటనలు తెలియచేస్తున్నాయి. కాబట్టి వినియోగదారుల వ్యక్తిగత డేటాను మరింత గోప్యనీయత తీసుకొచ్చే విధంగా చట్టం అమలు సాగాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రతినిధులకు విద్యార్హతలు అవసరం

పంచాయతీ నుండి పార్లమెంటు వరకు గల్లీ నుండి ఢిల్లీ వరకు 2024వ సంవత్సరంలో జరగబోయే ప్రతి ఎన్నికలలో గ్రామ మండల జిల్లా రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధుల నియోజకవర్గాలు స్థాయిలను బట్టి ప్రజాప్రతినిధులకు విద్యార్హతలు నిర్ణయించాలి. నిరక్షరాస్యులు ప్రజాప్రతినిధులుగా ఉన్నచోట సంక్షేమ పథకాలుఅభివృద్ధికుంటుపడుతుంది.కనుక తప్పనిసరిగా విద్యావంతులైన నిరుద్యోగులు ప్రజాసేవ ప్రజాప్రతినిధిగా ఎన్నిక కావడానికి సేవ చేయడానికి అవకాశం ఉంటుంది. అవినీతి నిర్మూలన జరుగుతుంది. సకాలంలో పనులు జరుగుతాయి.

-రాపాక రవీందర్, జనగాం

### పునర్విభజన చట్టంలో లొసుగులు

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఉన్న లొసుగుల కారణంగా సమస్యలు నానాటికీ జటిలమవుతూనే ఉన్నాయి. విభజన ప్రక్రియ పూర్తయిపదేళ్లు కావస్తున్నా, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలకు హక్కుల భంగం, ఆర్థిక నష్టమే మిగిలింది. గతంలో కొన్ని సందర్భాల్లో రెండు రాష్ట్రాలు సఖ్యతతోముందడుగు వేసినప్పటికీ కేంద్రప్రభుత్వం సహకరించని కారణంగా చట్టంలోని అనేక అంశాలు అపరిష్కృతంగానే మిగిలాయి. ఈ చట్టంలో అత్యంత కీలకమైన 9వ,10వ షెడ్యూల్డ్‌లో పేర్కొన్న సంస్థలు ఇంకా యుద్ధ వాతావరణంలోనే కొనసాగుతున్నాయి.

-ఆర్. శివకుమార్, సిద్ధిపేటజిల్లా

### బకాయిలకు మోక్షం ఎప్పుడు?

దాదాపు సంవత్సర కాలం నుండి ఉపాధ్యాయులకు చెల్లించవలసిన సిపిఎస్ ఉద్యోగులకు ఇచ్చేటటువంటి 90శాతం నగదు డిఏ మూడు విడతలుగా ఇచ్చే బకాయిలు, సంవత్సరకాలమైన ఇంకా మంజూరు కాలేదు. పిఆర్‌సి బకాయిలు కేవలం నాలుగు విడతలుగానే ఇచ్చారు. దాదాపు అవి కూడా పెండింగ్ ఉద్యోగులకు ఇచ్చే మెడికల్ బిల్లులు, సరెండర్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. వీటి చెల్లింపులు ఎప్పుడు? అర్థంకాని పరిస్థితి ఉంది. ట్రెజరరి అధికారులు కూడా సమాచారం ఇవ్వడం లేదు. ఆర్థికశాఖ నుండి క్లియరెన్స్ వచ్చినా కూడా బిల్లులు చెల్లించడం లేదు. ఎన్నికలు తరముకొస్తున్నవేళ, ఇకనైనా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా అధికారులు స్పందిస్తే బాగుంటుంది.

-యాదవరం చంద్రకాంత్ గౌడ్, హైదరాబాద్

### మండల కేంద్రాల్లో బస్టాండ్లు?

తెలంగాణలో ఈమధ్యకాలంలో జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆర్టీసీ కార్మికులను పర్మినెంట్ చేయడం జరిగింది. ఇంతకాలం ఒక సంస్థగానే సేవలందించిన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే క్రమంలో రాష్ట్రగవర్నర్ తమిళిసై బిల్లును మొదటిగా ఆపినతర్వాత ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి మండల కేంద్రంలో తప్పనిసరిగా ప్రయాణికుల సౌకర్యార్థం తప్పనిసరిగా బస్టాండ్‌ఉండే విధంగాచూడాలి.బస్టాండ్ లేని మండలాలను గుర్తించి,నిధులు మంజూరు చేయాలని ప్రయాణికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతిపల్లెకు బస్సు సౌకర్యం కల్పించాలి. ప్రయాణికులకు సంబంధించిన రాయితీ కల్పించాలి. విద్యార్థులకు, వికలాంగులకు, వృద్ధులకు రాయితీ కల్పించాలి. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో గ్రామ సర్పంచ్ సహకారంతో బస్ షెల్టర్ కూడా నిర్మించే విధంగా కృషి చేయాలి.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### ఆర్థికవృద్ధిరేటు ఎక్కువే!

జాతీయ గణాంక కార్యాలయం గత ఆర్థిక సంవత్సరంలో మన దేశఆర్థికవృద్ధి రేటు ఏడుశాతంగా ఉంటుందని వేసిన అంచనాలకు మించాయని, మనదేశం ప్రపంచం లోనే అత్యంత వేగవంత వృద్ధిని నమోదు చేస్తున్న వర్ధమాన దేశంగా మారిందని ఇటీవల విడుదల చేసిన అధికార గణాంకాలు స్పష్టం చేశాయి. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ స్పందిస్తూ భవిష్యత్తులోనూ ఆర్థిక వ్యవస్థకు డోకా ఉండదని దీమా వ్యక్తం చేయడం చాలా హర్షణీయం.

-డి.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'నాలెడ్జ్ సొసైటీ' దేశసమగ్రాభివృద్ధికి గీటురాయి

**ఉన్నత విద్యతోపాటు పారిశ్రామిక అవసర నైపుణ్యాలను కల్పించడంలో మన యూనివర్సిటీలు వెనుకబడి ఉన్నాయనే అపవాదును మూటకట్టుకుంటున్నాయి. ఆధునిక ఉద్యోగసాధన నైపుణ్యాలను అందివ్వని ఉన్నతవిద్య వాసనలేని మల్లెపువ్వు లాంటిందని, నిష్ప్రయోజనమైన విజ్ఞానమని గమనించాలి. అపార యువశక్తి అనబడే మానవ వనరుల ఆస్తిని కలిగి ఉన్న భారతంలో ఉన్నత విద్య పూర్తి చేసిన యువతలో కార్పొరేట్ ఆశిస్తున్న టెక్నికల్, నాన్‌టెక్నికల్ స్కిల్స్ పెంపొందిస్తే రానున్న దశాబ్దకాలంలో ప్రపంచ దేశాలకు ఇండియా యువ నైపుణ్య వితరణ కేంద్రంగా నిలుస్తుందన డంలో అతిశయోక్తి లేదు.**

డా.బుర్ర మధుసూదన్‌రెడ్డి

సామాజిక, ఆర్థిక, సాంకేతిక అభివృద్ధికి ఉన్నత విద్య మాత్రమే పునాది అని, ఆ విజ్ఞాన సమాజ (నాలెడ్జ్ సొసైటీ) కృషి మాత్రమే దేశ సమగ్రాభివృద్ధికి గీటురాయని మానవాళి గత చరిత్ర రుజువు చేస్తున్నది. గత 76 ఏళ్లుగా స్వతంత్ర భారతంలో ఉన్నత విద్యారంగంలో పలు సకారాత్మక మార్పులు జరిగినప్పటికీ ప్రయోగశాల నైపుణ్యాలు, అనువర్తిత శాస్త్ర వైజ్ఞానిక విజ్ఞానం, ఇన్నోవేషన్, సృజనశీలత (క్రియేటివిటీ),నూతన ఆవిష్కరణ (డిస్కవరీ) లాంటి ముఖ్యమైన రంగాల్లో అభివృద్ధి చెందిన దేశాలకన్నా దిగువన యువభారతం ఉందని విశ్లేషణలు తెలుపుతున్నాయి. ఉన్నత విద్యారంగంలో సమూల మార్పుల లక్ష్యంగా అనేక కమిటీలు, కమిషన్స్ ఏర్పాటు కావడం, నివేదికలు సమర్పించడం, అందులో కొన్నింటిని అమలుచేయడం, సకారాత్మక మార్పుల ఫలితాలు బయటపడుతూనే ఉన్నాయి. 1948-59లో సర్వేపల్లి రాధాకృష్ణన్ నేతృత్వంలో 'యూనివర్సిటీ విద్యా కమిషన్' 1964-66లో 'కొఠారీ విద్యా కమిషన్', 2013లో రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ (రూసా)' లాంటివి మన ఉన్నత విద్యకు కాలానుగుణ మార్పులను చూపడం జరిగింది. రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగానికి జిడిపిలో ఇజ్రాయిల్ 4.3 శాతం, కొరియా 4.2 శాతం,అమెరికా 2.8 శాతం,చైనా 2.1 శాతం నిధులు వెచ్చిస్తుండగా ఇండియాలో మాత్రం 0.7శాతం వరకు మాత్రమే నిధులు కేటాయించడం జరుగుతున్నది. ఉన్నత విద్యలో పరిశోధనలు, అధ్యయనాలు, ఆవిష్కరణలు, సాంకేతిక నైపుణ్య బోధనలు, పేటెంట్లు, జర్నల్స్‌లో ముద్రిత పరిశోధన వ్యాసాలు, పిహెచ్‌డి పట్టాల సంఖ్య లాంటివి కొలమానాలుగా నిలుస్తున్నాయి. నేటికీ చైనాలో 6,07,758 (37.8 శాతం) పేటెంట్లు గ్రాంట్ కాగా, యూయస్‌లో 2,86,205 (17.8 శాతం) పేటెంట్లు, జపాన్‌లో 2,56,890 (16.0 శాతం) పేటెంట్లు, దక్షిణ కొరియాలో 1,56,972 (9.8శాతం) పేటెంట్లు గ్రాంట్ అయ్యాయి. ఇప్పటి వరకు ఇండియాలో 31,261 పేటెంట్లు మాత్రమే గ్రాంట్ కావడం మన ఉన్నత విద్యలో లోపంగా తోస్తున్నది. 2022లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 5.14 మిలియన్ల పరిశోధనా వ్యాసాలు వివిధ జర్నల్స్‌లో ముద్రితం కాగా అందులో చైనాలో 7,44,042 పేపర్స్/వ్యాసాలు, యూఎస్‌లో 6,24,554 పేపర్స్, యూకెలో 1,98,500 వ్యాసాలు, ఇండియాలో 1,19,590 పరిశోధనా వ్యాసాలు ముద్రితం అయ్యాయి. ప్రపంచంలో దాదాపు 206 దేశాలుండగా అందులోని 15 దేశాల్లో మాత్రమే 76 శాతం వరకు పరిశోధన వ్యాసాలు ముద్రితమవుతున్నాయి. ప్రజా సమస్యలను శాస్త్రీయంగా అర్థం చేసుకొని, తమ పరిశోధనల ద్వారా చక్కటి పరిష్కారాలు చూపడంలో నూతన ఆవిష్కరణల్లో అత్యున్నత డాక్టరేట్ పట్టాలు పొందిన శాస్త్రజ్ఞులు ముందుంటారు. ఉన్నత విద్యపొందిన జనాభాలో పిహెచ్‌డి పూర్తి చేసిన శాస్త్రజ్ఞుల సంఖ్యలో స్లోవియా (దాదాపు ఐదుశాతం జనాభా)స్విడ్జర్లాండ్ (3 శాతం జనాభా), లగ్జెంబర్గ్ (2 శాతం), యూయస్ (2 శాతం జనాభా), స్వీడెన్ (2శాతం జనాభా) యూకె (2శాతం), జర్మనీ (2 శాతం),



ఆస్ట్రేలియా (2శాతం), ఇజ్రాయిల్ (2శాతంలోపు) ఫిన్‌లాండ్ (2శాతం లోపు) తొలి పదిస్థానాల్లో ఉండగా, ఇండియాలో ప్రతియేటా దాదాపు 24వేల డాక్టరేట్ పట్టాలు మాత్రమే (జనాభాలో అతి తక్కువ శాతం) పొందిన విద్యావంతులు ఉంటున్నారు. అదే కాకుండా ఇండియాలో డాక్టరేట్ కోర్సుల్లో నమోదైన యువతలో 10 శాతం వరకు మాత్రమే పూర్తి చేసి అత్యుత్తమ విద్య పట్టాలైన పిహెచ్‌డిలు పొందుతున్నారు. అత్యధిక సంఖ్యలో పిహెచ్‌డి పట్టాలు పొందిన జాబితాలో అమెరికా 68వేలతో తొలిస్థానంలో ఉండగా, ఇండియా 24వేలతో 4వస్థానంలో ఉన్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. మనదేశంలో 2019-20 విద్యాసంవత్సరంలో 2,02,550 మంది యువత పిహెచ్‌డిలో ప్రవేశం పొందగా అందులో 38,986 మంది మాత్రమే కోర్సును పూర్తి చేసి డాక్టరేట్ పట్టాలు పొందారని తెలుస్తున్నది. మనదేశంలో 1043 విశ్వ విద్యాలయాలు,43,343 స్వయం ప్రతిపత్తి కళాశాలలు, 11,779 ఇతర విద్యాసంస్థలు ఉండగా అందులో 2.7శాతం ఉన్నత విద్యా సంస్థల్లో మాత్రమే పిహెచ్‌డి ప్రోగ్రామ్స్ అనుమతించబడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల్లో 29.8 శాతం, ఐఎన్ఐ సంస్థల్లో 23.2 శాతం, డీమ్డ్ యూనివర్సిటీల్లో 13.9 శాతం,సెంట్రల్ యూనివర్సిటీల్లో 13.6 శాతం యువత మాత్రమే పిహెచ్‌డి పట్టాలు పొందుతున్నారు. భారత ఉన్నత విద్యాసంస్థలు తమ సిలబస్‌కు పరిమితమై విద్యాబోధనతోనే చేతులు దులుపుకుంటున్నట్లు కార్పొరేట్/ పరిశ్రమలతో అనుసంధానానికి దూరంగా ఉంటూ అనువర్తిత విద్యకు సమాధులు కడుతున్నాయి. ఉన్నత విద్యతోపాటు పారిశ్రామిక అవసర నైపుణ్యాలను కల్పించడంలో మన యూనివర్సిటీలు వెనుకబడి ఉన్నాయనే అపవాదును మూటకట్టుకుంటున్నాయి. ఆధునిక ఉద్యోగసాధన నైపుణ్యాలను అందివ్వని ఉన్నతవిద్య వాసనలేని మల్లెపువ్వు లాంటిందని, నిష్ప్రయోజనమైన విజ్ఞానమని గమనించాలి. అపార యువశక్తి అనబడే మానవ వనరుల ఆస్తిని కలిగి ఉన్న భారతంలో ఉన్నత విద్య పూర్తి చేసిన యువతలో కార్పొరేట్ ఆశిస్తున్న టెక్నికల్, నాన్‌టెక్నికల్ స్కిల్స్ పెంపొందిస్తే రానున్న దశాబ్దకాలంలో ప్రపంచ దేశాలకు ఇండియా యువ నైపుణ్య వితరణ కేంద్రంగా నిలుస్తుందనడంలో అతిశయోక్తి లేదు. నూతన విద్యావిధానం 2020లో నిర్దేశించిన పరిశోధనలు/ఇన్నొవేషన్స్ ప్రాధాన్యాలకు అనుగుణంగా పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు నాణ్యమైన ప్రయోగశాలలు/ పరిశోధనలకు ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, గుణాత్మక పరిశోధనలు, ఇన్నొవేషన్‌సెంటర్లు, క్రియేటివిటీ కౌన్సిల్స్, ఇండస్ట్రీ, అకడమియా అనుసంధానాలు లాంటివి తక్షణావసరాలని గమనించి, ప్రభుత్వాలు ఉదారంగా నిధులు కేటాయించి, దేశ నాలెడ్జ్ సొసైటీ ఏర్పాటులో కృషి చేయాలి. విశ్వాన్నే కుగ్రామంగా మార్చిన అంతర్జాల విప్లవంలో భారతీయ విశ్వవిద్యాలయాలకు పరిమిత స్వేచ్ఛలను కల్పిస్తూ విదేశాల్లో స్టార్ట్-అప్ ఇంక్యుబషన్ సెంటర్లు, టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్లు, నవ్యవిజ్ఞాన సృష్టికి పరిశోధనా కేంద్రాల ఏర్పాటుకు నూతన దారులు తెరవాల్సిన సమయం ఆసన్నమైనది.కేంద్రప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడాస్థానిక సమస్యల పరిష్కారాలకు ఉన్నత విద్యలో పరిశోధనలకు భారీ నిధులను కేటాయిస్తూ, నాలెడ్జ్ సొసైటీ స్థాపనలో తమవంతు కర్తవ్యాలను నిర్వహించాలి. ప్రపంచ మానవాళి సుఖసరళ జీవనానికి, విలక్షణ ఆలోచనలు అంకురించడానికి సృజనను జోడించి ప్రపంచ గమనాన్ని మార్చడానికి 'నాలెడ్జ్ స్కిల్ సొసైటీ' మాత్రమే ఏకైక మార్గమని ఇప్పటికైనా కళ్లు తెరిచి యువత భారతానికి వెలుగుల భవితను ప్రదానం చేయాలి. ●

# మద్యం మత్తుకు చిత్తవుతున్న యువత!

మోటె చిరంజీవి

ప్రస్తుత పరిస్థితుల్లో మనదేశ యువత మద్యం మత్తుతోపాటు ధూమపానం, గంజాయి, ఇతర హానికర పదార్థాలను సేవించడం వల్ల ఆరోగ్యాలు చిన్నతనంలోనే చిత్తవుతున్నాయి. 15-24 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న యువతపై మద్యం, మత్తుపదార్థాలు, ధూమపానం తదితర వ్యసనాల ప్రభావం గూర్చి ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. డబ్ల్యూహెచ్‌వో అంచనాల ప్రకారం 15-19 మధ్య వయస్సు ఉన్న యువతలో ప్రతి నలుగురిలో ఒకరు మద్యం ఆల్కాహాల్ సేవిస్తున్నారు. 15-19 ఏళ్లమధ్య వయస్సులో డ్రగ్స్ తీసుకునే వారిలో ఎక్కువగా గంజాయిని సేవిస్తున్నారు. ఇక 15-16 వయస్కుల్లో ప్రతి 20 మందిలో ఒకరు అంటే ఐదు శాతం మేర గంజాయి సేవిస్తున్నారు. 13-15 ఏళ్ల వయసు ఉన్న వారిలో 10 మందిలో ఒకరు ధూమపానం చేస్తున్నారు. అనేక ఆరోగ్య సమస్యల బారినపడి 14-19 మధ్య అమ్మాయిల్లో ప్రతి వెయ్యి మందిలో 41 మంది గర్భందాలుస్తున్నారు. దాంతో అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. దేశంలో సుమారు 100 మిలియన్ల మంది మాదకద్రవ్యాలకు బానిసలు కాగా గత ఎనిమిదేళ్లలో భారతదేశంలో మాదకద్రవ్యాల వినియోగం 70 శాతం పెరిగింది. సాంప్రదాయక అంచనా ప్రకారం ఐక్యరాజ్యసమితి భారతదేశంలో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి గురైన వారిలో 13 శాతం మంది 20 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నారని కనుగొంది. మితమైన మద్యపానం చేసేవారిని ప్రొఫైలింగ్ చేస్తూ పరిశోధకులు వారు 'సంపన్నులుగా ఉంటారు, వ్యాయామం చేయడానికి, ఆరోగ్యకరమైన ఆహారం తినడానికి ఎక్కువ అవకాశం ఉంది. అధిక బరువు కలిగి ఉంటారు. వారికి మంచి దంతాలు కూడా ఉంటాయి. మితమైన, లేదా తక్కువ స్థాయి మద్యపానం ప్రయోజనకరమైన ప్రభావాలకు ఎటువంటి మంచి ఆధారాలు లేవు.



ప్రస్తుత పరిస్థితుల్లో మనదేశ యువత మద్యంమత్తుతోపాటు ధూమపానం, గంజాయి, ఇతర హానికర పదార్థాలను సేవించడం వల్ల వాళ్ల ఆరోగ్యాలు చిన్నతనంలోనే చిత్తవుతున్నాయి. 15-24 ఏళ్లమధ్య వయస్సు ఉన్న యువతపై మద్యం, మత్తు పదార్థాలు, ధూమపానం, తదితర వ్యసనాల ప్రభావం గూర్చి ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది.ఐక్యరాజ్యసమితి భారత దేశంలో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి గురైన వారిలో 13 శాతం మంది 20 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నారని కొనుగొంది. ఎక్కువ శాతం విద్యార్థులు మద్యానికి బానిసై తమ కుటుంబాలకు దూరమవుతున్నారు. చేతికందిన కొడుకు చేజారుతున్నాడని బాధపడుతున్నారు. మత్తు మాదకద్రవ్యాలకు అలవాటుపడి వాటిని పొందడానికి ఎంతకైనా బరితెగిస్తూ డబ్బులు దొరకనప్పుడు చోరీల బాటపడి జీవితాన్ని జైలుపాలు చేసుకుంటున్నారు. మద్యం మత్తుకు అలవాటైనటువంటి వారు కన్న తల్లిదండ్రులను, భార్యను, పిల్లలను ఇబ్బందులు పెట్టి ఆ క్షణికావేశంలో వారి ప్రాణాలను సైతం తీస్తున్నారు. తల్లిదండ్రులు మాదకద్రవ్యాల, మద్యపానం అలవాట్ల నుండి పిల్లలను దూరం ఉంచాలి. పిల్లలు ఇంట్లో ఏం చేస్తున్నారో నిఘా ఉంచాలి. బీడీ, సిగరెట్, పొగాకు వంటి వాటికి కూడా దూరం ఉంచాలి. చెడు వ్యసనాలకు పోకుండా, చెడుదోస్తానాలకు పోకుండా చూసుకోవాలి. క్రీడలు, పఠనం, మ్యూజిక్ వంటి వాటికి ప్రోత్సహించాలి. ఆటలు ఆడితే ఫిట్‌నెస్ పెరుగుతుంది. ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటే మనసు రిలాక్స్ అవుతుంది. టార్గెట్ పెట్టుకొని చదువులో ముందుకు వెళ్లాలి తప్ప టార్గెట్ లేకుండా ముందుకు వెళ్లకూడదు. సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవాలి. వాటిని ఆచరించాలి. భవిష్యత్ కోసం ప్రణాళికబద్ధంగా కష్టపడితే వారు అనుకున్న విధంగా గమ్యాలను చేరి వారి భవిష్యత్తుకు వారే విధాతలవుతారు. ●

# భారత్,పాక్ మధ్య చిచ్చుపెట్టిన సరిహద్దు విభజన

రామ కిష్టయ్య సంగన భట్ల

రాడ్ క్లిఫ్ రేఖ అంటే చాలా మందికి తెలియకపోవచ్చు. అది భారత, పాకిస్థాన్ మధ్య విభజనరేఖ. సర్ సిరిల్ రాడ్ క్లిఫ్ నేతృత్వంలోని సరిహద్దుల కమిషన్ ఈ రేఖను నిర్ధారించింది. రాడ్ క్లిఫ్‌రేఖ 1947 ఆగస్టు 17న భారత దేశ విభజన అనంతరం భారత్, పాకిస్థాన్‌ల నడుమ సరిహద్దురేఖగా ఏర్పరచారు. భారత్‌లో బ్రిటిష్ రాజ్యం మరో నెల రోజుల్లో, అంటే 1947 ఆగస్టు 15న ముగుస్తుందని భారత స్వాతంత్ర్యం చట్టం, 1947 ద్వారా బ్రిటిష్ పార్లమెంట్ 1947 జులై 15న పేర్కొంది. భారతదేశాన్ని రెండు భాగాలుగా విభజించాలని కూడా అది వివరించింది. పాకిస్థాన్ ముస్లింల రాజ్యంగా కొనసాగాలని, అదే సమయంలో భారత్ హిందూ మెజారిటీతో కూడిన లౌకిక రాజ్యంగా ఉండాలని ఉద్దేశించారు. ఉత్తరాదిన ఉన్నముస్లిం ప్రాబల్య ప్రాంతాలు పాకిస్థాన్‌గా రూపుదిద్దుకోవాలని నిర్ణయించారు. బలూచిస్థాన్ (విభజనకు ముందు 91.8 శాతం ముస్లిం జనాభా) సింధ్ (72.7 శాతం ముస్లిం జనాభా) ప్రావిన్సులను పూర్తిగా పాకిస్థాన్‌కు కేటాయించారు. అయితే ఈశాన్య బెంగాల్ (54.4 శాతం ముస్లింలు), వాయవ్యాన పంజాబ్ (55.7 శాతం)ప్రావిన్సుల్లో పూర్తిగా ముస్లిం మెజారిటీ లేకపోయింది. దాంతో పంజాబ్ పశ్చిమభాగం పశ్చిమ పంజాబ్‌గా మారింది. తూర్పు ప్రాంతం పంజాబ్‌రాష్ట్రం పేరుతో భారత్‌లో అంతర్భాగమైంది.బెంగాల్ కూడా అదేమాదిరిగా తూర్పు బెంగాల్ పాకిస్థాన్‌లో పశ్చిమ బెంగాల్లో భారత్‌లో విలీనమైంది. ఇక పంజాబ్‌లో జనాభా విస్తృతి సంక్లిష్టంగాఉంది. దాంతో దాన్ని హిందూ, ముస్లిం, సిక్కుల ప్రాంతాలుగా స్పష్టంగా విభజించలేని పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా మహ్మదాలీ జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్, జవహర్‌లాల్‌నెహ్రూ, పటేల్ సారథ్యంలోని భారత జాతీయ కాంగ్రెస్, బ్రిటిష్ వారందరినీ సంతృప్తిపరిచే విభజన ప్రణాళిక కూడా ఏదీ లేకపోయింది. వీలైనంత త్వరగాభారత జాతీయ కాంగ్రెస్, బ్రిటిష్ వారందరినీ సంతృప్తిపరిచే విభజన ప్రణాళిక కూడా ఏదీ లేకపోయింది. వీలైనంత త్వరగా భారత్‌ను విడిచి వెళ్లిపోవడమనే బ్రిటిష్ ప్రభుత్వ తక్షణావసరాల కారణంగా ఐక్యరాజ్య సమితి వంటి బయటి సంస్థల నిపుణులకు సరిహద్దు నిర్ణయ ప్రక్రియలో భాగస్వామ్యం లేకపోయింది. భారత్ వైస్రాయిగా పనిచేసిన లార్డ్ వేవెల్, అంతకుముందు 1947 ఫిబ్రవరిలో లార్డ్ లూయిస్ మౌంట్బాటెన్‌అప్పటికే ఒక సరిహద్దు రేఖను సిద్ధం చేశారు. రెండు దేశాలకు ఏయే ప్రాంతాలను అప్పగించాలో ఇదమిత్థంగా నిర్ధారించేందుకు 1947 జూన్‌లో సర్ సిరిల్ రాడ్ క్లిఫ్‌ను బెంగాల్, పంజాబ్ సరిహద్దు కమిషన్లు రెండింటికి ఛైర్మన్‌గా బ్రిటన్ నియమించింది. పంజాబ్‌లో ముస్లిం, ముస్లిమేతర మెజారిటీ ప్రాంతాలను వీలైనంత స్పష్టంగా విడదీస్తూ ఇరు ప్రాంతాల మధ్య సరిహద్దులను నిర్ధారించాల్సిందిగా కమిషన్‌కు సూచనలందాయి. 1947 జులై 8న ఢిల్లీలో అడుగు పెట్టిన రాడ్ క్లిఫ్ ఆగస్టు 12 నాటికి పూర్తిచేశారు. భారత్ గురించి ఏ మాత్రం తెలీకుండా చివరకు బెంగాల్, పంజాబ్ ప్రాంతాలు ఎక్కడ ఉంటాయో కూడా తెలీకుండానే రాడ్ క్లిఫ్ దేశ విభజనను పూర్తి చేయడం



విశేషం. భారత్ గురించి ఏమాత్రం అవగాహన లేని వ్యక్తి, తనకు చెప్పిన పనిని చెప్పినట్లుగా చేయడం, అందుకు తనకున్న అవగాహనతో గీసిన గీతలు, నిర్ణయించిన హద్దులు, కోట్లాది మంది ప్రజల బతుకుల్ని, భవిష్యత్తును నిర్దేశించాయి. భారీ మారణహోమానికి కారణమయ్యాయి. జులై 8న భారత్ వచ్చాక రాడ్ క్లిఫ్‌కు సరిహద్దు నిర్ణయానికి కేవలం ఐదు వారాలు మాత్రమే ఇచ్చారు. అంత తక్కువ కాలవ్యవధి ఇవ్వడాన్ని ఆయన అభ్యంతరం పెట్టారు. కానీ ఆగస్టు 15న భారత్ నుంచి బ్రిటిష్ వారు వెళ్లిపోయేలోపే ఈ పని పూర్తవ్వాలని ఇరు వర్గాలూ పట్టుబట్టాయి. దాంతో మరో అవకాశం లేకపోయింది. ఈ తక్కువ డెడ్‌లైన్ షరతు మీదే మౌంట్బాటెన్ భారత వైస్రాయి పదవిని అంగీకరించారు. ఈ నిర్ణయాన్ని బ్రిటిష్‌వారు వెళ్లిపోవడానికి కేవలం రెండురోజుల ముందే తీసుకున్నారు. కానీ రాజకీయ కారణాలవల్ల ఆగస్టు 17 దాకా అంటే భారత్, పాకిస్థాన్లకు స్వాతంత్ర్యం ఇచ్చిన రెండు రోజుల దాకా దాన్ని బయట పెట్టలేదు. రాడ్ క్లిఫ్ తన నియామకానికి ముందు భారత్‌ను ఒక్కసారి కూడా సందర్శించలేదు. ఆయన వ్యక్తిగత కార్యదర్శి క్రిస్టోఫర్ బీమంటకు మాత్రమే పంజాబ్ జీవన విధానం, అక్కడి యంత్రాంగాన్ని గురించిన అవగాహనం ఉంది. తన వ్యవహారాల్లో పూర్తి పారదర్శకత ఉందని నిరూపించుకోవడానికి గాను కనీసం వైస్రాయి మైంట్బాటెన్ కూడా కలవకుండా రాడ్ క్లిఫ్ పూర్తి దూరం పాటించారు. రాడ్ క్లిఫ్‌కు కేవలం నెల రోజుల వ్యవధి మాత్రమే ఉండటంతో అనుకూలంగా గ్రామాలను విభజించడానికి జాగ్రత్తలు తీసుకునే అవకాశం చిక్కలేదు. ఆయన నిర్ధారించిన సరిహద్దు అస్తవ్యస్తమైంది. కొన్ని ప్రాంతాల మధ్య నుండి కాకనేరుగా వాటి మీదుగా వెళ్లింది. విభజన రేఖ ఒకేఇంట్లో కొన్ని గదుల్ని భారత్‌కు, మరికొన్ని గదుల్ని పాకిస్థాన్‌కు కూడా కేటాయిస్తూ సాగిన ఉదంతాలు కోకొల్లలుగా ఉండటం గమనార్హం. రాడ్ క్లిఫ్ తాను భారత్ నుంచి వెళ్లేముందు ఈ ప్రక్రియకు సంబంధించిన అన్ని పత్రాలనూ నాశనం చేశాడు. ఆయన స్వాతంత్ర్యం దినం రోజునే భారత్ విడిచి వెళ్లిపోయాడు. తాను నిర్ణయించిన సరిహద్దులను సాధికారికంగా ప్రకటించడానికి కూడా ముందేదేశాన్ని వదిలాడు.విభజన అనంతరం సరిహద్దు రేఖల నిర్ణయాన్ని అమలు చేసుకోవాల్సిన బాధ్యత భారత, పాకిస్థాన్ ప్రభుత్వాలపై పడింది. 1947 ఆగస్టు 15న తాము సరిహద్దులకు ఏవైపుకు చెందామన్నది అక్కడి గిరిజనుల్లో చాలామందికి తెలియకపోవడాన్ని బట్టి ఎంత అవగాహనారాహిత్యంతో విభజించారో అర్థం చేసుకోవచ్చు. చివరికి విభజన అమలు సందర్భంగా ఉపఖండంలో దాదాపు 1.4 కోట్ల మంది ప్రజలు సొంత ఇళ్లను వదులుకున్నారు. బస్సులు, రైళ్ళ, విమానాలు, కార్లు, లారీలు, ఎడ్లబళ్లు, ఇంకా అత్యధికులు కాలినడకన తమ సొంతవారితో కలిసి ఆవాసాన్ని వెతుక్కునేందుకు బయల్దేరారు. వారిలో చాలా మంది అవతలి పక్షం వారి చేతుల్లో హత్యకు గురయ్యారు.మరికొందరు ఆకలికి తాళలేక ప్రాణాలు విడిచారు. ఇంకా కొంతమంది ప్రాణాంతక వ్యాధులకు బలయ్యారు. ఈ మొత్తం ప్రక్రియలో మరణించిన వారి సంఖ్య కనీసం రెండు లక్షలనుంచి 20లక్షల దాకా ఉంటుందని అంచనా వేశారు. అంతిమంగా ఈ సరిహద్దు వివాదాలే భారత్,పాకిస్థాన్ మధ్య 1947, 1965,1971ల్లో యుద్ధాలకు కూడా దారితీశాయి. 1998 మేలో కూడా ఇరు దేశాలూ అణ్వాయుధ పరీక్షలు జరిపేందుకు 1999లో కార్గిల్ యుద్ధానికి కూడా అవే కారణమయ్యాయి.నాటి తొందరపాటు చర్యలతో అస్తవ్యస్త విభజన ఫలితంగా నేటికీ భారత్, పాకి స్థాన్ దేశాల మధ్య వివాదాలు కొనసాగుతూ పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థితి నెలకొని ఉంది. ●

17-08Pg5:Layout 1 1/1/02 6:15 AM Page 1



# కృష్ణ జన్మభూమిలో కూల్చివేతలపై ఆంక్షలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** ఉత్తరప్రదేశ్‌లోని మథురలో గత కృష్ణ జన్మభూమి సమీపంలో రైల్వే అధికారులు చేపట్టిన అక్రమ కట్టడాల కూల్చివేతలపై సుప్రీం కోర్టు బుధవారం కీలక ఆదేశాలు వెలువరించింది. పది రోజుల పాటు ఎలాంటి కూల్చివేతలు చేపట్టకుండా రైల్వే శాఖను ఆదేశించింది. దీనిపై కేంద్రానికి నోటీసులు జారీచేసిన సర్వోన్నత న్యాయస్థానం తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. వందేభారత్ లాంటి అధునాతన రైల్వేల రాకపోకలకు వీలుగా మథుర నుంచి బృందావన్ వరకు 21 కిలోమీటర్ల స్ట్రెచ్‌ను నిర్మించాలని రైల్వే అధికారులు నిర్ణయించారు. ఈ క్రమంలోనే ఆగస్టు 9న కృష్ణ జన్మభూమి సమీపంలో ఉన్న అక్రమ కట్టడాల తొలగింపు ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా కృష్ణ జన్మభూమి వెనకవైపు ఉన్న నయీ బస్తీలో ఇప్పటి వరకు 135 ఇళ్లను కూల్చివేశారు. అయితే ఇదంతా కుట్ర పూరితంగా చేస్తున్నారని ఆరోపించిన బస్తీ వాసులు దీనిపై కోర్టును ఆశ్రయించారు. కూల్చివేతలకు వ్యతిరేకంగా స్థానిక కోర్టులో పిటిషన్ వేశారు. అయితే యుపిలో న్యాయవాదుల ఆందోళన కారణంగా ఈ పిటిషన్‌పై విచారణ జరగలేదు. దీంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ ప్రాంతంలో సగానికిపైగా ఇళ్లను కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఈ బస్తీవాసులకు తాత్కాలిక ఊరటనిచ్చింది. పది రోజుల పాటు కూల్చివేతలు చేపట్టకుండా ఆదేశాలిచ్చింది. ఇదిలా ఉండగా, కృష్ణ జన్మభూమి–షాహీ ఈద్గా మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే నిర్వహించాలని కోరుతూ సుప్రీంకోర్టులో శ్రీకృష్ణ జన్మభూమి ముక్తి నిర్మాణ్ ట్రస్ట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం త్వరలో విచారణ జరపనుంది.

# నెహ్రూ మ్యూజియం పేరుమార్పుపై కాంగ్రెస్ ధ్వజం

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** నెహ్రూ మెమోరియల్‌మ్యూజియం లైబ్రరీ పేరును ప్రధానమంత్రుల మ్యూజిం లైబ్రరీ సొసైటీగా పేరు మార్చడంపై కాంగ్రెస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. నెహ్రూ అన్నా, ప్రధానిగా నెహ్రూ ప్రాభవం అన్నా ప్రధానిమోడీకి భయం పట్టుకుందని అందుకే ఇపుడు నెహ్రూ మ్యూజియంను కూడా పేరు మారుస్తున్నారని ఆక్షేపించారు. తీన్‌మూర్తి మార్గ్‌లో ఉన్న నెహ్రూ మ్యూజియంను అధికారికంగా ప్రధానమంత్రుల మ్యూజియం, లైబ్రరీ సొసైటీగా మారుస్తున్నారు. జూన్‌లోనే పేరుమార్పుకోసం నిర్ణయం తీసుకున్నారు. బ్రిటిష్ కాలంనుంచి ఈభవనానికి పేరుంది. బ్రిటిష్ దళాల కమాండర్ ఇన్‌చీఫ్‌కునివాసంగా ఈభవనం వినియోగించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ భవనం ప్రధానినెహ్రూ అధికారిక నివాసంగా మారింది. ఆయన మరణం అనంతరం ఈ భవనాన్ని ఒక లైబ్రరీ మ్యూజియంగా మార్చారు. అప్పటినుంచి అలాగే కొనసాగుతున్న ఈ భవనం పేరును నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతప్రధానమంత్రి సంగ్రహాలయను అక్కడ ఏర్పాటుచేసారు. మొత్తం అందరుప్రధానుల చరిత్ర, వారి కృషి కార్యాచరణను వివరించారు. నెహ్రూనుంచి నేటిప్రధాని మోడీవరకూ ఈ మ్యూజియంలో వివరాలను ఏర్పాటుచేసి గత ఏడాదే ప్రారంభించారు. ఈరోజునుంచి ప్రపంచ ప్రఖ్యాత నెహ్రూమ్యూజియం పేరును ప్రధానుల స్మారకమ్యూజియంగా



వెలుగులోకి వచ్చిందని కాంగ్రెస్ ఎంపి సీనియర్‌నాయకుడు జైరామ్‌రమేష్ ట్వీట్‌చేసారు. ప్రధానిమోడీ ఇపుడు సింగిల్ పాయింట్ అజెండాతో ఉన్నారని, తిరస్కరించడం, విధ్వంసంచేయడం, అవమానించడం, పాడుచేయడం వంటివాటిని అజెండాగా అమలుచేస్తున్నారన్నారు. ఎన్ పదాన్ని తొలగించి పి పదాన్ని వాడుతున్నారని పీ అంటే చిన్నతనంగాను, చిరాకుగాను భావించడమేనని జైరామ్‌రమేష్ ఎద్దేవాచేసారు. అయితే స్వాతంత్ర్యోద్యమ కాలంలో నెహ్రూ దేశానికి చేసిన సేవలను చెరిపివేయలేరని ప్రజాసామ్య, సెక్యూరల్, శాస్త్రీయ, సరళీకృత పునాదులు నిర్మించారని, వీటన్నింటిపైనా ఇపుడు మోడీ దాడులుచేస్తున్నారని ఆరోపించారు. ప్రపంచంలోఒనే నెహ్రూ చరిత్ర నిలిచిపోతుందని భావితరాలకు ఆదర్శనీయంగా మారుతుందన్నారు. జైరామ్‌రమేష్ ట్వీట్‌పై బిజెపి ప్రతినిధి షెహజాద్‌పూనావాల్లా విడియోసందేశం విడుదలచేసారు. కాంగ్రెస్‌నేత చెప్పినట్లుగా పి అంటే ప్రజలు కాదని, పరివార్ అని పరివార్ అంటే గాంధీ కుటుంబమేనని ఎద్దేవాచేసారు. లాల్‌బహదూర్‌శాస్త్రినుంచి పివంఇ నరసింహారావువరకూ, హెడ్ దేవేగౌడనుంచి ఇందర్‌కుమార్ గుజ్రాల్‌వరకూ అందరుప్రధానులు కూడా దేశం అభ్యున్నతికి ఎన్నో సేవలందించారని, ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోందని అన్నారు. కేవలం ఒక కుటుంబంనుంచి వచ్చిన ప్రధాని పేరును తొలగించడంవల్లనే బాధపడిపోతోందని ఎద్దేవాచేసారు. అందరుప్రధానుల చరిత్రతోపాటు నెహ్రూ ప్రాభవాన్ని చెరిస్తే నీరసించిపోతుందని, లేగా నెహ్రూ గొప్పతనం తగ్గిపోతుందన్న దుగ్ధతోనే కాంగ్రెస్ ఈఆరోపణలుచేస్తోందని ప్రతివిమర్శలు చేసారు.

# చైనా చేతికి అమెరికా కాంగ్రెస్ ప్రతినిధి రహస్యాలు!

**వాషింగ్టన్, ఆగస్టు 16:** తన ఇ-మెయిల్స్‌ను చైనా గూఢచారులు హ్యాక్ చేశారని ఎఫ్‌బిఐ వెల్లడించినట్లు అమెరికా ప్రతినిధుల సభ సభ్యుడు డాన్ బేకన్ వెల్లడించారు. దీంతో వ్యక్తిగత, ప్రచారానికి సంబంధించిన సున్నితమైన సమాచారం చోరీ గురైనట్లు సోషల్ మీడియా వేదికగా ఆయన తెలిపారు. డేటా అంతా హ్యాక్ అయినట్లు ఎఫ్‌బిఐ తనను హెచ్చరించినట్లు బేకన్ పేర్కొన్నారు. దాదాపు నెల నుంచి చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ తన ఖాతాలను యాక్సెస్ చేసిందని తెలిపారు. తమ సాఫ్ట్‌వేర్‌లోని కొన్ని లోపాలను హ్యాకర్లు వినియోగించుకుంటున్నారని మైక్రోసాఫ్ట్ సంస్థ గత నెలలో ప్రకటించిన సమయంలో తన మెయిల్స్ కూడా హ్యాక్ అయినట్లు బేకన్ చెప్పారు. హ్యాక్ అయిన మెయిల్స్‌లో బ్యాంకింగ్, రాజకీయ వ్యూహాలు, విరాళాల సేకరణ ప్రచార కార్యక్రమాల వివరాలు ఉన్నట్లు వెల్లడించారు. 'ఈ సైబర్ ఆపరేషన్‌లో ఇతర బాధితులు కూడా ఉన్నారు. చైనాలోని కమ్యూనిస్ట్ ప్రభుత్వంతో మాకు స్నేహం లేదు. వారు చాలా అధునాతన సైబర్ గూఢచర్యానికి పాల్పడుతున్నారు' అని బేకన్ అన్నారు. తైవాన్‌కు బహిరంగంగా మద్దతు ఇవ్వడం కారణంగా చైనా తమను లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. అమెరికా ప్రతినిధుల మెయిల్ ఖాతాలను లక్ష్యంగా చేసుకున్నట్లు గతంలోనూ కూడా కథనాలు వచ్చాయి. దేశ వాణిజ్య కార్యదర్శి గినా రైమాండో, చైనాలోని అమెరికా రాయబారి నికోలస్ బర్న్స్‌తో సహా సీనియర్ అధికారులకు సంబంధించిన వేలాది మెయిల్స్‌ను హ్యాక్ చేసిన విషయం ఇటీవల వెలుగులోకి వచ్చింది. తాజాగా డాన్ బేకన్ చేస్తున్న ఆరోపణలను చైనా రాయబార కార్యాలయం తోసిపుచ్చింది. అగ్రరాజ్యం తమపై నిరాధారమైన ఆరోపణలు చేస్తోందని, తైవాన్‌కు ఇటీవల ఆయుధాలను ఎగుమతి చేసి చైనా సార్వభౌమాధికారాన్ని భంగపర్చే ప్రయత్నం చేస్తోందని వ్యాఖ్యానించింది.







# కేజ్రీవాల్‌కు బర్త్‌డే విషెస్ చెప్పిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ పుట్టిన రోజు ఆగస్టు 16. ఈ యేడాది ఆయన 56వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కేజ్రీవాల్‌కు పలువురు రాజకీయ నేతలు బర్త్‌డే విషెస్ తెలుపుతున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ సిఎంకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కేజ్రీవాల్ ఆయురారోగ్యాలతో నిండునూరేళ్లు జీవించాలని ప్రధాని ఆకాంక్షించారు. అయితే మోడీ ట్వీట్‌కు కేజ్రీవాల్ బదులిచ్చారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినందుకు ధన్యవాదాలు తెలియచేశారు. ఇక ఢిల్లీ లెఫ్ట్‌నెంట్ గవర్నర్ వీకే సక్సేనా, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, పంజాబ్ సిఎం భగవంత్ మాన్, ఆదిత్య ఠాక్రే, రాజీవ్ శుక్లాతో తదితరులు కేజ్రీవాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మనీష్ సిసోడియాను మిస్ అవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'ఈ రోజు నా పుట్టిన రోజు. చాలా మంది నాకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అందరికీ ధన్యవాదాలు. కానీ నేను మనీష్‌ను చాలా మిస్ అవుతున్నాను. ప్రస్తుతం అతను తప్పుడు కేసులో జైలులో ఉన్నారు. ఈ రోజు మనమందరం ప్రతిజ్ఞ చేద్దాం. భారత్‌లో పుట్టిన ప్రతి బిడ్డకు ఉత్తమమైన, నాణ్యమైన విద్యను అందించడానికి మా శక్తి మేర ప్రయత్నిస్తాం. అది పటిష్ట భారత్‌కు పునాది వేస్తుంది. అది భారత్‌కు నంబర్ వన్‌గా తీర్చిదిద్దాలనే మన కలను సాకారం చేసుకోవడంలో సహాయపడుతుంది. అది మనీష్‌ను కూడా సంతోష పరుస్తుంది' అని పేర్కొన్నారు. కాగా ఢిల్లీలోని ప్రభుత్వం అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపై నియంత్రణ కోసం తీసుకొచ్చిన చట్టం కారణంగా కేజ్రీవాల్ సర్కార్, కేంద్ర ప్రభుత్వం మధ్య కొంతకాలంగా ఘర్షణ వాతావరణం నెలకొన్న విషయం విదితమే. ఇప్పటికే గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ కేపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ బిల్లు- 2023' లోక్‌సభ, రాజ్యసభలో ఆమోదం పొందింది. ఇక రాష్ట్రపతి సంతకంతో బిల్లు చట్టరూపం దాల్చనుంది.

# అమెరికా సైనికుడే మా శరణుకోరివచ్చాడు: ఉత్తరకొరియా

**ప్యాంగ్యాంగ్, ఆగస్టు 16:** ఉభయ కొరియాల మధ్య ఉన్న సంయుక్త గస్తీ నిర్వహణ ప్రాంతం నుంచి అక్రమంగా తమ దేశంలోకి ప్రవేశించిన అమెరికా సైనికుడు ట్రావిస్ టి.కింగ్‌పై ఉత్తరకొరియా ఆసక్తికర ప్రకటన చేసింది. అమెరికా సైన్యంలోని అమానవీయ ప్రవర్తన, జాతి వివక్ష కారణంగానే తాను సరిహద్దులు దాటి ఉత్తర కొరియాలోకి ప్రవేశించినట్లు ట్రావిస్ కింగ్ చెప్పాడని పేర్కొంది. ఈ మేరకు ఉత్తరకొరియా తొలిసారి అమెరికా సైనికుడిపై అధికారిక ప్రకటన చేసింది. ట్రావిస్ ఉద్దేశపూర్వకంగానే ఉత్తరకొరియాలోనే నివసించేందుకు సరిహద్దులు దాటినట్లు ప్యాంగ్యాంగ్ దర్యాప్తు బృందాలు కూడా నిర్ధారించాయి. 'ఈ అమెరికా సైన్యంలో అమానవీయ పరిస్థితులు, వివక్షతో బాధపడిన ఉత్తరకొరియాలో ఉండేందుకు సరిహద్దులు దాటినట్లు దర్యాప్తులో తేలింది. అతడు డిపిఆర్‌కె (ఉత్తరకొరియా)లో లేదా మరేదైనా మూడో దేశంలో శరణార్థిగా ఉండేందుకు సానుకూలంగా ఉన్నాడు' అని పేర్కొన్నారు. అతడి విషయంలో ప్యాంగ్యాంగ్ ఏం నిర్ణయం తీసుకుందో మాత్రం వెల్లడించలేదు. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన అతడిని విచారించి శిక్షిస్తారా అనే విషయంలో స్పష్టత లేదు. జులై 18వ తేదీన కొందరు సందర్శకుల బృందంతో కలిసి 23యేళ్ల ట్రావిస్ సంయుక్త గస్తీ ప్రాంతానికి చేరుకొన్నాడు. అక్కడి నుంచి అతడు ఉత్తరకొరియాలోకి పారిపోయాడు. అతడిని ఉత్తరకొరియా నుంచి విడిపించేందుకు ఐక్యరాజ్యసమితి కమాండ్ సాయంతో అమెరికా యత్నాలు చేస్తోంది. ఈ సంస్థే సరిహద్దు ప్రాంతాన్ని నిర్వహిస్తోంది. దీనికి ఉత్తరకొరియా సైనిక దళాలతో నేరుగా ఫోన్‌లైన్లు ఉన్నాయి. తాజాగా ఉత్తరకొరియా ప్రకటనపై పెంటగాన్ అధికారి మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను వాడి ట్రావిస్‌ను సురక్షితంగా ఇంటికి చేర్చడమే తమ ప్రాధాన్యమని తెలిపారు.

# దేశ అభివృద్ధికి వాజ్‌పేయి గణనీయ కృషి

## వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని ఇతర ప్రముఖ నేతలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** భారత్ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి బుధవారం. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తదితరులు వాజ్‌పేయికి నివాళులు అర్పించారు. దేశరాజధాని ఢిల్లీలోని సదైవ్ అటల్ మెమోరియల్ పార్క్‌లో దివంగత నేత సమాధి వద్ద ప్రధాని, రాష్ట్రపతి పుష్పాంజలి ఘటించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, వాజ్‌పేయి పెంపుడు కుమార్తె నమితా కౌల్ భట్టాచార్య వాజ్‌పేయి సమాధి వద్ద నివాళులు అర్పించారు. ఎన్డీయే నేతలు కూడా అటల్ బీహారీ వాజ్‌పేయికి నివాళులు అర్పించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు ఆయనకు ఘన నివాళులు అర్పించినట్లు ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ట్వీట్ చేశారు. వాజ్‌పేయి నాయకత్వంలో భారతదేశం చాలా వృద్ధి చెందిందన్నారు. దేశాభివృద్ధికి ఆయన గణనీయంగా కృషి చేశారని పేర్కొన్నారు. 21వ శతాబ్దపు భారతదేశానికి పునాది వేయడంలో కీలక పాత్ర పోషించారని కీర్తించారు ప్రధాని నరేంద్ర మోడీ. అటల్ బిహారీ వాజ్‌పేయి 5వ వర్ధంతి సందర్భంగా అటల్ సమాధి వద్దకు బిజెపి నేతలు మాత్రమే కాకుండా ఎన్డీయే కూటమి నేతలు కూడా వచ్చారు. అనుప్రియా పటేల్, ప్రఫుల్ పటేల్, తంబిదురై, జితన్ రామ్ మాంఝీ, సుదేష్ మహాతో, అగాథ సంగమ సహా ఇతర నేతలు వాజ్‌పేయి ఘాట్ వద్దకు చేరుకుని నివాళులు అర్పించారు. అయితే 2024 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి వేదికపైనా ఎన్డీయే కూటమి ఐక్యత ప్రదర్శిస్తోంది. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 93 యేళ్ల వయసులో 6 ఆగస్టు 2018న తుదిశ్వాస విడిచిన విషయం విదితమే. చాలా కాలం పాటు అనారోగ్యంతో బెడ్‌కే పరిమితం అయిన ఆయన. ప్రాణాలు విడిచారు. అటల్ బిహారీ వాజ్‌పేయి 1998 నుంచి 2004 వరకు మూడుసార్లు ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రిగా తన పదవీకాలాన్ని పూర్తిచేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయి బిజెపి అగ్ర నాయకులలో ఒకరిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. 2 సార్లు రాజ్యసభ ఎంపీగా, తొమ్మిది సార్లు లోక్‌సభ ఎంపీగా ఎన్నికైన వాజ్‌పేయి, మూడుసార్లు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మొట్టమొదటి అటల్ బిహారీ వాజ్‌పేయి 1996లో 13 రోజులు, 1998లో 13 నెలలు ఆ తర్వాత 1999లో 5 సంవత్సరాలు దేశ ప్రధానిగా ఉన్నారు.

# నుహ్ మత ఘర్షణల నిందితుడు, గో రక్షకుడు బిట్టూ అరెస్ట్

**చండీగఢ్, ఆగస్టు 16:** గురుగ్రామ్‌లోని నుహ్‌లో గత నెలలో రేకెత్తిన మత ఘర్షణల కేసులో బజరంగ్‌దళ్‌కు చెందిన గో రక్షకుడు బిట్టూ బజరంగీని పోలీసులు అరెస్టు చేశారు. బిట్టూ బజరంగీతో పాటు బజరంగ్‌దళ్ కార్యకర్త మోను మనేసర్ చేసిన కామెంట్ల కారణంగానే మత కలహాలు చెలరేగినట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ఘర్షణలు జరిగిన 20 రోజుల తర్వాత ఫరీదాబాద్ సమీపంలో అతడిని అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి సిసిటివిలో రికార్డయిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. సివిల్ డ్రెసుల్లో తుపాకులు, చేతిలో కర్రలతో ఉన్న పోలీసులు ఛేజింగ్ అనంతరం నిందితుడిని పట్టుకున్నారు. అల్లర్లు రేకెత్తించడం, హింస,



బెదిరింపులు, ప్రభుత్వ పనికి అడ్డంకులు సృష్టించడం, ప్రభుత్వాధికారిని విధుల్లో అడ్డుకుని ఆయుధంతో దాడి చేయడం ఆరోపణలు నిందితుడు ఎదుర్కొంటున్నాడు.

# కోర్టుల్లో లింగ వివక్షకు తావు లేకుండా సుప్రీంకోర్టు 'హ్యాండ్‌బుక్'

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** న్యాస్థానాల్లో కేసుల విచారణ, తీర్పుల్లో భాగంగా మహిళల పట్ల లింగ వివక్ష లేకుండా చూసే విషయంలో కీలక ముందడుగు పడింది. విచారణ సందర్భంగా మహిళల ప్రస్తావనలో వాడాల్సిన పదాలు, వాక్యాలకు సంబంధించి సుప్రీంకోర్టు ఓ హ్యాండ్‌బుక్‌ను విడుదలచేసింది. కోర్టు తీర్పుల సమయంలో అనుచిత పదాలు వాడకుండా ఉండేందుకు న్యాయమూర్తులకు తగు సూచనలు చేసింది. 'హ్యాండ్‌బుక్ ఆన్ కంబాటింగ్ జెండర్ స్టీరియోటైప్స్' పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్ర చూడ్ పుస్తకాన్ని విడుదల చేశారు. న్యాయస్థానాలు గతంలో ఇచ్చిన తీర్పుల్లో మహిళలను ప్రస్తావిస్తూ చేసిన అనేక అనుచిత పదాలను అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 'కోర్టు తీర్పుల్లో మహిళలపై వివక్ష చూపే విధంగా వాడే పదాలు సరైనవి కావు, అయితే ఆ తీర్పులను విమర్శించడం ఈ పుస్తకం ఉద్దేశం కాదు. లింగత్వానికి సంబంధించి మూసపద్ధతులు ఎలా ఆచరణలో ఉన్నాయో చెప్పేందుకే ఈ పుస్తకం' అని జస్టిస్ డివై చంద్రచూడ్ పేర్కొన్నారు. లింగ వివక్షకు నిర్వచనం, న్యాయాధికారుల్లో అవగాహన పెంచడమే ఈ హ్యాండ్‌బుక్ లక్ష్యమని జస్టిస్ డివై చంద్ర చూడ్ పేర్కొన్నారు. మహిళలపై మూసధోరణిలో వాడే పదాలను గుర్తించేందుకు న్యాయమూర్తులకు ఇది ఉపయోగ పడుతుందన్నారు. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఇది అందుబాటులో ఉంటుందని ప్రధాన న్యాయమూర్తి వెల్లడించారు.



# కోటలో వరుస ఆత్మహత్యలు.. మరో విద్యార్థి బలవన్మరణం

**కోటా, ఆగస్టు 16:** రాజస్థాన్‌లోని కోటలో విద్యార్థుల వరుస ఆత్మ హత్యలు కలవరపెడుతున్నాయి. మంగళవారం రాత్రి ఐఐటి జెఇఇకి సిద్ధమవుతోన్న మరో విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. దీంతో ఈ యేడాదిలో ఇప్పటివరకు ఆత్మ హత్య చేసుకున్న వారి సంఖ్య 20కి చేరింది. ఈ నెలలో ఇది నాలుగోది కావడం ఆందోళన కలిగించే అంశం. బిహార్‌లోని గయ ప్రాంతానికి చెందిన 18యేళ్ల వాల్మీకి జాంగిడ్, ఇంజినీరింగ్ ప్రవేశపరీక్షకు సిద్ధమవుతున్నాడు. దానికోసం గత యేడాది కోటాలోని శిక్షణా కేంద్రంలో చేరాడు. ప్రవేశపరీక్షకు సిద్ధమవుతోన్న అతడు, మంగళవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే అతడి మృతికి గత కారణాలు తెలియాల్సి ఉంది. వివిధ పోటీపరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన 'కోటా'లో పొరుగు రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు వచ్చి శిక్షణ పొందుతారు. ఈ యేడాది దాదాపు 2.5 లక్షల మంది అక్కడ శిక్షణ తీసుకుంటున్నట్లు అంచనా. ఈ క్రమంలోనే అక్కడ విద్యార్థుల ఆత్మ హత్యలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. గతేడాది 15 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడగా, ఈ యేడాది ఇప్పటికే ఆ సంఖ్య 20కి చేరడం విశేషం. అంతకు ముందు కూడా పదుల సంఖ్యలో ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయి. వీటితో పాటు అనేక ఘటనల్లో విద్యార్థులు ఆత్మహత్యకు యత్నించిన సందర్భాలూ ఉన్నాయి. అయితే ఒత్తిడితోనే ఇలా బలవన్మరణానికి పాల్పడుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ ఆత్మ హత్యలు తగ్గించేందుకు రాజస్థాన్ ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. కోటాలోని విద్యార్థుల కోసం హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంచింది.

# రైల్వేప్రాజెక్టులకు రూ.32,500 కోట్లు

## కేంద్ర కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ 32,500 కోట్ల రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ప్రధాని అధ్యక్షతన జరిగిన కేబినెట్‌సమావేశంలో రైల్వేశాఖలోని ఏడు కీలకప్రాజెక్టులకు అనుమతినిచ్చింది. నూరుశాతం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఈప్రాజెక్టులు అమలవుతాయి. రైళ్ల రాకపోకల రద్దీని క్రమబద్ధీకరించి మల్టీ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసే ప్రతిపాదనలున్నాయి. మొత్తం తొమ్మిది రాష్ట్రాల్లోని 35 జిల్లాలపరిధిలో ఈ కొత్త ప్రాజెక్టులుంటాయి. ఉత్తరప్రదేశ్ బీహార్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలపరిధిలో మొత్తం 2339 కిలోమీటర్లమేర ఈప్రాజెక్టులు అమలవుతాయి. ఈ ప్రాజెక్టులవల్ల 7.06 కోట్ల పనిదినాలు కార్మికులకు కల్పించవచ్చని కేబినెట్ తెలిపింది. గోరఖ్‌పూర్ కంటోన్మెంట్ వాల్మీకినగర్ ట్రాక్ డబ్లింగ్, సోన్‌నగర్; అండల్ మల్టీట్రాకింగ్స్రాజెక్టు, నెర్గుండి బారంగ్ ఖుర్దారోడ్ విజయనగరం, ముధ్ఖేడ్, మేడ్చల్, మహబూబ్‌నగర్ ధోన్ డబ్లింగ్‌పనులు, గుంటూరు బీబీనగర్ డబ్లింగ్, చోపాన్ చునార్ డబ్లింగ్, సమాఃయాలి, గాంధీధామ్‌వద్ద లైన్ల ట్రిప్లింగ్ వంటి వాటికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టువల్ల ఆహార ధాన్యాలు, ఎరువులు, బొగ్గు, సిమెంట్; ఫ్లైయాష్, ఇనుము, శుద్ధిచేసిన ఉక్కు, క్లింకర్లు, ముడిచమురు, లైమ్‌స్టోన్, వంటనూనెలు వాటి రవాణా సులభతరం అవుతుంది.

# హిమాచల్, ఉత్తరాఖండ్‌లో కుంభవృష్టి, 66 మంది మృతి



**డెహ్రాడూన్, ఆగస్టు 16:** ఉత్తరాదిన వర్షాలు, వరదలు మరోసారి ముంచెత్తుతున్నాయి. వీటికి తోడు కొండచరియలు విరిగిపడడంతో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో 66 మంది మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. వారిని రక్షించడానికి, శిథిలాల నుంచి మృతదేహాలను బయటకు తీయడానికి సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. వర్షాల కారణంగా హిమాచల్ ప్రదేశ్‌లో అత్యధిక మరణాలు సంభవించాయని, ఈ నెల 13న భారీ వర్షాలు ప్రారంభమైనప్పటి నుంచి 60 మంది మరణించారని ఆ రాష్ట్ర సిఎం సుఖ్వందర్ సింగ్ సఖు తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో హిమాచల్ ప్రదేశ్‌లో మరో నాలుగు రోజుల్లో ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం అంచనావేసింది. దాంతో ప్రజలంతా బిక్కుబిక్కుమంటున్నారు. కాగా సిమ్లా, జోషిమఠ్‌లో ఇళ్లు నేలకూలి అధిక ప్రాణనష్టం జరుగుతోంది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో శిథిలాల నుంచి మూడు మృతదేహాలను రెస్క్యూ సిబ్బంది వెలికితీశారు. సిమ్లాలో కూలిన శివాలయం శిధిలాల నుంచి ఒక మృతదేహాన్ని బయటకు తీశారు. నగరంలో కొండచరియలు విరిగిపడడంతో తాజాగా మరో ఇద్దరు మరణించారని అధికారులు తెలిపారు. ప్రతికూల వాతావరం కారణంగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు విద్యాశాఖ సెలవు ప్రకటించింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్మీతో పాటు పోలీసులు సమ్మర్‌హిల్ వద్ద రెస్క్యూ ఆపరేషన్‌లను తిరిగి ప్రారంభించాయని సిమ్లా డిప్యూటీ కమిషనర్ ఆదిత్య నేతి తెలిపారు.

# వరదప్రాంతాల్లోపర్యటించాలని మంత్రులకు పంజాబ్ సిఎం ఆదేశం

**ఛండీఘర్, ఆగస్టు 16:** వరద పీడితప్రాంతాల్లోపర్యటించి ప్రజలకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల అమలుతీరును పరిశీలించాలని పంజాబ్‌ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ తన కేబినెట్‌మంత్రులను ఆదేశించారు. రక్షణ,పునరావాస కార్యక్రమాలపై నివేదిక ఇవ్వాలనికోరారు. హోషియార్‌పూర్, రూప్‌నగర్, గురుదాస్‌పూర్ జిల్లాల్లో తీవ్రంగా వరదలు సంభవించిన సంగతి తెలిసిందే. వీటికితోడు భారీ వర్షాలతో వరదలు మరింత ఉధృతం అయ్యాయి. హోషియార్‌పూర్,రూప్‌నగర్, గురుదాస్‌పూర్‌జిల్లాలు భాక్రా, పాంగ్ రిజర్వాయర్లనుంచి అదనపు నీరు రావడంతో ఈజిల్లాలు వరదనీటితో నిండిపోయాయి. సట్లెజ్‌నదిపై ఉన్న భాక్రా డ్యామ్, బియాస్‌నదిపై ఉనన పాంగ్ డ్యామ్‌లు రెండూ హిమాచల్‌ప్రదేశ్‌లో ఉన్నాయి. భారీ వర్షాలకు ఈరెండు డ్యామ్‌లనుంచి వరదనీరు వెల్లువలా వచ్చిపడింది. అధికారులు ఇప్పటికే ఈ ప్రాంతాల్లో రక్షణ చర్యలుప్రారంభించారు. ముఖ్యమంత్రిమాన్ తన మంత్రులను ఈ వరదపీడితప్రాంతాల్లో పర్యటించాలని, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలను పర్యవేక్షించాలని సూచించారు. అలాగే గురుదాస్‌పూర్, అమృత్‌సర్, హోషియార్‌పూర్; కపుర్తలా, తరన్‌తరన్ జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాల వాసులు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. డ్యామ్‌లనుంచి నీరు విడుదలయిన త్వాత లోతట్టుప్రాంతాల్లోకి వస్తుందని, అనేక గ్రామాలు బియాస్, సట్లెజ్‌నది పరీవాహకప్రాంతంలోమునిగే ప్రమాదం ఉందని ప్రభుత్వం హెచ్చరించింది. కేబినెట్‌మంత్రులు హర్భజన్‌సింగ్, బ్రామ్‌శంకర్ జింపా తాండా ఉర్మార్, హోషియార్‌పూర్ జిల్లాల్లో పర్యటించి వరదపరిస్థితిని పరిశీలించారు.



# ట్రిపోలి ఘర్షణల్లో 27 మంది మృతి 106 మందికి తీవ్ర గాయాలు

**ట్రిపోలి(లిబియా), ఆగస్టు 16:** రాజధాని నగరం ట్రిపోలిలో రెండు సాయుధ గ్రూపులమధ్య తలెత్తిన ఘర్షణల్లో 27 మంది చనిపోగా సుమారు వందమందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. దేశ అత్యవసర సర్వీసుల విభాగం ఒక ప్రకటనచేస్తూ ఘర్షణల్లో 106 మంది గాయపడినట్లు తెలిపింది. రెండురోజులక్రితం ఈఘర్షణ ప్రారంభం అయింది 444 బ్రిగేడ్ కమాండర్ మమ్మద్ హంజాను అదుపులోనికి తీసుకున్నారు. ట్రిపొఒలిలోని ప్రధాన మిటిగా ఎయిర్‌పోర్టునుంచి ఆయన ప్రయాణించేందుకు వెళుతుండగానే ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ బ్రిగేడ్‌కు ప్రధానప్రత్యర్థిగా ఉన్న స్పెషల్ డిటరెన్స్ ఫోర్స్ ఎయిర్‌పోర్టులో హంజాను అదుపులోకి తీసుకుంది. హంజాను అదుపులోకి తీసుకోవడానికి గల కారణాలను మాత్రం వెల్లడించారు. దీనితో ఒక్క సారిగా ఘర్షణలు వెల్లువెత్తాయి.



ఘర్షణలు పెరిగి పెద్దవయి పోయాయి. ట్రిపోలిలో అన్ని మిలిటరీ కార్యకలాపాలను నిలిపివేయాలని మిలిటరీయూనిట్లను తమ బ్యారక్‌లకు పంపించేయాలన్న డిమాండ్ వస్తోంది. అలాగే ప్రభుత్వ ప్రైవేటు ఆస్తుల విధ్వంసంపూఇ నివేదిక ఇవ్వాలని నేషనల్ యూనిటీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇందుకు సంబంధించి పరిహారం కూడా చెల్లించాలనినిర్ణయించింది. ట్రిపోలిలో జరుగుతున్న ఘర్షణల సంఘటనలను అదుపులోకి తీసుకువచ్చామని, పరిస్థితి అదుపులో ఉందన్నారు.

# మంత్రిపై ఆరోపణలు చేసిన మహిళాకోచ్ సస్పెన్షన్

**ఛండీఘర్, ఆగస్టు 16:** హర్యానా మంత్రి సందీప్‌సింగ్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులు చేసిన మహిళా కోచ్‌ను విధులనుంచి సస్పెండ్‌చేసారు. నియమ నిబంధనలను అతిక్రమించి వ్యవహరించారని సస్పెన్షన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. హర్యానా క్రీడల విభాగం డైరెక్టర్ యశేంద్రసింగ్ ఈనెల 11వ తేదీ ఈ ఉత్తర్వులు జారీచేసారు. అయితే సస్పెన్షన్‌కు అసలు కారణం మాత్రం వివరించలేదు. అయితే అధికార వర్గాలు మాత్రం ఆమను సస్పెన్షన్‌లో ఉంచడానికి కారణం క్రమశిక్షణా రాహిత్యమని, విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆమె పేర్కొన్నారు. జూనియర్ అథ్లెటిక్‌కోచ్ సేవలు సస్పెన్షన్ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లోపేర్కొన్నారు. సస్పెన్షన్‌కాలంలో నిబంధనల ప్రకారం ఆమెకు రావాల్సిన అలవెన్సు అందుతుందని పేర్కొన్నారు. తనను విధులనుంచి తొలగించినాకూడా తాను తనకు జరిగిన అన్యాయంపై పోరాటంచేస్తానని మహిళా కోచ్‌ప్రకటించింది. సస్పెన్షన్‌పై కోర్టుకు వెళతానని ప్రకటించింది. మీడియాకు మొత్తం తెలుసునని, తన సస్పెన్షన్‌కు కారణం కూడా చెప్పలేదన్నారు. నేను ఏ ఒక్కరి బానిసను కాదని, ఒక్క అడుగు కూడా వెనక్కి వేయనని, నన్ను విధులనుంచి తొలగించినా సరే తన హక్కులకోసం పోరాటంచేస్తానని ఆమె ప్రకటించింది. హాకీ ఇండియా మాజీకెప్టెన్, మొదటిసారి ఎమ్మెల్యే అయిన సందీప్‌సింగ్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఈ మహిళాకోచ్ ఆరోపించింది. గత ఏడాదే ఐపిపి 354, 354ఎ, 354బి, 342, 506 సెక్షన్లకింద మంత్రిపై కేసులు నమోదు చేసారు. తర్వాతపోలీసులు ప్రత్యేక దర్యాప్తుబృందం సిట్‌ను నియమించారు. సింగ్ తనకు కేటాయించిన క్రీడల శాఖను వదులుకున్నారు. నైతికంగా మంచిది కాదనే తాను వదులుకున్నట్లు తెలిపారు.



17-08Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:14 AM Page 1



# 9నెలలు ఆగితే.. అమరావతే మన రాజధాని

## అధికారంలోకి రాగానే పెట్టుబడుల వరద

## అమరావతితోపాటు మొత్తం 13 జిల్లాల్లో సమూలమైన అభివృద్ధి

## మొదటి 100 రోజుల్లోనే విశాఖకు ఐటి కంపెనీలను రప్పిస్తాం

## 'హలో లోకేష్'లో యువతను ఉద్దేశించి నారా లోకేష్

**అమరావతి, ఆగస్టు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధికారంలోకి వచ్చాన కేజీ నుంచి పీజీ విద్యావవస్థలో సమూల ప్రక్షాళన చేస్తామని, చదువు పూర్తయేటప్పటికీ రెడీ టు జాబ్ యువతను తయారుచేస్తామని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు.. పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని అమలుచేసి విద్యార్థుల కష్టాలకు చెక్ పెడతామన్నారు.



ఇప్పటికే ఆయా సంస్థల్లో ఉండిపోయిన 2లక్షల మందికి చెందిన సర్టిఫికెట్లు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా విద్యార్థులకు ఇప్పిసామని లోకేష్ హామీనిచ్చారు. 'యువగళం' పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర బుధవారం 187వ రోజుకు చేరుకుంది. ఇప్పటిదాకా ఆయన 2,486 కిమీ పాదయాత్రచేశారు. కాగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయన పాదయాత్ర సాగుతోంది. కాగా బుధవారం సాయంత్రం యర్రబాలెంలో 'హలో లోకేష్' కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తమ భవిష్యత్తుపై యువత వ్యక్తం చేసిన సందేహాలకు లోకేష్ స్పష్టమైన సమమాధానాలిచ్చారు.. తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.. లోకేష్ మాట్లాడుతూ, 9 నెలలు ఆగితే అమరావతే మన రాజధాని అవుతుందన్నారు. దేశం మొత్తం మన ఎపివైపు చూసేలా చంద్రబాబు తయారుచేస్తారన్నారు. అమరావతితోపాటు మొత్తం 13 జిల్లాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పామని, ఇచ్చిన హామీలు నెరవేరుస్తామన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాబట్టేందుకు తమ వద్ద చంద్రబాబు అనే బ్రాండ్ ఉందన్నారు.. ఆ బ్రాండ్‌తోనే గతంలో కియా, టిసిఎల్, ఫ్యాక్స్‌కాన్, సెల్‌కాన్ వంటి ప్రఖ్యాత పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు.. అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ప్రజారాజధాని అమరావతిని పూర్తిచేస్తామని తెలిపారని, రాష్ట్రంలో ఉద్యోగాల్లేక తీవ్ర నిరాశ, నిస్పృహల్లో ఉన్న యువత గళాన్ని సైకో ప్రభుత్వానికి విన్పించేందుకు యువగళం పాదయాత్ర ప్రారంభించానని అన్నారు. తప్పుచేయలేదు కాబట్టే ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతున్నానని అన్నారు. గత నాలుగేళ్లుగా యూనివర్సిటీలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చారని అన్నారు.. విశ్వవిద్యాలయాల్లో రాజకీయ జోక్యాన్ని తొలగించి, విద్యాప్రమాణాల పెంపుదలకు కృషిచేస్తామన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చాక కేజీ నుంచి పీజీ విద్యావ్యవస్థలో సమూలమైన ప్రక్షాళన చేస్తామన్నారు. రాజకీయాల్లో యువతను ప్రోత్సహించాలని నిర్ణయించామన్నారు.. రాబోయే ఎన్నికల్లో యువతకు 40శాతం సీట్లు ఇవాలన్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నామన్నారు.. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం నుంచే ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ విడుదలచేసి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీచేస్తామన్నారు.. యుపిఎస్‌సి మాదిరి ఎపిపిఎస్సీని పటిష్టపరిచి , నిర్ణీత సమయాల్లో ఉద్యోగాలకు పరీక్షలు, ఇంటర్వ్యూలు, నియామకాలు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.. మహిళలకు అన్యాయం జరిగితే గన్ కంటే ముందు వస్తానన్న జగన్.. రాష్ట్రంలో ప్రతిరోజు మహిళలపై దాడులు, మానభంగాలు జరుగుతుంటే ఎందుకు వెళ్లలేదు? అని ప్రశ్నించారు.. లేని దిశ చట్టం కారణంగానే కామాంధులు రోడ్లపై ధైర్యంగా తిరగగలుగుతున్నారని అన్నారు. తెదేపా వచ్చాక మహిళల వంక చూడాలంటేనే భయపడేలా చట్టాలను కఠినంగా అమలుచేస్తామన్నారు.. గత నాలుగేళ్లుగా యువత ఉద్యోగాల్లేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయన్నారు.. ఎపిలో ఉద్యోగాల్లేక పొరుగు రాష్ట్రాలకు వలసవెళ్తున్నారని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక, ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాల్లో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.. చంద్రబాబు సిఎం అయితేనే రాష్ట్రం మళ్లీ గాడిలో పడుతుందన్నారు.. అంతిమంగా పేదరికం లేని రాష్ట్రంగా ఎపిని తీర్చిదిద్దటమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని లోకేష్ తెలిపూఆరు. 186 రోజులు, 7 ఉమ్మడి జిల్లాల్లో దాదాపు 2,500 కి.మీ మేర యువగళం పాదయాత్ర సాగిందని, ఈ యాత్రలో నాకు రెండు స్పష్టంగా కనబడుతున్నాయన్నారు. చంద్రబాబు పరిశ్రమలకు, అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. ఫాక్స్‌కాన్, కియా, హెచ్‌సిఎల్, టిసిఎల్, అపోలో వంటి 40వేల పరిశ్రమలు రావటంతో రాష్ట్రంలోని యువతకు 6 లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. జగన్ విధ్వంసానికి, గంజాయికి బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. బూమ్‌బూమ్, ఆంధ్రా గోల్డ్, ప్రెసిడెంట్ మెడల్‌కు జగన్ అంబాసిడర్ అన్నారు. దేశంలోనే తొలిసారిగా ఫాక్స్‌కాన్ ఎపికి తీసుకొస్తే దాన్ని తెలంగాణకు తరిమేశారన్నారు. అత్యధికంగా రాష్ట్రానికి పన్నులు చెల్లించే అమర్‌రాజాను కూడ పక్కరాష్ట్రానికి తరిమారని అన్నారు. రాష్ట్రంలోని భారీ పవర్‌కట్‌లతో పరిశ్రమలు కూడ నష్టపోతున్నాయని తెలిపారు. జగన్ పాలనలో మన రాష్ట్రం జోక్ ఆఫ్ ఇండియాగా మారిందని దుయ్యబట్టారు.. రాష్ట్రాన్ని అందరూ ఎగతాళి చేస్తున్నారని అన్నారు. యువతకు నేను 5 ప్రశ్నలు వేస్తున్నానని, మీకు నెలకు రూ.5వేల జీతం వచ్చే ఉద్యోగం కావాలా? రూ.50వేలు వచ్చే ఉద్యోగం కావాలా?, బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్ లాంటి పరిశ్రమలు కావాలా? కియా, ఫాక్స్, హెచ్‌సిఎల్ వంటి పరిశ్రమలు కావాలా?, ఎపి జాబ్ కేపిటల్ ఆఫ్ ఇండియా కావాలా?, గంజాయి కేపిటల్ ఆఫ్ ఇండియా కావాలా?,

ఇక్కడి యువతకు పక్క రాష్ట్రాల్లో ఉద్యోగాలు కావాలా? లేక ఉద్యోగాల కోసం ఇక్కడకు వచ్చే రాష్ట్రం కావాలా?, రాజధాని లేని రాష్ట్రం కావాలా?.అమ్మలాంటి అమరావతి రాజధాని ఉన్న రాష్ట్రం కావాలా?అని యువతనుద్దేశించి ప్రశ్నించారు. సమాజంలో మనం కోరుకునే మార్పు రావాలనుకునేవారు ..ఆ మార్పు ముందు మనంలో రావాలని గాంధీ అన్నారని, మీరు ఏమార్పు కోరుకుంటున్నారో ఆ మార్పు కోసమే వచ్చే ఎన్నికల్లో మీరు ఓటేయాలని అన్నారు.

ఒక ఆంధ్రుడిగా నేను బాధపడుతున్నానని, తలదించుకునే పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా దాడులు, భూదందాలు జరుగుతున్నాయని, పక్క రాష్ట్రాల్లో పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. చంద్రబాబు సిఎం అయితేనే దారితప్పిన రాష్ట్రం గాడిలో పడుతుందని అన్నారు. అనంతరం హలో లోకేష్' కార్యక్రమంలో యువతీయువకులు, విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలు, సందేహాలకు లోకేష్ సమాధానాలిచ్చారు.

# ఇది రైతు ప్రభుత్వం, రైతులకు అన్యాయం జరుగదు

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త :** రైతురాజ్యంలో రైతులకు ఏనాడు అన్యాయం జరుగదని, వారి సంక్షేమం కోసం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా అనేక పథకాలను అమలుపరుస్తున్నారని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఎ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో ఉదయభాను మీడియాకు సమాచారం తెలియజేస్తూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పోలంపల్లి మునేరు వద్ద తువ్వకాల్వకు దాదాపు 38 గండ్లు పడ్డాయని దీనికి సంబంధించి రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని అన్నారు. తమ కృషితో ఇప్పటికే జిల్లా కలెక్టర్ యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ఆదేశాలు జారీచేశారన్నారు. గండ్లు పూడ్చే పనులు గత మూడు రోజులుగా జరుగుతున్నాయని, జగ్గయ్యపేట-నందిగామ నియోజకవర్గాల పరిధిలోని మునేటి ఆయకట్టు కిందగల 26 వేల ఎకరాల రైతులు నిరభ్యంతరంగా వరినాట్లు వేసుకోవచ్చని, పంట చేతికి అందేవరకు సాగునీరు పుష్కలంగా అందించటం జరుగుతుందని వివరించారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ వారు ఈమునేటి సమస్యను రాజకీయంగా వాడుకోవాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. రైతులను తప్పుదారి పట్టించాలని పుకార్లు లేవదీస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వవిప్ ఉదయభాను-విమలాభాను దంపతుల పెళ్ళి రోజు సందర్భంగా బుధవారం వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా వేడుకలు పూర్తిచేశారు. పార్టీ నియోజకవర్గ కార్యాలయం వద్ద జరిగినవేడుకల్లో సామినేని విమలాభాను ఫౌండేషన్ సభ్యులు ఏర్పాటుచేసిన కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం రాజన్న ఉచిత భోజన కార్యక్రమాన్ని విమలాభాను ఆధ్వర్యంలో నిర్వహించారు. 15వ రోజూ కొనసాగిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమంలో నిరుపేదలు, వృద్ధులు, నిరాశ్రయులు దాదాపు 850 మంది భోజనంచేసి తమ క్షుద్బాధను తీర్చుకున్నారు.

# శ్రావణమాసం ప్రత్యేక కుంకుమార్చనలు - దుర్గమ్మ హుండీలు లెక్కింపు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 16, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో బుధవారం రక్షక సిబ్బంది, బ్యాంకు అధికారులు సమక్షములో ఆలయ ఈవో స్వీయ పర్యవేక్షణలో 14 రోజులకు గాను రూ.2,28,24,147/-లు నగదుగాను, 557 గ్రాములు బంగారం రూపకంగాను, 5 కేజీల 210 గ్రాములు వెండిరూపకం గాను, ఆన్‌లైన్ హుండీ ద్వారా రూ.82,018/-లు లభించిందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంభ తెలిపారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో దుర్గమ్మకు నిత్యము నిర్వహించే కుంకుమార్చనలు, శ్రావణమాసంలో శ్రీ లక్ష్మీ అనుగ్రహం కూడా పొంది సౌభాగ్యవంతులు అవడానికి ఆగస్టు 17 నుండి సెప్టెంబరు 15 వరకు రాజగోపుర మండపంలో నిత్యము లక్ష కుంకుమార్చన నిర్వహించే ప్రదేశములో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక కుంకుమార్చనలు జరుగును. 30నిముషాలు పట్టే పూజా సమయమునకు టికెట్ రుసుము ఇరువురికి రూ.1000/-లు నిర్ణయించడమైనది. కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి డాలర్-1, కుంకుమ 150 గ్రాములు, శేషవస్త్రము-1, రవిక-1, పెద్ద లడ్డు-1, ఇరువురికి రూ.300/-లుదర్శనం కల్పించబడతాయని, టికెట్లు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా గాని లేదా ప్రత్యేక్షముగా ఆలయ కౌంటర్ నందు గాని పొందవచ్చునని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానమునకు కృష్ణానది ఆవలి తీరములో విజయకీలాద్రిపై పరమహంస పరివ్రాజకాచార్యులు సాక్షాత్తు శ్రీమన్నారాయణ స్వరూపలైన శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జియర్ స్వామి, పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జియర్ స్వామి వారు లోక క్షేమార్థం (శనివారం) 19న సామూహిక వరలక్ష్మి వ్రతములు నిర్వహించుటకు ఆదేశమయినది. బుధవారం ఇంద్రకీలాద్రి దిగువ భాగమున ముత్యాలంపాడులో కొలువైన షిర్డీ సాయిబాబా మందిర ప్రాంగణములో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఏపి ఫైబర్ కార్పోరేషన్ ఛైర్మన్ పూనూరు గౌతమ్‌రెడ్డి, ఆశ్రమ ఆగమ విద్యార్థులు, ఆశ్రమ ముఖ్య శిష్యులు రఘుస్వామి, శ్రీనాథ స్వామి, మాధవాచార్య స్వామి, పవన్ ఆచార్య స్వామి పాల్గొని కలియుగనాథుడైన వేంకటేశ్వరస్వామి వారికి ఇష్టమైన శనివారం ఉత్తర నక్షత్రం లక్ష్మీదేవి పుట్టిన నక్షత్రం 19న నిర్వహించే సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు గురించి వివరిస్తూ సాయం సంధ్యాసమయంలో గోధూళి వేళలో దీప ప్రజ్వలన వేళలో సాయంత్రం గం.4.30లకు సామూహిక వరలక్ష్మీ వ్రతములు నిర్వహించబడతాయని తెలిపారు. కార్యక్రమంలో విష్ణు సహస్ర పారాయణ మండలి అధ్యక్షుడు మందలపర్తి సత్య శ్రీహరి పాల్గొన్నారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైయున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్థ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులు రాగా, వారిని ఆలయ ఛైర్మన్




# స్త్రీలపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

## దర్శిలో జరిగిన మహిళపై దాడి కేసులో పోలీసులు చర్య - దర్శి మండలం బొట్లపాలెం ఘటనపై స్పందించిన జిల్లా ఎస్పీ మలికాగర్గ్ - నిందితుల అరెస్టు, రిమాండ్‌కు తరలింపు

**ఒంగోలు క్రైమ్, ఆగష్టు 16, ప్రభాతవార్త** జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా స్త్రీలను వేధించడం, అల్లరి చేయడం, దాడి చేయడం వంటి చర్యలకు అల్లరి మూకలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మలికాగర్గ్ హెచ్చరించారు. దర్శి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఘనటపై జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. దర్శి మండలం బొట్లపాలెంలో మహిళలపై దాడికి పాల్పడిన వారికి కఠిన శిక్షపడే విధంగా పూర్తి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా మహిళలపై దాడులకు పాల్పడితేసహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎస్పీ కాలనీ బొట్లపాలెం గ్రామం దర్శి మండలంకు చెందిన కామునూరి మమౌని ఫిర్యాదు మేరకు మేరకు ముద్దాయిలు గంగిరెడ్డి బ్రహ్మారెడ్డి, గంగిరెడ్డి పుల్లమలను దోషులుగా గుర్తించడం జరిగిందన్నారు. ఆగష్టు 15 రాత్రి ఫిర్యాది తన తల్లి కలిసి బజారులోని సాగర్ నీళ్ల కుళాయి వద్దకు వెళ్లి మంచి నీళ్లు పట్టుకుంటుండగా ముద్దాయిలు ఇద్దరు చేతుల్లో కత్తులు, కారం పట్టుకుని వారి వద్దకు వెళ్లి పుల్లమ్మ తన చేతిలోని కారం ఫిర్యాది ముఖం మీద చల్లి, గట్టిగా పట్టుకొనగా, బ్రహ్మారెడ్డి ఫిర్యాది తల్లిని కాళ్ళు, చేతులతో కొట్టుతుండగా ఆమె తప్పించుకుని ప్రక్కకు పోయినట్లు, అప్పుడు బ్రహ్మారెడ్డి ఫిర్యాదిని జుట్టుపట్టుకుని లాగి క్రిందపడవేసి గుండెలపై కూర్చొని, కత్తితో పొడవగా చేయి అడ్డం పెట్టగా, చేతి మధ్య వ్రేలికి రక్తగాయం అయినట్లు, అక్కడి నుంచి ఫిర్యాదిని కాళ్లు చేతులతో కొట్టుకుంటూ, బూతులు తిట్టుకుటూ మా పిల్ల కావాలా అంటూ బ్రహ్మారెడ్డి వాళ్ళ ఇంటి వరండాలోకి లాక్కెల్లి చంపాలనే ఉద్దేశంతో ఇనుప రాడ్డుతో తలపై తీవ్రంగా కొట్టాడు. చంపుతామని తాడుతో కాళ్ళు, చేతులు కట్టి వేసి గొడ్డలి వెనుక భాగంతో కొట్టి చంపేందుకు ప్రయత్నించినట్లు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు తమ్ముడు అయిన సాయిరాం, ముద్దాయిల కుమార్తె భార్గవిలు ప్రేమించుకుని, ప్రేమ వివాహం చేసుకుని రక్షణ కొరకు మార్చి 2వ తేదీన జిల్లా ఎస్పీని కలవగా ఎస్పీ వారి అభ్యర్ధనను దర్శి పోలీసుస్టేషన్‌కి విచారణ కొరకు పంపించారు. భార్గవి తల్లిదండ్రులు ఎస్పీని కలిసి దర్శి పోలీసు స్టేషన్‌కు రాగా ఎస్పీ ఉత్తర్వులు మేరకు దర్శి ఎస్సై వాయిస్ కాల్‌లో భార్గవిని ఆమె తల్లిదండ్రులతో మాట్లాడించగా, భార్గవి తను సాయిరాంతోనే కలిసి ఉంటానని చెప్పింది. ఈ విషయమై ఇద్దరి తల్లిదండ్రులను పిలిపించి, భార్గవి తల్లిదండ్రులైన ముద్దాయిలను, సాయిరాం తల్లి అయిన అనురాధను మార్చి 3వ తేదీన దర్శి తహాశీల్దార్ వద్ద ఎలాంటి గొడవలు పడకుండా ఉండుటకు గాను బైండోవర్ చేయడమైంది. ఈక్రమంలో ముద్దాయి గంగిరెడ్డి బ్రహ్మారెడ్డి, అతని భార్య పుల్లమ్మ తన కూతుర్ని పెళ్లి చేసుకున్న జక్కుల సాయిరాం అక్క కామునూరి మౌనిక, వారి అమ్మ జక్కుల అనురాధ మీద విచక్షణా రహితంగా దాడి చేసి,

పెట్రోల్ పోసి ఆమెను చంపాలనే ప్రయత్నించగా, అదే సమయంలో మౌనిక తల్లి అనురాధ డయల్ 112కు ఫోన్ చేయగా, పోలీసు కంట్రోల్ ఒంగోలు వారి సహాయంతో దర్శి ఎస్సై రామకృష్ణ వెంటనే స్పందించి సకాలంలో ఆమెను రక్షించి, పోలీసు వాహనంలో ఎక్కించుకుని దర్శి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళాడు. ఈ కేసును వెంటనే చేదించి ముద్దాయిలను అరెస్టు చేసిన దర్శి డీఎస్పీ టి.అశోక్‌వర్ధన్‌ని దర్యాప్తుకు సహకరించిన దర్శి సీఐ జే.రామకోటయ్యని, సకాలంలో స్పందించి ఫిర్యాది దారులు యొక్క ప్రాణాలను కాపాడిన దర్శి ఎస్సై డి.రామకృష్ణని, హోంగార్డులు ఎస్‌కే మౌలాలి, ఏ.సుభాని, సెంట్రీపీసీ కే.కిరణ్, మహేష్‌లను, పీసీఆర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ మలికాగర్గ్ అభినందించి రివార్డులను అందజేశారు.

# దేశ విభజనతో భారత్‌కు తీవ్రగాయం

## - రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ

**చిత్తూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన రోజున జరిగిన దేశ విభజనతో భారతదేశానికి తీవ్రగాయం అయ్యిందని రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ అన్నారు. చిత్తూరు విజయం కళాశాలలో బుధవారం దేశ విభజన గాథ అనే అంశంపై జరిగిన చర్చగోష్టిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించడానికి ముందు భారతదేశం 76 లక్షల చదరపు కిమీ భూభాగం వుండగా దేశ విభజన అనంతరం 32 లక్షల చదరపు కిమీకు తగ్గిందన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించడానికి పూర్వం శ్రీలంక, బర్మా, బంగ్లాదేశ్, నేపాల్, పాకిస్తాన్, మయన్మార్ వంటి దేశాలు భారత్‌తో కలిసి వుండేవన్నారు. ప్రస్తుతం సైతం ఈ దేశాలు భారత్‌తో మైత్రి సంబంధాలు పెంపొందించుకోవడం కోసం ఉవ్విళ్ళుఊరుతున్నాయన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం 90 సంవత్సరాలు పోరాడి దాదాపు 3.50 లక్షల మంది బలిదానం అయితే స్వాతంత్ర్యం లభించిన అనంతరం జరిగిన విభజన సందర్భంగా దాదాపు 4 లక్షల మంది అన్యాయానికి గురయ్యారన్నారు. 1948లో పాకిస్తాన్ కాశ్మీర్‌లో కొంత భాగం ఆక్రమించుకొందని, 1962లో చైనా కొంత భాగం ఆక్రమించుకొన్నదన్నారు. ప్రతి వ్యక్తిలోనే దేశభక్తి భావనలు నెలకొని వుండాలని, దేశ సరిహద్దుల్లో వున్న జవాన్ల బలిదానాలను గుర్తు చేసుకొని దేశంలోని పౌరులు పూర్తి క్రమశిక్షణతో వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రుడు, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, జిల్లా బిజెపి ఇన్‌ఛార్జ్ రఘురాంరెడ్డి, బిజెపి నాయకులు చాంద్‌భాషా, రెహమాన్‌రెడ్డి, మస్తాన్, కడియాల సురేష్, రామ్‌భద్ర, హరిబాబుచౌదరి, పాండియన్ పాల్గొన్నారు.

# మేయర్ ఓటు గల్లంతు

## ఓటు రద్దు చేయడంతో రోడ్డెక్కిన ప్రథమ పౌరుడు - కలెక్టరుకు రాతపూర్వక ఫిర్యాదు




**కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 16, ప్రభాత వార్త :** కర్నూలు నగర మేయర్ బివై.రామయ్య ఓటు గల్లంత యింది. 2020లో కర్నూలు నగ రంలో ఓట రుగా ఉన్నా ఆయన కార్పొరేటర్‌గా పోటీ చేసి మేయర్ పదవి దక్కించుకున్నాడు. ప్రస్తుతం ఆయన ఓటు ఓటరు జాబితాలో కనిపించడం లేదు. ఇది ఎవరు చేశారు అనే విషయంపై మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం ఓటర్ జాబితా సవరణల్లో మొదటి పౌరుడైన తన పేరుకే ఇలాంటి పరిస్థితి తీసుకొస్తే... ఇక సాధారణ ఓటర్ల పరిస్థితి ఏంటని నిలదీశాడు. అయితే ఒక దశలో రాష్ట్రంలో అధికారంలో ఉన్నది తమ ప్రభుత్వమేనని... తమ ప్రభుత్వం నియమించిన అధికారులే జిల్లాలో పనిచేస్తున్నారని... వారి ఆధ్వర్యంలోనే తన ఓటు గల్లంతయిందని ఆయన మరిచిపోయారా... లేక మరో అసంతృప్తిని ఈ విషయంలో బయటపెట్టాడా... అనే విషయం పై ఇంకా స్పష్టత రాలేదు. ఏది ఏమైనా కర్నూలు నగర మేయర్ ఓటు గల్లంతుపై గందరగోళం జరుగుతుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మేయరు రామయ్య కర్నూలు నగరంలో నివాసముంటున్నాడు. ఆయన మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో కర్నూలు కలెక్టర్ డాక్టర్ సృజన నివాసానికి చేరుకున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో అంత హుటాహుటిన ఆయన అక్కడికి ఎందుకు వచ్చారు అనే విషయంలో మీడియాను అనుమతించలేదు. మేయరు రామయ్య సాధారణంగా తన ఓటు ఆన్లైన్లో చెక్ చేసుకున్నాడు. ఆన్లైన్లో తన ఓటు చూపించకపోవడంతో టెక్నికల్ ప్రాబ్లం అయి ఉంటుందని ఆఫీస్ స్టాఫ్ కు ఓటర్ కార్డ్ ఇచ్చి చెక్ చేయమని చెప్పాడు. వారు చెక్ చేసి ఓటరు జాబితాలో ఓటు లేదని తీసేసారని స్పష్టం చేశారు. ఈ విషయం తన నివాస ప్రాంతానికి సంబంధించిన బిఎల్‌ఓ (బూత్ లెవెల్ ఆఫీసర్) మరియు ఓటరు జాబితా సవరణ చేసే ఇతర ప్రభుత్వ సిబ్బందిని పిలిపించి ప్రశ్నించాడు. అందరూ తెలియదని సమాధానం ఇచ్చారు. దీంతో చిరెత్తుకొచ్చిన మేయర్ అసలు ఓటు రద్దు చేయాలంటే స్పష్టమైన ఆధారం ఉండాలి కదా.. అలాంటి ఆధారం ఉందా అంటూ వారిని నిలదీశాడు. వారు ఎలాంటి ఆధారం లేదని సమాధానం ఇచ్చారు. ఎవరైనా రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారా ? అంటూ ప్రశ్నించాడు. అందుకు ఎలాంటి సమాధానం లేదు. దీంతో మేయర్ మండల స్థాయి, నగర స్థాయి అధికారులను ప్రశ్నించాడు. ఎవరి దగ్గర ఖచ్చితంగా సమాధానం రాలేదు. దీంతో ఆయన ఆపై అధికారులను ప్రశ్నించాడు. వారు ఎందుకు రద్దయింది.. ఎలా రద్దయింది అన్న విషయం చెప్పలేకపోయారు. దీంతో రామయ్య సరాసరిన కలెక్టర్ డాక్టర్.సృజన అపాయింట్మెంట్ తీసుకొని ఆమె బంగ్లాకు చేరుకున్నారు. ఆమెను కలిసి విషయం వివరించడంతో పాటు రాతపూర్వక ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన అనంతరం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ బయట మీడియాతో మాట్లాడుతూ తాను నగరానికి ప్రథమ పౌరుడని తనకే ఇలాంటి పరిస్థితి వస్తే ఇతరుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించాడు. ఇందులో అధికారుల నిర్లక్ష్యమా.. వైఫల్యమా.. నిగ్గు తేలాల్సిన అవసరం ఉందన్నారు. అదే క్రమంలో టిడిపి పార్టీ వ్యక్తులు తనపై కుట్ర చేసి తన ఓటును తీయించి ఉంటారని ఆరోపించారు. ఏది ఏమైనా ఓటరు సవరణ సరిగ్గా జరగడంలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా అధికార పార్టీ నాయకుడైన మేయర్ రామయ్య ప్రభుత్వ యంత్రాంగంపై ఆరోపణలు చేయడంతో అధికారులతో పాటు అధికార పార్టీ నేతలు కూడా ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. కాగా కర్నూలు జిల్లాలో ఓటరు సవరణ వ్యవహారం అక్రమాలతో కూడుకున్నదని మేయర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ఖచ్చితంగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మరి ఓటరు జాబితాలో అక్రమాలు జరగడంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తారా... లేక రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్పందించి జిల్లా కలెక్టర్ సహా జిల్లా యంత్రాంగంపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారా... అనే చర్చ జరుగుతుంది.

# తెలుగు రాష్ట్రాలు సహా మరో ఏడు రాష్ట్రాల్లో రైల్వే మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు

## - దేశవ్యాప్తంగా రూ.32,512 కోట్ల రూపాయల అంచనాలతో

## - 2,339 కిలోమీటర్లతో నూతన రైల్వే వ్యవస్థ నిర్మాణానికి కేంద్రం ఆమోదం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 16 ప్రభాతవార్త** భారతీయ రైల్వే ఆధునిక చరిత్రలో కేంద్ర ప్రభుత్వం నూతన శకానికి ఆమోద ముద్ర వేసింది. దేశంలో ప్రస్తుతం ఉన్న రైలు మార్గాలకు అదనంగా రాబోయే రోజుల్లో ప్రజల, సరుకు రవాణా అవసరాలకు అదనంగా మరో 2,339 కిలోమీటర్ల మల్టీ ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు రూ.32,512 కోట్ల రూపాయల అంచనాలతో చేపట్టేందుకు నిర్ణయించింది. బుధవారం ప్రదాన మంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కెబినెట్ సమావేశంలో ఈ మేరకు ఆమోదం లభించడం శుభపరిణామం, ప్రధాన మంత్రి గత-శక్తి జాతీయ ప్రాజెక్ట ప్రణాళిక అమలులో భాగంగా.. భారతీయ రైల్వేలో ప్రస్తుతం ఉన్న వ్యవస్థకు అదనంగా ఉత్తర ప్రదేశ్, బీహార్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిషా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ మొత్తం తొమ్మిది రాష్ట్రాలలో ఏడు భారీ ప్రాజెక్టులను నిర్మించనున్నారు. గోరఖ్‌పూర్ కంటోన్‌మెంట్-వాల్మీకి నగర్‌ల మధ్య 96 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్ట పనులకు రూ.1,269.8 కోట్ల రూపాయలు, సోనాగర్-అండల్‌ల మధ్య చేపట్టనున్న 374.5 కిలోమీటర్ల మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టుకు రూ.13,606 కోట్లు, నెర్గోడి-బరంగ్‌ల (మధ్య 184 కిలోమీటర్లు), ఖుర్దారోడ్డు-విజయనగరంల మధ్య 201 కిలోమీటర్ల మేరకు మొత్తం వెరసి 385 కిలోమీరట్ల డబ్లింగ్ ప్రాజెక్టును 5,618 కోట్ల రూపాయలు, ముద్ఖేడ్-మేడ్చల్, మహబూబ్ నగర్-డోన్‌ల మధ్య 417.88 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్టుకు రూ.4,686.09 కోట్ల రూపాయలు, గుంటూరు-బిబి నగర్‌ల మధ్య 239 కిలోమీటర్ల డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ.2,843.23 కోట్లు, చోపాన్-చునార్‌ల మధ్య 102 కిలోమీటర్లలో చేపట్టనున్న డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్టుకు రూ.1,553 కోట్లు, సమ్భియాలీ-గాంధీదాంల మధ్య 53 కిలోమీటర్లలో నూతనంగా చేపట్టనున్న కాడ్రిప్లింగ్ ప్రాజెక్టుకు రూ.1,571లకు అంచనా వ్యయంతో కలిపి మొత్తం ఏడు భారీ ప్రాజెక్టులను నిర్మించనున్నారు.

# నడకదారిలో కంచె' పై వీడని సందిగ్ధత!? - ఊతకర్రలతో భక్తుల స్వయం ఆత్మరక్షణ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలం అటవీప్రాంతంలో కలియుగవైకుంఠం ఏడుకొండలకు ఎంతో పవిత్రంగా...భక్తితో కాలినడకన వచ్చే భక్తులకు నడకమార్గాల్లో క్రూరమృగాల నుంచి పూర్తి రక్షణ కల్పించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం వ్యూహం రచిస్తోంది. సుమారు 8కిలోమీటర్లు దూరం దట్టమైన కొండల మధ్య ఉన్న కాలినడక మార్గం మెట్లదారికిరువైపులా అటవీప్రాంతమే. మెట్లమార్గానికి రెండువైపులా ఎత్తయిన రక్షణ గోడలు లేకపోవడం, అడవికి ఆనుకునే ఉండటంతో ఎటువైపు నుండి ఎప్పుడు,ఎక్కడ ఎలా చిరుతలు, ఎలుగుబంట్లు భక్తులపై దాడిచేస్తాయో తెలియని భయం. ఈ నేపథ్యంలో భక్తుల రక్షణకు మెట్లమార్గంలో బలమైన ఇనుముకంచే" ఏర్పాటుచేయాలనే ప్రతిపాదనలు ఏళ్ళతరబడి భక్తుల నుంచి వస్తున్నా ఆ దిశగా ఇప్పటి వరకు అటు అటవీశాఖఅధికారులు ఇటు టిటిడి అధికారులు కార్యరూపం దాల్చలేదు. ఇటీవల ఆరేళ్ళచిన్నారి లక్షిత చిరుతపులి దాడిలో దారుణంగా ప్రాణాలు కోల్పోవడంతో అందరిలోనూ ఆందోళనకలిగించే విషయంగా రచ్చగా మారింది. ఈ సమయంలో భక్తుల రక్షణకు ప్రాథమికంగా చేతులకు "ఊతకర్రలు"ఇవ్వాలని టిటిడి అధికారులు నిర్ణయించారు. ఇందుకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సానుకూలంగా ఆలోచన చేసి భక్తుల భద్రతే ధ్యేయంగా వెల్లడించారు. ఈ కోణంలో ఇది రెండురోజుల్లో కార్యరూపం దాల్చడానికి చర్యలు తీసుకుంటున్నారు. తిరుమలకొండలు రిజర్వుఫారెస్టు ప్రాంతంలో ఉన్న కాలినడక మార్గాల్లో వన్యప్రాణుల సంచారం యధేచ్ఛగా ఉండేలా చూడటం అటవీశాఖ చట్టంలోని అంశం. అయితే అందుకు భిన్నంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలకొండకు దారులు పూర్తిగా దట్టమైన అడవిని చీల్చి మధ్యలో ఏర్పాటుచేసినవేకావడం విశేషం. ఇప్పుడు అడవుల్లోని చిరుతపులులు, ఎలుగుబంట్లు, ఏనుగులు ఏకంగా ఆహారం,నీటికోసం ఏకంగా జనసంచారం ఉండే నడకమార్గాలు, ఘాట్‌రోడ్లపైకి వచ్చేస్తున్నాయి. భక్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఏడుకొండలవాడా గోవిందా...వేంకరమణా గోవింద అంటూ ఎంతో భక్తితో వేలాదిమెట్లెక్కి దేవునిపై విశ్వాసంతో వస్తున్న 20వేలమంది వరకు భక్తులు ఆత్మరక్షణపై ఆందోళన పెరిగింది. తరచూ చిరుతలు కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో భక్తులను వెంబడించడం, దాడిచేయడం,గాయాలతో విడిచిపెట్టడం జరుగుతున్నాయి. తాజాగా వారంరోజుల క్రిందట 11వతేదీ శుక్రవారం రాత్రి ఓ చిరుతపులి అలిపిరి కాలినడక మార్గంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో నెల్లూరుజిల్లా కోవూరుకు చెందిన లక్షిత అనే ఆరేళ్ళబాలికపై దాడి చేసి చంపి తలభాగం పూర్తిగా దారుణంగా తినేసిన విషాద ఘటన తెలిసిందే. ఈ ఘటనతో జూన్ 22వతేదీ కాలినడక మార్గంలోనే 7వ మైలు వద్ద కర్నూలు జిల్లా ఆత్మకూరుకు చెందిన నాలుగేళ్ళ కౌశిక్ బాలుడిపై చిరుత దాడిచేసి తీవ్ర గాయాలతో వదలిపెట్టింది. చిరుతల దాడులు పెరగడంతో ఇప్పుడు నడకమార్గం భక్తులకు పూర్తిస్థాయిలో భద్రత, ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు. తిరుమల రిజర్వుఫారెస్టులో కాలినడక మార్గం ఆనుకుని ఇరువైపులా ఇనుపకంచే ఏర్పాటు చేయాలనేది టిటిడి అధికారుల ప్రతిపాదనలు. భక్తుల నుంచి వస్తున్న విజ్ఞప్తులు కూడా. అయితే దీనిపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అటవీశాఖ ఉన్నతాధికారులతో టిటిడి అధికారులు సమాలోచనలు చేసే దిశగా అడుగులేస్తున్నారు.

కంచే ఏర్పాటు చేస్తే భక్తులకు రక్షణ కల్పించవచ్చునేది కొందరి అభిప్రాయం అయితే ఈ కంచే ఏర్పాటుచేసినా చిరుతలు మెట్లమార్గంలో ప్రవేశిస్తే భక్తుల ప్రాణాలు కాపాడటం అసాధ్యమైన పని అని మరికొందరు వాదనలు వినిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాలినడక భక్తులు గుంపులుగా గోవింద నామస్మరణ చేసుకుంటూ చేతుల్లో కర్రలతో కొండెక్కడం మంచిదని, భద్రత సిబ్బంది, అడవుల్లోని వన్యప్రాణులను జనంలోకి రాకుండా నియంత్రించే సిబ్బంది నియామకం అవసరమని గమనించారు.



ఆంధ్రప్రదేశ్ ప్రీమియర్ లీగ్ ఏపిఎల్‌కు ప్రారంభోత్సవ సభకు విచ్చేసిన హీరోయిన్ శ్రీలీల .... కాయల వెంకటరెడ్డి కుమారుడు కాయల రవికృష్ణరెడ్డికి కెవిఆర్ ఉత్తరాంధ్ర లయన్స్ టీమ్‌కు ఆల్ ది బెస్ట్ చెబుతున్న హీరోయిన్ శ్రీలీల విశాఖపట్నం ప్రభాతవార్త

## మా నమ్మకం నువ్వే జగన్, జేసీ నమోదు శిబిరం కార్యక్రమం

### యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, రొంగలి జగన్నాథం



8లో

విజన్ 2047 పేరుతో

# బాబు మరో గారడీ

### ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

విజన్ 2020 అని చంద్రబాబునాయుడు దేశమంతా తిరిగిస్వీ య ప్రగల్భాలు పలికినా 2004లో ప్రజలు చిత్తుగా ఓడించారని ఇప్పుడు విజన్ 2047 అంటూ మరో గారడీ చేయాలని చూస్తున్నాడని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియాలో బుధవారం ఆయన ఆ అంశంపై తనదైన శైలిలో స్పందించారు 2024ఎన్నికల తరువాత భవిష్యత్తే లేదనుకుంటున్న చంద్రబాబు పార్టీ 2047విజన్ డాక్యుమెంట్ ఏ విధంగా విడుదల చేస్తుందని అన్నారు. ఎక్కువ మంది తెలుగు వారికి విదేశాలకు పంపించి తద్వారా రెమిటెన్స్ పెంచాలన్నది యాంటీ నేషనల్ విధానానమని అన్నారు. మనదేశంలో ఉద్యోగ అవకాశాలు సృష్టించి నిరుద్యోగులను ప్రోత్సహించే విధంగా పాలసీలు ఉండాలని అన్నారు. ఓటి పడవకు పైన ఎన్ని అలంకారాలు చేసినా నీటిలోకి వెళ్లిన తర్వాత మునగక తప్పదని అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఆ వ్యక్తే లేకపోతే బాగుండు అనే దుర్మార్గపు ఆలోచనలు చంద్రబాబు దిగజారిపోయాడని విజయసాయిరెడ్డి మండిపడ్డారు పురాణగాథల్లోలా శపిస్తే నిజమై పోవడానికి చంద్రబాబు దైవాంశ సంభూతుడు కాదని ఆయన తెలుసుకోవాలని అన్నారు.

# వైఎస్సార్ పాలనలో సంక్షేమ పథకాలు అమలు

### టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి





పాడేరు,ఆగస్టు16,ప్రభాతవార్త

రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త, టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మిగతా 11లో

# ఎర్రమట్టి దిబ్బలను సందర్శించిన పవన్ కళ్యాణ్

### జాతీయ గ్రీన్‌ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేస్తా: పవన్‌కళ్యాణ్





10లో

ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందడం

# మీకు ఇష్టం లేదా?

### ప్రభుత్వ స్థలాలను ప్రభుత్వం ఉపయోగించుకుంటే తప్పేంటి? -ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదవకుండా అవగాహనతో మాట్లాడండి -పవన్‌కళ్యాణ్ తీరుపై మంత్రి అమర్నాథ్ విసుర్లు



విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధి చెందడం పవన్ కళ్యాణ్ కు ఏ మాత్రం ఇష్టం లేదని ఇప్పటివరకు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఆయన పర్యటన మాట్లాడుతున్న మాటలు బట్టి అర్థమవుతోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. పవన్‌కళ్యాణ్ బుధవారం ఎర్రమట్టి దిబ్బలను సందర్శించిన అనంతరం మాట్లాడిన మాటలుపై అమర్నాథ్ తీవ్రంగా స్పందించారు. ఎర్రమట్టి దిబ్బలు చారిత్రక ఆనవాళ్ళని దానిని ఆక్రమించుకుంటున్నారంటూ పవన్ కళ్యాణ్ చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. అక్కడ విఎంఆర్డీఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని ప్రభుత్వ భూములో మిగతా 8లో

# విశాఖలో ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ స్ట్రాటజీ మీట్



విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

భారతీయ స్టేట్ బ్యాంక్ అమరావతి సర్కిల్ ఆధ్వర్యంలో రుషికొండ వద్ద గల రాడిసన్ బ్లూ హోటల్ లో రెండు రోజుల స్ట్రాట్ జీ మీట్ కార్యక్రమాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ దినేష్‌కుమార్ కార ప్రారంభించారు. ఇందులో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా కింగ్ జార్జ్ హాస్పిటల్‌కి సుమారు 40లక్షల రూపాయలను చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ మల్లికార్జునకు మిగతా 2పేజీలో అందజేశారు దీన్ని సాంకేతికంగా హాస్పిటల్ కి సంబంధించి ఉపయోగించుకోవాలని కోరారు. అలాగే ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం కార్పొరేషన్ సుమారు మూడు కోట్లు పైగా విరాళంగా ఇచ్చారు. ఇండియన్ కోస్ట్‌గార్డు బస్సులను విరాళంగా ఇచ్చారు. అంతేకాకుండా ఐఐఎం ఆవరణంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఐఐఎం విద్యార్థులను ఉద్దేశించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థలో బ్యాంకింగ్ పాత్ర అలాగే మేనేజ్మెంట్ విద్యార్థుల పాత్ర ఎంతో ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఐఎం డైరెక్టర్ స్టేట్ బ్యాంక్ ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఐపీఎల్‌లో స్థానం సంపాదించి

# మన రాష్ట్రానికి గుర్తింపు తేవాలి

### -ఏపీప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవ సభలో మంత్రి అమర్నాథ్






11లో

వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ

# సిఎంగా గెలిపించాలి

### పాడేరు ఎమ్మెల్యే వైసిపి అభ్యర్థి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి -అరకు పార్లమెంట్ అభ్యర్థిగా ఎవరున్నా వారి గెలుపుకు కృషి చేయాలి -వైసిపి శ్రేణులకు ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి పిలుపు



పాడేరు,ఆగస్టు 16,ప్రభాతవార్త

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని అలాగే అరకు పార్లమెంట్ వైసిపి అభ్యర్థిగా ఎవరున్నా అత్యధిక మెజార్టీతో అందరకూ ఐఖ్యంగా ఉండి గెలిపించాలని వైసిపి శ్రేణులకు ఉత్తరాంధ్ర జిల్లాల వైసిపి ప్రాంతీయ సమన్వయకర్త ,తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం పాడేరు నియోజకవర్గ వైసిపి సమీక్షా సమావేశం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో పాడేరు విఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైసిపి ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి కార్యకర్తల ఉద్దేశించి ప్రసంగించారు. 2019 సంవత్సరంలో ఏలాగైతే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని,అరకు పార్లమెంట్ సభ్యులు మాధవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాచిన వైసిపి నాయకులకు, కార్యకర్తలకు,పార్టీ శ్రేణులకు వైవి సుబ్బారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. 2024 ఎన్నికల్లో కూడా అందరూ ఏకతాటిపై ఉండి రాష్ట్రముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మిగతా 11లో

ఫకీర్‌తకీయా ఎస్ కాలనీలో

# గడపగడపకు మన ప్రభుత్వం

### గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



11లో

ప్రజల వద్దకుపాలన అనే సీఎం వినూత్న ఆలోచనా విధానమే

# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం : అవంతి



11లో

# కాలువలు ప్రతీరోజు శుభ్రపరచండి

### జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



11లో

## కణితి కాలనీలో సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు



**గాజువాక, ఆగష్టు16, ప్రభాతవార్త**

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల కణితి కాలనీలో శ్రీ రదాలమ్మ శెట్టిబలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న 114వ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు, కేంద్ర మాజీ మంత్రి గౌతు లచ్చన్న సర్దార్ వల్లభాయి పటేల్ తర్వాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి గౌతు లచ్చన్న అని అన్నారు. భారత దేశ స్వాతంత్ర పోరాటాలలో పాల్గొని అనేక సార్లు జైలుకి వెళ్లి వచ్చిన వ్యక్తి ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి నాయకత్వంలో మంత్రి పదవిని చేపట్టారు. తరువాత అన్ని పార్టీలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేశారన్నారు. కోమటి శ్రీనివాస్, ప్రగడ వేణుబాబు, బొడ్డ గోవింద్, దుగ్గపు దానప్పలు, చిత్రాడ రమణ, బొండా గోవిందరాజులు, మార్పు శేషు, ఎస్.పాపారావు, బొడ్డేటి మోదనాయుడు, ప్రగడ గోవిందరాజులు, జె.ఈశ్వరరావు, శ్రీ రాదాలమ్మ సంఘం సభ్యులు పోతల కృష్ణ, అంగటి నూకరాజు, గెద్దాడ ఈశ్వరరావు, గెద్దాడ రాంబాబు, గెద్దాడ నాగరాజు, గెద్దాడ అంజి, పోతల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## తోపుడు బళ్లు వ్యాపారస్తులకు న్యాయం చేయాలంటూ వినతి



**గాజువాక, ఆగష్టు16, ప్రభాతవార్త**

జీవీఎంసీ 69వ వార్డు శీలానగర్ హైవే పైన ఉన్న తోపుడు బళ్లను తొలగించారని వారికి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ డైరక్టర్ ఈగలపాటి యువశ్రీ గాజువాక జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలంకు బుధవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 10ఏళ్లగా అక్కడే వ్యాపారాలు చేసుకుంటున్నారని అర్ధాంతంగా తొలగిస్తే వారికి ఉపాధి పోతుందని ప్రత్యమ్నాయం అయిన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బాధితులు ఉన్నారు.

## వార్డులో ఘనంగా స్వాతంత్ర సమరయోధుడు గౌతు లచ్చన్న జయంతి వేడుకలు



**గాజువాక, ఆగష్టు16, ప్రభాతవార్త**

గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో శెట్టిబలిజ వీధిలో ఉన్న స్వతంత్ర సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, వార్డు కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొన్నారు. గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు, కార్యకర్తలు, గౌతు లచ్చన్న అభిమానులు పాల్గొన్నారు.

## రాముకు 108 ఉత్తమ పైలెట్ అవార్డు



**పాయకరావుపేట, ఆగష్టు 16 ప్రభాతవార్త**

అనకాపల్లిజిల్లా పాయకరావుపేట 108 ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసులో పనిచేస్తున్న నక్కపల్లి మండలం బంగారమ్మపేటకు చెందిన పెదకాపురాము 108 విధినిర్వహణలో అందిస్తున్న ఉత్తమసేవలపట్ల ప్రశంసిస్తూ రాష్ట ఉప ముఖ్యమంత్రి బూడిముత్యాలనాయుడు, జిల్లాకలెక్టర్ రవిసుభాష్ చేతులమీదుగా ఉత్తమపైలెట్ అవార్డు అందుకున్నారు. ప్రాణాపాయ పరిస్థితులలో ఉన్నవారిని తక్షణమే ఆసుపత్రిలో చేర్పించడంలో పైలెట్ పెదకాపురాము సేవలను గుర్తించిన నేఫధ్యంలో ఉత్తమపైలెట్‌గా రాము ఈఅవార్డు అందుకున్నారు.

## నక్కపల్లి ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులుగా కక్కిరాలసురేష్



**నక్కపల్లి, ఆగష్టు 16 ప్రభాతవార్త**

నక్కపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కక్కిరాల సురేష్ ఏకగ్రీవ ంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కెసంధీఫ్, గౌరవఅధ్యక్షులుగా కొత్తారాజ్‌కుమార్‌లతో పాటు కమిటీసభ్యులు శ్రీను, కాశి,చంటి, రాజేష్, కిషోర్‌లు ఎన్నికయ్యారు. సంఘం అభివృద్దికి కృషి చేస్తానని సురేష్ అన్నారు.

## వరుస రక్తదానాలతో ఆదర్శంగా నిలుస్తున్న దీనంకొండ కృష్ణంరాజు



**గాజువాక, ఆగష్టు16, ప్రభాతవార్త.**

ఆపదలో ఉన్నరనే విషయం తెలిస్తే చాలు వెంటనే స్పందించి రక్తదానం చేసి ప్రాణాలను కాపాడుతూ వరుస రక్తదానాలతో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు బిజెపి నగర ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు. స్వాంతత్ర దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 9వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం పై ప్రతీ ఒక్కరిలో ఎన్నో అపోహలు ఉన్నాయని మనం రక్తదానం చేయడం వలన మరో నలుగురికి ప్రాణదానం చేసినవారము అవుతామని కృష్ణంరాజు తెలిపారు.

## గౌతు లచ్చన్నకు ఘననివాళులు



**గాజువాక, ఆగష్టు16, ప్రభాతవార్త**

కీ.శే.సర్దార్ గౌతు లచ్చన్న 114 జయంతి సందర్భంగా శీలానగర్ అనురాధా ఆటో సర్వీస్ పెట్రోల్ బంకులో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. లచ్చన్న ఆశయాలను ఆచరణలో పెట్టడానికి మనమందరం కలిసి పని చేయాలని కోరారు. బంకు సిబ్బంది పాల్గొన్నారు.

## పిహెచ్‌సి అకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి

**మాకవరపాలెం అగష్టు16 ప్రభాతవార్త**



జిల్లాల్లో ప్రాథమిక అరోగ్యకేంద్రాలకు 14 అదనపు గదులు నిర్మాణానికి రూ,13కోట్ల 72లక్షలు మంజూరుయ్యాయని అనకాపల్లి జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హేమంత్ తెలిపారు.ఈమేరకు బుధ వారం స్థానిక పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీచేసిన ఆయన ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు వైద్యాధికారి సీతామహలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి వచ్చే రోగులకు ఎటువంటి అసౌకర్యం కలుగు కుండా సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు నేరుగా వైద్యసేవలు అందుబాటులో తీసుకురావాలని ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు.పిహెచ్‌సి రిదిలో కోవిడ్ రోగులను ప్రత్యేక గదులు ఏర్పాటులో భాగంగా జిల్లాకు 14గదులు మంజూరయ్యాయని తెలిపారు.దీనికోసం నెలాఖరికి నిర్మాణాలు చేపట్టేందుకు పూర్తిచేయడం జరుగుతుందన్నారు.జిల్లాల్లో 377 విలేజ్ క్లినిక్ సెంటర్లు జిల్లా మంజూరయింది కాగా అవి వివిధ దశల్లో నిర్మాణం అవుతున్నట్లు హేమంత్ తెలిపారు. ఇప్పటికే 45భవనాలు నిర్మాణం పూర్తిచేయడం జరిగిందని వీటిలో 30భవనాలు అప్పగించడం జరిగిందన్నారు.ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో మందులకు ఎటువంటి కొరత లేదని 172రకాల మందులు అందుబాటులో ఉండగా 60రకాల పరీక్షలు చేయడం జరుగుతుంద న్నారు. దీంతో పాటుగా ప్రజలుఅందు బాటులోనికి వచ్చిన టెలిమెడిసిన్ ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. వెల్‌నెస్ సెంటర్లు నిర్మాణ నికి గతంలో రూ,17.5లక్షలు కాగా అది ప్రస్తుతం రూ,20లక్షల 40వేలకు పెంచడం జరిగింది న్నారు. మాకవరపాలెం పిహెచ్‌సిలో వచ్చే నెల నుంచి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడంతో పాటు ఇతర సౌకర్యాలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో వచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. వైద్యాధికారి సీతామహలక్ష్మి సిహెచ్ఓ. రమేష్ ఎంపిహెచ్ఓ జాన్సన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్, జేఎస్ నమోదు శిబిరం కార్యక్రమం

**విశాఖపట్నం, ఆగష్టు 16, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం గుర్రప్ప కళ్యాణ మండపంలో మా నమ్మకం నువ్వే జగన్ మరియు జేసీఎస్ నమోదు శిబిరం కార్యక్రమంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు (కన్నబాబు) పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ ఎలమంచిలి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు రొంగలి జగన్నాధం, మాజీ డీసీసీబీ ఛైర్మన్ సుకుమార్‌వర్మ, ఎంపీపీలు జెడ్పీటీసీలు మండల పార్టీ అధ్యక్షులు నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు సచివాలయ కన్వీనర్లు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందడం ....

7వ పేజీ తరువాయి..

ప్రభుత్వ నిర్మాణాలు చేపట్టడం తప్పంటే ఎలా? అని ఆయన ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర జిల్లాలో భూ కుంభకోణాలు బయట పెడతానంటూ గత నెలరోజులుగా ఈ ప్రాంతంలో పర్యటిస్తున్న పవన్ వాటిని నిరూపించలేక బొక్క బోర్లా పడ్డారని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. మీ డాడీ ఇచ్చిన స్క్రిప్ట్ చదవకుండా వాస్తవాలు తెలుసుకొని అవగాహన పెంచుకుని ఇక్కడికి వచ్చి ఉంటే బాగుండేది అని అమర్నాథ్ కళ్యాణ్ కు హితవు పలికారు. చంద్రబాబునాయుడు హయాంలో ఈ ప్రాంతంలో వేలాది ఎకరాలు కబ్జాకు గురైతే పెదవి మీ పని పవన్ ఇప్పుడు ఎందుకు అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఆరోపణలు చేయడం వాస్తవ విరుద్ధంగా ఉన్నప్పటికీ ఆయన పర్యటన పూర్తి మార్చుకోవాలని అమర్నాథ్ కోరారు. ఆయన ఇప్పటివరకు పర్యటించిన ప్రాంతంలో ఎక్కడ ఎటువంటి లోపం కనిపించకపోవడంతో ఇక్కడ జరుగుతుందంతా ఎన్నికీకి మోడీకి చెప్పానంటూ లేనిపోని ప్రగల్భాలు పలుకుతున్నారని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. మీరు ఇక్కడ ఉండే ఓటర్ల రౌల్స్‌లో పేరైనా మీరు ప్రజలకు ఏం చేస్తారో చెప్పుకోండి అవాస్తవాలను మాత్రం మాట్లాడకండి అని అమర్నాథ్ పవన్ కళ్యాణ్‌కు విజ్ఞప్తి చేశారు.

## రెండు గ్రామాల్లో విద్యార్థులకు నగదు ప్రోత్సాహ పురస్కారం



**రాజవొమ్మంగి, అగష్టు 16, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీలో గల రెండు గ్రామాల్లోగల ప్రాథమిక పాఠశాల చదివే విద్యార్థులల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బుధవారం దోనెలపాలెం గ్రామానికి చెందిన ఉపాధ్యాయురాలు బీరబోయిన పండు నగదు ప్రోత్సాహాన్ని అందించారు. మంగళవారం దోనెలపాలెం గ్రామ యంపిపి పాఠశాలలో సర్పంచ్ సవిరాల చంద్రుడు అధ్యక్షతన హెచ్ఎం చదల సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎక్కువ మార్కులు సాధించిన ఐదోతరగతి విద్యార్థికి రూ.500లు, ఇలా ఇదే పాఠశాలలో ఒకటో తరగతి నుండి ఐదోతరగతి వరకూ రూ.1,500లు నగదుని పండు తన తండ్రి నాగరాజు జ్ఞాపకార్థం ఇచ్చారు. ప్రాథమిక విద్య నుండే విద్యార్థులల్లో పోటీతత్వం మారుతున్న శాంతికేత పరిజ్ఞానానికి ధీటుగా అలవర్చుకోవాలని పండు విద్యార్థులకు సూచించారు. ఇదే పంచాయతీ చీడిపాలెం గ్రామంలో యంపిపి పాఠశాలలో కూడా నగదు ప్రోత్సాహాన్ని సర్పంచ్ చంద్రుడు చేతులు మీదుగా ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, బీరబోయిన పండు, పంచాయతీ కారదర్శి వంశీ, ప్రధానోపాద్యాయులు చదల సత్యనారాయణ, ఉపాద్యాయులు గొలగాని శ్రీను, చైర్మన్ చదల వీరపురెడ్డి, చీడిపాలెం పాఠశాల ప్రధానోపాద్యాయులు దొండ అప్పన్న, ఉపసర్పంచ్ పొత్తూరి రమాదేవి, వార్డుమెంబర్లు యర్రంశెట్టి వీరబాబు, పొత్తూరి బేబీకుమారి, సుంకర రాజబాబు, మైలబోయిన వెంకటరమణ, కన్వీనర్ చలుమర్తి రమేష్‌బాబు, పీల్డ్‌అసిస్టెంట్ గుమ్మడి చిన్నబ్బాయి, పొత్తూరి నాగరాజు, యర్రంశెట్టి దేవుడు, కాకూరి బుచ్చిరెడ్డి, పొత్తూరి సత్యవతి, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మారేడుబాకలో నాభూమి.. నాదేశం కార్యక్రమం



**రాజవొమ్మంగి, అగష్టు 16, ప్రభాతవార్త**

మంగళవారం రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ కేంద్రంలో నాభూమి..నాదేశం కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ తొంటా ఆదిరాజు మొక్కలను నాటారు. నాభూమి.. నాదేశం, నేలతల్లికి నమస్కారం, వీరులకు వందన కార్యక్రమంపై ప్రతిజ్ఞను చేసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తొంటా ఆదిరాజు, పంచాయతీ కార్యదర్శి విష్ణుమూర్తి, సచివాలయ కన్వీనర్ మంపా నరసింహం, పాఠశాల చైర్మన్ చదల జ్యోతిబాబు, వార్డుమెంబరు చిట్టోజి రాజబాబు, ఆశవర్కరు గన్నిక, ఉపాధిహామీ బిఎఫ్‌టి బచ్చలి లోవకుమారి, ఫీల్డ్‌అసిస్టెంట్ తొంటా సత్యనారాయణ, గృహసారధి అరుణ, వెలుగు విఓఏ పాతగొలుసుల రమేష్‌బాబు పాల్గొన్నారు.

## మాజీమావోయిస్టు..అయ్యాడు పెళ్లికొడుకు

### సంసారం జీవితంవైపు అడుగులు వేస్తున్న చండా భూషణం



**కొయ్యూరు, ఆగస్టు16, ప్రభాతవార్త**

ఇంతవరకు నక్సల్‌బరిలో ఉద్యమాలహోరులో తుపాకిపట్టిన మావోయిస్టు మాజీఅగ్రనేత చండాభూషణం ఇప్పుడు అదేచేత్తో తాళిపట్టి, తనకుటుంబీకులు చూపించిన మహిళకు తాళికట్టి సంసారంవైపు అడుగులు వేయబోతున్నాడు. హుకుంపేటమండలం, ములియాపుట్టు గ్రామానికిచెందిన చండాభూషణం కొయ్యూరు గురుకులపాఠశాలలో 8వతరగతిలో విద్యాభ్యాసం చేస్తున్న సమయంలో మావోయిస్టు కార్యకలాపాలకు ఆకర్షితుడై ఉద్యమంలో చేరిపోయాడు. అనతికాలంలోనే దళంలో అంచెలంచెలుగా ఎదిగి అగ్రస్థానానికి చేరుకున్నాడు. మావోయిస్టులు సాగించిన ఎన్నో సంఘటనల్లో భూషణం ముఖ్యభూమిక పోషించాడు. ఈ ప్రాంతంలో చండాభూషణం పేరు తెలియనివారు లేరు. అయితే అనూహ్యంగా పోలీసులకు పట్టుబడి, సుమారు 12సంవత్సరాలు జైలుజీవితంగడిపి ఇటీవల బెయిల్‌పై విడుదలయ్యాడు. అయితే ఇప్పుడు భూషణం పయనం ఎటువైపు ఉంటుందంటూ? పలువురు పలురకాలుగా చర్చించుకుంటున్నారు. రాజకీయంవైపు మొగ్గుచూపుతున్నట్టు భూషణం మాటల్లోనే తెలుస్తోంది. అయితే ఏ రాజకీయపార్టీలో చేరతారోనని అంతా అనుకుంటున్నవేళ, ఉద్యమనేపథ్యంగల సిపిఐలో చేరతారంటూ ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే భూషణం వివాహం చేసుకుంటాడా?లేక ఒంటరిజీవితం గడుపుతాడా?అని అనుకుంటున్నవేళ తన కుటుంబీకులు చూసిన మహిళను వివాహం చేసుకునేందుకు భూషణం ఏకంగా నిశ్చితార్థంకూడా జరుపుకోవడం జరిగిపోయింది. మొత్తంమీద భూషణం ఇకపై సభ్యసమాజంలో, సంసారజీవితం గడపనున్నాడు.

## అగనంపూడి లో ఇంటర్నేషనల్ స్కూల్ సీఎం జగన్ అనుమతి

### -ముఖ్యమంత్రిని కలిసిన స్వామి నారాయణ గురుకుల్ ట్రస్ట్ సభ్యులు

### -రానున్న రోజుల అగనంపూడి మహర్ధశ



**అగనంపూడి , ఆగస్టు 16, ప్రభాతవార్త**

అగనంపూడి సర్వే నంబర్ 56లో 18.7ఎకరాల భూమిని శ్రీస్వామి నారాయణ గురుకుల ట్రస్ట్ కేటాయించార్ ఎంతో అభివృద్ధి చెందుతున్న గాజువాక నియోజకవర్గానికి హైవే కానుక అగనంపూడి లో గురుకుల పాఠశాల నిర్మాణానికి స్థలం కేటాయించడం ఎంతో శుభపరిణామని విశాఖపట్నం అనకాపల్లి జిల్లాకి మధ్యలో ఈ గురుకుల పాఠశాల నిర్మాణం వలన ఎంతో మంది విద్యార్థులకు ఉపయోగపడుతుందని ఈ ట్రస్ట్ ఇప్పటికే తెలంగాణ మహారాష్ట్ర గుజరాత్ న్యూఢిల్లీ కన్నడ ఆస్ట్రేలియాలో 52కు పైగా విద్యాసంస్థలు 40వేల మంది పైగా విద్యార్థులు ఈ గురుకుల లో విద్యను అభ్యసిస్తున్నారని ట్రస్ట్ నెంబరు సుఖ వల్లభ్ స్వామి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మూడు చోట్ల రాష్ట్ర ప్రభుత్వం భూమికి కేటాయించిందని తిరుపతి పులివెందల విశాఖ అని ఆయన తెలిపారు. ఆధునిక విద్యతో పాటు విలువలతో కూడిన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను నేటి తరానికి బోధించడమే తమ లక్ష్యం అని దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. మరో నెలలో ముఖ్యమంత్ర జగన్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుందని అసందర్భంగా ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ కు కృతజ్ఞతలు తెలిపిన గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి,గాజువాక నియోజకవర్గం అగనంపూడి లో ఇంటర్నేషనల్ స్కూల్ కి అనుమతులు ఇవ్వడం పట్ల వైసీపీ ఇన్‌చార్జి తిప్పలదేవన్‌రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు కార్పొరేషన్ డైరెక్టర్ పూర్ణ ఇల్ల ప్రసాద్ మాట్లాడుతూ అగనంపూడి లో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయడం పట్ల జగన్మోహన్‌రెడ్డి కి మేము రుణపడి ఉంటామని తెలియజేశారు.

## సుజల స్రవంతి పనులు వేగవంతం చేయలి

### -పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి ఆగస్టు 16, ప్రభాతవార్త**

జిల్లాలో సుజల స్రవంతి పనులు మరింత వేగవంతం చేయాలని పరిశ్రమల ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొత్తం 1876 ఎకరాల భూమిలో 1205 ఎకరాలు జిరాయితీ భూమి ఉందన్నారు. అనకాపల్లి, కసింకోట సబ్బవరం మండలాల పరిధిలో మొత్తం 22 గ్రామాలకు చెందిన భూమిని సమీకరించాలన్నారు. ఆరిపాక నల్లరేగు పాలెం కొండపాలెం లలో వెంటనే పనిని ప్రారంభించాలన్నారు జిల్లా కలెక్టర్ రవి పట్టన శెట్టి మాట్లాడుతూ సర్వే పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు సమన్వయంతో తగు చర్యలుమ చేపట్టాలని మొత్తం భూమిలో 1025 ఎకరాలుజిరాయితి 476ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా మిగిలింది అటవీ భూమి గా గుర్తించడం జరిగిందని అధికారుల తెలిపారు. సేకరించిన భూమిలో పనులు వేగంగా చేయాలని మిగిలిన భూమిని సేకరించేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలనికలెక్టర అధికారులను ఆదేశించారు. సమావేశంలో అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణ బాబు జగ్జీవన్‌రామ్ సుజల స్రవంతి ప్రత్యేక ఉపకలెక్టర్ కె రమామనణి ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## వైజాగ్ చేరుకున్న ష్నైడర్ ఇన్నోవేషన్ డే

**విశాఖపట్నం ఆగస్టు 16, ప్రభాతవార్త**

ఎనర్జీ మేనేజ్‌మెంట్ ఆటోమేషన్ డిజిటల్ ట్రాన్స్ ఫరే మ్షన్‌లో అంతర్జాతీయంగా అగ్రగ్రామి అయిన ష్నైడర్ ఎలక్ట్రిక్ వైజాగ్ లో తమ మల్టీసిటీ ఇన్నోవేషన్ సమ్మిట్ ని నిర్వహించింది ఈసదస్సు స్థానిక పరిశ్రమలు ఏకతాటిపైకి రావడానికి ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి సంయుక్తంగా భారతదేశ భవిష్యత్తు ఇంధన అవసరాలను తీర్చగలిగే పరిష్కారాలను రూపొందించడానికి ఒక వేదకగా ఉపయోగపడింది. ఈకార్యక్రమంలో దాదాపు 200మంది కస్టమర్ లు భాగస్వాములు తుది వినియోగదారులు పాల్గొన్నారు. భారతదేశం పారిశ్రామిక సంస్థలు పెరుగుతున్నందున ఇంధన అవసరం గణనీయంగా పెరుగుతోందని ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఆఫర్ మార్కెటింగ్ బిజినెస్ డెవలప్‌మెంట్ వైస్ ప్రెసిడెంట్ నిఖిల్ పాఠక్ అన్నారు. సంవత్సరం తరువాత ఉత్పత్తి చేయబడిన పరిమితి శక్తిని సమర్ధవంతంగా ఉపయోగించుకోవడానికి, మరింత డిజిటలైజేషన్ సంస్కృతిని పెంపొందించుకోవడం చాలా ముఖ్యమైనదనీ చెప్పారు.

## ఎయిర్‌క్రాఫ్ట్ లివరీని ఆవిష్కరించిన ఎయిర్ ఇండియా

**విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త**

టాటా గ్రూప్ యాజమాన్య నిర్వహణలోని ఎయిర్‌లైన్ ఎయిర్ ఇండియా, తమపూర్తి సరికొత్త బ్రాండ్ గుర్తింపు నూతన ఎయిర్‌క్రాఫ్ట్ లివరీని ఆవిష్కరించింది. తమ విహాన్ ఏఐలో ఒక జాతీయ సంస్థ నుంచి జాతీయ స్ఫూర్తిగా మారటంలో ఒక మైలురాయిని సూచిస్తూ బోల్డ్ న్యూ ఇండియా సారాంశాన్ని ఇది ఒడిసిపట్టనుందని ఆ సంస్థ ప్రతినిధి విల్సన్ వెల్లడించారు. ఈనూతన రూపం చారిత్రాత్మకంగా ఎయిర్ ఇండియన్ విండో ఆకృతిని నూతన బ్రాండ్ డిజైన్ సిస్టమ్ కు కేంద్రంగా ఉండే బంగారు విండో ఫ్రేమ్‌గా మార్చిందన్నారు. ఇది ఎయిర్ ఇండియా యొక్క కొత్త లోగో చిహ్నం ది విస్టా ఇది బంగారు విండో ఫ్రేమ్ యొక్క శిఖరం నుంచి ప్రేరణ పొందింది ఇది అపరిమితమైన అవకాశాలు ప్రగతిశీలత భవిష్యత్తు కోసం ఎయిర్లైన్ యొక్క సాహసోపేత ఆత్మవిశ్వాసపు ధృక్పధాన్ని సూచిస్తుందని చెప్పారు.

## మా భూములతో రాజకీయం చెయ్యొద్దు



**కశింకోట,ఆగష్టు 16, ప్రభాతవార్త**

కశింకోట మండలంలోని విసన్నపేట భూముల కోసం రాజకీయం చేస్తున్నారని విసన్నపేట భూముల రైతులు ఆరోపించారు. విసన్నపేట భూముల రైతులు కనుమూరి ప్రసాద్‌రాజు, ఎంవి సుబ్బరాజు, ఎం.విజయ్‌కుమార్, గొట్టిముక్కల వీరవెంకటరమణమూర్తిరాజు, జి.వెంకటసీతారమణ మూర్తిరాజు, జి.రాజశేఖర్‌రాజు,భూపతి అప్పలనరసింహరాజు తదితరులు మంగళవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ విసన్నపేటలో సర్వేనెంబరు 195/2లో భూములు తమ ఆధీనంలో ఇప్పటికీ ఉన్నాయని దీనిపై కొందరు అసత్య ప్రచారాలు చేసి మమ్మల్ని ఇబ్బంది పెడుతన్నారని వీరు ఆవేదన వ్యక్తం చేసారు.తమ భూములు యొక్క రికార్డులు అన్నీ ఉన్నాయని అన్నీ జిరాయితీ భూములని తెలిపారు.ప్రతీ దానికి రికార్డులు ఉన్నాయని అవసరమైతే చూసుకొండని తెలిపారు.సోమవారం జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పరిశీలించిన పేపథ్యంలో వీరు మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ వాస్తవం తెలుసుకొని మాట్లాడాలని తెలిపారు.ఆయనకు కూడా లేదంటే ఆయనకు సంబ ఒదించిన మనుషులకు గానీ భూముల యొక్క రికార్డులను చూపిస్తామని తెలిపారు.రాజకీయం చేసి అల్లరిపాలు చేయడం తప్ప ఇందులో అవినీతి లేదని తెలిపారు.ఈ ప్రాంతం అభివృద్ధి చేసి 2 వేల మంది వరకు ఉద్యోగా అవకాశాలు కల్పించాలని దృక్పథంతో ఉన్నామని తెలిపారు.ఇలా రాజకీయం చేసి అభివృద్ధిని ఆపుతున్నారని తెలిపారు.దళితులు భూములును కలిపేసికున్నామని ఆరోపిస్తున్నారని కానీ వాటిలో నిజం లేదని తేల్చి చెప్పారు.అవసరమైతే రికార్డులు చూసుకోవాలన్నారు.150 సంవత్సరం తాలూకా రికార్డులు తమ దగ్గర ఉన్నాయని అవసమైతే ఎవరైనా చూసుకోవచ్చని తెలిపారు.మొత్తం 609 ఎకరాలలో 49 ఎకరాలు రంగబోలు గెడ్డకు అనుసందానం చేసారని చెప్పారు.మిగిన 450 ఎకరాలులో రైతులు ఉన్నారని తెలిపారు.రాజకీయం చేస్తున్నారు తప్ప ఏ ఒక్క రైతు నుంచి పిర్యాదులు రాలేదని తెలిపారు.195/2లో 35 సబ్ డివిజన్లులలో రైతులు ఉన్నారని తెలిపారు.ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోవాలని తెలిపారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ



**కశింకోట,ఆగష్టు 16, ప్రభాతవార్త**

అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ జన్మదిన వేడుకలలో భాగంగా మండల తెలుగు యువత ఆధ్వర్యంలో కన్నూరుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ బుదిరెడ్డి గంగయ్య ఆర్థిక సహాయంతో 130 మంది విద్యార్దులకు విద్యా సామాగ్రి బుధవారం పంపిణీ చేసారు.ఈ విద్యా సామాగ్రి మండల టీడీపి అధ్యక్షుడు కాయల మురళి,మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపి,సోమవరం సర్పంచ్ గొంతిన శ్రీనివాసరావు,మాజీ ఎంపీపీ కూండ్రపు రామునాయుడు,బుదిరెడ్డి గంగయ్య,ఎంపీటిసి బుదిరెడ్డి నాయుడు చేతుల మీదుగా విద్యార్దులకు సామాగ్రి పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు సిదిరెడ్డి సూర్యనారాయణ,ఒమ్మి సత్యనారాయణ,బుదిరెడ్డి రామారావు,మజ్జి నిరంజన్‌కుమార్,షేక్ బాబర్,మాజీ సర్పంచ్ జెర్రిపోతుల నూకినాయుడు, కర్రి దుర్గనాయుడు,నైనంశెట్టి రమణారావు తదితరులు పాల్గోన్నారు.

## ప్రశంసలు పొందిన మరుసటి రోజే సిఐగా పదోన్నతి



**రాజవొమ్మంగి, అగష్టు 16, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా పాడేరులో జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా చేతులు మీదుగా ప్రశంసలు పొందిన రాజవొమ్మంగి ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్‌కు మరుసటి రోజున సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతిని పొందారు. ఏలూరు రేంజ్ పరిధిలో 22 మంది ఎస్ఐ లకు సిఐలుగా పదోన్నతి జాబితా రాగా, వారిలో మూడో పేరులో గోపి నరేంద్రప్రసాద్ ఉన్నారు. రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్ 17వ ఎస్ఐగా గోపి నరేంద్రప్రసాద్ ఒక సంవత్సరం పనిచేసారు. ఇప్పుడు రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా 2020సం.సెప్టెంబరు 29 తేదీ నుండి పనిచేస్తున్నారు. పదోన్నతి పొందిన గోపి నరేంద్రప్రసాద్‌ను మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, వైస్ యంపిపిలు సప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, వైసిపి జిల్లా కన్వీనరు దాట్ల వెంకటేష్‌రాజు, మండల సర్పంచులు సమైఖ్య అద్యక్షులు కొంగర మురళీకృష్ణ, అరకు పార్లమెంట్ టిడిపి ఉపాద్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు, జనసేన పార్టీ మండల అద్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, ఆదివాసీ నేతలు వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఎస్ఐకు అభినందనలు తెలిపారు.

## మద్దిబందల రామాలయం వద్ద పూజలు : ఏకాహం భజనలు



**రాజవొమ్మంగి, అగష్టు 16, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయతీ మద్దిబందల గ్రామంలో ఉన్న రామాలయ ఆరవ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఆలయ గిరిజన అర్చకులు కాకర అర్జునరావు ఆద్వర్యంలో పూజలను చేసారు. అన్నదానం జరిగింది. ఉదయం నుండి గురువారం ఉదయం వరకూ ఏకాహ భజనలు ప్రారంబమయ్యాయి. చికిలింత, గగ్రంగి, టి.లక్ష్మీపురం, లింగంపర్తి, ఒకుర్తి, జె.అన్నవరం, లోతావారివీధి, కిమ్మూరు, జడ్డంగి, గొంటువానిపాలెం, పరిమితడక, ఏ.వణకరాయి గ్రామాలకు చెందిన భజన బృందాలు ఏకాహ భజనలు చేస్తున్నారు. పల్లకీలో సీతారామ లక్ష్మణ, ఆంజనేయుల విగ్రహాల ఊరేగింపు జరిగింది, రామనామస్మరణతో గ్రామం మారుమ్రోగిపోయింది. గ్రామానికి చెందిన కాకర రాజుబాబు, సత్యవేణి దంపతులుతో అర్చకులు పూజలను చేయించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కోండ్ల సూరిబాబు, గిరిజన అర్చకులు కాకర అర్జునరావు, కాకర చంద్రుడు, ఆవూరి పండు, ఉపాద్యాయులు ఆవూరి సతీష్, గ్రామస్థులు, మండలంలో అన్ని ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి పూజలను చేసారు.

## మీనామృతం తయారీ ఉపయోగాలపై అవగాహన



**రాజవొమ్మంగి, అగష్టు 16, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లోదొడ్డి, ఉర్లాకులపాడు గ్రామాల్లో మంగళవారం ప్రకృతి వ్యవసాయ కొమరాపురం క్లష్టర్ ఇన్‌చార్జి కోసూరి అప్పలరాజు మీనామృతం తయారీ చేయడంపై రైతులకు శిక్షణలో వివరించారు. మీనామృతంను తయారు చేసి చూపించారు. రెండు కిలోలు చేపలు, రెండు కిలోలు పాతబెల్లం, కలిపిన మిశ్రమాన్ని నిల్వ చేయాలన్నారు. 15 రోజులు తరువాత ఆమిశ్రమం మీనామృతంగా తయారు అవుతుందన్నారు. అన్ని పంటలకు మీనామృతం పిచికారీ చేయవచ్చునని తెలిపారు. వరి పంటకు మీనామృతం పిచికారీ వలన ఎదుగుదల, అధిక దిగుబడి పొందవచ్చునని రైతులకు అప్పలరాజు వివరించారు. జీడిమామిడి, మామిడి పంటలకు పూత, పిందె దశల్లో పిచికారీ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఐసిఆర్పీ కె.శ్రీను, టాటా ట్రస్టు కె.సత్యనారాయణ, గ్రామ వలంటీరు రవి, విఓఏ నాగమణి,రైతులు యం.వినయకుమారి, నూకరత్నం, ఏసమ్మ, సిహెచ్.రాజులు, యస్.రవి, చిన్నబ్బాయి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

## జేసీబీతో సహా మూడు వాహనాలు స్వాధీనం





**పాయకరావుపేట, ఆగష్టు 16 ప్రభాతవార్త**

పాయకరావుపేట మండలం గోపాలపట్నం గ్రామం శివారు సీతమ్మవారి కొండ వద్ద జేసీబీ సహాయంతో కొండను త్రవ్వి వాహనాలలో గ్రావెల్‌నింపుతుండగా సిఐ అప్పలరాజు ఆదేశాలమేరకు ఎస్సై జోగారావు సిబ్బందితో వెళ్ళి జేసీబీతో సహా మూడువాహనాలను పట్టుకుని మైన్సు డిపార్టుమెంటుకు సంభందిత రికార్డులతో అప్పగించారు.

## విద్యార్థులకు ఆర్థిక సాయం



**అనకాపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త**

శ్రీకన్యకాపరమేశ్వరి దేవస్థానం సంఘంలో స్వతంత్ర దినోత్సవ సందర్భంగా బుధవారం రాత్రి కళ్యాణమండపంలో సుమారు 200మంది పేద ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు రెండు లక్ష రూపాయలు విద్య వేతనాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ చార్టెడ్ అకౌంట్ మడిపల్లి రామారావు విద్యావేత్త నాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు ఊరుకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. దేవస్థానం ఇస్తున్న విద్యావేత్తనానికి తన మామమగారైన గ్రంధి హనుమంతురావు పేరు మీద రూ.50వేలు ఆర్థిక సహాయం అందించారు. విద్యార్థులందరూ బాగా చదువు మరో 10మంది విద్యార్థులు సహాయం చేసే విధంగా ఎదగాలని ఆయన కోరారు. విద్యార్థులందరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత అమ్మవార్ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు ఈకార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిళ్లపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కోరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాసరావు, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిరిమిశాల 8వ వార్డు మెంబర్ మాసాడ మత్స్యరాజు

### వైవిసుబ్బారెడ్డి సమక్షంలో వైసిపిలో చేరిక

### పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సుబ్బారెడ్డి



పాడేరు,ఆగస్టు 16,ప్రభాతవార్త

పాడేరు మండలం వనుగుపల్లి పంచాయితీ బిరిమిశాల 8వ వార్డు మెంబర్ మాసాడ మత్స్యరాజు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి సమక్ష ంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.బిరిమిశాల 8వ వార్డు మెంబర్గా ఈనెల 19వ తేదీన ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో అక్కడ ఎవరూ పోటీలో లేకపోవడంతో ఏకగ్రీవంగా 8వ వార్డు మెంబర్గా ఏకగ్రీవంగా ఈనెల 19వ తేదీన ఎన్నికల అధికారులు ప్రకటించనున్నారు.ఈ వార్డు మెంబర్ మాసాడ మత్స్యరాజు గతంలో టిడిపి పార్టీలో చేరినట్టు వస్తున్న వార్తల్లో నిజంలేదని అందుకు ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి సమక్షంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి నాయకత్వంలో వైసిపిలో చేరినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర,ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి,పరిశీలకులు ఫారూక్, జిసిసి చైర్పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, జెడ్పీటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## స్కూటీ నడిపిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు,ఆగస్టు 16,ప్రభాతవార్త

పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సమీక్షా సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఉత్తరాంధ్ర జిల్లాల వైసిపి ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి ముఖ్యఅతిధిగా హాజరుకావడంతో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.పాడేరు వస్తున్న సుబ్బారెడ్డికి పాడేరు ఘాట్లో ఉన్న శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పాదాల నుంచి సుబ్బారెడ్డికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,పార్టీ శ్రేణులు పూలబొకెలను అందజేసి స్వాగతం పలికారు.అక్కడ నుంచి పాడేరు వీఆర్ కల్యాణమండపం వరకూ ద్విచక్రవాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి స్కూటీ నడుపుతూ స్వాగతం పలికారు.

## అనకాపల్లి జిల్లా సమస్యలను చంద్రబాబునాయుడుకు వివరించిన నాగజగదీష్



అనకాపల్లి , ఆగస్టు 16, ప్రభాతవార్త

విశాఖపట్నంలో సమాఖ్య వాక్కు వచ్చి వెళ్లిన సందర్భంగా విశాఖ విమానాశ్రయంలో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతో అనకాపల్లి జిల్లా సమస్యలపై, రాజకీయ పరిస్థితులపై జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ శాసనమండలి సభ్యులు సమస్యలపై మాట్లాడి వివరాలు తీసుకున్నారు. మూడు షుగర్ ఫ్యాక్టరీలు మూతపడడంతో రైతాంగం చెరకు ఉత్పత్తిని ఆపేసారని వాటిని నమ్ముకున్న కార్మికులు ఉద్యోగులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని రావలసిన జీతాలు బకాయిలు రైతుకు చెల్లించవలసని బకాయిలు సకాలంలో వైసీపీ ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో వారి జీవితాలు రోడ్డును పడ్డాయిన అలాగే సాగునీరు ప్రాజెక్టులకు ఆర కోర నిధులు మంజూరు చేయడం పనులు చేపట్టకపోవడం గ్రోయిన్లకు ఐదు కోట్లు నిధులు ఇస్తే జిల్లాలో కొంత మేరకు సాగునీరు అందించే అవకాశాలు ఉన్నప్పటికి మంత్రులు నీటిపారుదల శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని జిల్లా నీటి పారుదల శాఖ ఎస్.ఇ కార్యాలయంలో లేకపోవడం రైతాంగ సమస్యలు చెప్పుకోలేని పరిస్థితిల్లో ఉన్నారని విస్సన్నపేట భూములపై ఆర్డీవో విచారణ కమిటీ విషయాన్ని బహిర్గతం చేయలేదని, టిడ్కో గృహాలు నేటికి లబ్దిదారులకు ఇవ్వకపోవడం తెలుగుదేశం హయాంలో మంజూరు చేసిన లబ్ధిదారులను రద్దు చేసి విశాఖ దక్షిణ నియోజకవర్గం లబ్దిదారులకు కేటాయించారని దీనిపై ఆందోళన నిర్వహించారని దీనిపై ఆందోళన నిర్వహించామని సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్నామని జిల్లా రాజకీయ సమీకరణాలను పార్టీ అంతర్గత విషయాలను చంద్రబాబు నాయుడుకు నాగజగదీష్ వివరించారు.

## జగన్మోహన్‌రెడ్డి ప్రతిక్షణం ప్రజా శ్రేయస్సు కోరుకునే వ్యక్తి

### -55వ వార్డులో గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు





విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 55వ వార్డు అబీద్ నగర్-2 సచివాలయం తాటిచెట్లపాలెం ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 55వ వార్డు కార్పొరేటర్ కె వి యన్ శశికళ తో కలిసి పర్యటించారు ఈకార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయాంలో కొండవాలు మురికివాడ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు సచివాలయాలు ద్వారా కొండవాలు ప్రాంతాలు మురికివాడల్లో ఆయా లబ్ధిదారులకు విశిష్టమైన సేవలు అందుతున్నాయిని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కె పి రత్నాకర్ దుప్పలపూడి శ్రీనివాసరావు, కాయిత వెంకటలక్ష్మి జెసిఎస్ మండల కన్వీనర్ అమర్‌రెడ్డి 55వ వార్డు నాయకులు గంగామహేష్ ఆళ్లగోపి యడ్ల శ్రీనివాసరావు, యండి గౌష్ కరుణ, వెంకటేష్ జె శ్రీనివాసరెడ్డి జామి దాసు సీనియర్ నాయకులు హరిపట్నాయక్, బోగపల్లి గోవింద్ యం సునీల్, మహాదాస్య గోపి, నేపాల్ శ్రీను, రమణమ్మ సంతోష్ గురువోజి, రాయు జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైన్‌లలో ప్రయాణం చేసే ప్రయాణీకుల భద్రతకు భరోసా కల్పించాలి

### -జిల్లా ఎస్పీ కె వి మురళికృష్ణ




అనకాపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయం నుందు రైల్వే స్టేషన్ల పరిధి కలిగి యున్న సంబంధిత డీఎస్పీలు, సీఐలు , జిఆర్పి, ఆర్‌పిఎఫ్ పోలీస్ అధికారులతో అనకాపల్లి జిల్లా ఎస్పీ కె వి మురళికృష్ణ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని రైలేఉ్వ స్టేషన్ల, పరిసర ప్రాంతాలలో రన్నింగ్ ట్రైన్‌లలో ఇప్పుడు అమలులో ఉన్న భద్రతా చర్యలపై సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రైల్వే ట్రాక్ ట్రైన్ క్రాసింగ్ వద్ద ఇంటర్ జంక్షన్ వద్ద రన్నింగ్ ట్రైన్స్ లలో ట్రైన్‌లు ఆగినప్పుడు దొంగతనాలు, నేరాలు జరిగే అవకాశం ఉందని, అలాంటి ప్రాంతాలలో అవసరమైన ప్రణాళికను రచించి సమర్ధవంతంగా సక్రమంగా విజిబుల్ పోలీసింగ్ హైవే మొబైల్ పెట్రోలింగ్ గస్తీలు నిర్వహించడం రైల్వే సిగ్నల్ పాయింట్ల వద్ద అనుమానితులను అదపులోకి తీసుకుని విచారించడం అవసరమైతే అరెస్టు చేసి నేరములు జరగకుండా కట్టడి చేయాలని అదికారులను అదేశించారు. ఎం ఓ ఆఫెండర్స్ ను లాడ్జిలను తనిఖీ చేయాలన్నారు. తాడి అనకాపల్లి కశింకోట రేగుపాలెం నర్సీపట్నం, రోడ్డు గుల్లిపాడు రైల్వే స్టేషన్ లలో వచ్చిపోయే ట్రైన్స్‌లో ప్రయాణీకులు భద్రతకు రక్షణకు చర్యలు తీసికోవాలని శాంతిభద్రతల పోలీసులు జిఆర్‌పి ఆర్‌పిఎఫ్ పోలీసులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. రైఉ ఆగినట్లు లేదా నెమ్మదిగా వెళ్లుచున్నట్లు సమాచారం ఉంటే వెంటనే అక్కడ పెట్రోలింగ్ పర్యవేక్షణ ఉండేటట్లు కావలసిన అన్ని చర్యలను సమన్వయంతో ఆలోచించి ముందుకు వెళ్లాలన్నారు.గస్తీ నిర్వహించే సిబ్బంది విధి నిర్వహణలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. విధులకు హాజరయ్యే ముందు సిబ్బంది కి తీసికోవాల్సిన జాగ్రత్తలపై ఆదేశాలు జారీ చేయడం విధులు ముగించుకున్న తర్వాత సిబ్బంది అభిప్రాయాలను తెలుసుకొని తద్వారా తగు చర్యలు పై ఖచ్చితంగా ఎస్సై, సీఐలు సమీక్ష చేయాలన్నారు.తద్వారా నేర నియంత్రణ సాధ్యమవుతుందన్నారు.ఈసమావేశంలో అదనపు ఎస్పీ విజయభాస్కర్, అదనపు ఎస్పీ పి సత్యనారాయణరావు, నర్సీపట్నం సబ్ డివిజన్ అదనపు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ కె వి సత్యనారాయణఅనకాపల్లి టౌన్ ఎస్ హెచ్ ఓ డి మోహనరావు, అనకాపల్లి రూరల్ సిఐటీ రవికుమార్, అప్పలరాజు, సంబంధిత జిల్లా ఎస్సైలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఏయూ పరిశోధకులు సినీ సంగీత గాయకుడు ధనుంజయ్‌సీపానకి డాక్టరేట్ ప్రధానం



విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిశోధకులు సినీ సంగీత గాయకుడు ధనుంజయ్ సీపానకి డాక్టరేట్ లభించింది. సంగీత విభాగం అచార్యులు సరస్వతి విద్యార్థి పర్యవేక్షణలో 1960-2020మధ్యకాలంలోని సినీ సంగీతం లో వీణ, వయొలిన్, వేణువుల వినియోగం అధ్యయనం అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఏయూ ఉపకలపతి ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి నుంచి ఉత్తర్వులు అందుకున్నారు. ఈసందర్భంగా ధనుంజయ్ ని ఏయూ ఆచార్యులు పరిశోధకులు అభినందించారు.

## గంటా శ్రీనివాసరావు తనయుడు రవితేజ దుబాయిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణ





విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

మాజీ మంత్రి తెదేపా సీనియర్ నాయకులు విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ ఇటీవల కాలంలో కుటుంబ సభ్యులతో దుబాయి పర్యటన వెళ్లారు భారతదేశ 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అక్కడి ప్రముఖ వ్యాపారవేత్తలతో, దుబాయి అధికారులతో కలిసి కుటుంబ సమేతంగా కేక్ కట్ చేసి స్వాత్రంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈసందర్భంగా అక్కడి ప్రముఖ వ్యాపారవేత్తల అధికారులు యూఏఈ ఇండియాభాయ్ భాయ్ అనే స్లోగన్ తో రవితేజ ని ఆహ్వానించారు. ఈకార్యక్రమం వలన భారతదేశం , అరబ్ దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను వ్యక్తపరిచారు. ఈకార్యక్రమంలో గంటా రవితేజ మాట్లాడుతూ ప్రపంచంలో యువత ప్రాముఖ్యత మరియు నైపుణ్యం గురించి వివరించారు. భారత , ఆరబ్ దేశాల మధ్య వ్యాపార సంబంధాలు మరింత బలంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమం ప్రపంచం లో చాలా ఎత్తైన భవనం బుర్జ్ ఖలీఫా 124వ ఫ్లోర్ లో జరగడం విశేషం గంటా రవితేజ ఇప్పటికే నారాయణ విద్యా సంస్థ ల డైరెక్టర్ గా తెదేపా యువనాయకులుగా రాణిస్తున్నారు. అనే విషయం మనకి సుపరిచితమే.

## సాంప్రదాయ కళలకు నిలయం భారతదేశం



జగదాంబ, ఆగస్టు15, ప్రభాతవార్త

సాంప్రదాయ కళలకునిలయం భారతదేశం అనిమిరాకిల్ ఎంటర్టైన్మెంట్క్లబ్ వ్యవస్థాపకులు మహమ్మద్ షకీల్ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో విద్యార్థిని,విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు నిర్వహించారు.ముఖ్యఅతిధిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ మహమ్మద్ షకీల్‌ను అభినందించారు. పోటీలలో విజేతలైన విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందచేసారు.కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మహమ్మద్‌షకీల్ ప్రతినిధులు మహమ్మద్ షకీల్‌ప్రతినిధులు మహమ్మద్ తాజ్, పి.మురళీకృష్ణ, పిఎస్‌రావు, టి.పార్ధసారతి,జాస్మిన్,పి.సతంతోష్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీస్వామి వివేకానంద సంస్థకు రోటరీక్లబ్ వైజాగ్ కపుల్స్ వితరణ




జగదాంబ, ఆగస్టు 16, ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద సంస్థకు రోటరీక్లబ బైజాగ్‌కపుల్స్ ఒక బీరువా, 500 విలువైన గ్రంధాలను వితరణ చేసారు. విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించడానికి, నైతిక విలువలు పెంచేవిధంగా నీతి కథలు పుస్తకాలు, పెద్దబాలశిక్ష, డిక్షనరీలను, ఫ్రీడమ్‌ఫైటర్‌స జీవిత చరిత్ర పుస్తకాలు,క్విజ్‌కు సంబంధించిన పుస్తకాలు తదితర విలువైన గ్రంధాలను వితరణచేసారు. అనంతరం పేద మహిళలకు స్వయం ఉపాధి దిశగా 4 కుట్టుమిషన్లను అందచేసారు. రోటరీ వైజాగ్ కపుల్స్ ప్రెసిడెంట్, సెక్రటరీ కంచర్లరాంప్రసాద్,కంచర్ల అన్నపూర్ణమ్మగారిచేతుల మీదుగా కథల పుస్తకాలను, బీరువాను, విద్యార్థిని,విద్యార్థులకు నోట్‌బుక్స్, జామెంట్రీబాక్స్, చాక్లెట్, బిస్కెట్లు, స్వీట్లు, పేద మహిళలకు కుట్టుమిషన్లను అందచేసారు.ఈకార్యక్రమంలో వైజాగ్‌కపుల్స్ బృందం సభ్యులు, వివేకానంద సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## డ్రాయింగ్ పోటీల విజేతలకు బహుమతులు అందచేత



జగదాంబ, ఆగస్టు 16, ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్, వైఎస్సార్‌సిపి యువనాయకులు ద్రోణంరాజు శ్రీవత్సవ,రోటరీ ఎలైట్‌సంస్థ ప్రెసిడెంట్ దుర్గారావు,రౌండ్‌టేబుల్ సంస్థ సభ్యులు మక్సుద్‌అహ్మద్ పాల్గొన్నారు. అనంతరం వివేకానంద సంస్థ నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో పాల్గొని విజేతలైన వారికి బహుమతులు అందచేసారు.ఈ సందర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్, శ్రీవాత్సవ,దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## మహీంద్రా నుంచి లైట్ వెయిట్ 4డబ్ల్యూడి ట్రాక్టర్‌లు విడుదల

వన్‌టౌన్, ఆగస్టు 16, ప్రభాతవార్త

మహీంద్రా గ్రూప్‌లో భాగమైన మహీంద్రా ట్రాక్టర్ల శ్రేణి మహీంద్రా ఓజా ను విడుదల చేసింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ లైట్ వెయిట్ ట్రాక్టర్ ఫ్లాట్‌ఫారమ్ ఓజా అని మహీంద్రా ఫార్మ్ ఎక్విప్‌మెంట్ సెక్టార్ ప్రెసిడెంట్ హేమంత్ సిక్కా తెలిపారు. దేశంలోని మహీంద్రా ఏ ఎఫ్ ఎస్ కోసం ఆర్ అండ్ డీ కేంద్రం మహీంద్రా రీసెర్చ్ వ్యాలీకి చెందిన ఇంజనీరింగ్ బృందాలు జపాన్ లోని మిత్సుభిషి మహీంద్రా అగ్రికల్చర్ మెషినరీల సహకారంతో 1200కోట్ల రూపాయల పెట్టుబడితో ఇది అభివృద్ధి చేయబడిందన్నారు. కొత్త ఓజా శ్రేణి డిజైన్ ఇంజనీరింగ్ ట్రాక్టర్ టెక్నాలజీ లో అత్యాధునిక ఆవిష్కరణలను అందించడానికి లైట్ వెయిట్ 4డబ్ల్యూ ఈ ట్రాక్టర్ లో మార్పును తీసుకువచ్చిందన్నారు. కొత్త ట్రాక్టర్‌లను ఆవిష్కరించిందని చెప్పారు.

## సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం మన భారతదేశం



జగదాంబ, ఆగస్టు16, ప్రభాతవార్త

సంస్కృతికి నిలయం మన భారతదేశం అని భారత్ వికాస్ పరిషత్‌ప్రాంత అధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు పేర్కొన్నారు. అక్కయ్యపాలెం వాగ్దేవి పాఠశాలలో భారత్ వికాస్‌పరిషత్ విశాఖపట్నం శాఖ , ఝాన్సీ లక్ష్మీబాయి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వికాస సప్తాహ ఘంగా ప్రారంభమయ్యింది. క్యాక్రమాన్ని భారత వికాస్‌పరిషత్‌ప్రాంత అధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భక్తిన, దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భగా సమాజంలో సంస్కృతిపె అనే అంశంపై రచయిత శేఖర మంత్రిప్రభాకర్ మన భారతీయం అనే అంశంపైనా, వై.సత్యారావు మాస్టర్ చక్కగా ప్రసంగించి వాటి యొక్క విశిష్టతను ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. బివిపి నగర శాఖ అధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు సారథ్యం వహించగా అతిధులుగా బివిపి జాతీయస్థాయి ప్రతినిధి రమేస్‌చంద్ జైన్, ప్రాంతీయస్థాయి ప్రతినిధి ఎంవివి.సత్యనారాయణ, బివిపిరాష్ట్రసంస్కార్ ప్రముఖ్ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్, ఝాన్సీ లక్ష్మీబాయి శాఖ అధ్యక్షురాలు సత్యశ్రీపాఠశాల వైస్‌ప్రిన్సిపల్ ఎం.శ్రీలక్ష్మీశైలజ, భారత్‌వికాస్‌పరిషత్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు, కోశాధికారి జివిస్వీ మాణిక్యాలరావు సంస్థ సభ్యులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిగీతాలు ఆలపించడమంటేనే దేవున్ని స్తుతించడం

### -మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.జాన్‌వెస్లీ



జగదాంబ, ఆగస్టు16, ప్రభాతవార్త

క్రైస్ట్ గోస్పల్ చర్చ్ ఆధ్వర్యంలో మెగా యూత్‌రిట్రీట్ క్రిస్టియన్ సింగింగ్ చాంపియన్‌షిప్ పోటీలు గురజాడ కళాక్షేత్రంలో జరిగాయి. ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల నుంచి ఔత్సాహిక గాయని,గాయకులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈకార్యక్రమం కౌన్సిల్ ఫర్ రిఫార్మెడ్ చర్చెస్ ఇన్ ఇండియా ఆర్చ్ బిషప్ డాక్టర్ జి.విజయరాజు ఏర్పాటు చేసారు. సభాధ్యక్షులుగా వ్యవహరించిన బిషప్ జి.విజయ్‌రాజు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నంలో ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి సంవత్సరం ఇదేవిధంగా యూత్ రిట్రీట్ కార్యక్రమాలు క్రమం తప్పక మా సంస్థ ద్వారా నిర్వహించి ఉత్తరాంధ్ర జిల్లాల్లో గల గాయనీ, గాయకులందరినీ సంఘటితం చేసి వారిలోని ప్రతిభను వెలికితీయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్యోద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ విచ్చేసి మాట్లాడుతూ పోటీల్లో పాల్గొన్నవారంతా విజేతలేనని, రాబోయే రోజుల్లో మీరంతా దేశం గర్వించదగ్గ గాయకులుగా తయారవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. భక్తిగతాలు ఆలపించడం అంటేనే దేవుని స్మరిస్తూ స్తుతించడమేనన్నారు. పాట ద్వారా దేవుని కొలిచే భాగ్యం మనుషులకు మాత్రమే కలుగుతుందని అన్నారు.పోటీల్లో గెలవాలంటే పట్టుదల, కృషి మనిషికి అవసరమన్నారు.సాధన ద్వారా మన బలాన్ని నిరూపించుకోవాలన్నారు.ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో ముందుకు వెళ్ళాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా పాల్గొన్న డా.జాన్‌వెస్లీని ఘనంగా సత్కరించారు. పోటీల్లో పాల్గొన్న విజేతలకు లక్షరూపాయలకుపైగా వివిధ కేటగిరీలలో మొదటి, ద్వితీయ బహుమతులుగా, కాన్సొలేషన్ బహుమతులుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపిఎస్‌సిఎంఎఫ్‌సి మేనేజింగ్ డైరెక్టర్ ఆమర్లపూడి శేఖర్, బిషప్ ఎంపాల్, బిషప్‌కెఆర్‌సింగ్, బిషప్ ప్రవీణ్‌కుమార్, పాస్టర్ వినోద్‌కుఆర్, మ్యూజిక్ డైరెక్టర్ ఆశీర్వాద్‌లూక్ టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ గిడియన్‌కట్ట, గోస్పల్‌సింగర్‌స సూర్యప్రకాష్‌బెన్నీ, హెన్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఏపి శిష్టకరణ సంఘం అసోషియేట్ ప్రెసిడెంట్‌గా డొంకాడ అనిల్‌కుమార్



జగదాంబ, ఆగస్టు16, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్‌గా డొంకాడ అనిల్‌కుమార్ నియమితులయ్యారని ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు ఎస్.ఎన్.కె.మహంతి, ప్రధానకార్యదర్శిగా ఆరికతోట చంద్రమౌళిలు తెలిపారు. అల్లిపురం శిష్టకరణ కమ్యూనిటీ హాల్లో ఆంధ్రప్రదశ్ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కె.అనూషా పట్నాయక్, అఖిలభారత శిష్టకరణ సంఘం అధ్యక్షులు కె.వెంకటేశ్వరబెనర్జీ, రాష్ట్ర శిష్టకరణ సంఘం గౌరవ అధ్యక్షులు, వైఎస్సార్సిపి నాయకులు మంత్రి రాజశేఖర్, గౌరవ సలహాదారులు కె.నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతిపట్నాయక్, ఆర్గనైజింగ్‌కార్యదర్శి జయితి ఉమామహేశ్వరరావు, జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి మంత్రి నరసింహమూర్తి పాల్గొన్న కార్యక్రమంలో అనిల్‌కుమార్ దంపతులను సత్కరించి రాష్ట్ర సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్‌గా సమర్థవంతమైన సేవలందించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇతర రాష్ట్ర, జిల్లా సంఘాలు, వివిధ బ్రాంచ్‌ల నాయకులు పాల్గొన్నారు.

## ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రిలో హూమ్ కేర్ సేవలు ఆవిష్కరించిన సినీనటి శ్రీలీల



ఆరిలోవ, ఆగస్టు 16, ప్రభాతవార్త

ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల, స్నేహా సంధ్య ఏజ్ కేర పౌండేషన్ వారి సహకారంతో వృద్ధాశ్రమాలలోని వారికి కంటి పరీక్షలు, హూమ్ కేర సేవలను బుధవారం ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా సినీనటి శ్రీలీల హాజరై ఆమె చేతుల మీదుగా హూమ్ కేర్ సేవలనుప్రారంభించారు. ఏడాదికి 25 వృద్ధాశ్రమాలు లేదా 1500 మంది లబ్ధిపొందుతారని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల నెట్వర్క్ డైరెక్టర్, అకాడమీ ఫర్ ఐ కేర్ ఎడ్యుకేషన్ ,డా॥ అవినాష్ పతంగే అన్నారు. క్యాంపస్ నకు 20 కి.మీ పరిధిలోని వారికి హోమ్ కేర్ సేవలను అందిస్తామన్నారు. పేదలు, వృద్ధులు, స్త్రీలు, పిల్లలు, దివ్యంగులు పట్ల ప్రత్యేకశ్రద్ధవహిస్తామన్నారు. ఈ సేవలు ఉచితంగా అందిస్తామన్నారు. ఆసుపత్రి ప్రధానాధికారి డా॥ భావిక్ పంచాల్ మాట్లాడుతూ ఈ సేవలు విశాఖ పరిసర ప్రాంతాలకు విస్తరించే ప్రతిపాదన ఉందన్నారు. నేత్రచికిత్స సేవలు అందుబాటులో లేకపోవటం వలన లేదా ఆర్థిక స్థోమత లేకపోవటం వలన అవసరమైన ఎవరూ కూడ కంటి చూపును కోల్పోకుండా కాపాడటమే తమ లక్ష్యంగా తెలిపారు.

## డిగ్రీ కాంట్రాక్టు అధ్యాపకుల రెన్యువల్

విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

ప్రాంతీయ విద్యా సంయుక్త సంచాలకులు కళాశాల విద్యా శాఖ రాజమహేంద్రవరం ఆదేశానుసారం 2023-24విద్యా సంవత్సరమునకు జోన్ 1 అండ్ 2 పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ ఎయిడెడ్ కళాశాలల యందు ఒప్పంద ప్రాతిపదికన పనిచేయుచున్న అధ్యాపకులను పునరుద్ధరీకరణ చేయుటకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఐ.డి. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు తెలియజేయుచున్నారు. ఈ నోటిఫికేషన్ ప్రకారము ఆయా ప్రభుత్వ డిగ్రీ ప్రైవేటు ఒరియంటల్ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల నుందు 2022-23 విద్యా సంవత్సరములో నాటికి ఒప్పంద అధ్యాపకులు గా పని చేసిన వారు మాత్రమే అర్హులని వారి రెన్యువల్ ఈ క్రింద షెడ్యూల్ ప్రకారం జరపబడునని తెలియజేయడమైనది 2022-23సంవత్సరంలో పనిచేసి ఈ విద్యా సంవత్సరము అనగా 2023-24లో పనిచేయుగోరు ఒప్పంద అధ్యాపకులు రెన్యువల్ కొరకు ఈనెల 19వ తారీఖున సాయంత్రం 5గంటల లోపు సంబంధిత కళాశాల యందు దరఖాస్తు చేసుకోనవలెను 2023-24విద్యాసంవత్సరములో రెన్యువల్ నిమిత్తం వచ్చిన దరఖాస్తులను ఈనెల 21వ తేదీన తమ జిల్లా ఐడి కళాశాల ప్రిన్సిపల్ వారికి సమర్పించవలను ఈనెల 23వ తారీఖు ఒప్పంద అధ్యాపకులు రెన్యువల్ కొరకు జిల్లా సెలక్షన్ కమిటీ వారి సమక్షంలో కౌన్సెలింగ్ జరపబడును 2023-24విద్యాసంవత్సరమునకు గాను రెన్యువెల్ అయిన ఒప్పంద అధ్యాపకులు ఈ విద్యా సంవత్సరమునకు గాను ఈనెల 24వ తారీఖు న అగ్రిమెంట్ చేసుకోనవలెను కళాశాల ప్రిన్సిపల్ డా.విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు తెలియజేశారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ **I, UNDERSIGNED SHEIK JABEEN AHAMED SUBANI** (Old Name) S/o Shaik Madeena R/o D.No: 25-24-4,Kandulvari Street, Kurpam market, Visakha patnam-530001, changing my name from Sheik Jabeen Ahamed Subani (Old Name) to Shaik Jabeen Ahmed Subhani (New Name). Hence forth i am being called as **SHAIK JABEEN AHMED SUBHANI** (New Name) for all purposes.

**(Ro.No.21838)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

చిట్టివలస బ్రాంచ్ (కోడ్-2704), టాటా థియేటర్ ఎదురుగా, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం. ఫోన్: 0891-225778

**సంక్షిప్త డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) **ఋణగ్రహీతల పేరు మరియు చిరునామా: 1. శ్రీ మోపాడ రాములు నాయుడు, లేటు కోలా సత్యవతి గారి భర్త మరియు బేబి కోలా భవిష్య యొక్క సహజ సంరక్షకుడు,** 1-75, వలందపేట, తాళ్ళవలస, భీమునిపట్నం, తగరపువలస, విశాఖపట్నం. **2. శ్రీమతి జి. దుర్గ, బేబి కోలా భవిష్య యొక్క సంరక్షకురాలు,** ఫ్లాట్ నెం.202, సమీప డి.నెం.8-44-2, ఎస్.నెం.29/11, వార్డు నెం.8, బ్లాక్ నెం.44, రాయల్ అబోడ్స్ అపార్ట్‌మెంట్, తగరపువలస గ్రామం, భీమునిపట్నం, విశాఖపట్నం. **హామీదారు : శ్రీమతి జి. దుర్గ, బేబి కోలా భవిష్య యొక్క సంరక్షకురాలు,** ఫ్లాట్ నెం.202, సమీప డి.నెం.8-44-2, ఎస్.నెం.29/11, వార్డు నెం.8, బ్లాక్ నెం.44, రాయల్ అబోడ్స్ అపార్ట్‌మెంట్, తగరపువలస గ్రామం, భీమునిపట్నం, విశాఖపట్నం.

II) **లోన్ ఖాతా** మరియు **అకౌంట్ నెం: Home Loan - 62502810049**

III) చెల్లించవలసిన **బాకీ మొత్తము : తేది.02-05-2023** నాటికి **రూ.23,11,880/-** (అక్షరాల ఇరవై మూడు లక్షల పదకొండు వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మాత్రమే) + **తేది.03.05.2023** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలైనవి.

IV) **డిమాండ్ నోటీసు తేది : 11-08-2023, ఎన్‌పిఏ తేది: 01-05-2023**

V) **ఆస్తి వివరములు:** విశాఖపట్నం జిల్లా మరియు భీమునిపట్నం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, భీమునిపట్నం మున్సిపాలిటీ & మండలం, తగరపువలస గ్రామం, ఎస్.నెం.29/11 లోని 4606 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 3224.2 చ॥గ॥లలో 46.34 చ॥గ॥లు లేదా 38.746 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో గల "రాయల్ అబోడ్స్" మొదటి అంతస్తు నందు 1120 చ॥అ॥ల (కామన్ ఏరియాలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.202 ఆస్తి లేటు కోలా సత్యవతి గారి పేరున కలదు. (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.794/2017, తేది.22.02.2017 ప్రకారం) **ఆస్తి హద్దులు: తూర్పు:** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** అమ్మకందారు నెం.1 నుండి 7కు చెందిన భూమి, **పడమర :** ఇతరులకు చెందిన భూమి, **ఉత్తరం :** అమ్మకందారు నెం.1 నుండి 7కు చెందిన భూమి. **మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.202 హద్దులు: తూర్పు:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం :** ఖాళీ ప్రదేశం & లిఫ్ట్, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** ఖాళీ ప్రదేశం.

పైన చెప్పబడిన ఋణగ్రహీత'లు/హామీదారు'లు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిట్టివలస బ్రాంచ్ (2704), విశాఖపట్నం జిల్లా** వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనల ననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు తిరిగి వచ్చినందున / ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున పత్రికా ముఖముగా మీకు మరల ఈ నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

*గమనిక :* **తేది.06.05.2023న జారీ చేసిన డిమాండ్ నోటీసు ఉపసంహరించబడినది.**

తేది : 16-08-2023
ప్రదేశం : చిట్టివలస

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిట్టివలస బ్రాంచ్

## జాతీయస్థాయి యోగ ఆన్లైన్ పోటీల్లో చోడవరం విద్యార్థులు ప్రతిభ

చోడవరం, ఆగస్టు 16, ప్రభాతవార్త



బెంగళూరు శివ జ్యోతి యోగ కేంద్రం ఆధ్వర్యంలో ఆగస్టు 4, 5, 6 తేదీల్లో జరిగిన ఆలిండియా యోగా ఆన్లైన్ పోటీల్లో చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్ర విద్యార్థులు 8 నుండి 12 నుండి సంవత్సరాల బాలుర విభాగంలో ఓ.శ్యామ్ ప్రసాద్ యాదవ్ మూడవ స్థానం బి.సాత్విక్ నాలుగవ స్థానం 8 నుండి 12సం.ల బాలికలు విభాగంలో ఓ.వర్షిని యాదవ్ మూడవ స్థానం సాధించినట్లు యోగ గురువు సతీష్ తెలిపారు. వీరిని యోగా కేంద్రం అధ్యక్షులు పసుమర్తి అశోక్ డా.బంగారు కృష్ణ అడ్వకేట్ శ్రీనివాస్ రెడ్డి అప్పారావు యోగా టీచర్స్ బోగవిల్లి గణేష్ కొట్టాపు హరి కిరణ్ ఓమ్మి బాబ్జి యోగా కేంద్రం సభ్యులు చోడవరం ప్రముఖుల ప్రజలు అభినందించారు.

## సిరిజాం పాఠశాలలో పుస్తకాలు పంపిణీ



మాడుగుల, ఆగస్టు 16, ప్రభాతవార్త

చీడికాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శిరిజాం పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు, బహుమతులు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పుట్టా నానాజీ,క్లబ్ ప్రతినిధులు బి.కొండలరావు, పి.మల్లికార్జున రావు, ఎస్.వెంకటేష్,ఎస్.పరమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు ఫర్నిచర్ వితరణ

మాడుగుల, ఆగస్టు 16, ప్రభాతవార్త



మాడుగుల మండలం కింతలి వల్లపురం శివారు తుమ్మవాని పాలెం పాఠశాలకు గాదిరాయి కింతలి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అవసరమైన ఫర్నిచర్‌ను అందజేశారు. అలాగే విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు మిఠాయిలు పంపిణీ చేశారు. వాసవి క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని స్వతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించినట్లు వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ అనపగడ్డి హరిబాబు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ శ్రీనాథ్ కన్నయ్య శెట్టి, వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి అర్జున్‌రావు, ఉపాధ్యక్షుడు గున్నయ్య శెట్టి, ఆలయ కమిటీ చైర్మన్ పుట్ట మోహన్‌రావు, శ్రీనాథ్ సతీష్, రావాలా సతీష్, అనుపగడ్డి శేఖర్ పుట్ట కొండలరావు, పదిగొల్ల శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ

మాడుగుల, ఆగస్టు 16, ప్రభాతవార్త



మాడుగుల మండలం ఎం.కోడూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఐదు పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు మిఠాయిలు పంపిణీ చేశారు. క్లబ్బు అధ్యక్ష కార్యదర్శులు మేడిశెట్టి మణికంఠ, రావాల వెంకటేష్, రావాల ప్రసాద్ ఆధ్వర్యంలో సాగరం సుర వరం గుడివాడ కాశీపురం బిల్లలపాలెం గ్రామాల్లో గల పాఠశాల విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు అందజేసి బాగా చదువుకోవాలని గ్రామానికి తల్లిదండ్రులకు పేరు తేవాలని కోరారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులు అందరూ దేశ సమైక్యతకు ఐక్యతకు పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ సభ్యులను ఉపాధ్యాయుల అభినందించారు.

## పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

చోడవరం, ఆగస్టు 16, ప్రభాతవార్త



పాత పెన్షన్ విధానాన్ని అమలుచేసి ఉద్యోగులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ ఉద్యోగుల సంఘం అనకాపల్లి జిల్లా శాఖ కౌన్సిలర్ గేదెల సింహాద్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం చోడవరం బాలికోన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ఛలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వచ్చే సెప్టెంబర్ ఒకటవ జరప తలపెట్టిన జగన్నను దెబుదాం వైనాట్ అనే ర్యాలీకి వేలాదిగా ఉద్యో గులు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జె.రమేష్, బి.నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 18న తారువలో మాడుగుల నియోజక వర్గ కన్వీనర్ల సమావేశం

మాడుగుల, ఆగస్టు 16, ప్రభాతవార్త



18న తారువ వైస్సార్సీపీ కార్యాలయంలో ఉపముఖ్య మంత్రి రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు అధ్యక్షతన మాడు గుల, చీడికాడ, కె.కోటపాడు, దేవరాపల్లి నాలుగు మండలాలకు సంబంధించిన సచివాలయ కన్వీనర్లు అందరితో సమావేశం నిర్వహించనున్నట్టు మంత్రి ముత్యాలనాయుడు బుధవారం తెలిపారు. కన్వీనర్లు అందరికి ఇన్సూరెన్స్ అనేది ఇవ్వడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారన్నారు. అందుకు సంబంధించి చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. దానిలో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఆధార్ కార్డు, ఒక ఫోటో తీసుకుని ఉదయం 9గం.కు తారువ రావాలని డిప్యూటీ సిఎం తెలిపారు. తప్పని సరిగా ప్రతి కన్వీనర్ కచ్చితంగా హాజరవ్వగలరని తెలిపారు.

## వాకర్స్ క్లబ్‌కు ఇన్వర్టర్ అందజేసిన శ్రీనివాస్

చోడవరం, ఆగస్టు 16, ప్రభాతవార్త



చోడవరం పట్టణానికి చెందిన యువకుడు, వాకర్ బొడ్డిగ శ్రీను వాసవారు స్థానిక వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ భవనానికి కొత్త ఇన్వర్టర్‌ను ఉచితంగా బుధ వారం అందజేశారు. పట్టణంలో బ్యాటరీ అమ్మకాల నిర్వాహకు డైన ఈయన రూ.19,500 విలువ చేసే ఇన్వెర్టర్‌ను అందించారు. బొడ్డిగ శ్రీనివాసరావు ఉదారతను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా అతన్ని వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ సభ్యులు సత్కరించారు. తాలూరి కన్ని, జ్యోతికుల అధ్యక్షుడు, క్లబ్ అధ్యక్షుడు ఒరుగంటి రాంబాబు, ప్రధాన కార్యదర్శి జాజుల జగ్గారావు, కోశాధికారి తటవర్తి సూర్య నారాయణ, విశ్రాంత జలవనరుల శాఖ ఉన్నతాధికారి కోకా రాంబాబు, విశ్రాంత పంచాయతీ ఇవో రాయవరపు కస్సం నాయుడు, విశ్రాంత కోర్టు ఉద్యోగి కాకి రామకృష్ణ, కిరాణా వ్యాపారి చింతల శ్రీరామమూర్తి, విశ్రాంత ఎక్సైజ్ ఉద్యోగి కె.నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమావేశం

యలమంచిలి, ఆగస్టు 16, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో గుర్రప్ప కళ్యాణ మండపం లో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు బొడ్డేటి ప్రసాద్, ఎలమంచిలి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ పరిశీలకులు జగన్నాథం డిసిసిబి మాజీ అధ్యక్షుడు సుకుమార్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో కన్వీనర్లకు ఇన్సూరెన్స్‌ని పార్టీ తన సొంత నిధుల తో సంకల్పసుందని కార్యకర్తలకు ఎటువంటి లోటు లేకుండా జగన్మోహన్ రెడ్డి అన్ని చర్యలు తీసుకుంటు న్నారని కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచించే ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రాబోయే రోజుల్లో కన్వీనర్ల కీలకమని వారు తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని మరలా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేయాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ ఇష్టపడి పనిచేస్తుంటే తమ విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం నాలుగు మండలాలకు సంబంధించిన ఎంపీటీసీలు జెడ్పీటీసీలకు వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు నూతనంగా ఎన్నికైన అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ప్రసాద్ వారందరికీ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి ఎంపీపీ బోదుపు గోవిందు యలమంచిలి మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుర్రప్ప యలమంచిలి పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు దొర మండల అధ్యక్షుడు త్రినాథ్ నాలుగు మండలాలకు చెందిన ఎంపీపీలు జెడ్పీటీసీలు పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు కన్వీనర్లు పాల్గొన్నారు.

## రింతాడ సచివాలయం-1 పరిధిలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

### ప్రతి గర్భవతి ఆసుపత్రిలోనే కాన్పుకు ప్రాధాన్యత ఇవ్వాలి : వైద్యాధికారి వినయ్ కుమార్

నరసింహత్తిపడి, ఆగస్టు 16, ప్రభాతవార్త



మండలంలో రింతాడ సచివాలయం-1 పరిధిలో జీకేవీడి వైద్యాధికారి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వ హించారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు టీకాలు, గర్భవతులకు టీడీ వ్యాక్సిన్ వేసి రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భం గా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి గర్భవతి ఆసుపత్రులలో కాన్పుకు ప్రాధాన్యత ఇవ్వాలని కాన్పుకు ముందుగానే బర్త్ హోమ్‌లో చేరి జాగ్రత్తలు వహించాలన్నారు. ఆసుపత్రులలో కాన్పు అయితే ఆరోగ్యం గా ఉండటంతో పాటు జనని సురక్ష యోజన పథకం ద్వారా రూ.5వేలు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమతెరలు వాడుతూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని సూచనలు ఇచ్చారు. ఇంటి పరిసరాలలో మురికి కాల్వలో నీరు నిలువ ఉండరాదని ఇంటికి దూరంగా శుభ్రమైన మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ ఎన్ ద్వారకాబాయి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, సచివాలయ ఏఎన్ఎం కుమారి, ఆశ శ్రీదేవి, అంగన్వాడి కార్యకర్త పూర్ణమ్మ పాల్గొన్నారు.

## లైను కొత్తూరులో నా భూమి.. నా దేశం కార్యక్రమం

యలమంచిలి, ఆగస్టు 16, ప్రభాతవార్త



యలమంచిలి మండలం లైను కొత్తూరు గ్రామంలో నా భూమి.. నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ఎంపీపీ బోదుపు గోవిందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయ ఆవరణ ఏర్పాటుచేసిన శిలాఫలకం ఆవిష్కరించి అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ ఆజాద్ ఇక అమృత్‌లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని ముఖ్యంగా ఆనాడు భారతదేశంలో స్వతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధులను గుర్తించే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అప్పలనాయుడు వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్ వైఎస్ఆర్సిపి నాయకులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ పెద్ద పీట : మాజీ మంత్రి కిడారి

హుకుంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త



మహిళల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ పెద్ద పీట వేసిందని తెలుగుదేశం పార్టీ అరకు ఇన్‌చార్జ్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం హుకుంపేట మండలం శోభకోట పంచాయితీ గోడిబీరు, చిలకళపుట్టు గ్రామాలలో మండల అధ్యక్షుడు కొర్ర తులసిరావు, మండల ప్రధాన కార్యదర్శి శిర్గం సూర్యకాంతం ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మహిళల అభివృద్ధికి పెద్ద పీట వేసిందని గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో మహిళలకు ఎన్నో కార్యక్రమాలు చేశామని డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించిన చరిత్ర తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలండర్లు ఉచితంగా అందిస్తామని, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం ఉంటుందని తల్లికి వందనం కింద ఒక కుటుం బంలో ఎంత మంది పిల్లలు ఉన్న వారికి రూ.15వేలు అందిస్తాని ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకి రూ.1500 అందిస్తామని భవిష్యత్తులో మహిళల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు టీడీపీ చేస్తుందని హామీ ఇచ్చారు. టీడీపీకి మహిళలందరు అండగా ఉండాలని రాబోయే ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకట రమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అండీభ సర్పంచ్ తామర్ల సత్య నారాయణ, అరకు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పలసీ శశిభూషణ్ నాయుడు హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ, అరకు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి ఎల్‌బి కళావతి, డుంబ్రిగూడ మండల మహిళా అధ్యక్షురాలు చెడ్డ లక్ష్మి, పాతకోట మాజీ సర్పంచ్ పెల్లమల రామలింగం టీడీపీ యువ నాయకులు బాలన్న, చెండ గోపాల్ పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రజిని

హుకుంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త



విద్యార్థులకు కనీసా సదుపాయాలు కల్పించడంలో అల సత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రజిని హెచ్చరించారు. బుధవారం గిరిజన సంక్షేమ బాలికల (ఇంగ్లీష్ మీడియం) వసతి గృహాన్ని ఆమె సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు మరుగుదొడ్లు మరమ్మతులు కావడంతో బహిర్ భూమమికి కిలోమీటర్ దూరంలో గల కొండవాలు ప్రాంతంలో వెళ్తురని గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో గృహాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న మరుగుదొడ్ల మరామత్తు పనులను పరిశీలించమన్నారు. తాత్కాలికంగా కేజీబీవీ వసతి గృహంలో గల కొన్ని మరుగుదొడ్ల గదులను కేటాయించామని తెలిపారు. మండలంలో ఏ వసతి గృహంలోనైనా విద్యార్థులకు కనీస అవసరాలు తీర్చడంలో వార్డెన్లు కులమైతే వారిపై చర్యలు తీసుకోవడంలో వెనకంజ వేసే ప్రసక్తే లేదని ఆమె హెచ్చరించారు. అలాగే మరమ్మత్తుల గురైన మరుగుదొడ్ల వెంటనే మరమ్మతులు చేసి విద్యార్థులకు అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆమె కోరారు.

## టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డికి ఘన సన్మానం

హుకుంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్, టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని ఆ పార్టీ సీనియర్ నాయకులు హుకుంపేట ఎంపీపీ కూడా రాజుబాబు వైస్ ఎంపీపీ ప్రియాంక, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు ఎమ్మెల్యే కొండబాబు, బత్తిరి రవి ప్రసాదలు పేట సర్పంచ్ వెంకట పూర్ణిమ, హుకుంపేటలో ఘనంగా సన్మానించారు. అరకు, పాడేరు నియోజకవర్గాల వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొనేందుకు వైవి సుబ్బారెడ్డి విచ్చేశారు. పాడేరులోని కార్యకర్తలతో సమావేశం ముగించుకొని అరకు బయలుదేరిన ఆయనను మార్గమధ్యలో హుకుంపేటలోని ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పసుపుగుచ్చం అందజేసి దుశ్శాలువాతో సన్మానించారు. అరకు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పరిస్థితి క్లుప్తంగా ఆయనకు వివరించే ప్రయత్నం చేశారు. పార్టీ బలంగా ఉందని గెలిచేవారికి టికెట్ కేటాయించాలని కోరారు.

## ఉప సర్పంచ్ వార్డు మెంబర్ పదవికి కసిరెడ్డి సత్యనారాయణ రాజీనామా

గొలుగొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త



చీడిగుమ్మల పంచాయితీ వైసిపి సీనియర్ నాయకులు ఉప సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ పదవి రాజీనామా చేశారు. ఈ మేరకు గొలుగొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ డేవిడ్ రాజ్‌కు రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఈ విషయంపై ఉప సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణను వివరణ కోరగా పనిభారం కారణం ఉప సర్పంచ్ పదవికి న్యాయం చేయలేకపోవడం వల్ల పదవి వార్డు మెంబర్‌కు రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు.

## అడ్డతీగల మండల కేంద్రంలో రక్తదాన శిబిరం

అడ్డతీగల, ఆగస్టు16, ప్రభాతవార్త



స్థానిక అడ్డతీగల మండల కేంద్రంలో గల కృపా అనాధ వృద్ధాశ్రమం వద్ద పాస్టర్ నిస్సి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ జి.భాస్కర్, అడ్డతీ గల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వై.రాంబాబు, సబ్ ఇన్‌స్పె క్టర్ అప్పలరాజులు సంయుక్తంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజు రక్తం అవసరం ఉండి ఎంతోమంది ప్రాణా లు కోల్పోతున్నారని ప్రమాదాలలో గాయపడిన వారు రక్తం కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని అటువంటి వారికి ఆపద సమయంలో రక్తదానం చేయడం వలన ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో అనారోగ్యానికి గురైన వారికి ఇటువంటి రక్తదాన శిబిరాలు చాలా మేలు కలిగిస్తాయని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న పాస్టర్ నిస్సి కుమార్‌ను పలువురు అభినందించారు. కృపా అనాధ వృద్ధాశ్రమం నిర్వాహకుడు పాస్టర్ నిస్సి కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం రంపచోడవరం ఏరియా హాస్పిటల్లో అనేక మంది రక్తహీనత కలిగిన గర్భిణులకు అత్యవసర సేవలు అందించుటలో భాగంగా రక్తం నిలువ లేనందున రక్తదాన శిబిరం నిర్వహించాలని అడిషనల్ డీఎం అండ్ హెచ్ఓ డా.భాస్కర్ తెలియపరచగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 16 మంది రక్తదాతల నుండి 16 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల సీఐ వై.రాంబాబు, అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ జి.భాస్కర్, ఎస్సై అప్పలరాజు, బుల్లబ్బాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాన మంత్రి అటల్ బీహార్ వాజ్‌పాయికీ ఘన నివాళులు

పాడేరు, ఆగస్టు 16, ప్రభాతవార్త

అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా కొత్త పాడేరులోని గిరిజన మోర్చా రాష్ట్ర కార్యాలయం వద్ద గిరిజన మోర్చా ఆధ్వర్యంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమామహేశ్వర రావు తదితరులు పూలమాలలు వేసిఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి వాజ్‌పాయ్ అందించిన సేవలను కొనియాడారు. గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జి కురుస రాజారావు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య, గిరిజన మోర్చా పాడేరు ఉపాధ్యక్షులు అనంతయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు పాంగి సురేష్, కార్యకర్తలు గణేష్, ఈశ్వర్ రావు, దేవేంద్ర పాల్గొన్నారు.

## ఎర్రమట్టి దిబ్బలను సందర్శించిన పవన్ కళ్యాణ్

భీమునిపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

భీమునిపట్నం జీవీఎంసీ 4వ వార్డులో ఎర్రమట్టి దిబ్బల పరిరక్షణపై ప్రభుత్వానికి పవన్ అల్టిమేటం 48గం.ల లోపు పరిరక్షణ చర్యలు చేపట్టాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. ఎర్రమట్టి దిబ్బల చుట్టూ కనీసం 30ఎకరాల బఫర్ జోన్‌తో ఫెన్సింగ్ చేయాలని, లేదంటే జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. టూరిజం మంత్రి సమక్షంలోనే అక్రమాలు జరుగుతున్నాయి. ఎర్రమట్టి దిబ్బల సమీపంలో మట్టి తవ్వడానికి వీ.ఎం.ఆర్.డీ.ఏ.కు ఏమి అవసరం? కలెక్టరేట్ దీనిపై దృష్టి సారించాలని అన్నారు. 1200 ఎకరాలను మొదట నేవీకి ఇస్తే, చివరకు 292 ఎకరాలు మిగిలిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక అవి కూడా అన్యాక్రాంతం అవుతున్నాయని, ఎర్రమట్టి దిబ్బలు జాతీయ సంపద అని అన్నారు. తెలంగాణాలా ఉత్తరాంధ్రను దోచేయడం ప్రారంభించారని విలేకరులతో పవన్ కళ్యాణ్ అన్నారు.

## ప్రధాన రహదారిలో రోడ్డుపైనే ప్రవహించిన డ్రైనేజ్ మురికినీరు

అడ్డతీగల, ఆగస్టు16, ప్రభాతవార్త



తూర్పు ఏజెన్సీ ప్రాంతం అడ్డతీగల మండలం కేంద్రంలో మార్కెట్ రోడ్డు ప్రధాన రహదారిలో బుధవారం డ్రైనేజ్ మురికి నీరు రోడ్డుపై ప్రవహించడంతో వచ్చే దుర్గంధంతో బాటసారులు, ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. అలాగే స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల డ్రైనేజీలో నీరు, చెత్త పేరుకుపోవడం వలన విపరీతమైన దుర్గంధం రావడంతో కూర్చోవడానికి ప్రయాణీకులు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మండల కేంద్రం ప్రధాన రహదారిలో డ్రైనేజి వ్యవస్థ ఈ విధంగా ఉండటంతో పలువురు స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఎక్కడికి అక్కడ తుప్పలు పెరిగి దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో విష జ్వరాలు వ్యాపిస్తున్నాయని అంటున్నారు. మార్కెట్ రహదారిలో స్కూల్ విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, అధికారులు నిత్యం ప్రయాణం కొనసాగిస్తుంటారు. సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను వెంటనే బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం

### ఎమ్మెల్సీ అనంత బాబు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

అడ్డతీగల, ఆగస్టు16, ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారని రంపచోడవరం శాసనసభ్యులు ఎమ్మెల్సీ అనంత బాబు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజక వర్గం అడ్డతీగల మండలం గొండోలు గ్రామ సచివాలయం పరిధిలోని గొండోలు రాజంపాలెం సరంపేట గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ గ్రామాల్లో సుమారుగా 250 గడపలను ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సందర్శించిన ప్రతి గడపలోనూ ప్రజా సమస్యలను తెలుసుకునేందు ప్రయత్నం చేశారు. నాలుగు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు తీరు గురించి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. కొందరు తాము ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. జడ్పిటిసి మద్దాల వీర్రాజు, ఎంపీపీలు వడ్లమూరి రత్నం, నక్కా ఈశ్వరి, సర్పంచ్ పప్పుల చిట్టెమ్మ, మెంబర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది పాల్గొన్నారు.

### పాఠశాల అదనపు భవనాలకు శంకుస్థాపన....

స్థానిక మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో రూ.50 లక్షలతో నిర్మించనున్న అదనపు భవనాల నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పనకు సీఎం జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.

## 18న మారికవలస తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఆగస్టు 16, ప్రభాతవార్త

18న శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు మారికవలస సబ్‌స్టేషన్ నందు గల 11కేవి జెకె లేఅవుట్ ఫీడర్, జెఎన్ఎన్‌యుఆర్ఎం ఫీడర్లపై మరమ్మత్తుల నిమిత్తం మారికవలస జంక్షన్, జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీ, శారదానగర్ కాలనీ, ఏపిటిడబ్లుఆర్ స్కూల్, పిపి-2 కాలనీ, గాయత్రి హాస్పిటల్, వైఎస్సార్ కాలనీ, ఇంటెగ్రిల్స్ అపార్ట్‌మెంట్, ఓంకాన్ విల్లాస్, హెచ్‌పి పెట్రోల్ బంక్, చైతన్య టెక్నో స్కూల్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వికలాంగుల కాలనీ, కార్పెంటర్స్ కాలనీ, పాత పరదేశి పాలెం, కొత్త పరదేశిపాలెం పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3 తెలిపారు.

## జెర్రిపోతులపాలెం విహెచ్ఎన్సి సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

పీఎం పాలెం, ఆగస్టు 16, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, పెందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల చింతగట్ల సచివాలయం జెర్రిపోతులపాలెం విహెచ్ఎన్సి సందర్శించి అక్కడ సిబ్బందితో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఫీవర్ సర్వే, ఈహెచ్ఆర్, ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎన్‌సిడి సర్వే, గర్భిణులను గుర్తించి టి.టి.అందచేయాలని, బర్త్ ప్లానింగ్ గురించి, హైరిస్క్ గర్భిణులను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలి. ఎఎన్ఎం లు ఎన్‌సిడి సిడి సర్వే శత శాతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. గర్భిణులు ఆభా ఐడిస్ మాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని తెలియచేశారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శనకి వెళ్ళినప్పుడు మూవ్మెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేసి వెళ్ళవలెనని ఆదేశించారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సందర్శించి ప్రణాళికబద్ధంగా వాక్సిన్ ఉపయోగించాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భనలో డా.ఎన్.రమారెడ్డి, డిపిఎంఓ - ఎన్‌హెచ్ఎం. డా.బి.ఉమావతి, మహిళా ఆరోగ్య అధికారి ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## అడ్వైజరీ కమిటీ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కమిటీ సమావేశం



పీఎం పాలెం, ఆగస్టు 16, ప్రభాతవార్త

జె.తారకేశ్వరి, ఇన్‌చార్జ్ రెవెన్యూ డివిజన్ అధికారి, భీమునిపట్నం వారి అధ్యక్షతన సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీమెంబర్ అప్రొప్రియేట్ అథారిటీ, అడ్వైజరీ కమిటీ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కమిటీ సమావేశం ఆర్డీఓ కార్యాల యం, భీమునిపట్నంలో జరిగింది. ఈ సమావే శానికి డా.ఉమావతి కమిటీ సభ్యులందరిని ఆహ్వానించి, ప్రసంగిస్తూ జిల్లాలో ఉన్నటువంటి స్కానింగ్ కేంద్రాలన్ని తనిఖీ చేసి తగు సూచనలు ఇవ్వడం జరిగిందని, ఈ తనిఖీలు ప్రతీ మూడు నెలలకొకసారి జరుగుతాయని తెలియచేశారు. ఇన్‌చార్జ్ ఆర్డీఓ ప్రసంగిస్తూ అన్ని స్కానింగ్ కేంద్రాలు తగిన సమయంలో తనిఖీ చేయాలని, డెకాయ్ ఆపరేషన్స్ క్రమం తప్పకుండా చేస్తూ ఉండాలని ఆదేశించారు. ఆడ పిల్లల నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం అనే నినాదంతో అవగాహన కలగ చేయాలని ఐఈసి కార్యక్రమాలు తరచూ అన్ని ప్రాంతాలకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్కానింగ్ కేంద్రం సందర్శనకి వెళ్ళినప్పుడు ఆ కేంద్రములో ఉన్న రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించమని ఆదేశించారు. ఈ సమావేశంలో డా.ఉమావతి, మహిళా ఆరోగ్య అధికారి, డా.సి.అమూల్య, పిల్లల వైద్య నిపుణులు డా.గిరిదొర, సుబ్బలక్ష్మి ఎన్‌జిఓ బి.నాగేశ్వరరావు, డెమో, ఎల్.కోటేశ్వరరావు, కె.శివాజీ, ఎం.ప్రసన్నకుమార్, డెమో సిబ్బంది పాల్గొన్నారు.

### నవోదయలో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు

## దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీ పొడిగింపు : ప్రిన్సిపాల్ కే.సంజయ్

పీఎం పాలెం, ఆగస్టు 16, ప్రభాతవార్త

రానున్న విద్యాసంవత్సరంలో నవోదయ విద్యాలయాల్లో ఆరవ తరగతి ప్రవేశం కోరుతూ దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీని ఆగస్టు 25 వరకు మరోసారి పొడిగించారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆన్లైన్ విధానంలో సమితి వెబ్సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎన్‌విఎస్.జిఓవి.ఇన్‌కి లాగ్‌ఇన్ అయి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు పుట్టిన తేది, కేటగిరీ, మీడియం, అంగవైకల్యం, వంటి వివరాలలో అవసరమైన సవరణలు చేసుకునేం దుకు గడువు తేదీ తర్వాత మరోరెండు రోజుల పాటు అవకాశం ఉంటుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## ఘనంగా గౌతు లచ్చన్న జన్మదిన వేడుకలు

భీమునిపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త



స్థానిక నేరెళ్ళవలస కాలనీలో సామాజిక భవనంలో స్వర్గీయ గౌతు లచ్చన్న జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి చిట్టిబోయన రాము అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అంగటి రాము యాత కులస్తుల రాష్ట్ర అధ్యక్షులు గౌతుల లచన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర యాత కార్పొరేషన్ డైరెక్టర్ బాదిత బోయిన రాములప్పడు కేక్ కట్ చేశారు. వక్తలులందరూ గౌతుల లచన్న సేవలను కొనియాడారు. ఈ కార్య క్రమంలో స్థానిక నేతలు బుతల నర్సింగరావు, యర్రా తాతయ్యలు, ఓల్ల అప్పారావు, వి.అప్పల రాజు, సి.హెచ్. సత్యనారాయణ, డి.రమణ, జి.పోల్లిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలి

పాడేరు, ఆగస్టు 16, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరతతో ఆశ్రమ పాఠశాలల్లో గిరిజన విద్యార్థులు నష్టపోతున్నారు. ప్రభుత్వం 3వ తరగతి నుండి సబ్జెక్టు టీచర్లతో బోధిస్తామని చెప్పున్నప్పటికి ఆశ్రమ పాఠశాలల్లో మాత్రం ప్రభుత్వ విధానాలకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రధానోపాధ్యాయ పోస్టులు భర్తీచేయడంలో చూపిస్తున్న శ్రద్ధ సబ్జెక్టు టీచర్లను భర్తీ చేయడంలో శ్రద్ధ చూపడం లేదని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు మాట్లాడారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల ఖాళీలు భర్తీ చేసి విద్యార్థులకు ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము ఉపాధ్యాయుల ప్రమోషన్స్ సమస్య పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో ఆందోళనలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శులు సి.హెచ్.నాగేశ్వరరావు, పి.దేముడు బాధిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ జాతీయ గిరిజన విద్యార్థి బ్రోచర్ విడుదల చేసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు, ఆగస్టు 16, ప్రభాతవార్త

ఈ నెల 23,24వ తేదీలలో విశాఖపట్నంలో జరిగే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జాతీయ గిరిజన విద్యార్థి నాయకుల సమావేశాలకు సంబంధించి బ్రోచర్‌ను బుధవారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి చేతుల మీదుగా బ్రోచర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్ మాట్లాడుతూ ఈనెల 23,24వ తేదీలలో రెండు రోజుల పాటు విశాఖపట్నంలో జరిగే ఏబీవీపీ గిరిజన జాతీయ విద్యార్థి నాయకుల సమావేశాలో దేశంలో ఉన్న అనేక రాష్ట్రల ఏబీవీపీ ప్రతినిధులు పాల్గొని ప్రత్యేకంగా గిరిజన స్థితిగతులపైన, వివిధ రాష్ట్రలో ఉన్న ప్రస్తుత విద్య రంగ స్థితిపైన చర్చలు జరుగుతాయాన్ని, ఆయా రాష్ట్రల పరిస్థితులపై తీర్మాణాలు చేయడం జరుగుతుందని, అనేకమంది పెద్దలు పాల్గొని ప్రస్తుత దేశ సమాజ పరిస్థితులపైన మార్గ నిర్దేశం చేస్తారని అంగనైని ఆనంద్ తెలిపారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పూజారి ఉపేంద్ర, పాడేరు నగర కార్యదర్శి గిర్లియ నాగార్జున, గెమ్మెలి కళ్యాణ్, విద్యార్థి పరిషత్ కార్యకర్తలు ఉదయ్ కిరణ్, వెంకట్ పాల్గొన్నారు.

## డ్రాప్ ఔట్ల వివరాలు సేకరించండి

### నాడు - నేడు బిల్లులు అప్‌లోడ్ చేయండి

### -మెనూ నాణ్యవంతంగా అమలు చేయండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, ఆగస్టు 16, ప్రభాతవార్త



పాఠశాలలలో విద్యార్థుల డ్రాప్ ఔట్ల వివరాలు సేకరించి వారు పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం నుండి నిర్వహించిన హైబ్రిడ్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులను గుర్తించి డ్రాప్ ఔట్‌కు గల కారణాలను విశ్లేశించాలని, ఆయా గ్రామాలకు వెళ్లి వాలంటీర్లు, పంచాయితీ కార్యదర్శులు, సంక్షేమ సహాయకుల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాల చైల్డ్ ఇన్ఫో పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన, చేయని, చేసినప్పటికీ హాజరు కాని వారి వివారాలు తెలియజేయాలని, జేవికే కిట్ల పంపిణీ పాఠశాల హాజరు సరిచూడాలని సూచించారు. జిల్లాలో 20 వేల పైగా డ్రాపవుట్లు ఉండవచ్చని, దీనిపై అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కసరత్తు చేయాలని ఆదేశించారు. పాఠశాలలకు అందిన ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానల్స్ వెంటనే ఇన్‌స్టాల్ చేయాలని, ప్రాజెక్ట్ అధికారులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. నాడు- నేడు పనులు వేగవంతం చేయాలని, పూర్తైన పనులకు సంబంధించి బిల్లులను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, రేపు సాయంత్రానికి పెండింగ్ బిల్లులు అప్‌లోడ్ చేసి, తదుపరి ఏ రోజుకారోజు నిరంతరం అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు, సహాయ గిరిజన సంక్షేమాధికారులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని ఆదేశించారు. ఫేజ్-2కు సంబంధించి ఎంఓయులను అప్‌లోడ్ చేయాలన్నారు. పాఠశాలలలో వసతి గృహాలలో సక్రమంగా మెనూ అమలు చేయాలని, నాణ్యతలో రాజీ పడవద్దని హెచ్చరించారు. జిసిసి నుండి పంపే సరుకులు ఉపాధ్యాయులే స్వయంగా తీసుకెళ్ళి రవాణా ఖర్చులు సరికాదని, జిసిసికి సరఫరా చేసే కంట్రాక్టర్‌తో చర్చించి కేజిబివిల మాదిరిగా నేరుగా విద్యా సంస్థలకే రవాణా చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఆడుదాం.. ఆంధ్రా...**

ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబర్ రెండవ తేదీ నుండి 31 తేదీ వరకు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఐదు క్రీడలకు సంబంధించి ఆడుదాం... ఆంధ్రా కార్యక్రమం నిర్వహణలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వాలీ బాల్, కబాడీ, ఖో-ఖో, క్రికెట్, బాడ్మింటన్ మొదలగు ఐదు క్రీడల నిర్వహణకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వివిధ కమిటీలు ఏర్పాటు చేయటం జరిగిందని, జిల్లా మొత్తం మీద 64 కేంద్రాలు ఎంపిక చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. 17 సంవత్సరాలు నిండిన మహిళలు, పురుషులు ఈ క్రీడా పోటీలకు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి సంబంధిత సచివాలయాలలో నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో గెలుపొందినవారు, మండల స్థాయిలో, మండల స్థాయిలో గెలుపొందిన వారు నియోజక వర్గ స్థాయిలో, నియోజక వర్గ స్థాయిలో గెలుపొందిన వారు, జిల్లా స్థాయిలో పోటీలకు అర్హులు. జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడా జట్లు విశాఖపట్నం జిల్లాలో జరగబోవు రాష్ట్ర స్థాయి పోటీలలో నిర్దేశించిన తేదీలలో పాల్గొనవలసి ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ నుండి జిల్లా విద్యాశాఖాధికారి సలీం భాష, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు కొండల రావు, పాడేరు డివిజన్ సహాయ గిరిజన సంక్షేమాధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడిఓలు, ఎంఇఒలు, జిల్లా క్రీడాధికారి జగన్మోహన్ రావు, మిగిలిన మండలాల నుండి అధికారులు జూమ్ ద్వారా హాజరయ్యారు.

## ప్రజలతో మమేకమవుదాం

### 2024లో మళ్ళీ ప్రభుత్వాన్ని స్థాపిద్దాం -వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమీక్ష సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు, ఆగస్టు 16, ప్రభాతవార్త




పవన్ కళ్యాణ్, చంద్రబాబు లాంటి దుష్టులు ప్రభుత్వ పాలన పైనా వాలంటీర్ వ్యవస్థ పైనా తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని అందుకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా ప్రజలతో మమేకమై 2024లో మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని తిరిగి స్థాపిద్దామని ఆ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాడేరు నియోజకవర్గ కార్యకర్తల సమీక్ష సమావేశం పాడేరులోని ఎన్సి కార్యాలయం ఎదురుగా ఉన్న విఆర్ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు అందించిన వాలంటీర్ వ్యవస్థపై పవన్ కళ్యాణ్ దుష్ప్రచారం చేస్తున్నారని, డేటా చౌర్యం పేరుతో తప్పుడు ఆరోపణ చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రభుత్వం చేస్తున్న మంచిని తట్టుకోలేక రాజకీయ లబ్ధికోసం వాలంటీర్ వ్యవస్థను తప్పుపట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గిరిజన ప్రాంతంలో మారుమూల పల్లెకి కూడా ఈ రోజు సంక్షేమ పథకాలు అందుతున్నాయంటే అంటే కేవలం వాలంటీర్ వ్యవస్థతోనే అది సాధ్యమైందన్నారు. పవన్ కళ్యాణ్ ఇటీవల మాట్లాడుతూ తాను అధికారంలోకి వస్తే సచివాలయ వ్యవస్థ రద్దు చేస్తానని అవి మాటలను ఆమె ఖండించారు. 2000 మంది జనాభాకు ఓ సచివాలయం ఏర్పాటు చేసి పాలన ప్రజలకు మరింత చేరువ చేసినటువంటి ఆ వ్యవస్థను రద్దు చేస్తాననడం సరైన విధానం కాదన్నారు. పవన్ కళ్యాణ్ అవగాహన లేక ఆ రకంగా మాట్లాడుతున్నారన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యంలో భాగంగా జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని అటువంటి గొప్ప వ్యవస్థను రద్దు చేస్తామని ఒకసారి, డేటా చౌర్యానికి వాలంటీర్ వ్యవస్థ పాల్పడుతుందని మరోసారి దుష్ప్రచారం చేస్తున్న ఈ వ్యక్తులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకే గ్రామ గ్రామాన వైఎస్ఆర్సిపి శ్రేణులంతా ప్రజలతో మమేకమై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారంపై అవగాహన కల్పించాలని, పార్టీ చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఉన్న అభిమానం, వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిపై నియోజకవర్గ ప్రజలు చూపిన ఆదరాభిమానాలను మళ్లీ 2024లోనూ చూపించాలని కోరారు. ఉత్తరాంధ్రలోనే అత్యధిక మెజారిటీతో తనను గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆరోజు ఇంత భారీ ఎత్తున వైఎస్ఆర్సిపి కుటుంబం లేకపోయినా ప్రజలంతా అండగా నిలిచి తనను 49000 ఓట్ల మెజారిటీతో గెలిపించారని ఈరోజు స్థానిక సంస్థల నుంచి ఎమ్మెల్యే వరకు వైఎస్ఆర్సిపి ఉందని 2024లో వీరందరూ కలిసి పనిచేస్తే గెలుపు మరింత సులభతరం కానుందన్నారు. నియోజకవర్గంలో ఉన్న 97 గ్రామ సచివాలయాలకు గాను 83 సచివాలయాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పరిపాలన వ్యవస్థలో జగనన్నకు చెబుతాం, జగనన్న సురక్ష కార్యక్రమాల వచ్చిన మార్పు వాటి ద్వారా ప్రయోజనాలను ప్రజలు పొందినటువంటి లబ్ధి గురించి వివరించారు. పాలన వ్యవస్థలో వచ్చినటువంటి మార్పులు గురించి క్లుప్తంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడీ, జగన్ నుండి రాష్ట్రాన్ని రక్షించండి... దేశాన్ని కాపాడండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ

నర్సీపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త



మోడీ, జగన్ నుండి రాష్ట్రాన్ని రక్షించండి.. దేశాన్ని కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ కోరారు. బుధవారం నర్సీపట్నం బ్యాంక్ కాలనీ అపార్ట్మెంట్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రచారం జాతా గోడపత్రికలను విడుదల చేశారు. వెంకటరమణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి జగన్ ఇద్దరు జోడీలతో దేశ, రాష్ట్రాన్ని బ్రిటిష్ పాలన దీటుగా ప్రైవేటు బడాబాబులకు కట్టబెట్టడానికి చూస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర సంపద ను అమ్మడం, తాకట్టు పెట్టి ఓట్ల కోసం అనవసరపైన పథకాలు పెట్టి-ఆర్థిక పరిస్థితులను దిగజారే రాజకీయాలు చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల లేకుండా చేస్తున్నారని గురైనా పంచాయతీ నిధులు ఇవ్వకుండా జబులదలి పరిపాలన చేయడం చాలా సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ పరిశ్రమలు లేకుండా చేయడం, బ్యాంకులు, ఎస్బిఐ, బిఎస్ఎన్ఎల్, రైల్వే మరెన్నో ప్రైవేటీకరణ చేయడం సామాన్యుడిపై గ్యాస్, పెట్రోల్, విద్యుత్ ఛార్జీలు, బస్సు ఛార్జీలు, నిత్యవసర వస్తువులపై పన్నుల అధిక ధరలతో పెనుభారం మోపడం జబులదలి కేంద్ర రాష్ట్ర నిరంకుశ పాలన ఎండగడుతూ సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సిపిఐ ప్రచార బస్సు యాత్ర విశాఖపట్నం నుండి ఈ నెల ఆగస్టు 17తేదీ నుండి సెప్టెంబర్ 8 వరకు ప్రచార జాతా ప్రారంభం కానుందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజా సమస్యలపై విశాఖలో ప్రారంభ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కూలి బతుకులు బతుకుతున్న కార్మికులు ఇళ్ళస్థలు ఇవ్వలేదని, ఇవ్వాలని పలువురు చేయడం చాలా బాధాకరమన్నారు. జగన్ మోడీ ప్రభుత్వాలు దేశానికి చేస్తున్న నష్టాన్ని ప్రజలందరికీ వివరించాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాక సత్యనారాయణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, నల్లబెల్లి శ్రీరామ్మూర్తి, శ్రీరంగ రాంబాబు, సత్తిబాబు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన 113 టన్నుల బియ్యం 23న వేలం : జేసి శివ శ్రీనివాసు

పాడేరు, ఆగస్టు 16, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లక్ష్యిత ప్రజా పంపిణి వ్యవస్థ (కంట్రోల్) ఆర్డర్, 2018 నిబంధనలు అతిక్రమించి ప్రజపంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యము అక్రమ రవాణా చేసిన వారి నుండి బియ్యము నిల్వలు సీజ్ చేయటం జరిగిందని, వారిపై నిత్యావసర వస్తువుల చట్టం, 1955 క్రింద 6ఎ కేసులు నమోదు చేయటం జరిగిందని సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు తెలిపారు. ఆ విధంగా సీజ్ చేసిన 113 టన్నుల బియ్యాన్ని జిల్లాలో గల పాడేరు, జి.మాడుగుల, కొయ్యూరు, పెదబయలు, చింతూరు, రంపచోడవరం, రాజవొమ్మంగి, అడ్డతీగల మండల స్థాయి గోదాములలో భద్ర పరచటం జరిగిందన్నారు. ఆయా గోదాముల్లో భద్రపరిచిన బియ్యంను యదతదా స్థితిలో ఆగష్టు 23వ తేదీ మధ్యాహ్నం 3గం.లకు బహిరంగ వేలం వేయటం జరుగుతుందని జే.సి తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వెయ్యి రూపాయల దరఖాస్తు రుసుముతో పాటు కలెక్టర్ సిఎస్, అల్లూరి సీతా రామరాజు జిల్లా వారి పేరున ఎస్‌బిఐ, బాకూరు ఎట్ పాడేరు బ్రాంచి నందు చెల్లుబాటు ఆగునట్లు రూ.20వేల డి.డి. తీయాలని సూచించారు. వేలంలో పాల్గొనదలచిన వ్యాపారి, రైస్ మిల్లర్‌కు తప్పనిసరిగా జి.ఎస్.టి ఉండాలన్నారు. వేలంకు సంబంధించిన పూర్తి వివరాల కొరకు పాడేరు కలెక్టరేట్ ప్రాంగణములోగల జిల్లా పౌరసరఫరాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు. వేలము వేయు సరుకును కార్యాలయ పనిదినములలో పనివేళలలో వేలము జరుపుటకు ముందు రోజైన ఆగస్టు 22వ తేదీ లోపు దానిని నిల్వ ఉంచిన ప్రదేశములైన మండల స్థాయి గోదాముల నందు స్వయముగా పరిశీలించుకొనుటకు అవకాశం కల్పించటం జరిగిందని వివరించారు. బహిరంగ వేలంలో ఎక్కువ వేలం పాడిన వ్యాపారి, రైస్ మిల్లర్ రవాణా, హమాలి ఖర్చులను భరించి వేలము పాడిన రుసుమును చెల్లించిన నాటి నుండి 10 దినములలోగా విడతల వారిగా మండల స్టాక్ పాయింట్ల నుండి బియ్యం తరలించాలని, బహిరంగ వేలం జిల్లా సంయుక్త కలెక్టరు వారి తుది నిర్ణయానికి లోబడి ఉంటుందని జేసి పేర్కొన్నారు.

### ప్రజలు వద్దకు పాలన అనే సిఎం వినూత్న ఆలోచనా విధానమే ..

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అంటున్న అవంతి

భీమునిపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం అడవివరం 5 సచివాలయం కోడ్ (2106959) 16-04-2023 బుధవారం అడివివరం 5 సచివాలయంలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు రెండవరోజు పర్యటనకు విచ్చేసిన అవంతి శ్రీనివాసరావుకి స్థానికులు అడగడుగునా సాదర స్వాగతం పలకడం జరిగింది. రెండవ రోజు పర్యటనలో భాగంగా (13 క్లస్టర్స్) 503 ఇళ్ళు గడప గడపకు వెళ్ళి నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనను అవంతి వివరించారు. నాలుగేళ్ళ పాలనపై ప్రజలు అభిప్రాయం అడగగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా కూడా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి శాసనసభ్యులు అవంతి అందిస్తున్న పాలన వలన నేరుగా మా వద్దకే పాలన అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. కోరాడలో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అవంతి అడగగా గాంధీ నగర్‌లో సిసి రోడ్లు - డ్రైనేజీ వ్యవస్థ మరమ్మతులు చేపట్టాలని ఎస్సి కోలనీలో సామాజిక భవనం నిర్మాణం చేపట్టాలని, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాల, కాపుదిబ్బ ఎస్సి బిసి కోలనీ - గాంధీనగర్ - కాపుదిబ్బ మూడు కోలనీ వాసులు యూజీడి కనెక్షన్ (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ) కల్పించాలని, పలు కారణాలు చేత సంక్షేమ పథకాలు అమలు కాలేదు వాటిని మరల పునర్వపరిశీలన చేసి అందేలా చేయాలని, సమస్యలు విన్న అవంతి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తమ సమస్యలు పరిష్కారంకి శ్రీకారం చుట్టిన అవంతికి స్థానికులు సంతోషంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు వార్డు వైసిపి శ్రేణులు ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎంజేపీ విద్యార్థి రుత్విక్‌కు అభినందనలు

నర్సీపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త



ఆగస్టు 4, 5, 6 తేదీలలో నిర్వహించిన నేషనల్ యోగా ఆన్ లైన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో మూడో స్థానం సంపాదించిన విద్యార్థి ఆదిత్య రుత్విక్‌ను ప్రిన్సిపాల్ సహా పలువురు అభినందించారు. నర్సీపట్నం ఎంజేపీ ఏపీ బీసీ డబ్ల్యూ రెసిడెన్షియల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న దవరసింగి ఆదిత్య రుత్విక్ నేషనల్ ఆన్‌లైన్ యోగా ఛాంపియన్ షిప్ పోటీల్లో మూడో స్థానం సాధించాడు. ఈ మేరకు బుధవారం ప్రశంసాపత్రం, మెమెంటోను పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎన్.వెంకటరెడ్డి, ఏపీ యోగా అసోసియేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు పుల్లేటి సతీష్, ఉపమాక దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు అందజేసి రుత్విక్‌ను అభినందించారు. ఉపాధ్యాయులు సత్తిబాబు, రజని, శ్రీదేవి, సత్యనారాయణ రుత్విక్‌ను అభినందించారు. కార్యక్రమంలో బీబీ పట్నం హైస్కూల్ హెచ్ ఎం.అప్పారావు, పీఆర్‌టీయు జిల్లా ప్రతినిధి డీవీఎస్ రావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, ఎన్.హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణపై రోజుకో మాట మారుస్తున్న ఎమ్మెల్యే గణేష్

### జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త



నర్సీపట్నం ప్రధాన రోడ్డు విస్తరణ నేపద్యంలో నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ రోజుకో విధంగా ప్రకటనలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఒకసారి 100 అడుగులకు విస్తరణ చేస్తామని, మరోసారి 90 అడుగులని, ఇప్పుడు మళ్లీ 100.. అడుగులకు విస్తరణ చేస్తామని ప్రజలను తికమక పెట్టే ధోరణిగా వ్యవహరించడం. సరైంది కాదన్నారు. రోడ్డు విస్తరణ నేపథ్యంలో ఇప్పటికై ప్రభుత్వ స్థలాల్లో ఉన్న భవనాలను తొలగించారని, ఆ భవనాల్లో అద్దెలకు ఉండే వారు ఇప్పుడు రోడ్డున పడ్డారన్నారు.. వారికి వ్యాపారాలు జరగక కుటుంబాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు. టిడిఆర్ బాండ్ల రూపంలో రాష్ట్రంలో పలు చోట్ల గతంలో అవినీతి జరిగిందని, ఇక్కడ కూడా టిడిఆర్ బాండ్ల రూపంలో మరో అవినీతికి పూనుకుంటున్నారన్నారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాన్ని సున్నితంగా వ్యవహరించకుండా ఎమ్మెల్యే పంతాలకు పోయి ముందుకు వెళుతూ రోడ్ల విస్తరణ అంశం మరింత కఠినతరం అయ్యేలా చేస్తున్నారన్నారు. దీనిపై ఇప్పటికే జనసేన పార్టీ ముందస్తు హెచ్చరికలు చేసిందన్నారు. రోడ్ల విస్తరణ 100 అడుగులకు తగ్గితే అసలు ఉపయోగం ఏమి ఉంటుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని, అలాగే ప్రభుత్వ భవనాల కూల్చివేయడంతో రోడ్డున పడ్డ చిరువ్యాపారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, టౌన్ నాయకులు మారిశెట్టి రాజా, ప్రోగ్రాం కమిటీ మెంబర్లు పెనుపోతుల నాగు, కొత్తకోట రామశేఖర్, మాకవరపాలెం నాయకులు కర్రి సురేష్, సేనాపతి శేషు, గొలుగొండ మండల నాయకులు వాసం వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, 12వ వార్డు ఇన్చార్జ్ గూడెపు తాతబాబు, నమ్మి మంగరాజు, ప్రవీణ్, ఉగ్గిన గణేష్ పాల్గొన్నారు.

## ముఠా కార్మికులకు చట్టాలు అమలు చేయాలని నిరసన

నర్సీపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త



స్వాతంత్రం వచ్చి 76సం.లు అవుతున్న ముఠా కార్మికులకు ఎటువంటి చట్టాలు అమలు కాలేదంటూ బుధవారం నర్సీపట్నం జినిని బంకు ఎదురుగా గల గాంధీ విగ్రహా నికి పూలమాలవేసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ నేడు కష్టపడి పని చేసే ముఠా కార్మి కులకు శ్రమ తగ్గ ఫలితం. అందడం లేదన్నారు. ముఠా కార్మికులకు ఏ చట్టం అమలు కాలేదని, పని భద్రత, గుర్తింపు కార్డులు, పిఎఫ్, ఈఎస్ఐ పింఛనుతో కూడిన సమగ్ర చట్టం చేయాలని, ప్రమాదంలో, అనారోగ్యంతో మరణించిన ముఠా, రిక్షా కార్మిక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, పని గంటలు, కనీస వేతనాలు లేవని నిత్యవసర వస్తువులు ధరలు కరెంటు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ బస్ ఛార్జీలు పెరగడంతో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారన్నారు. పౌష్టికాహారం లేక నిత్యం అనారోగ్యాలకు గురవుతూ రోజుకు 12గం.లు బరువులు మోయడం వలన చిన్న వయసులోనే వృద్ధాప్యం బారిన పడుకున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ముఠా కార్మికులకు సమగ్ర చట్టం అమలకు వెల్ఫేర్ బోర్డు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాపిరెడ్డి నారాయణమూర్తి, మూఠా కార్మిక సంఘం నాయకులు ఎం.రమణ, అర్జున్, నానాజీ, రాజు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## నర్సీపట్నం టౌన్ ఎస్సై గోవిందరావుకు సిఐగా పదోన్నతి

నర్సీపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

నర్సీపట్నం టౌన్ ఎస్సై గోవిందరావుకు సిఐగా పదోన్నతి లభించింది. గతంలో ఆయన నర్సీపట్నం డివిజన్‌లోని పలు పోలీస్ స్టేషన్లలో ఎస్సైగా పని చేశారు. అలాగే ఇంటిలిజెన్స్ ఎస్సైగా కీలక బాధ్యతలు చేపట్టారు. అనేక కేసుల పరిష్కారంలో ఆయనప్రతిభ కనబర్చారు. 2009వ సంవత్సరం ఎస్సై బ్యాచ్లో ఆయన శిక్షణ పొందారు. ఎస్సైకు పదోన్నతి కల్పనపై పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## కాలువలు ప్రతిరోజు శుభ్రపరచండి : జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

నగరంలోని ప్రధాన కాలువలతో పాటు చిన్న చిన్న చిన్న కాలువలను ప్రతిరోజూ శుభ్రపరచాలని జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3వజోన్, 14వ వార్డు పరిధిలోని సీతమ్మధార, రామకృష్ణారాజు నగర్, బాలయ్య శాస్త్రి లే-అవుట్, పోర్ట్ స్టేడియం పరిసర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగరంలో ప్రధాన కాలువలతో పాటు చిన్న చిన్న కాలువలను ప్రతిరోజు శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. వార్డులో పారిశుధ్య పనులు సరిగా నిర్వహించడం లేదని, చెత్తకుప్పలు ఎక్కడపడితే అక్కడ కనిపిస్తున్నాయని వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చెత్త కుప్పలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లతోపాటు అల్లూరి సీతారామరాజు నగరలో కల్వర్టు నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని, నరసింహనగర్ రైతుబజార్ రోడ్డు 60 అడుగుల నుంచి 60 అడుగుల నుండి 80 అడుగులు విస్తరణ కొరకు పోర్టు అధికారులతో మాట్లాడి రోడ్డు విస్తరణ జరిగే విధంగా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశంచారు. అనంతరం 23వ వార్డు పరిధిలోని సీతమ్మధార ప్రాంతాన్ని సందర్శించి ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం నుండి ఈనాడు ఆఫీస్ వరకు ఆకర్ష జోన్ ఏర్పాటు చేసే రైతు బజార్ వద్ద ఉన్న తోపుడు బండ్ల వారికి కేటాయించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రణాళిక అధికారి సునీత్, ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీరు సత్యనారాయణ రాజ్, ఏఎంఓహెచ్ డా.రాజేష్, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పాలనలో సంక్షేమ పథకాలు అమలు

7వ పేజీ తరువాయి..

అన్నారు. బుధవారం పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం పాడేరు విఆర్ కళ్యాణమండపంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన ప్రాంతీయసమన్వక కర్త వైవి సుబ్బారావు ముందుగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైసిపి శ్రేణులను ఉద్దేశించి సుబ్బారెడ్డి ప్రసంగించారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కృషి చేస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అరి ఒన వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రవరత్నాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నా వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆయన అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం వైవి సుబ్బారెడ్డి అన్నారు. రైతులకు అండగా ఉండాలని రైతు భరోసా ద్వారా ఆర్థిక భరోసా ఇస్తూ ఉన్నారన్నారు. అలాగే అమ్మఒడి, వసతిదీవెన, గోరుముద్ద ఇలా అనేక సంక్షేమ కార్యక్రామలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలకు, ఆస్పత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని సుబ్బారెడ్డి అన్నారు. ఇలా రాష్ట్రంలో ఎన్నో కార్యక్రామలు అమలు చేస్తున్నామన్నారు. గిరిజనులను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయాలని గిరిజనులు ఏ సమస్యలు కష్టాలు పడకుండా ఉండాలనే తపిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ సిఎం జగన్ గిరిజనులు పక్షపాతిగా ఉన్నారని ప్రాంతీయ సమన్వయ కర్త వైవి సుబ్బారెడ్డిఅన్నారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గిరిజనుల అభివృద్ధికి ఎంతో కృషి చేసారని ఆయన తనయుడు వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అదే తరహాలో గిరిజనుల అభివృద్ధికి కృషిచేస్తున్నారన్నారు. గిరిజనులకు మెరుగైన వైద్యం శాశ్వతంగా అందించాలనే లక్ష్యంతో పాడేరులో 500 కోట్ల రూపాయలతో మెడికల్ కాలేజీ మంజూరు చేసి నిర్మాణపనులు దాదాపుగా పూర్తి చేస్తున్నారని దీంతో గిరిజనులకు శాశ్వత వైద్యం అందుబాటులోకి రానుందన్నారు. అలాగే గిరిజనులకు ఉన్నత విద్య అందుబాటులో ఉండేలా గిరిజన ప్రాంతంలో ట్రైబల్ యూనివర్సీటీ మంజూ చేసారని కొన్నిఅని వార్యకారణాలు వలన ప్రారంభం కాలేదని ఈ నెలఖారులోగా ఈ ట్రైబల్ యూనివర్సీటీ ప్రారంభం కానుందని వైవి సుబ్బారెడ్డి వెల్లడించారు. గిరిజనులకు మారుమూలు గ్రామాలకు రోడ్లు వేయడానికి చర్యలు తీసుకున్నామని అన్నిగ్రామాలకు రోడ్లు నిర్మించనున్నామన్నారు. గిరిజన యువతకు ఉచితంగా ట్రాక్టర్లు పంపిణీ చేసామన్నారు. గిరిజనులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయగా కొన్ని చోట్ల ఇళ్లు నిర్మాణాలు జరగలేదని ఆ స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో విశాఖ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, వైసిపి నియోజకవర్గ పరిశీలకులు ఐ.హెచ్.ఫరూక్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, జిసిసి చైర్‌పర్సన్ డాక్టర్ శోభా సా వ్రతిరాణి, ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయ కర్త వైవి సుబ్బారెడ్డికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, జిసిసి చైర్‌పర్సన్ స్వాతిరాణి తదితరులు గజమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కబీషన్ మెంబర్ మత్స్యరాస విశ్వేశ్వరరాజు, లిల్లీసురేష్, ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు, పాడేరు ఎంపిపి రత్నకుమారి, మార్కెట్ కమిటీ చైర్మన్ తూటంగి సూరిబాబు, పాడేరు నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల జెడ్పీటిసిలు, ఎంపిపి, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్పోరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, నియోజకవర్గం లో ఉన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు వందలాదిగా హాజరయ్యారు.

## ఐపీఎల్‌లో స్థానం సంపాదించి...

విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

స్థానిక ఏసిఏవిడిసిఏ స్టేడియంలో ఈనెల 16నుంచి 27వ తేదీ వరకు జరగనున్న ఆంధ్ర ప్రదేశ్ ప్రీమియర్ లీగ్ సీజన్-2 పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభయ్యాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి ఆరు టీములు ఈ పోటీలలో తలపడనున్నాయి. భారత్ క్రికెట్ జట్టులో ఆడుతున్న భరత్, విహారి వంటి ప్లేయర్లు ఈ మ్యాచ్లో పాల్గొనబోతున్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రీమియర్ లీగ్‌లో మన రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబరిచి ఐపీఎల్, ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్‌లో స్థానం సంపాదించి రాష్ట్రానికి పేరు తేవాలని అన్నారు. సీజన్-1 మంచి ఫలితాలు ఇచ్చిందని ఇందులో పలువురు క్రీడాకారులు ఐపీఎల్లో స్థానం దక్కించుకున్నారని ఆయన అన్నారు. భారత్ క్రికెట్ జట్టులో కీలక భూమికి పోషించిన అంబటి రాయుడు భరత్ తదితరలు నేతృత్వంలో చెన్నై సూపర్ కింగ్స్ రాష్ట్రంలోని మూడు స్టేడియంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి రంగం సిద్ధమైందిని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి క్రికెట్లో ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆక్టోబర్ రెండవ తేదీ నుంచి ఆడుదాం ఆంధ్ర రెండవ తేదీ నుంచి ఆడుదాం ఆంధ్రపేరుతో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాపోటీలను నిర్వహించనున్నారని మంత్రి మర్నాథ్ తెలిపారు. 40రోజులు పాటు సాగే ఈపోటీలలో మెరుగైన ప్రతిభ కనపరిచే వారికి వారు మరింత ఉన్నత శిఖరాలు అందుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహిస్తుందని మంత్రి అమర్నాథ్ వెల్లడించారు.

## వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ...

7వ పేజీ తరువాయి..



గెలిపించడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని వైవి సుబ్బారెడ్డి ఈ సభలో ప్రకటించగా అరకుపార్లమెంట్ అభ్యర్థి గా ఎవరున్నా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైవి సుబ్బారెడ్డి పిలుపు ఇవ్వడంతో సభలో జై గజన్ అంటూ జై భాగ్యలక్ష్మి అంటూ కార్యకర్తలు నినాదాలు చేసారు. కార్యకర్తలే వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అండగా ఉంటున్నారని ఈ ఎన్నికల్లో అందరూ అండగా ఉండాలన్నారు. పార్టీలో అందరికీ న్యాయం చేయాలంటే కష్టం అని అయితే కొంచెం వెనకా ముందు జరుగుతుందని భవిష్యత్‌లో పార్టీ జెండా మెసిన ప్రతీ ఒక్క కార్యకర్తను రాబోయే రోజుల్లో న్యాయం చేస్తామని ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ నిర్మాణంకు సంబందించి అందరూ భాగస్వాములు కావాలన్నారు. తాను విశాఖపట్నంలో అన్నివేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని కార్యకర్తలు ఏ సమస్యలున్నా తనను సంప్రదించాలని కార్యకర్తల సమస్యలే నా సమస్యలుగా పరిష్కరించడానికి అన్ని వేళలా కృసి చేస్తానని సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గిరిజనులు సుఖంగాఉండేలా అన్ని సంక్షేమ పథకాలు అభివృద్ధికి కృషి చేసే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, పార్టీ పరిశీలకులు ఫారుక్, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు రాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, జిసిసి చైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు ప్రసింగించగా ఈ సమావేశంలో ఎస్టీ కమీషన్ మెంబర్లు లిల్లీసురేష్, మత్స్యరాస విశ్వేశ్వరరాజు, ఎపి మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్భ నరసింగరావు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, జెడ్పీటిసిలు పార్టీ శ్రేణులు నియోజకవర్గం నుంచి వందలాదిగా పాల్గోన్నారు.

## ఫకీర్‌తకీయా ఎస్ కాలనీలో ...

విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

ఫకీర్‌తకీయా ఎస్‌సి కొలనీ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి బుధవారం 86వ వార్డు ఫకీర్‌తకీయా లో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అదనపు కార్యదర్శి 86వ వార్డు వైయస్‌ఆర్‌సీపీ ఇంచార్జి దామా సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి వార్డు అధ్యక్షులు వెలుగుల పరశురాముడు జిల్లా కార్యదర్శి చేగొండి శ్రీనివాసరావు, జెసిఎస్ మండల కన్వీనరు వాడపల్లి రామచంద్ర రాజు, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ పట్నాయక్ బాలకృష్ణ వార్డు మహిళ అధ్యక్షురాలు నిర్మల, నజీర్ కాసిం ఇమామ్, హుస్సేన్ , బహదూర్, సర్దార్ అల్లావుద్దీన్ చోటు భూపతి రాజు, శ్రీనివాస్ రాజు లారా కనకరాజు, గణేష్, వరలక్ష్మి, నజీమ్, సచివాలయం సిబ్బంది వాలంటీర్సు పాల్గొన్నారు.



## బాధితునికి ఆర్థిక సహాయం

భీమునిపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

కలిగొట్ల శ్రీరామ్ కుమార్తె కలిగొట్ల స్నిగ్ధశ్రీ జయంతి సందర్భంగా కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పేద విద్యార్థినులకు 60 మందికి దుస్తులు, వికలాంగులు, పేదవారికి 10 కుటుంబాలకు నెలకు సరిపడా కిరాణా సరుకులు, భీమిలిలో అనారోగ్యంతో బాధపడుతున్న ఒక ముస్లింకి రూ.10వేల ఆర్థిక సహాయం, తల్లిదండ్రులు లేని ఒక పేద విద్యార్థికి చదువు నిమిత్తం ఆర్థిక సహాయం, భీమిలి జీవీఎంసీ పరిధి, భీమిలి మండలంలో ఉన్న 14 ప్రభుత్వ హైస్కూల్‌లో 10వ తరగతి లో 10/10 మార్కులు సాధించిన సుమారు 30 మంది విద్యార్థులకు ప్రోత్సాహక నగదు మొత్తంగా రూ.1లక్ష ఇవ్వడం జరిగింది. ముఖ్య అతిథులుగా భీమిలి సి.ఐ. డి.రమేష్, ఎస్.ఐ.భరత్ కుమార్, భీమిలి ఎం.ఇ.ఓ.శివరాణి, ఆర్.ఆర్.శ్రీనివాస్, విఠ మైనింగ్ ఎం.డి.పి.విజయ్ పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో కె.ఎస్.ఎన్. మూర్తి, కె.వి.భానోజీరావు, కె.శ్రీనివాసరావు, కె.చంద్రశేఖర్‌రావు, ఇతర కుటుంబ సభ్యులు, ఫౌండేషన్ సభ్యులు, టైలరింగ్ సభ్యులు, కంప్యూటర్ సభ్యులు పాల్గొన్నారు.

## సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ (సా)నూతన కార్యవర్గం ఎన్నిక

భీమునిపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త



స్థానిక సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ (ఎస్.ఎ.డబ్ల్యు) నూతన కార్యవర్గం ఎన్నిక ఎం.సత్యానందం ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షులుగా కోట మల్లికార్జునరావు, కార్యదర్శిగా అవనాపు అప్పల నాయుడు, మొదటి, రెండు, మూడు, నాల్గవ వైస్ ప్రెసిడెంట్‌లుగా కె.ఎస్.ఎన్.మూర్తి, సింగురు ఆనందరావు, కోట పద్మారాణి, విజ్జపు సుందర్రావులు, మొదటి, రెండవ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పంచదార సింహాద్రి, బోర తిరుమల రెడ్డి, మొదటి, రెండవ జాయింట్ సెక్రటరీలుగా లచ్చుబుగత గణపతిరావు, గుడివాడ మరియాదాస్, కోశాధికారిగా బి.కె.వి.ఎన్ బాలాజీ, జాలీ వాకర్స్‌గా పొట్టా కృష్ణ, పిల్లా సత్యం, మొదటి, రెండవ పిఆర్‌ఓలు మదా వెంకట పార్వతీశం, సిరుగుడి సూర్యనారాయణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అంతేకాకుండా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ 12 మంది ఎన్నికయ్యారు. గత 20 ఏళ్ళ క్రితం స్థాపించబడిన ఈ సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్‌లో అప్పటి నుంచి కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీనియర్ వైద్యులు డా.ఎన్.ఎల్.రావు పాల్గొన్నారు. అనంతరం సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్‌కు రూ.10వేలు అందజేశారు. అసోసియేషన్ సభ్యులు మైలపల్లి లక్ష్మణ రావు, టి.భీమారావు, రేలంగి అప్పల నరసయ్య, పోల్లిపల్లి నర్సింగరావు, కందుల సూర్యారావు, సి.హెచ్.సుబ్బారావు, కె.వెంకటేష్, మారోజు వెంకట్, నాగిరెడ్డి మోహన్ రావు చిలక రమణ, స్వామి, బాల మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పులకోసం మద్యం బాండ్లు తనఖా, మద్యపాన నిషేధం ఎప్పుడు

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధ నిర్ణయాలకు ఇన్వెస్టర్స్ కూడా విముఖత చూపుతున్నారని, దీనికి ఉదాహరణ బిఎస్ఈలో బేవరేజెస్ బాండ్లుపై పెట్టుబడి పెట్టుటకు ఇన్వెస్టర్స్ ఎవరూ ముందుకు రాకపోవడమేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పులకోసం బిఎస్ఈలో బేవరేజెస్ బాండ్లు ఫెయిల్ అవ్వడంపై గంటా నూకరాజు మీడియా సమావేశంలో మాట్లాడారు. జగన్ సర్కార్ మీద ఇక్కడ ప్రజలకు నమ్మకం లేదనుకున్నామని కానీ పెట్టుబడి దారులకు కూడా రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం లేదని తేలిపోయిందని ఎద్దేవా చేశారు. పాదయాత్ర సమయంలో మద్యపానం నిషేదిస్థామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ మద్యం దుకాణలుగా పేర్లు మార్చి, చెత్త బ్రాండ్‌లను అమ్ముతున్న ప్రభుత్వానికి ఇది చెంపపెట్టని అన్నారు. మద్యం షాపుల బాండ్లను తనఖా పెట్టి అప్పులకోసం తంటాలు పడుతున్న ప్రభుత్వం ఆడపడుచులకు మాటిచ్చిన మద్యపాన నిషేధం ఎప్పుడు అని ప్రశ్నించారు. మద్యం బాండ్లమీద అప్పులకోసం రాష్ట్ర ప్రభుత్వమే ఏఎం రేటింగ్ ఇచ్చి బాండ్లను బిఎస్ఈలో ట్రేడింగ్ కోసం పెట్టడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఊరుపేరు లేని సంస్థకు ఏఎం ట్రేడింగ్ ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఏపీ సిఆర్డిఏ, ఏపీ పీడీసిఎల్, పిఎఫ్‌సి, ఇతర బాండ్లన్నీ బి రేటింగ్‌లో ట్రేడ్ అవుతుండగా ఊరుపేరు లేని బేవరేజెస్ కార్పొరేషన్ బాండ్లకు ఏఎం రేటింగ్ ఎలా వస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన అప్పులన్నీ ఆదాయం సమకూర్చే విధంగా ఖర్చు పెడితే పెట్టుబడి దారులకు నమ్మకం ఉండేదని అన్నారు. వేలకోట్ల రూపాయలు అప్పుచేసి తిరిగి చెల్లించడానికి ప్రభుత్వం దగ్గర ఆదాయ వనరులు లేక కనీసం వడ్డీ కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉంటే ఇప్పుడు ఎటువంటి గ్యారంటీ లేని బేవరేజెస్ బాండ్లపై అప్పులు ఎలా ఇస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రభుత్వం మారితే మద్యం పాలసీ కూడా మారే అవకాశం ఉందని అలాంటప్పుడు ఇన్వెస్టర్లు బేవరేజెస్ కార్పొరేషన్ నమ్ముకొని ఎలా అప్పులు ఇస్తారని ప్రశ్నించారు రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు మద్యపానం నిషేధం చేస్తామని హామీ ఇచ్చిందని, అదే అయితే ప్రజలు, మహిళలు తిరుగుబాటుతో రాష్ట్ర ప్రభుత్వం వత్తిడికి గురై మద్యం షాపులను ఎత్తివేస్తే బేవరేజెస్ బాండ్లపై తీసుకున్న అప్పులకు ఎవరు బాధ్యులని గంటా నూకరాజు ప్రశ్నించారు. మద్యపానం నిషేధం చేసి నా ఆడపడుచులను ఓట్లు ఆడుతానని చెప్పిన పెద్దమనిషి జగన్ రెడ్డి ఇప్పుడు ఓట్లు ఎలా? అడుగుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు ప్రభుత్వ పాలనపై ఆలోచన చేసి ఉండాలని కోరారు.

## సీతం కళాశాలలో 18న జాబ్ మేళా



మాధవధార, ఆగస్టు 16, ప్రభాతవార్త

సీతం కళాశాలలో18న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు, పలు కంపెనీలు పాల్గొంటున్నట్టు డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ రావు తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో సినర్జిస్ క్యాస్టింగ్ వారు బీటెక్, పాలిటెక్నిక్ విద్యార్థులను, అపోలో రిటైల్ సంస్థ వారు ఏదైనా డిగ్రీ విద్యార్థులను, డబ్ల్యూఎన్ఎస్ వారు బిఎస్సి (బిజెడ్సి, బైపిసి) వారిని మెడికల్ కోడింగ్ గాను, డెక్సన్ కెమికల్స్ వారు బిఎస్సి (కెమిస్ట్రీ) వారిని వివిధ స్థానాలకి వారి వారి ప్రతిభ బట్టి ఎంపిక చేసుకుంటారు. అర్హత కలిగిన ఇంజనీరింగ్, డిప్లమా, డిగ్రీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనిసిందిగా విజ్ఞప్తి చేశారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లకు 99592 92427 సంప్రదించవచ్చును.

## ఏపి ఇన్నోవేషన్ సొసైటీ ద్వారా సీతమ్‌కు ప్రత్యేక ప్రశంసలు



మాధవధార, ఆగస్టు 16, ప్రభాతవార్త

సత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ (సీతమ్), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇన్నోవేషన్ సొసైటీ నుండి ప్రశంసలు పొందింది. ఆవిష్కరణ, సృజనాత్మకతను పెంపొందించే అనుకూలమైన పటిష్ట వ్యవస్థను పెంపొందించినకు గాను ఈ అవార్డును సీతం కళాశాలకు ఈ అవార్డు బహూకరించడం జరిగిందని అధికారులు తెలిపారు. విశాఖపట్నం ఇన్నోవేషన్ వ్యాలీలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఈ అవార్డును సీతమ్‌లోని డీన్ డా.వై. నరేంద్ర కుమార్‌కు, ఏపి ఇన్నోవేషన్ సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి అనిల్ కుమార్, ఎన్ఆర్డిసి రీజినల్ మేనేజర్ డా.బిజయ్ కుమార్ సాహు, డైరెక్టర్ డా.తలపర్తి చేతల మీదుగా ఈ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. సీతమ్ టెస్లా ఇన్నోవేషన్ సెంటర్ (టిఐసి) ద్వారా జరుపబడుతున్నది. పరిశోధకులకూ ఆవిష్కర్తలకు గుర్తింపుగా ఈ ప్రశంసా పత్రం పొందడం తనకెంతో ఆనందదాయకం, గర్వకారణమని డా.వై.నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. ఈ అవార్డును సాధించినందుకు గాను ఉపాధ్యాయ సిబ్బందిని, విద్యార్థులను సీతమ్ డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మరియు ప్రిన్సిపాల్ డా.డిచ్ రామమూర్తి అభినందించారు.

## సత్యా కళాశాల విద్యార్థి పల్లవికి అభినందనలు

మాధవధార, ఆగస్టు 16, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన కామన్వెల్త్, ఏషియన్ యూత్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో బంగారు పతకాలు సాధించి విజయనగరం జిల్లాకు మంచి పేరు తెచ్చిన సత్యా కళాశాల విద్యార్థిని పల్లవిని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్సి డా.పెనుమత్స సురేష్‌బాబు, ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎంఎల్సి రఘు వర్మ, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ దీపిక పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో కోచ్ చల్లా రాము, సెట్విన్ సీఈవో రామ్‌గోపాల్ ఇతర అధికారులు, జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంజేపీ విద్యార్థి రుత్విక్‌కు అభినందనలు



నర్సీపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

ఆగస్టు 4,5,6 తేదీలలో నిర్వహించిన నేషనల్ యోగా ఆన్ లైన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో మూడో స్థానం సంపాదించిన విద్యార్థి ఆదిత్య రుత్విక్‌ను ప్రిన్సిపాల్ సహా పలువురు అభినందించారు. నర్సీపట్నం ఎంజేపీ ఏపీ బీసీ డబ్ల్యూ రెసిడెన్షియల్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న దవలసింగి ఆదిత్య రుత్విక్ నేషనల్ ఆన్‌లైన్ యోగా ఛాంపియన్ షిప్ పోటీల్లో మూడో స్థానం సాధించారు. ఈ మేరకు బుధవారం ప్రశంసాపత్రం, మెమెంటోను పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎన్.వెంకట రెడ్డి, ఏపీ యోగా అసోసియేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు పుల్లేటి సతీష్, ఉమామహ దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు అందజేసి రుత్విక్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి మాట్లాడుతూ రానున్న కాలంలో కూడా ఇలాగే ముందుకు సాగాలని, చదువుతోపాటు పలు క్రీడల్లో రాణించే విధంగా శిక్షణ ఇస్తామని చెప్పారు. యోగా వేయడం వల్ల గుర్తింపుతో పాటు, చక్కని ఆరోగ్యం కలుగుతుందని, అనేక వ్యాధులు దూరమవుతాయని చెప్పారు. ఉపాధ్యాయులు సత్తిబాబు, రజని, శ్రీదేవి, సత్యనారాయణ తదితరులు రుత్విక్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీబీ పట్నం హైస్కూల్ హెచ్ ఎం.అప్పారావు, పీఈటీలీయ జిల్లా ప్రతినిధి డీవీఎస్ రాజు, చెరుకూరి వెంకటేశ్వరరావు, ఎన్.హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మండల కేంద్రంలో విజయవంతంగా

## నా భూమి.. నా దేశం కార్యక్రమం : ఎంపీడీవో కాశీ విశ్వనాథ్



కోటవురట్ల, ఆగస్టు 16, ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో స్థానిక ఎంపీడీవో ఆఫీస్ నందు నా భూమి నా దేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిలఫలకను ఏర్పాటు చేసి మొక్కలు నాటి, జండా ఎగరవేసి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సహకారంతో నా భూమి నా దేశం కార్యక్రమాన్ని సెల్ఫీతో విజయవంతం చేశారు. మండలంలో ప్రతి గ్రామంలో శిలాఫలకాల్లో ఏర్పాటు చేసి ప్రజా ప్రతినిధుల సమక్షంలో వాలంటీర్ల సేవలను వినియోగించుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనబోయే ప్రతి ఒక్కరు శిలపాలకం దగ్గర లేదా నాటిన మొక్కల దగ్గర సెల్ఫీ తీసుకొని సంబంధిత వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్ పైల, ఈవో పీర్ డి.సుబ్రహ్మణ్యం, మండల ఏపీఓ గంగు నాయుడు, స్థానిక ఎంపీటీసీ సూర్యారావు, సర్పంచులు, వైసిపి సీనియర్ నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించండి.. మీ గొప్పతనం నిరూపించుకోండి : టిడిపి నేత కొప్పిశెట్టి

నక్కపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త



ఎంతోమంది ఉన్నత చదువులు చదువుకోడానికి నిలయమైన నక్కపల్లి బాలుర ఉన్నత పాఠశాల నేడు రక్షణ లేకుండా అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని, అటువంటి పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించి మీరు ఏదైతే చెబుతున్నారో నాడు-నేడు అభివృద్ధి నిరూపించుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం వెంకటేష్ పాఠశాలకు రక్షణ కూడా లేక పాడవుతున్న పరిస్థితులను నేరుగా పార్టీ కార్యకర్తలతో కలిసి సందర్శించారు. నాడు-నేడు పేరు చెప్పి అభివృద్ధి చేశామని చెబుతున్న పాయకరావుపేట శాసనసభ్యులకు మండలంలోని ఒక పెద్ద పాఠశాలగా ఉన్న ఈ పాఠశాలకు రక్షణ గోడ లేని విషయం కనిపించలేదు అంటూ ప్రశ్నించారు. ఈ రక్షణ కూడా లేక రాత్రి సమయాల్లో చూడలేని ఎన్నో చీకటి కార్యక్రమాలు జరుగుతున్నాయని, తక్షణమే దీనిపై దృష్టిఉంచి నిలిచిపోయిన పాఠశాలకు రక్షణ కూడా నిర్మించాలని, మీకు ఏమైనా గౌరవం ఉంటే ఇది నిర్మించి అప్పుడు మాట్లాడండని వెంకటేష్ అన్నారు. ప్రహరీ గోడ నిర్మిస్తామని చెప్పి ఉన్న గోడను పీకేసారని మూడు సంవత్సరాలు అవుతున్న కాంట్రాక్టర్ కక్కుర్తి ఈ గోడను నిర్మించకుండా గాలికి వదిలేసారని వెంకటేష్ విమర్శించారు. తక్షణమే జిల్లా అధికారులు దృష్టి పెట్టి ఈ ప్రహరీ గోడను నిర్మించి అసాంఘిక కార్యకలాపాలు జరక్కుండా చూడాలని కోరారు. ఆయనతోపాటు మాజీ ఎంపిటిసి గణేష్, మత్స్యకార సంఘం నియోజకవర్గ నాయకులు పిక్కి కోదండరావ్, నక్కపల్లికి చెందిన పార్టీ నాయ కులు అద్దురి బుషణం అద్దూరి భూషణం, మాజీ సర్పంచ్ మీసాల (ఉమామహేశ్వరరావు (బాబులు) పెది రెడ్డి రమేష్, అల్లాడ తాతారావు, అల్లాడ సన్యాసిరావు, నడిగట్ల రమణ కొప్పిశెట్టి వీరబాబు, అల్లాడ రాము, గట్టెం గణేష్, జాగు గణేష్, పిక్కి కోదండరావ్, బాబురావుతోపాటు పలువురు ఉన్నారు.



## ఘనంగా వాజ్‌పేయికు నివాళులు

నక్కపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త

నక్కపల్లి బిజెపి కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు కోసూరు శ్రీనివాస రావు ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాకలపాటి రవిరాజు పోలినాటి నానాజీ, సేనాపతి సూర్యారావు, కొలనాటి అప్పారావు, దేవర రామకృష్ణ యాదవ్, తిరునగిరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బిఎల్‌ఓలకు రాజకీయ పక్షాలు సహకరించాలి: ఆర్‌ఓ రామలక్ష్మి

నక్కపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రతిష్టాత్మంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఓటరు జాబితాల పరిశీలన ఇంటింటా కార్యక్రమం విషయంలో రాజకీయ పక్షాలు సహకరించాలని ఎస్‌డిసి, పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి కోరారు. నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం జరిగిన రాజకీయ పక్షాల సమావేశంలో చర్చించారు. ఈ సర్వే కొద్ది రోజుల్లో పూర్తవుతుంది. కనుక గ్రామాల్లో బిఎల్వోలు వచ్చినప్పుడు ప్రజలు తమ సహకారం అందించే విధంగా వారిని చైతన్యపరిచేయడానికి సహకరించాలని సూచించారు. తమ ఆధార్ కార్డులు ఇతర గుర్తింపు కార్డులు అందుబాటులో ఉంచుకొని వారికి వివరాలు తెలియజేసేటట్లు ప్రయత్నించాలని కోరారు. ఆ విధంగా సర్వే వేగవంతంగా పూర్తి చేయవచ్చని వారితో అన్నారు. గ్రామస్థాయిలో ఏదైనా ఇబ్బందులు ఏర్పడితే రాజకీయ పక్షాల నాయకులు సమాచారం ఇవ్వాలని అన్నారు. సర్వేకు గడువు ముగుస్తున్నందున ప్రక్రియ వేగం పూర్తిచేసేటట్లు తహశీల్దారులు అంబేద్కర్, జయప్రకాష్‌లతో పాటు పలువురు అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో రాజకీయ పక్షాల నాయకులు వీసం నానాజీ, కొప్పిశెట్టి వెంకటేష్, కొణతాల శీను, ఎన్నికల డిటి తాతాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ బంగారు పాప ఆర్ఐ శివలతోపాటు సిపిఐ, సిపిఎం, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారు.



## పిఆర్టీయు సభ్యత్వ నమోదు..

నక్కపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలను సందర్శించిన పిఆర్‌టియు బృందం సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ మేరకు ఉపాధ్యాయులకు సంఘం సభ్యత్వం ఇచ్చి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని సంఘ నాయకులు హామీ ఇచ్చారు. ఈ సభ్యత్వ నమోద కార్యక్రమంలో పిఆర్టీయు నక్కపల్లి మండల శాఖ అధ్యక్షుడు తొడపు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి ప్రగడ శివాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లల చలపతిరావు, జిల్లా కౌన్సిలర్స్ ఎం.శ్రీధర్, డి.నాగాచారి, మండల ఉపాధ్యక్షులు ఎస్.కె.బాషా, సి.హెచ్.ప్రసాద్, కార్యదర్శి బి.వెంకటరమణ, కార్యవర్గ సభ్యులు, కె.శ్రీనివాస్ ఎస్.రమేష్, జగదీష్, నూకరాజు, సంతోష్, నాగదుర్గ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయం





ఎస్.రాయవరం, ఆగస్టు 16 ప్రభాతవార్త

ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్నది సంక్షేమ ప్రభుత్వమ ని, ప్రజల శ్రేయస్సు, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వ పరిపాలన సాగుతుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. బుధవారం ఉదయం తిమ్మాపురం గ్రామంలో గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సంక్షేమంతో పాటు ఆర్థిక స్వావలంబన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రధాన లక్ష్యమన్నారు. పేదలు ఆర్థికంగా బలోపేతం అయ్యేదిశగా వివిధ రూపాలలో వారికి చేదోడుగా ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రస్తుత సంక్షేమ పథకాలు భవిష్యత్తులో కొనసాగాలంటే మరల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రి సత్యన్నారాయణ, శ్రీపతి రాజు, ధూళి శ్రీను, పోలిశెట్టి పెదఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### మారుమూల ప్రాంతం తప్పలమామిడి గ్రామంలో

## పాఠశాలను ప్రారంభించిన అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చింతపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త



ప్రజలు భాగస్వామ్యంతో జిల్లాలో పలు పాఠశాలలో నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకొంటున్నామని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. బుధవారం ఎర్రబొమ్మల పంచాయితీ తప్పల మామిడి గ్రామంలో నూతనంగా నిర్మించిన పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తప్పలమామిడి ఏడాదిన్నర కాలంగా పూరి పాకలో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠశాల నిర్మించేందుకు చర్యలు చేపట్టామన్నారు. సుమారు నాలుగు లక్షల 15 వేల రూపాయలతో గ్రామస్తులు శ్రమదానంతో ఈ నిర్మాణం పూర్తి చేశామన్నారు. సామాజిక కార్యకర్త ప్రదీప్ ఏడాదికాలంగా పాఠశాల నిర్మాణంలో పాలుపంచుకొని మంచి సహకారం అందజే శాడని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ప్రతి గిరిజన విద్యార్థికి విద్యనందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామస్తులు ముందుకు వచ్చి శ్రమదానం చేస్తే పాఠశాలలు లేని గ్రామాల్లో రూ.5 లక్షలతో నిర్మాణాలు చేపడతామన్నారు. ఇప్పటికే హుకుంపేట పాడేరు చింతపల్లి గూడెం కొత్తవీధి తదితర మండలాల్లో నిర్మాణాల్లో జరుగుతున్నాయన్నారు. తప్పలమామిడి గ్రామ గిరిజనులు పలు సమస్యలు చెప్పారని, రహదారులు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేస్తామని తెలిపారు. రక్షిత మంచినీటి పథకం నిర్మాణం చేపడుతామన్నారు. రైతులకు ఉపాధి హామీ జాబ్ కార్డులు గిరి యువతకు సబ్సిడీపై రుణాలు మంజూరు చేస్తామన్నారు. కొంతమందికి పింఛన్లు ఇంతవరకు అందలేదని తెలిపారని సమస్యను పరిష్కరిస్తామన్నారు సమస్యల పరిష్కరించు కోవాలంటే స్పందనకు రావాలని అక్కడ పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆశ జ్యోతి, ఎటిడబ్ల్యు జయనాగ లక్ష్మి, ఎంఈఓలు ప్రసాద్, బోడమ్ నాయుడు, ఎంపీటీసీ సెగ్గె సత్తిబాబు, కొండలరావు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌ల పరిశీలన.. పలు సూచనలు చేసిన ఆర్వో

ఎస్.రాయవరం, ఆగస్టు 16, ప్రభాతవార్త



మండలంలోని కొరుప్రోలు పంచాయితీ సర్పంచ్ ఉపఎన్నిక పోలింగ్ బూత్‌లను ఎన్నికల ప్రత్యేకాధికారి వెంకటనారాయణ బృందం పరిశీలించారు. బుధవారం ఉదయం కొరుప్రోలు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఆరు పోలింగ్ బూత్‌లను, వెల్‌నెస్ సెంటర్ నందు మూడు, రైతుభరోసా కేంద్రంలో మూడు పోలింగ్ బూత్‌లను పరిశీలించి పలు సూచనలు చేశారు. 19వ తేదీ శనివారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నిక జరుగుతుందని, అనంతరం రెండుగంటల నుండి ప్రాథమిక పాఠశాలలో కౌంటింగు జరు గుతుందని ఎన్నికల అధికారి వెంకటనారాయణ తెలిపారు. జిల్లాలో జరుగుతున్న ఏకైక పంచాయితీ సర్పంచ్ ఉప ఎన్నిక కావడంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇరుపార్టీలు తీసుకోవడంతో జిల్లా అధికార యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేస్తుంది. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ పి.ప్రసాదరావు తెలిపారు. ఈయన వెంట ఎంపిడివో శ్రీరామచంద్ర మూర్తి, ఈవోపిఆర్డీ సత్యన్నారాయణ, పంచాయితీ కార్యదర్శి రామలక్ష్మి, వీఆర్వో శ్రీధర్ పాల్గొన్నారు.

## కళాశాలలో అమ్మలా సేవలు అందించిన వైస్ ప్రిన్సిపల్ పద్మలత

### ప్రిన్సిపల్ డా.కె.భరత్ కుమార్ నాయక్ -బదిలీపై వెళ్లిన పద్మలతకు ఘనంగా వీడ్కోలు



అరకులోయ, ఆగస్టు 16, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్‌గా పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన కె.పద్మలతకు బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ పిఓలు విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. దీనిలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు అధ్యక్షతన వీడ్కోలు సభ జరిగింది. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న వైస్ ప్రిన్సిపల్ కె.పద్మలతను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.భరత్‌కుమార్ నాయక్, వైస్ ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు, డా.కే.పుష్పరాజు, కళాశాల సిపిడిసి సభ్యులు బేతా రాజారావు, అరకు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎల్‌బి వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్‌పిఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, ఎం.అనిత కుమారి, అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.కె.భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న వైస్ ప్రిన్సిపల్ కె.పద్మలత కళాశాలలో విద్యార్థులకు ఒక అమ్మలా అపూర్వ సేవలు అందించారన్నారు. ఆమె విద్యార్థుల విద్యాభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదని అన్నారు. కళాశాల సిపిడిసి సభ్యులు బేతా రాజారావు మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న వైస్ ప్రిన్సిపల్ పద్మలత లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.ఎం.కృష్ణమోహన్, ఎల్ఎంఎస్ గణేష్, పి.సుందరి రాణి, ఎస్.రాజు, వి.కామేష్, జి.సంధ్య, ఎస్.అప్పారావు, కే.గోపాలకృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిటిజీల సమస్యల పరిష్కారానికై 18న చలో పాడేరు విజయవంతం చేయండి

### ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్

అరకులోయ, ఆగస్టు 16, ప్రభాతవార్త



పాడేరు ఐటీడీఏ పరిధిలో నివసిస్తున్న పీవీటీజీల సమస్యలు పరిష్కారానికై 18న జరగబోయే చలో పాడేరు కార్యక్రమం విజయవంతం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాల్ దేవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం అరకులోయ మండలం గొందివలస గ్రామంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పి.బాలదేవ్ మాట్లాడు తూ పీవీటీజీల సమస్యలపై 18న చలో ఐటిడిఏ కార్యక్రమం జరుగుతుందన్నారు. పాడేరు ఏజెన్సీ పరిధి లో కోదు, పరేంగిపోర్జ, గదబ, ఫోర్జ తెగలైన పివిటిజీలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాలాడుతున్నారని చెప్పారు. వారి సమస్యలను పరిష్కరించవలసిన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడంలేదని, దీనికి తోడు పీవీటిజిల జీవనాధారమైన అంత్యోదయ కార్డులను రద్దు చేసి మరింత ఇబ్బందులకు గురి చేసి నట్లు చెప్పారు. పివిటిజి గ్రామాల అభివృద్ధికై ఖర్చు చేయాల్సిన సీసీడీపీ నిధులు దారిమళ్లిస్తున్నారని, సిసి డిపి నిధుల ద్వారా పివిటిజి గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, అంగన్వాడి భవనాలు, పాఠ శాల భవనాలు, సామాజిక భవనాలు నిర్మాణం చేయాల్సి ఉన్నప్పటికీ 2019 నుండి నేటివరకు ఐటీడీఏ పరిధిలో సిసిడిపి నిధుల ద్వారా ఒక్క పని కూడా చేయకపోవడం పీవీపీజీలకు అన్యాయం చేయడమేనన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఒక్క అంత్యోదయ కార్డు కూడా మంజూరు చెయ్యకపోవడం అత్యంత దుర్మార్గమని, వారికి ఇవ్వాల్సిన వ్యక్తిగత ట్రైకార్ రుణాలు, టిఎఫ్సి నిధులు ద్వారా మేకలు గొర్రెలు, పశువులు వ్యవసాయ యంత్రాలు వాణిజ్య పంటల కాఫీ, మిరియాలు, పసుపు, పిప్పళ్ళు, శుద్ధియంత్రాలు 90శాతం సబ్సిడీలకే ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఇవ్వడంలేదని అన్నారు. పీవీపీజీ గ్రామాలకు రోడ్లు వంతెనలు లేకపోవడంతో డోలిమోతలతో అనేకమంది పివిటిజీలు గర్భిణులు ప్రాణం కోల్పోతున్నారని, తక్షణమే రోడ్లు, వంతెనలు నిర్మాణం చేయాలన్నారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 15 వేల కోట్ల పీవీటిజిల బడ్జెట్ నిధులు పాడేరు ఐటీడీఏ పరిధిలో పీవీపీజిల గ్రామాల అభివృద్ధికై విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18 చలో పాడేరు కార్యక్రమం జరుగుతున్నట్లు, పివిటిజీలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రకాష్, రాజు, సాంబమూర్తి, రాజు, మల్లన్న, లతశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## విద్యకు పట్టిన గ్రహణం జగన్ ప్రభుత్వం

### టిడిపి ఎస్టి సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్ను దొర

అరకులోయ, ఆగస్టు 16, ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతంలో విద్యకు పట్టిన గ్రహణం జగన్ ప్రభుత్వమని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్ను దొర అన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం హయంలో ఏజెన్సీలో విద్య కుంటుపడిందన్నారు. గిరిజన బిడ్డలను విద్యకు దూరం చేయాలనే బెస్ట్ ఎవైలబుల్ స్కూల్ పథకాన్ని రద్దు చేశారని చెప్పారు. జగన్ తన ప్రసంగాల్లో చెప్పే తేనే పూసిన మాటలు విని ఆయనను విద్యాప్రదాత అని వైసిపి వాళ్లంతా ప్రచారం చేస్తున్నారని కానీ విద్యకు పట్టిన పెద్ద గ్రహణమని ఆయన విమర్శించారు. ఆయన పిలుపులో మాత్రమే నా ఎస్టీలు నా ఎస్టీలు అని వినిపిస్తుందని, వాస్తవంలో వాళ్లకి ద్రోహం చేసేటటువంటి మొట్టమొదటి వ్యక్తి జగనేనని అన్నారు. నిజంగానే గిరిజన పక్షాన్న జగన్ పని చేసుంటే 1995 నుంచి 27 ఏళ్ల పాటు అమలైన బెస్ట్ ఎవైలబుల్ స్కూల్ పథకాన్ని రద్దు చేసి ఉండేవారు కాదన్నారు. కేవలం తెలుగుదేశం పార్టీ ఆ పథకాన్ని తీసుకొచ్చిందన్న కోపంతోనే రద్దు చేశారని చెప్పారు. అప్పటికే 40 వేలకు మందిపై బడి విద్యార్థులు ఈ పథకం కింద వివిధ కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకుంటున్నారని, నేడు వారి విద్యా భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తూ బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని ప్రత్యేకంగా జీవో తీసుకువచ్చి మరి రద్దు చేశారన్నారు. ఇప్పటికే విద్యకు దూరమవుతున్న గిరిజన బిడ్డలకు జగన్ తీసుకునే నిర్ణయం శాపంగా మారిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల్లో ప్రతిభ కనబరిచిన వారికి, వారికి నచ్చిన పాఠశాలలో చదువుకునే అవకాశం కల్పిస్తూ 1995లో తెలుగుదేశం ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని చెప్పారు. అప్పటినుంచి 2019 వరకు ఈ పథకం అమల్లో ఉందన్నారు. కానీ జగన్ అధికారంలోకొచ్చీ రావడంతోనే విధ్వంసానికి తెరతీసిన సందర్భాన్ని గుర్తు చేస్తూ బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని కూడా మొదట మెమో ఇచ్చి తన పంతం నెగ్గించుకున్నారని దానిపై ఎస్సీ, ఎస్టీ సంఘాల కోర్టులను ఆశ్రయించడంతో వెనక్కి తగ్గడం జరిగిందన్నారు. ఆ తర్వాత జగన్మోహన్ రెడ్డి ఏకంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం రద్దుకు జీవోనే తీసుకొచ్చారని... గిరిజనులన్నా, గిరిజన బిడ్డలన్నా జగన్మోహన్ రెడ్డికి అంత కక్ష అని తెలిపారు. ఆయన మాటలకు చేతలకు పొంతన ఉండదని, దానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం రద్దు చేయడమే నిదర్శమని చెప్పారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఏటా పదివేల మందికి పైగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద లబ్ధి పొందే వారిని ఏటా 100 కోట్లు దీనికోసం ఖర్చుపెట్టే వారన్నారు. 1995లో ప్రారంభమైన ఈ పథకం తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పుడు, రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా అయినప్పుడు కూడా రద్దు కాలేదని... కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం గిరిజనులు అంటే నచ్చకపోవడంతో ఈ పథకాన్ని రద్దు చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే 2024 నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని మళ్లీ పునరుద్ధరిస్తామని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, పంచాయితీ వార్డు సభ్యులు త్రినాథ్, టిడిపి నాయకులు జగన్, నాగరాజు, కుమార్, చందు పాడి తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం ద్వారకా నగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### ప్రభుత్వ కార్యాలయాల వద్ద కాలనీవాసులు ధర్నా

చోడవరం, ఆగస్టు 16, ప్రభాతవార్త



చోడవరంలోని ద్వారక నగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కాలనీవాసులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. చోడవరంలోని తహశీల్దార్, ఎంపీడిఓ, గ్రామపంచాయితీ, విద్యుత్ శాఖ కార్యాలయాలవద్ద ద్వారకానగర్ సంక్షేమ సంఘం, దళిత విముక్తి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది కాలనీ వాసులు పాల్గొని ప్రభుత్వ తీరును నిరసించారు. 11,12 వార్డుల్లో గల ద్వారకా నగర్‌ను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. దళిత విముక్తి రాష్ట్ర కన్వీనర్ సుర్ల వెంకట రమణ మాట్లాడుతూ ఇక్కడ 50 ఏళ్లకు పైగా 300 కుటుం బాలు నివాసం ఉంటున్నాయని తెలిపారు. వారికి తగినన్ని మంచినీటి కొళాయిలు, సిమెంట్ రోడ్లు, మురుగునీరు పోవడానికి కాలువలు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దుయ్యబట్టారు. కొన్ని ఇళ్లకు కరెంటు సదుపాయం లేదని చెప్పారు. మరుగుదొడ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యలపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారిలో చలనం లేదని మండి పడ్డారు. కోర్టు కేసులు ఉన్నాయంటూ సాకు చూపిస్తున్నారని కోర్టు ఎక్కడ మౌలిక సదుపాయాలు కల్పించవద్దని చెప్పలేదని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వాటిని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత విముక్తి ప్రతినిధులు బంకపల్లి అప్పారావు, బి.సన్యాసమ్మ, దళిత విముక్తి ప్రతినిధి కిలపర్తి జగదీష్, ద్వారక నగర్ సంక్షేమ సేవా సంఘం ప్రెసిడెంట్ ఎస్ సంజీవ్వె, క్రటరీ ఎస్కే హుస్సేన్జాయింట్ సెక్రెటరీ డి.బోడయ్య, ట్రెజరీ వి.సతీష్, ఎస్.ఈశ్వరి, దావీదు, మోతి పేరమ్మ, తారాబి, చిన్నయ్య, డి.బాబు, డి.చంటి, ఎస్కే శ్రీను, ఎస్కే రహమాన్ డి.గొల్లయ్య జగదీష్ రాజబాబు జ్యోతి బషీర్, డి.మహేష్, లక్ష్మి పాల్గొన్నారు.

17-08Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:13 AM Page 1



# తెలంగాణ వైతాళికుడు సురవరం

## సంఘసంస్కర్త, పరిశోధకునిగా మేటి వ్యక్తి: మంత్రి నిరంజన్ రెడ్డి



బుధవారం బషీర్‌బాగ్‌లో ప్రతాప్‌రెడ్డి హాల్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 16 ప్రభాతవార్త:** తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాప్‌రెడ్డి పాత్రికేయుడిగా, పరిశోధకుడిగా సాహితీవేత్తగా, కవిగా, రచయితగా, న్యాయవాదిగా, సంఘసంస్కర్తగా, ఎమ్మెల్యేగా ఇలా ఎన్నో పాత్రలను తక్కువ సమయంలో పోషించిన గొప్ప మహనుభావుడని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కొనియాడారు. అనేక రకాల దక్షతలను ఏకకాలంలో కలిగిన వ్యక్తి సురవరమని, ఆనాటి వారు తెలుగు నెలపై మరొకరు లేరని ఆయన అన్నారు. బుధవారం బషీర్‌బాగ్‌లో పునర్నిర్మించిన టియుడబ్ల్యూజె కార్యాలయం, సురవరం ప్రతాప్‌రెడ్డి ఆడిటోరియం ప్రారంభోత్సవంలో మంత్రి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలశాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ 58 యేళ్లకే సురవరం మృతి చెందడం దురదృష్టకర మన్నారు. ఆయన దృష్టికోణంపై రెండు సంకలనాలు తీసుకువచ్చామని, మూడో సంకలనంలో మలి దశ తెలంగాణ ఉద్యమం, సాంఘిక రాజకీయ చైతన్యాన్ని ఇందులో పొందుపరచడం జరిగిందన్నారు. ఆయన సేవా కార్యక్రమాలు తర్వాత తరానికి అందించేలా చేయడంలో ఆనాటి వారు విఫలం చెందారని చెప్పారు. 12 మంది కవులు, సాహిత్యకారులతో కలిసి సురవరం సమాచారం సేకరించి సంకలనాలలో పొందుపరిచామని మంత్రి చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టుల యొక్క భవితవ్యం వారి కర్తవ్య నిర్వహణ కత్తిమీద సాములాంటిదని వివరం వ్యక్తం చేశారు. భావ ప్రకటనా స్వేచ్ఛకు, భావజాల వ్యాప్తికి ఈ సురవరం ప్రతాప్‌రెడ్డి హాల్ ఉపయోగపడే కేంద్రమన్నారు. రాష్ట్ర మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తనమీద ఎంతోమంది కుట్రలు, కుతంత్రాలు పన్నారని అవి వారికే తగులుతాయన్నారు. నిజాయితీగల వ్యక్తులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని ఇందుకు తానే నిదర్శనమన్నారు. తాను మాత్రం ఆనాటి నుంచి నేటి వరకు సిఎం కెసిఆర్‌ను నమ్ముకుని ఉన్నాని, ప్రాణం ఉన్నంతవరకు కెసిఆర్ వెంటే తన పయనమని మంత్రి స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ళు, ఇండ్ల స్థలాల విషయంలో సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకు వెళతానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ ప్రసంగిస్తూ ఇక్కడి సురవరం ప్రతాప్‌రెడ్డి ఆడిటోరియం భావప్రకటన స్వేచ్ఛకు గౌరవం ఇచ్చే వేదికని చెప్పారు. ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత వహించగా సభలో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి కుమారుడు కృష్ణవర్ధన్ రెడ్డి, రాష్ట్ర సమాచార పౌరసంబంధాలశాఖ ప్రత్యేక కమిషనర్ అశోక్‌రెడ్డి, టీయుడబ్ల్యూజె రాష్ట్రఅధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నంగునూరి శేఖర్, విరాహత్‌అలీ, సీనియర్ జర్నలిస్టులు సోమసుందర్, వై.నరేందర్‌రెడ్డి, కల్లూరి సత్యనారాయణ, ఐ.వి.సుబ్బారావు, చందుజనార్ధన్, మాజీద్‌లు పాల్గొన్నారు.

## ఈ వానాకాలం నుంచే ధాన్యం లారీలకు జిపిఎస్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రైతుల నుండి ధాన్యం సేకరణను మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు అవసరమైన రవాణా వ్యవస్థకు జీపీఎస్ ట్యాగింగ్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం తరలింపు కోసం, తదుపరి అక్కడ మిల్లింగ్ చేసిన బియ్యాన్ని గోదాములకు తరలించేందుకు వినియోగించే లారీలు తదితర వాహనాలకు ప్రదీ దానికి జీపీఎస్‌ను ఏర్పాటు చేయనుంది. ఇందుల్ల ధాన్యం, బియ్యం విషయంలో పక్కదారి పట్టకుండా చూడొచ్చని భావిస్తోంది. దీన్ని ఈ వానాకాలం మార్కెటింగ్ సీజను నుంచే అమల్లోకి తీసుకురావాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## పెండింగ్ వేతన బకాయిలు మంజూరు చేయాలి

### మంత్రి హరీష్ రావుకు టీటీజీడీఏ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ బోధనా సుపత్రుల్లో పనిచేస్తున్న టీచింగ్ డాక్టర్ల పెండింగ్ వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వ బోధనా వైద్యుల సంఘం(టీటీజీడీఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ నేతలు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకి విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యఓఉలు డాక్టర్ అన్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జలగం తిరుపతి రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కిరణ్ మాదాల బుధవారం మంత్రి హరీష్ రావును కలిసి తమకు పెండింగ్‌లో ఉన్న 56 నెలల వేతన పెండింగ్ బిల్లులను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బోధనాసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులకు 2016 జనవరి నుంచి 2020 ఆగస్టు వరకు 56 నెలల వేతన బకాయిలు రావల్సి ఉందని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనికి సంబంధించిన ఫైల్ ఆర్థిక శాఖ మరియు వైద్య, ఆరోగ్య శాఖలో మంత్రి సంతకం అయిన తరువాత ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లిందని తెలిపారు. గత 8 నెలలుగా ఫైలు అక్కడే ఉండటంతో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావును కలిసి సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి సీఎం గారితో తానే స్వయంగా మాట్లాడి వేతన బకాయిలు ఖచ్చితంగా ఇప్పిస్తానని వైద్యులకు హామీ ఇచ్చారని సంఘం నేతలు తెలిపారు.

## మత్స్యశాఖలోని ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

### సిఎం కేసిఆర్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యశాఖలో వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు కూనంనేని రాష్ట్రముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు లేఖ రాశారు. రాష్ట్రంలోని మత్స్య శాఖలో వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న 193 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సీఎంకి రాసిన లేఖలో కోరారు. మత్స్య శాఖలో ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్(ఎఫ్ఎఫ్ఓ) ఫిషరీస్ అసిస్టెంట్(ఎఫ్ఏ), ఫిషర్‌మెన్(ఎఫ్ఎం) డాటా ఎంట్రీ ఆపరేటర్(డీఈఓ) గతంలో విడుదల చేసిన నోటిఫికేసన్ ద్వారా మెరిట్ ఆధారంగా నియమితులయ్యారని కూనంనేని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లలు, రొయ్య పిల్లల పంపిణీ, సమీక1త మత్స్య, అభివృద్ధి పథకం, బీఆర్ఏఈఎంఎంఎస్ 5 మంది మత్స్యకార సంఘల సభ్యులకు సుమారు 38 లక్షల మత్స్య కుటుంబాలకు 4000 మంది మత్స్య రైతులను తయారుచేయడంలో 5100 మత్స్య సకార సంఘాలు ఏర్పాటు చేయడంలో వీరు కీలక పాత్ర పోషించారని తెలిపారు. తొలి ఏడాది రూ. 2,252 కోట్ల విలువైన మత్స్య సంపదను సృష్టించగా అదికాస్త 2022-23లో రూ. 6656 కోట్లకు పెరిగిందని తెలిపారు. ఏడేళ్లల్లో 22.5 లక్షలకు పెరిగిన చేపల ఉత్పత్తి తద్వారా రూ.32వేల కోట్ల మత్స్య సంపద మత్స్యకారులకు అందజేయడంలో కీలక భూమిక పోషించారని ఆయన తెలిపారు. వారి ప్రాధ్యానతను కృషిని గుర్తించి వెంటనే రెగ్యులరైజ్ చేయుటకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేయాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో కూనంనేని కోరారు.

## ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండళ్ల ఏర్పాటు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండళ్లను ఏర్పాటున చేసే దిశగా తెలంగాణ సర్కార్ కసరత్తు చేస్తోంది. పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేసినట్లగానే రాష్ట్రంలో మత్స్య సంపదను పెంచేందుకు, మత్స్యకారులకు ఉపాధి కల్పించే ధ్యేయంగా ఈ ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండళ్ల విధానానికి శ్రీకారం చుడుతోంది. ప్రధానంగా వరద కాలులను కేంద్రంగా చేసుకుని ఈ అభివృద్ధి మండళ్లను ఏర్పాటు చేసేందుకు తెలంగాణ మత్స్యశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా తొలి దశలో శ్రీరాంసాగర్, మిడ్ మానేరు వరద కాలువను ఎంపిక చేశారు. ఎప్పుడూ నీటితో కళకళలాడే ఈ కాలువ చేపల పెంపకానికి అనుకూలమని భావిస్తోంది. ఈ ప్రాజెక్టుతో నిర్మల్, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలోని దాదాపు 12 వేల మంది మత్స్య కారులకు ఉపాధి లభించడంతో పాటు, 350 కోట్ల రూపాయల విలువైన మత్స్య సంపదను సృష్టించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇది విజయవంతం అయిన తదుపరి కాకతీయ కెనాల్‌కు విస్తరించాలని అధికారులు ప్రతిపాదించారు. కాగా మిడ్ మానేరును ఫిషరీష్ హబ్‌గా మార్చేందుకు అమెరికాకు చెందిన ఫిష్‌ఇన్ అనే సంస్థ 1,000 కోట్ల రూపాయల మేర పెట్టుబడి పెట్టేందుకు సైతం ముందుకు వచ్చింది. దీంతో ఇక్కడ మత్స్య అభివృద్ధి మండలితో పాటు, కేజ్ కల్చర్‌ను ప్రారంభించేందుకు కసరత్తు జరుగుతోందని మత్స్యశాఖ అధికారులు చెబుతున్నారు.

## నేడు ఎంసెట్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్

### రేపు సర్టిఫికెట్ వెరిఫికేషన్, 23న సీట్ల కేటాయింపు

### సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఎంసెట్-2023 స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్‌ను నేడు(గురువారం) నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారికి శుక్రవారం సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందని తెలి పారు. అలాగే 19 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించినట్టు పేర్కొన్నారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 23న సీట్ల కేటాయింపు చేయనున్నారు.

## టిక్కెట్ హామీతో నేడు మళ్లీ గులాబీ గూటికి తెల్లం

### పొంగులేటికి బిగ్ షాక్



డా.తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలంలో ప్రముఖ వైద్యనిపుణుడు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆది నుండి ప్రధాన అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ నియోజకర్గ నాయకుడు తెల్లం వెంకట్రావు కార్యకర్తల అభీష్టం మేరకు కాంగ్రెస్ పార్టీని వీడి గురువారం సీఎం కేసిఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు స్వయంగా ప్రకటించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల ప్రచార కార్యదర్శి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి బిగ్ షాక్ ఇచ్చినట్లయింది. 2014వ సంవత్సరం ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో డా.తెల్లం వెం కట్రావు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. అప్పటి నుండి ఒక పక్క వైద్య వృత్తిని నిర్వహిస్తూ, మరోపక్క తనదైన శైలీలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడిగా రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాడు. 2018వ సంవత్సరం సార్వత్రిక ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య చేతిలో ఓటమి పాలయ్యారు. ఆనాటి నుండి బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతూ నియోజకవర్గ ఇంచార్జ్‌గా పని చేశారు. ఇటీవల కాలంలో పొంగులేటి బీఆర్ఎస్ పార్టీని విభేదించి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తను కూడా పొంగులేటితో కలిసి గత రెండు నెలల క్రితం ఖమ్మంలో జరిగిన జనగర్జన బహిరంగ సభలో రాహూల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించిన స్థానికంగా డీసీసీ అధ్యక్షులు, సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను కాదని తనకు ఎమ్మెల్యే టిక్కెట్ రాదని ఆవేదన చెందుతున్న వెంకటరావును మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వెంట పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ వద్దకు తీసుకెళ్ళి సంప్రదిం పులు జరిపారు. అనంతరం హారీష్‌రావుతో సంప్రదింపులు జరిపి భద్రాచలం అసెంబ్లీకి టిక్కెట్ ఇస్తామని స్పష్టం చేసినట్లు సమాచారం. అదేవిధంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్యను కూడా తిరిగి బీఆర్ఎస్ పార్టీకి రావాలని సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్‌గా పనిచేసిన అపారమైన అనుభవం ఉన్న తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలోకి ఆనాడు వందలాది మంది కార్యకర్తలు చేరారు. అయితే ఇటీవలే పార్టీమారిన అనేక మంది కార్యకర్తలు వెంకట్రావు నిర్ణయంతో అయోమయానికి గురవుతున్నట్లు సమాచారం. అంతేకాకుండా అనేకమంది సీని యర్ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు పార్టీ విడిచేటప్పుడు ఎవరిని సంప్రదించారు?మరలా పార్టీలోకి రావడానికి ఎవరిఅనుమతి కోరారు?అని ఆగ్రహంవ్యక్తంచేస్తున్నారు. దీనికిసం బంధించి నేడుభద్రాచలం డివిజన్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం.

### కార్యకర్తల అభీష్టం మేరకే బీఆర్ఎస్‌లోకి: తెల్లం

భద్రాచలం నియోజకవర్గ మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా.తెల్లం వెంకట్రావు ఇటీవల రాహూల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని రెండు నెలలు గడువకముందే కార్యకర్తల అభీష్టం మేరకు తిరిగి గురువారం సీఎం కేసిఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగడానికి కార్యకర్తలు సహకరించడం లేదని, కార్యకర్తలు అభీష్టం మేరకే నడుకుంటేనే నాయకుడిగా కొనసాగుతానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలకు కార్యకర్తలు, ప్రజలు ఆకర్షితులయ్యారని ప్రజాభీష్టం బీఆర్ఎస్ వైపునే ఉందని, అంత ప్రజాదరణ కలిగిన పార్టీని విడిచి తప్పు చేశానని తన తప్పును సరిచేసుకుని కార్యకర్తల అభీష్టం మేరకు తిరిగి సొంత గూటికి చేరుతున్నట్లు తెలియజేశారు.

## ఎమ్మార్పీఎస్ పట్ల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సహించలేనివి: మందకృష్ణ మాదిగ




బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణమాదిగ

**సికింద్రాబాద్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ విషయంలోనే కాకుండా మాదిగల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన పీసీసీ అధ్యక్షుడి తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారు. పార్సీగుట్టలోని జాతీయ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కొన్ని రోజుల కిందట రేవంవంత్‌రెడ్డి ఎదుగుదలకు ఒక సందర్భంలో అయన మాటా్లడుతూ సొంత జాతికంటే కంటే మాదిగలే ఎక్కువ అండగా నిలబడ్డారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారని అన్నారు. జెడ్‌పీసీ, ఎమ్మెల్సీ, కొడం గల్‌లో మాదిగజాతి అండతోనే గెలిచానని, పీసీసీ అధ్యక్షుడిగా కూడా మాదిగల మద్దతోనే సాధించానని చెప్పారని మందకృష్ణ మాదిగ తెలిపారు. అలాంటి రేవం త్‌రెడ్డి తమపట్ల అవమానకరంగా, అనుచితంగా మాట్లాడడం దారుణమన్నారు. ఎస్సీ వర్గీకరణ జరుపడం కోసం చొరవతీసుకోవాలని కోరడానికి గాంధీభవన్‌కు వెళ్లి వినతి పత్రం సమర్పించిన సందర్భంలో ఎలాంటి సమాధానం చెప్పకుండా తాజాగా ఎస్సీవర్గీకరణ జరుపుతామని రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వడం విచిత్రంగా ఉందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేయడం రాష్ట్ర ప్రభుత్వం పనికాదని, అది జరగాల్సింది కేంద్రంలోనని తెలిపారు. పార్లమెంట్‌లో మాట్లాడి వర్గీకరణ జరుపడంలో సహకరించకుండానే నేరుగానే వర్గీకరణ జరుపుతామని చెప్పడం విచిత్రమన్నారు. రేవంత్‌రెడ్డి హామీఇస్తే నమ్మడానికి మెము చెవిలో పువ్వులు పెట్టుకోలేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకపోతే రేవంత్‌రెడి కాంగ్రెస్‌లోనే ఉండరని అన్నారు. అనేక పార్టీలు మార్చే రేవంత్‌రెడ్డి వర్గీకరణ కోసం హామీ ఇవ్వడం నవ్వులాటగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డి మరోపార్టీ నాయకుడి సహకారంతో సాధించుకోమని సలహ ఇవ్వడం కూడా సమంజసం కాదన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఏ పార్టీ మాకు సహకరిస్తుందో ఆపార్టీకి అనుకూలంగా ఉంటామని, వర్గీకరణపట్ల సానుకూలంగా లేని పార్టీల తీరును కూడా ఎప్పటికప్పుడు ఎండగడతామని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ అంటే కులం కోసం మాత్రమే ఉద్యమాలు చేయలేదని, మానవీయ కోణంలో అనేక ఉద్యమాలు చేశామని తెలిపారు. కులాలు, మాతాల ప్రస్తావన లేకుండానే ఉద్యమం చేశామన్నారు. పార్లమెంట్‌లో ప్రస్తామిస్తామనో, పార్లమెంట్‌లో ప్రైవేట్ బిల్లు పెడతామనో, రాహుల్‌గాంధీతో లేఖ రాయిస్తామని చెప్పి ఉంటే సమంజసంగా ఉండేదన్నారు.కార్యాక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు పాల్గొన్నారు

## ముగిసిన టెట్ దరఖాస్తుల ప్రక్రియ

### బుధవారం రాత్రి వరకు 2,83,620 దరఖాస్తులు

### సెప్టెంబర్ 15న పరీక్ష

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)కి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ బుధవారం అర్థరాత్రి 12 గంటలతో ముగిసింది. టెట్‌కు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. దరఖాస్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చిన నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా 6 జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను బ్లాక్ చేయగా.. బుధవారం మరో 2 జిల్లాలను బ్లాక్‌న చేశారు. మంగళవారం హైదరాబాద్‌తోపాటు వికారాబాద్, ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, గద్వాల జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను బ్లాక్ చేయగా.. బుధవారం మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు జిల్లాల్లో బ్లాక్ చేశారు. బుధవారం రాత్రి 9 గంటల వరకు 2,83,620 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో పేపర్-1కి 80,990 రాగా.. పేపర్-2కి 20,370 వచ్చాయి. రెండు పేపర్లకు 1,82,260 దరఖాస్తులు వచ్చాయి. ఆగస్టు 1న టెట్ నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నెల 2 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. టెట్ పరీక్షను సెప్టెంబరన 15న నిర్వహించనున్నట్టు నోటిఫికేషన్ జారీ చేసిన సమయంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 15న పేపర్-1 పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించనున్నారు. ఇక పేపర్-2ను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు.

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అరెస్టు

### సమగ్ర శిక్షా ప్రాజెక్టులో పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 16 ప్రభాతవార్త:** నాలుగున్నర దశాబ్దాలుగా అలుపెరగని పోరాటాలు చేసి ఆనేక విజయాలను సాధించిన జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య తొలిసారిగా హైదరాబాద్‌లో అరెస్టు అయ్యారు. బుధవారం తెలంగాణ నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సైఫాబాద్‌లోని రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి చేశారు. ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగులనుద్దేశించి ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తుండగా పోలీసులు అడ్డుకుని బలవంతంగా అరెస్టు చేశారు. అరెస్టు సందర్భంగా పోలీసులకు ఉద్యోగులు, బిసి నాయకులు మధ్య వాగ్వివాదం కొద్దిసేపు తొక్కిసలాట జరిగింది. పోలీసులు జులుం నశించాలని, అక్రమంగా అరెస్టులు చేయడం అన్యాయమని, ఆర్.కృష్ణయ్య నాయకత్వం వర్ధిల్లాలని కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అరెస్టుయిన వారిలో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నిరుద్యోగ జెఎసి చైర్మన్ నీల వెంకటేష్, తెలంగాణ పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, బిసి నాయకులు రాజ్‌కుమార్, భూపేష్‌సాగర్ తదితరులు ఉన్నారు. వీరిని బోల్లారం, సైఫాబాద్ పోలీస్ పోలీస్‌స్టేషన్‌లకు తిప్పినట్లు తెలిసింది. ముట్టడిలో ఉద్యోగులనుద్దేశించి ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సమ గ్ర శిక్షా ప్రాజెక్టులో జిల్లా, మండల, స్కూల్ కాంప్లెక్స్, పాఠశాల స్థాయిలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, ఐఈఆర్‌పిలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు తదితరులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం చెల్లించాలని, మహిళాకాంట్రాక్ట్ ఉద్యోగులందరికి వేతనంతో కూడిన 180రోజులు ప్రసూతి సెలవులు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,నగదు రహిత వైద్య సదుపాయం కల్పించాలన్నారు.



## వైద్య విద్యార్థి యశ్వంత్‌ది బలవన్మరణమే

### ఆత్మహత్య కింద కేసు నమోదు

### ప్రత్యేక విమానంలో విజయవాడకు వచ్చిన విద్యార్థి తండ్రి

**విజయవాడ క్రైం,ఆగస్టు 16,ప్రభాతవార్త:** వైద్య విద్యనభ్యసిస్తున్న కె.యశ్వంత్ మృతిపై మిస్టరీ వీడింది. అతను ఆత్మహత్య చేసుకున్నట్లుగా పటమట పోలీసులు కేసు నమోదు చేశారు. పటమట సిఐ తెలిపిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ కళాశాలలో ఎంబిబిఎస్ చదువుతున్న కె.యశ్వంత్ పటమట లంక, ట్రెండ్‌సెట్ అపార్ట్‌మెంట్‌లో అమ్మమ్మ,తాతయ్య వద్ద ఉంటున్నాడు. ఇతనికి 2వ,3వ సంవత్సరం సబ్జెక్టులు మిగిలిపోయాయి. ఇతని మానసిక స్థితి సరిగా లేకపోవడంతో నగరం లోని ఖుషి ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నారు. ఇతని తల్లి తండ్రి అమెరికాలో ఉంటున్నారు. యశ్వంత్ పరిస్థితి బాగోలేక పోవడంతో అమెరికాలో వైద్యునిగా మంచి ప్రాక్టీసు ఉన్న అతని తండ్రి విజయవాడ లోని అతని అమ్మమ్మ,తాత వద్ద ఉంచారు. అయితే ఇక్కడ కూడ అతని పరిస్థితి మారకపోవడంతో ఇతనిని ఖుషి ఆస్పత్రిలో తాత,అమ్మమ్మలు చికిత్స చేయిస్తున్నారు. సోమవారం రాత్రి తన తాత,అమ్మమ్మతో కలిసి భోజనం చేసిన అనంతరం తన గదిలో నిద్రించిన యశ్వంత్ మంగళవారం ఉదయం ఎంత కొట్టినా తలుపులు తీయకపోవడంతో తాత,అమ్మమ్మలు వెంటనే తమ వద్ద ఉన్న మరో తాళంచెవితో తలుపులు తెరిచి చూడగా యశ్వంత్ తన గదిలో ఫ్యానుకు ఉరి వేసుకొని మృతి చెందాడు.సమాచారం తెలిసిన యశ్వంత్ తండ్రి స్పెషల్ ఛాప్టర్ ఫ్లైట్‌లో విజయవాడకు చేరుకున్నారు. సమాచారం మేరకు ఆత్మహత్య కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పటమట సిఐ తెలిపారు. యశ్వంత్‌కు సంబంధించిన కేసు వివరాల ఫైల్‌ను సేకరించినట్లు ఆయన తెలిపారు.

## బెజవాడలో వింత ప్రేమ కథ

### ఇద్దరు వ్యక్తుల మధ్య చిగురించిన ప్రేమ

### ఒక వ్యక్తి ట్రాన్స్‌జెండర్‌గా మారిన వైనం

### ట్రాన్స్‌జెండర్‌గా మారిన తర్వాత

### మొహం చాటేసిన ప్రియుడు

### కేసు నమోదు చేసిన పోలీసులు

**విజయవాడ క్రైం,ఆగస్టు 16,ప్రభాతవార్త :** బెజవాడలో ఇద్దరు వ్యక్తుల మధ్య ప్రేమ చిగురించింది. వీరిలో ఒక వ్యక్తి మరొక వ్యక్తి కోసం ట్రాన్స్‌జెండర్‌గా మారాడు. ఇరువురు వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకంర పవన్,ఎలి నాగేశ్వరరావు అనే ఇద్దరు బిఇడి టీచర్లుటగా పనిచేస్తున్నారు. 2019లో సిథ్థార్థలో బిఈడి చదువుతున్న క్రమంలో వీరిద్దరికి పరిచయం ఏర్పడి,అది ప్రేమగా మారింది. చదువు పూరైన తర్వాత కృష్ణలంకలో ఇద్దరు కలిసి ఒక ట్యూషన్ పాయింట్‌ను కూడ నడిపారు. ఒకరిని విడిచి మరొకరు ఉండలేనంత గాఢంగా ప్రేమించుకోవడంతో ఇద్దరు వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు.ఈ నేపథ్యంలో పవన్ ట్రాన్స్‌జెండర్‌గా మారాలని నిర్ణయించుకున్నాడు. ఢిల్లీలో ఇందుకు సంబంధించిన ఆపరేషన్ నిర్వహిస్తారని తెలిసి, పవన్ అక్కడికి వెళ్ళి,లక్షల రూపాయలు ఖర్చు పెట్టి తన ప్రియుడి కోసం ట్రాన్స్‌జెండర్‌గా మారాడు. ట్రాన్స్‌జెండర్‌గా మారిన అనంతరం పవన్ తన పేరును భ్రమరాంబగా మార్చుకున్నాడు. పవన్ భ్రమరాంబగా మారాక నాగేశ్వరరావు ఆమెతో వివాహానికి నిరాకరించాడు. దాంతో తాను మోసపోయానని గ్రహించిన భ్రమరాంబ పోలీసులను ఆశ్రయించింది. భ్రమరాంబ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నాగేశ్వరరావు భ్రమరాంబ కేసు పెట్టిన విషయం తెలిసి పరారయ్యాడు. అతని గురించి పోలీసులు గాలిస్తున్నారు.

## ఎన్టీపీసీ విద్యుత్‌కు నెలాఖరుకు గ్రిడ్‌కు అనుసంధానం

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగుండంలో ఎన్టీపీసీ నిర్మిస్తున్న 1600 మెగావాట్ల తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు తొలి దశ 800 మెగావాట్ల యూనిట్‌ను ఈ నెలాఖరుకు గ్రిడ్‌కు అనుసంధానం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తొలి యూనిట్ ద్వారా గత రెండు వారాలుగా 650 మెగావాట్ల వరకూ నిరంతరం విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. ఈ నెల 27వ తేదీ నుండి 800 మెగావాట్ల పూర్తి స్థాపిక సామర్థ్యంతో తొలి యూనిట్‌లో విద్యుత్ ను ఉత్పత్తి చేసేందుకు ఎన్టీపీసీ కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్లాంట్‌లో ఉత్పత్తి అయిన విద్యుత్‌ను ఈ నెల 27నుండి గ్రిడ్‌కు సరఫరా చేసేందుకు తెలం గాణ లోడ్ డిస్పాచ్ సెంటర్‌నుండి ఇప్పటికే స్లాట్‌ను కూడా పొందింది.

## సామాన్యులు సైతం తలెత్తుకొని తిరగాలని కోరుకున్న గద్దర్

### సంస్మరణ సభలో ఆచార్య కొలకలూరి ఇనాక్




బుధవారం జరిగిన గద్దర్ సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న కొలకలూరి ఇనాక్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 16 ప్రభాతవార్త:** సామాన్యులు సైతం తలెత్తుకొని తిరగాలని కోరుకున్న వ్యక్తి గద్దర్ అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్సలర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. తెలంగాణ పోరాట సమితి, తెలంగాణ అమరవీరుల జెఎసి, ప్రజ్ఞాగ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో గద్దర్ సంస్మరణ సభ బుధవారం చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయంలో జరి గింది. ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ సామాన్యులు ఎల్లకాలం సామా న్యులుగా ఉండిపోకూడదు, అందరితో పాటు తలెత్తుకుని తిరగాలనే భావనతో గద్దర్ ఉండేవారని, అసమానతలు, పీడనలు, దోపిడి లేని సమాజాన్ని గద్దర్ కోరుకున్నాడని అన్నారు. సాహితీ సంపన్నులైన గద్దర్ మన మధ్యలేక పోయినా ఆయన పాటలు, జ్ఞాపకాలుంటాయని, ఆయన స్పూర్తితో దేశసేవలో పనిచేద్దామన్నారు. గద్దర్‌ను తలచడం అంటే మనలను మనం తలుచుకోవడమేనని అన్నారు. సమాజ మనుగడ సాగాలంటే అందరం బాగుండాలని, కుల మతాల హెచ్చుతగ్గులు ఉండరాదని, దోచుకునేవారు ఉండకూడదని గద్దర్ భావించి దాన్నే తన పాటల్లో చెప్పారనిఅన్నారు. దళితసేన జాతీయ నాయకులు డాక్టర్ జేబీ.రాజు, నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి, నిర్వా హకులు కోళ్ళ సుధాకర్, పాత శివకుమార్(జగన్), ప్రఫుల్‌రాంరెడ్డి, తేజాస్వరూప్ ప్రతాపనేని, జానకీ సుధాకర్, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శాగంటి అయోధ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

### మంత్రి హరీష్ రావుకు పీఆర్‌టీయూ టీఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలో గత 14 నెలలుగా ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే చెల్లించాలని పీఆర్‌టీయూ టీఎస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి వైద్య, ఆరోగ్య, ఆర్థికశాఖ మంత్రి టి హరీష్ రావుకు ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావులు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయులకు సంబంధించి గత 14 నెలలుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్స్, మెడికల్ బిల్స్, సెలవు వేతనాలు, జడ్‌పీజీపీఎఫ్ అండ్ టీఎస్ జీఎల్ఐ బిల్లులు, పెండింగ్ డీఏ ఏరియర్స్, సీపీఎస్ పీఆర్‌సీ పెండింగ్ ఏరియర్స్ లాంటి అన్ని పెండింగ్ బిల్లులను ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకోవాలని సంఘం నేతలు మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి హరీష్ రావు అతి తొందరలోనే అన్ని పెండింగ్ బిల్లులను ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల ఖాతాల్లోకి జమ చేస్తామని మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారని సంఘం నేతలు తెలిపారు.

17 AUG TERA PG.qxp:17 AUG TERA PG.qxd 1/1/02 6:04 AM Page 1



# రామ్‌చరణ్‌చే 'బెదురులంక 2012' ట్రైలర్

2012, డిసెంబర్ 21.... ప్రపంచమంతా యుగాంతం వస్తుందని భయపడిన రోజు... ఆ రోజు యుగాంతం రాలేదు.. అయితే ఆంధ్రప్రదేశ్‌లోని లంక గ్రామాల్లో ఓ గ్రామమైన బెదురులంకలో కొందరు కేటుగాళ్లు ప్రజల్లో భక్తిని, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని యుగాంతం అంటూ భయపెట్టి దేవుడి పేరుతో దోపిడీకి తెరతీశారు.. వాళ్ల మాయమాటలు నమ్మిన శివశంకర వరప్రసాద్ ఏంచేశాడు? అనేది ఆగస్టు 25న వెండితెరపై చూడాలి.. ఎందుకంటే శివశంకర్ వరప్రసాద్ పాత్రలో యువ హీరో కార్తికేయ గుమ్మకొండ ఆ రోజు నుంచి





థియేటర్లలో సందడి చేయనున్నారు. కార్తికేయ, డీజే టిల్లు ఫేమ్ నేహాశెట్టి జంటగా నటించిన సినిమా 'బెదురులంక 2012'. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సి.,యువరాజ్ సమర్పణలో రవీంద్రరెడ్డి (బెన్నీ) ముప్పానేని నిర్మించారు. ఈసినిమాతో క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆగస్టు 25న థియేటర్లలో విడుదల కానుంది.. ఈ చిత్రం ట్రైలర్‌ను మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ చేతులమీదుగా విడదల చేశారు. ట్రైలర్ విడుదల అనంతరం సినిమా విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ కార్తికేయకు, యూనిట్‌కు రామ్‌చరణ్ శుభాకాంక్షలు తెలిపారు. రామ్‌చరణ్ మాట్లాడుతూ, కార్తికేయ, నేహాశెట్టి జంట చాలా బాగుందన్నారు. ఇద్దరూ చూడముచ్చటగా ఉన్నారని తెలిపారు. ట్రైలర్‌లో చెప్పిన కథ చాలా బాగుందన్నారు. సంగీతం కూడ కొత్తగా అన్పించిందన్నారు. ఈచిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కాగా కామెడీ, రొమాన్స్, యాక్షన్, డ్రామా బెదురులంక 2012లో ప్రేక్షకులు కోరుకునే అంశాలన్నీ ఉన్నాయని ట్రైలర్ ద్వారా యూనిట్ తెలిపింది.. ట్రైలర్ విడుదలైన కొద్ది క్షణాల్లనే అనూహ్యమైన స్పందన వచ్చిందని దర్శక, నిర్మాతలు బెన్నీ, క్లాక్స్ సంతోషం వెలిబుచ్చారు. ఇప్పటికే విడుదలైన పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈచిత్రం ప్రేక్షకులను కొత్తప్రపంచంలోకి తీసుకెళ్తుందన్నారు.

# 'ప్రేమ దేశపు యువరాణి' ఐటెం సాంగ్



యామిన్‌రాజ్, విరాట్ కార్తీక్, ప్రియాంక రేవ్రి కీలక పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం 'ప్రేమదేశపు యువరాణి'.. ఏజీఈ క్రియేషన్స్, ఎస్2హెచ్2 ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఆనంద్ వేమూరి, హరిప్రసాద్ సిహెచ్ నిర్మిస్తున్నారు.. సాయి సునీల్ నిమ్మల దర్శకుడు. ఈచిత్రంలోని మసక తడి..అనే ప్రత్యేక గీతాన్ని మణికొండలోని తాగేసిపో..అనే బార్‌అండ్ రెస్టారెంట్‌లో విడుదల చేశారు.. ఈసందర్భంగా హీరో యామిన్ మాట్లాడుతూ,ఓపెన్ బార్‌లో ప్రేక్షకుల సమక్షంలో పాటను విడుదల చేయటం, వారి నుంచి చక్కటి స్పందన రావటం చక్కని అనుభూతి కల్గించిందన్నారు.. దర్శకుని ఐడియాకు ధన్యవాదాలు అని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, ఎమోషనల్‌గా సాగే లవ్‌స్టోరీ అన్నారు. బార్‌లో పాట విడుదల చేయటం తప్పని అనుకున్నా.. ఇలా కొత్తగా పబ్లిసిటీ చేస్తేనే చిన్న సినిమాలు జనాల్లోకి వెళతాయని అన్నారు. అంతా కొత్తవాళ్లు ఓ మంచి ప్రయత్నం చేశామని అన్నారు. ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నానని అన్నారు.

# 'బాయ్స్ హాస్టల్' నుంచి మరో సాంగ్ రిలీజ్

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్‌తో కలిసి కన్నడ బ్లాక్‌బస్టర్ 'హాస్టల్ హుడుగారు బేకగిద్దరే'ని బాయ్స్ హాస్టల్ పేరుతో తెలుగు ప్రేక్షకుల కోసం తీసుకొస్తోంది... నితిన్ కృష్ణమూర్తి ఈచిత్రానికి దర్శకత్వం వహించారు.. ప్రజ్వల్ బిపి, మంజునాథ్ నాయక, రాకేష్ రాజ్‌కుమార్, శ్రీవత్స, తేజస్ జయన్న ఉర్స్ నటించిన ఈచిత్రంలో రిషబ్‌శెట్టి, పవన్‌కుమార్, షైన్‌శెట్టి అతిథి పాత్రల్లో నటించారు.



దర్శకుడు నితిన్ కృష్ణమూర్తి ఒక నిర్మాతగా, వరుణ్‌గౌడ్, ప్రజ్వల్ బిపి, అరవింద్ ఎస్, కశ్యప్‌లతో కలిసి గుల్ మెహర్ ఫిల్మ్స్, వరుణ్‌స్టూడియోస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని నిర్మించారు.. పరంవా పిక్చర్స్ బ్యానర్‌పై రక్షిత్‌శెట్టి సమర్పిస్తున్నారు. ఈచిత్రం గత నెలలో కన్నడలో విడుదలై బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.. తాజాగా ఈచిత్రం నుంచి ప్రొటెస్ట్ సాంగ్‌ను విడుదలచేశారు.. హాస్టల్ బాయ్స్ కష్టాలను ఎంటర్‌టైనింగ్‌గా ప్రజెంట్ చేసిన ఈ పాటను అజనీష్ లోక్‌నాథ్ క్యాచీట్యూన్‌గా కంపోజ్‌చేశారు. ఈచిత్రం ఆగస్టు 25న విడుదల

# ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌గా 'ఎలెవన్' ప్రారంభం

నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ నెంబర్3గా అజ్మల్ ఖాన్, రేయా హరి ఓ రేసి ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌ను నిర్మిస్తున్నారు.. ఈచిత్రాని 'ఎలెవన్' అనే టైటిల్‌ను ఖరారుచేశారు. ఈచిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. ప్రముఖ దర్శకుడు సుందర్.సి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన



లోకేశ్ అజ్ల్స్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతోంది.. ఈచిత్రంలో రేయా హరి హీరోయిన్‌గా నటిస్తోంది. అభిరామ్, దిలీపన్, రిత్విక కీలకపాత్రల్లో కన్పించనున్నారు. డి.ఇమ్మాన్ సంగీతం అందిస్తున్నారు. దర్శకుడు మాట్లాడుతూ, ఇది ఒక ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ మూవీ అన్నారు. అందరినీ నచ్చుతుందని ఆశిస్తున్నామని అన్నారు. ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ ఆగస్టు 23

# మీ ప్రేమకోసం హెల్దీగా తిరిగి వస్తా..బ్లాక్‌బస్టర్ ఇస్తా

విజయ్ దేవరకొండ, సమంత హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'ఖుషి'.. సినిమా మ్యూజిక్ కన్సర్ట్‌ను తాజాగా యూనిట్ నిర్వహించింది.. ఆద్యంతం మ్యూజిక్ లవర్స్‌ను మెస్మరైజ్ చేసింది.. ఈ మ్యూజిక్ కన్సర్ట్‌లో ఖుషి సినిమాలో బ్యూటిఫుల్ సాంగ్స్‌ను సింగర్స్ జావెద్ ఆలీ, సిడ్ శ్రీరామ్, మంజూష, చిన్మయి, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్ పాడి ఆకట్టుకున్నారు.. ఖుషి టైటిల్ సాంగ్‌లో విజయ్ దేవరకొండ, సమంత లైవ్ పెర్ఫామెన్స్‌కు ఆడియెన్స్ స్టాండింగ్ ఓవేషన్

## 'ఖుషి' ఈవెంట్‌లో స్టార్‌భామ సమంత

ఇచ్చారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మాణంలో దర్శకుడు శివ నిర్వాణ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో సెప్టెంబరు 1న రిలీజ్‌కు రెడీ అవుతోంది.. ఈసందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, సెప్టెంబర్ 1న నా తరఫున మీ అందరికీ 'ఖుషి' తీసుకొస్తున్నానని అన్నారు. మీరు ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ.. ఏభాషలో మాట్లాడేవారైనా మీ దగ్గరకు ఖుషి పంచేందుకు వచ్చేస్తామన్నారు. మీరు అందరూ సెలబ్రేట్ చేసుకునే మూవీ అన్నారు.. ఈసినిమాను శివ ఎంతో ప్రేమించి చేశాడో రేపు సెప్టెంబర్ 1న థియేటర్లలో సినిమా చూస్తున్న మీ అందరికీ తెలుస్తుందన్నారు.. ఈ సినిమా సక్సెస్ సంతోష్ నా ఫేస్‌లో కాదు హీరోయిన్ సమంతలో చూడాలన్నారు.. ఆమె ఈసినిమా కోసం ఎంత కష్టపడిందో చెప్పలేనని అన్నారు.. ఏప్రిల్‌లో ఎంతో హ్యాపీగా సినిమాను స్టార్ట్‌చేశామని అన్నారు. జూలైలో 30 రోజులు షూట్ మిగిలినపుడు సమంత తనకు ఆరోగ్యం బాగా లేదని చెప్పిందన్నారు. నువ్వు ఇంత బ్యూటిఫుల్‌గా ఉన్నావ్ నువ్వు హెల్దీగా ఉంటావ్ అని నేను, శివ సమంతకు తెలిపామని అన్నారు. ఇప్పటికీ ఆమె ఆరోగ్యం బాగోలేదని అయినా ఇక్కడ వచ్చిందన్నారు. మాతో డ్యాన్స్ చేసిందన్నారు.. సెప్టెంబర్1న



సమంతకు హిట్ ఇవ్వాలన్నారు.. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, విజయ్‌గారు మా సంస్థలో డియర్ కామ్రేడ్ చేశారని, ఈసినిమా మేం ఎక్స్‌పెక్ట్‌చేసినంత హిట్ కాలేదన్నారు. కానీ ఖుషి సినిమాపై చాలా నమ్మకంతో ఉన్నానని అన్నారు. ఈసినిమా పెద్ద హిట్ కాబోతోందని అన్నారు. సమంతగారు మా సంస్థలో చేసిన ప్రతి సినిమా బ్లాక్‌బస్టర్ అయ్యిందన్నారు. నిర్మాత వై.రవిశంకర్ మాట్లాడుతూ, విజయ్, సమంత మా సంస్థలో మరోసారి పనిచేయటం సంతోషంగా ఉందన్నారు. మేం ఎంజాయ్ చేస్తూ ప్రొడ్యూస్ చేసిన సినిమాల్లో ఖుషి ది బెస్ట్ అని అన్నారు. దర్శకుడు శివ నిర్వాణ మాట్లాడుతూ, ఈసినిమా చూసేందుకు థియేటర్స్‌కు వెళ్లిన పెళ్లైన జంటలు, పెళ్లికాని వారు, పెళ్లి లైఫ్‌లో చేసుకోవద్దు అనుకునేవారు.. అందరూ ఈసినిమా చూశాక తమ లవ్ లైఫ్‌లోని మెమొరీస్‌ను షేర్ చేసుకుంటారని అన్నారు.. ప్రేమగా హగ్ చేసుకుంటారని చెప్పారు. ఇదొక కొత్త కథ అని ట్విస్టులు, టర్న్‌లు ఉంటాయని నేను చెప్పనని, కానీ మీ మనసులకు హత్తుకునేలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ సమంత మాట్లాడుతూ, షూటింగ్ టైమ్‌లో పాటలు విని ఖుషి ఆల్బమ్ లవ్‌లో పడిపోయానని అన్నారు. సెప్టెంబర్ 1న మీ అందరితో కలిసి మూవీ చూడాలని ఉందన్నారు. మేమెప్పుడూ మీ అందరికీ నచ్చే సినిమా ఇవ్వాలని కోరుకుంటామని, ఈసినిమాతో అలాంటి ప్రయత్నమే చేశామన్నారు..మైత్రీ ప్రొడ్యూసర్స్ నా ఫేవరేట్ ప్రొడ్యూసర్స్ అని అన్నారు. నా ఫేవరేట్ హ్యూమన్ బీయిర్స్ కూడ వాళ్లే అని అన్నారు. గత ఏడాదిగా నాకు వాళ్లు ఇస్తున్న సపోర్ట్ మర్చిపోలేనని అన్నారు. కెరీర్‌లో గుర్తుండి పోయే మూవీ 'ఖుషి' అని అన్నారు. ఇందులో నటించే అవకాశం ఇచ్చిన శివ నిర్వాణగారికి థాంక్స్ అన్నారు. ఖుషిలో చాలా మంది సీనియర్ ఆర్టిస్టులు ఉన్నారని, వారి కాంట్రిబ్యూషన్ సినిమాకెంతో బలాన్ని




# జాతర నేపథ్యంలో 'గణగణ మోగాలిరా..' సాంగ్

ఆర్‌ఎక్స్ 100, మహాసముద్రం చిత్రాల తర్వాత అజయ్ భూపతి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'మంగళవారం'. పాయల్‌రాజ్‌పుత్ ఒకప్రధాన పాత్రలో నటిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.. ఈచిత్రాన్ని ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతిరెడ్డి గునుపాటి, సురేష్ వర్మ.ఎం. నిర్మిస్తున్నారు. బుధవారం ఈసినిమాలోని తొలిపాట గణగణ మోగాలిరా.. విడుదల చేశారు. జాతర నేపథ్యంలో పాటను తెరకెక్కించారు. పాన్‌ఇండియా హిట్ కాంతారా, తెలుగులో విరూపాక్ష సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న బి.అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు.. భాస్కర భట్ల సాహిత్యం అందించారు. వీఎం మహాలింగం ఆలపించారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈసందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ కథలో కీలక సందర్భంలో ఈపాట వస్తుందన్నారు. సినిమా



# హైదరాబాద్‌లో మెరిసిన నోరా ఫతేహి



మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ తొలిపాన్‌ఇండియా మూవీ 'మట్కా'.. పలాస ఫేమ్ దర్శకుడు కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో టాలీవుడ్ హీరోయిన్, డ్యాన్సర్ నోరా ఫతేహి ఒక హీరోయిన్‌గా నటిస్తున్నారు. వైర ఎంటర్‌టైన్ మెంట్స్ మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల భారీస్థాయిలో నిర్మించనున్న ఈచిత్రం ప్రారంభోత్సవ వేడుక ఇటీవల ఘనంగా జరిగింది. నోరా ఫతేహికి డ్యాన్స్ నంబర్ ఉంటుంది.. తర్వాత పాత్ర ప్రిపరేషన్ కోసం వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.. సబ్జెక్టును ఇష్టపడి, తన పాత్రను పోషించటానికి సిద్ధంగా ఉన్న నోరా, మేకింగ్ దశలో తప్పులు జరగకూడదని, అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈచిత్రంలో వరుణ్‌తేజ్ సరసన మీనాక్షి చౌదరి మరోహీరోయిన్‌గా నటిస్తున్నారు.. ఇందులో నవీన్ చంద్ర, కన్నడ కిశోర్ నటిస్తున్నారు. ఈసినిమా కోసం 60వ దశకంలో వైజాగ్‌ను తలపించే భారీ వింటేజ్ సెట్‌ను నిర్మించనున్నారు. అప్పటి వాతావరణాన్ని, అనుభూతిని అందిం

# 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' రిలీజ్ డేట్

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ బ్యానర్లపై గోదావరి డెల్టా నేపథ్యంలో పీరియడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా రూపొందుతున్న చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి..కోసం యువ కెరటం విశ్వక్‌సేన్‌తో చేతులు కలిపారు.. మాస్‌కా దాస్ విశ్వక్‌సేన్ మునుపెన్నడూ చూడని గ్రే పాత్రలో కన్పించనున్నారు. క్రూరమైన, నేర పూరితమైన చీకటి సామ్రాజ్యంలో సామాన్యుడి నుంచి సంపన్నుడిగా ఎదగాలని కోరుకునే వ్యక్తి కథగా ఈచిత్రం



రూపొందుతోంది.. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మించిన డీజే టిల్లు చిత్రంతో రాధికగా ఎంతో పాపులారిటీ సంపాదించుకున్న నేహాశెట్టి ఈచిత్రంలో కథానాయికగా నటిస్తునానరు. ప్రముఖ నటి అంజలి కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈసినిమా, రచయిత, దర్శకుడు కృష్ణచైతన్య మస్తిష్కంలో పుట్టిన ఆలోచన.. కథ పట్ల ఎంతో నమ్మకంగా ఉన్న ఆయన సృజనాత్మకతతోన ఈచిత్రాన్ని ఎంతో అందంగా మలుస్తున్నారు.. వైవిధ్యభరిత చిత్రాలతో తమ అభిరుచిని చాటుకున్న నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈచిత్రాన్ని ప్రేక్షకులను గొప్ప అనుభూతిని పంచే చిత్రంగా మలచటానికి ఏమాత్రం వెనకడుగు వేయకుండా రూపొందిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు.. విద్యార్థుల కోలాహలం మధ్య ఈ మ్యూజికల్ మెలోడీని ఆవిష్కరించారు.. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈచిత్రానికి వెంకట్ ఉప్పులూరి, గోపీచంద్ ఇన్నమూరి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రాన్ని డిసెంబర్ 8న విడుదల చేయటానికి నిర్మాతలు సన్నాహాలు

# అంతా కలిసి చూడాల్సిన సినిమా

మైక్ మూవీస్ బ్యానర్‌పై వైవిధ్య మైన సినిమాలను నిర్మిస్తూ అభిరుచిగల నిర్మాతలుగా పేరు తెచ్చుకున్నారు అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి, రవీందర్‌రెడ్డి సజ్జల. వీరు నిర్మించిన మరో న్యూ కాన్సెప్ట్ మూవీ 'మిస్టర్ ప్రెగ్నెంట్'.. శ్రీనివాస్ వింజనంపాటి దర్శకత్వంలో సయ్యద్ సోహైల్ రియాన్, రూపా కొడవాయుర్ జంటగా నటించారు.



'మిస్టర్ ప్రెగ్నెంట్' మూవీ నిర్మాతలు అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి, రవీందర్‌రెడ్డి సజ్జల

ఈనెల 18న ఈచిత్రం విడుదల కానుంది.. నైజాం ఏరియాలో ఈసినిమాను ప్రముఖ పంపిణీ సంస్థ మైత్రీ డిస్ట్రిబ్యూషన్ రిలీజ్ చేస్తోంది. ఈసందర్భంగా నిర్మాతలు మీడియాతో మాట్లాడారు.అప్పిరెడ్డి మాట్లాడుతూ, మా సంస్థలో ప్రతి సినిమా కొత్తగా ఉండేలా చూసుకుంటున్నామని అన్నారు. మేం సినిమాను చూశామని, అవుట్‌పుట్ ఊహించినట్టే వచ్చిందన్నారు. ఇటీవల మైత్రీ డిస్ట్రిబ్యూషన్ వాళ్లు చూశారని, సినిమా చాలా బాగుందని అన్నారని తెలిపారు. నిర్మాత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, మా సంస్థలో ఇప్పటిదాకారా నాలుగు సినిమాలను సక్సెస్‌ఫుల్‌గా రిలీజ్ చేశామన్నారు.. ఈ సినిమాను కమర్షియల్ మూవీ ఫార్మాట్‌లో చూడకూడదని, మిస్టర్ ప్రెగ్నెంట్ చూశాకా చాలా మంది తమ ఎక్స్‌పీరియన్స్ మాతో షేర్ చేసుకున్నారని అన్నారు. నిర్మాత రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ, మా

# 'రోటరీ' బ్రాండ్ అంబాసిడర్‌గా కృష్ణచైతన్య

వందేళ్లకుపైగా ప్రపంచ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది 'రోటరీ'. తాజాగా ఈసంస్థ మెంటల్ హెల్త్‌పై ప్రజల్లో అవగాహన కల్గించేందుకు మనోజ్ఞ పేరుతో వరుస కార్యక్రమాలు చేపట్టింది.. ఈ మనోజ్ఞ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా యంగ్ యాక్టర్ కృష్ణచైతన్య ఎంపికయ్యారు. ఒక మంచి సమాజికి సేవా కార్యక్రమానికి ప్రచారకర్తగా ఎంపిక కావటం సంతోషంగా ఉందని అన్నారు. మనోజ్ఞ కార్యక్రమం ప్రారంభోత్సవంలో రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డాక్టర్ బి. శంకర్‌రెడ్డి, కార్యక్రమం కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న డిస్ట్రిక్ట్ చైర్ మెంటర్ హెల్త్ రోటరేరియస్ డాక్టర్ వాసుప్రద కార్తీక్, సపోర్టింగ్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తున్న సిఎండీ మా హాస్పిటల్స్ రోటరేరియస్ మిస్ సునీత కుమార్ తదితరులు పాల్గొన్నారు.



17–8Pg 9cheli :Layout 1 1/1/02 6:06 AM Page 1



# తృణధాన్య వంటకాలను అందిస్తూ..



నల్లబియ్యం, ఎర్రబియ్యం వంటివి ఆరోగ్యానికి మంచిదని తెలిసినా అవి ఎక్కడ దొరుకుతాయి? తృణధాన్యాలతో చేసిన వంటకాలు తినాలనున్నా వండుకొనే ఓపిక కూడా ఉండాలిగా! అరుదైన ఆహార ధాన్యాలనీ, స్వచ్ఛమైన సేంద్రియ పదార్థాలనీ, తృణధాన్య వంటకాలని అందిస్తూ.. వ్యాపారంలో ముందు కెళ్తొంది విశాఖపట్నానికి చెందిన నాత్ర లక్ష్మీ తేజస్వి. గోవుల్ని కాపాడే క్రమంలో వచ్చిన ఈ వ్యాపార ఆలోచన గురించి తెలుసుకుందాం..

తానొకటి తలిస్తే, దైవమొకటి తలిచింది అంటారు కదా. నా విషయంలోనూ అలానే జరిగింది. నేనో జంతు ప్రేమికురాలిని. వీధుల్లో తిరిగే జంతువుల్ని చేర దీసేదాన్ని. ఈ క్రమంలోనే ఆర్గానిక్ ఉత్పత్తుల గురించి తెలుసుకున్నా. అదే నా వ్యాపారానికి నాందైంది. మాది విశాఖపట్నం దగ్గర మధురవాడ. నాన్న రఘునాథ రాజు లెక్చరర్. అమ్మ సుజాత. నాకో అక్క, ఎంటెక్ పూర్తిచేసి బెంగళూరుకు చెందిన సంస్థలో ఆపరేషనల్ మేనేజర్‌గా పని చేసేదాన్ని. ఖాళీ సమయాల్లో జంతు సంరక్షణ చేసేదాన్ని. ఒక రోజు ఆఫీస్‌కి వెళ్లే దారిలో ఆవులను కబేళాకు తరలించే వ్యాన్ ఒకటి కనిపించింది. వెంటనే పోలీసులకి సమాచారమిచ్చా. గోవులను సురక్షిత ప్రదేశానికి పంపించా. కొన్ని రోజుల తర్వాత వెళ్తే అవి అక్కడ లేవు. అడిగితే చనిపోయాయన్నారు. వీళ్లూ ఆవుల్ని చంపేవాళ్లతో ఏకమయ్యారని అర్థమైంది. పోలీసులకు చెబితే పట్టించుకోలేదు. అప్పుడే వీటిని అమ్మే ప్రాంతం గురించి తెలుసుకున్నా. విజయనగరం దగ్గర ఆల్లమండ గ్రామంలో విక్రయిస్తున్నారని తెలిసి అక్కడికి వెళ్లాను. రైతులతో మాట్లాడితే.. పెంచలేక పోతున్నామని కొందరు, ముసలివి అయిపోయాయని ఇంకొందరు చెప్పారు. అప్పుడే వాళ్లకి పశు వ్యర్థాలతో చేసే పంచగవ్య ఉత్పత్తుల గురించి చెప్పి.. అవగాహన కల్పించా. అంతావిని.. మార్కెటింగ్ లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆవుల విక్రయాల్ని ఎలానూ ఆపలేకపోయా. కనీసం ఆసక్తి ఉన్న వీళ్లనైనా ప్రోత్సహిస్తే కొన్ని గోవులనైనా రక్షించొచ్చు అనిపించింది. అలా పంచగవ్య ఉత్పత్తులతో నా వ్యాపారం ప్రారంభమైంది.

**నేనే అందుకు సాక్ష్యం...** 19 ఏళ్లకే నాకు థైరాయిడ్, పిసిఓడి సమస్య ఉన్నాయి. దాంతో అధిక బరువు. చాలా ఒత్తిడికి లోనయ్యా, మందులు వాడినా ప్రయోజనం లేకుండా పోయింది. ఆన్‌లైన్‌లో పరిష్కార మార్గాలు వెతికా. అప్పుడే నాకు రసాయనాలు వాడని సేంద్రియ ఉత్పత్తుల గురించి తెలిసింది. సిద్ద జొన్నలను నా ఆహారంలో భాగంగా చేసుకున్నాక మంచి ఫలితాలు వచ్చాయి. ఆ ప్రయోజనాలని అందరికీ చెప్పాలనుకున్నా. అప్పుడే స్టోర్ పెట్టాలన్న ఆలోచన వచ్చింది.

**బంకమట్టితో కట్టా...** మా దుకాణాన్ని పర్యావరణహితంగా ఉండేలా బంకమట్టి, గాజుసీసాలు, గడ్డి ఉపయోగించి నిర్మించా. దీనికి ఆరునెలల పట్టింది. నేను ఉద్యోగం చేసి దాచిపెట్టిన మొత్తాన్ని దీనిపైనే పెట్టా. నాన్న కొంత మొత్తం ఇచ్చినా సరిపోలేదు. నా స్నేహితులతో చెబితే.. ఇద్దరు పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చారు. రూ.25 లక్షలతో 2021లో స్వచ్ఛా నేచురల్స్ ప్రారంభమైంది. అన్ని రకాల చిరుధాన్యాలు, ఎర్ర, నల్ల, చిట్టి ముత్యాలు, సిద్ధ జొన్నలు ఇలా అరుదైన ఆహారధాన్యాల్ని దుకాణంలో ఉంచాం. డ్రైఫ్రూట్ లడ్డూలు, తృణధాన్యాలతో చేసిన నూడుల్స్, చపాతీలు, పరోటా వంటి రెడీటుకుక్ వంటకాలు అమ్మేవాళ్లం. మొదటి ఆరునెలలూ అంతగా కొనుగోళ్లు లేవు. నేను డీలా పండిన ప్రతిసారి అక్క, నాన్న ధైర్యం చెప్పారు. అన్ని ఒడుదొడుకులు దాటి సంవత్సరం తిరిగేలోపే మా పెట్టుబడి మాకు వచ్చేసింది. ప్రస్తుతం రూ.60 లక్షల వరకూ టర్నోవర్ చేస్తున్నాం. స్టోర్‌కి వచ్చిన పెద్దవాళ్లు అప్పట్లో మా ఇళ్లు ఇలానే బంకమట్టితో ఉండేవంటూ గుర్తుచేసుకుని నాకు చెబుతుంటే సంతోషంగా అనిపించేది. వాళ్ల ప్రశంసలే నాకు కొత్త ఉత్తేజాన్నిస్తున్నాయి. దీనంతటికి కారణమైన గోవులను రక్షించడానికి మంచి ప్రదేశాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా. ఇప్పటికే చుట్టుపక్కల ఏడు గ్రామాల్లో వీటిని రక్షించడానికి అవగాహనా కార్యక్రమాలు చేస్తున్నా. ❑

# సర్వశుభకరం 'శ్రావణం'



**శ్రీమహావిష్ణువు** జన్మ నక్షత్రంమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణ మాసంలో వ్రతాలు, పూజలు ఆచరించడం ఎంతో శుభకరమని మన పురాణాలు చెబుతున్నాయి. అంతే కాకుండా చంద్రుడు శ్రవణా నక్షత్రంలో సంచరించే మాసం కావడంతో శ్రావణ మాసంగా పాచుర్యం పొందింది. ఈ మాసం ముఖ్యంగా మహిళలకు ఎంతో సౌభాగ్యప్రదం. ఈ నెలంతా ప్రతి ఇంటా ఆధ్యాత్మిక సుమాల గుబాళింపులే దర్శనమిస్తాయి. శ్రావణ మాసంలో మంగళ, శుక్రవారాలలో అమ్మ వారిని భక్తిశ్రద్ధలతో నిండు మనసుతో పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం, సౌభాగ్యప్రదమయిన శ్రావణ మాసంలో మహిళలు భక్తి శ్రద్ధలతో చేసే వ్రతం ఐశ్వర్యాలనిస్తాయని చెబుతారు.

శ్రావణమాసంలో లక్ష్మీదేవిని పూజిస్తే శుక్రగ్రహ దోషాలు కూడా నివారణ అవుతాయని మహిళలు నమ్ముతారు. అందుకేఈ మాసమంతా మహిళలలో భక్తిభావం పొంగిపొర్లుతుంది. ఏ ఇంటిలో చూసినా వ్రతాలు, నోములతో ఆధ్యాత్మక భావం కనపడుతుంది. కుటుంబసభ్యుల సంక్షేమం కోసం వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించి, లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందుతారు. సృష్టి, స్థితి లయకారిణి అయిన అమ్మవారు అనంత శక్తి స్వరూపిని. ఈ ప్రపంచమంతా సర్వం తానై ఇమిడి ఉంది. అమ్మ కరుణ ఉంటే చాలు కష్టాలు, దుఃఖాలు అన్నీ క్షణంలో మటుమాయమై పోతాయంటారు. సకల శుభాలనిచ్చే శ్రీ మహాలక్ష్మి శ్రావణమాసములో వరలక్ష్మిగా పూజలందుకుంటుంది. వరలక్ష్మీదేవిని భక్తితో పూజించి, నిష్ఠగా, నైవేద్యాలు సమర్పించిన వారింట అమ్మవారు కొలువై ఉంటుంది. వరలక్ష్మీదేవిని భక్తితో పూజించి, నిష్ఠగా, నైవేద్యాలు సమర్పించిన వారింట అమ్మవారు కొలువై ఉంటుందని భక్తుల విశ్వాసం. శ్రావణ పౌర్ణమినాడు సోదర అనుబంధాల్ని గుర్తుచేసి ఆత్మీయానురాగాల పండుగ రాఖీ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. మహిళలకు రక్షణగా నిలవడడమే ఈ పండగ యొక్క ముఖ్య ఉద్దేశం. విశేష ఫలితాలిచ్చే శ్రావణమాసం మహిళలందరికీ మంగలప్రదమైనది.. ఎంతో శుభదాయకమైనది.

- కాయల నాగేంద్ర

# మూడు రంగుల సోయగాలు



త్రివర్ణ పతాకాన్ని స్ఫూర్తిగా తీసుకొని మువ్వన్నెల జెండా థీంను యువత అనుసరిస్తోంది. ఆహార్యం నుంచి ఆలంకరణ వరకు కాషాయం, తెలుపు, ఆకుపచ్చ వర్ణాలను మిళితం చేసుకొని మరీ మురిసిపోతోంది. పడతులు మూడు రంగుల చీరలో మెరిసిపోతూ.. మేకప్‌లోనూ ఈ ట్రెండ్‌ని అనుసరిస్తున్నారు. నగ సౌందర్యంలోనూ మూడు రంగులద్దుకొంటున్నారు.
















## రబ్డీ క్యారెట్ హల్వా



కావాల్సినవి : క్యారెట్- కేజీ, చక్కెర-మూడు కప్పులు, నెయ్యి-మూడు పెద్ద చెంచాలు, కండెన్స్‌డ్ మిల్క్-సగం టిన్, చిక్కటి పాలు-లీటరు, యాలకుల పొడి-చెంచాన్నర, చెర్రీలు, డ్రైఫ్రూట్స్-కొన్ని (అలంకరణకు)

**తయారీ :** క్యారెట్‌ను శుభ్రంగా కడిగి, ఆరిన తర్వాత పొట్టు తీసి సన్నగా తురమాలి. పొయ్యి మీద అడుగు మందంగా ఉండే గిన్నె పెట్టి పాలు పోసి వేడి చేయాలి. అవి మరుగుతున్నప్పుడు క్యారెట్ తురుము వేసి పాలు సగమయ్యే వరకు మూత పెట్టి ఉడికించాలి. మద్యలో కలుపుతూ ఉండాలి. బాగా దగ్గర పడ్డాక నెయ్యి, చక్కెర వేసి మరో పది నిమిషాలు కలుపుతూ ఉండాలి. పదార్థాం నుంచి నెయ్యి పైకి తేలే వరకు చిన్నమంటపై మగ్గించాలి. పొయ్యి కట్టేసి క్యారెట్ మిశ్రమాన్ని చల్లార్చుకోవాలి. ఈ సమయంలో రబ్డీని తయారు చేసుకోవాలి. సాధారణంగా రబ్డీని పాలను మరిగించి తయారు చేస్తారు. దీనికి ఎక్కువ సమయం పడుతుంది. అలా కాకుండా సులువుగా చేసుకునేందుకు కండెన్స్ మిల్క్‌ను వాడుకోవచ్చు. గిన్నెలో పంచదార, కండెన్స్‌డ్ పాలు పోసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని పొయ్యి మీద పెట్టి చిన్న మంటపై మరిగించాలి. యాలకుల పొడి వేసి స్టవ్ ఆఫ్ చేసి రబ్డీని చల్లార్చాలి. ప్లేట్‌లో క్యారెట్ హల్వా తీసుకుని రబ్డీ, డ్రైఫ్రూట్స్, చెర్రీలతో అలంకరించుకుంటే తియ్యటి క్యారెట్ రబ్డీ హల్వా రెడీ. దీన్ని వేడి వేడిగా లేదా చల్లచల్లగా ఎలాగైనా తినొచ్చు. ❑

# వీటితో తక్షణ శక్తి !



పండ్లతో శరీరానికి కావలసిన పోషకాలు. యాంటీ ఆక్సిడెంట్లు అభిస్తాయి.

◗ బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీస్, రాస్ప్‌బెర్రీస్, గూస్‌బెర్రీస్ అని రకరకాల బెర్రీలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్స్, తగినంత ఫైబర్ లభిస్తుంది. రోజూ అరకప్పు నుంచి ఒక కప్పు బెర్రీస్ తీసుకోవాలి గ్రిల్డ్ మీట్, సలాడ్స్‌తో కలిపి కూడా బెర్రీస్ తినొచ్చు.

◗ యాపిల్స్, పియర్స్‌లో చక్కెర తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.

◗ నిమ్మజాతి పండ్లలో చక్కెర ఎక్కువగా ఉంటుంది. కానీ ద్రాక్షపండ్లలో ఉండదు. వీటిని సలాడ్స్‌తో కలిపి తీసుకోవచ్చు. ద్రాక్షను అవకాడో ముక్కలతో కలిపి తీసుకుంటే మరింత ఆస్వాదించవచ్చు.

◗ యాపిల్స్, పియర్స్‌లో మాదిరిగానే ఆప్రికాట్స్ పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. అంతేకాకుండా విటమిన్ సి, ఫైబర్ అధికంగా లభిస్తుంది.

◗ అరటి పండ్లు ఏడాది పొడవునా లభిస్తాయి. వీటిని ఎనర్జీ పవర్ హౌజ్‌లుగా చెప్పుకోవచ్చు.

◗ వేసవిలో ముందుగా ఇష్టపడేది మామిడి పండ్లనే. ఈ సీజన్‌లోనే మామిడి పండ్లు లభిస్తాయి. నేరుగా తినే కన్నా జ్యూస్ రూపంలో తీసుకుంటే తక్షణ శక్తి లభిస్తుంది. శరీరానికి కావలసినపోషకాలు సమకూరుతాయి. ❑

# డాక్టర్ల సూచనలు పాటించండి !

వ్యధ



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు



**ప్రశ్న :** వంద అబద్ధాలు చెప్పి ఒక పెళ్లి చేయమంటారు పెద్దలు. మేము ఒకే అబద్ధం చెప్పి మా అమ్మాయి పెళ్లి చేశాము. ఇప్పుడు కుటుంబ, మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నాము. వియ్యపువారి దృష్టిలో మోసగాళ్లుగా ముద్రపడ్డాము. అల్లుని దృష్టిలో ద్రోహులుగా మిగిలిపోయాము. కూతురి కోపావేశాలకు గురి అవుతున్నాము. మాకు ఒక్కతే అమ్మాయి. మా వారు ట్యాక్సీ డ్రైవర్, నేను టైలర్. చాల కష్టపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నాము. వృద్ధులైన మా అత్తమామలు మాపైన ఆధారపడి ఉన్నారు. ఉన్న ఒక కూతురిని ప్రయోజకురాలిని చేయాలని కొద్ది పేరున్న స్కూలులో పదవతరగతివరకు చదివించాము. తరువాత ఆమెనుఎలాగైనా డాక్టరును చేయాలన్న ఉద్దేశ్యంతో కొంత మంచి పేరున్న ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్‌లో చేర్చాము. పదివరకు బాగా చదివిన ఆమె ఇంటర్‌లో చేరిన తరువాత కొంత వెనుకబడింది. భయం, ఆందోళనకు గురయ్యేది. అర్థంకాలేదని చదివిందే చదవడం, రాసిందే తిరిగి రాయడం చేసేది. అలాగే నిదానంగా అన్నం తినడం అలవాటు చేసుకున్నది. బాత్‌రూమ్‌కు వెళితే కనీసం అర్ధగంట అక్కడే గడిపేది. రాను రాను కాలేజికి పోనని మెండికేయడం ప్రారంభించింది. చాలా కష్టం మీద ఇంటర్ మొదటి సంవత్సరం చదివించాము. అయితే పరీక్షలో రెండు సజెక్టుల్లో ఫెయిలయ్యింది. దీంతో ఆమెకు చదువు పట్ల మరింత భయం పెరిగింది. ఇక కాలేజి మానేస్తానని మొరాయించింది. దీనితో ఆమె మనసు మార్చడానికి సైకాలజిస్టు వద్ద కౌన్సెలింగ్ చేయించాము. ఆయన పరిశీలించి మా అమ్మాయి తీవ్రమైన అబ్సెసివ్ ఆంపల్సివ్ డిజార్డర్‌తో బాధపడుతున్నదని చెప్పారు. అలాగే ఒత్తిడి తట్టుకోలేక కొద్దిపాటి డిప్రెషన్‌కు గురవుతున్నట్టు తెలిపారు. చిన్న తనం నుంచి అమ్మాయిలలో అనొరెక్సియా నర్వోసా (ఆహారం తక్కువగా తినడం) సమస్య ఉన్నట్టు గుర్తించారు. **18** సంవత్సరాల వయస్సు ఉన్న ఆమె కేవలం **39** కిలోల బరువు ఉంది. అన్ని పరిశీలించిన ఆయన కౌన్సెలింగ్ సరిపోదని సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించమని సూచించారు. దీంతో సైకియాట్రిస్టు ద్వారా చికిత్స ప్రారంభించాము. ఏడాదిపైగా మందులు వాడిన తరువాత ఆమెలో తీవ్రత కొంత తగ్గింది. డాక్టరు కూడ డోసు తగ్గించారు. ఇక పెళ్లి అయినా చేస్తే బాధ్యత తీరిపోతుందని భావించాము. డాక్టరును అడిగితే ఫరవాలేదని చెప్పారు. అయితే మందులు, చికిత్సకొనసాగించాలని, పెళ్లివారికి విషయం చెపితే మంచిదని అన్నారు. అయితే డాక్టరు మాటలను కొంత నిర్లక్ష్యం చేశాము. అమ్మాయి డాక్టర్ కాలేకపోయానన్న దిగులు వల్ల సరిగా తినడం లేదని వియ్యపువారికి చెప్పారు. పెళ్లయితే ఇవన్నీ మరచిపోతాదని, ఒక బిడ్డ పుడితే పూర్తిగా మారిపోతుందని మా తెలివి తేటలు ప్రదర్శించి చెప్పాము. వారు నమ్మి పెళ్లికి సమ్మతించారు. దీంతో మందులు కూడ అవసరం లేదనుకుని మానేశాము. నెల తరువాత శక్తి మేరకు పెళ్లి చేశాము. పెళ్లయిన మూడు నెలలకే అమ్మాయి గర్భం దాల్చింది. అయితే మళ్లీ సమస్యలు మొదటికి వచ్చాయి. దీంతో ఆమె భర్త, అత్తమామలు నిలదీసి నిజాలు రాబట్టారు. మమ్మల్ని దోషులుగా నిలబెట్టి, చీవాట్లు పెట్టారు. వారే మళ్లీ డాక్టరు వద్దకు తీసుకెళ్లారు. అయిన గర్భం దాల్చిన సమయంలో సైకియాట్రిస్టు మందులు వాడటం మంచిది కాదని చెప్పారు, గైనకాలజిస్టు సలహా తీసుకుంటే మంచిదన్నారు. గైనకాలజిస్టు ఈ దశలో మందులు వాడటం వల్ల బిడ్డపై దుష్పలితాలు పడే అవకాశం ఉందని చెప్పారు. ఆమె పరిస్థితి చూసి అబార్షన్ చేయిస్తే మంచిదన్నారు. తల్లి బరువుతక్కువగా ఉందని పైగా మానసిక రుగ్మతలతో బాధపడుతున్నందున, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరంగా పుడుతుందని చెప్పలేమన్నారు. అయితే మా అమ్మాయి అత్తమామలు, భర్త అబార్షన్ చేయించడానికి సమ్మతించడం లేదు. మందులు మానేసి, మంచి ఆహారం పెట్టి తొమ్మిదినెలలు భరిద్దామని అంటున్నారు. ప్రసవించిన తరువాత, చికిత్స ప్రారంబిద్దామని అంటున్నారు ఈ దశలో ఏమి చేస్తే మంచిదో సలహా ఇవ్వండి.

- ఒక సోదరి, మహబూబ్‌నగర్

**జవాబు :** అమ్మా మీరు సంక్లిష్ట ప్రశ్నవేశారు. శారీరక ధర్మం, సామాజిక న్యాయం, వైద్య శాస్త్రం మూడు మూడు కోణాల్లో ఆలోచింపజేస్తున్నాయి. మూడు మార్గాలు సూచిస్తున్నాయి. యే నిర్ణయం తీసుకున్నా మంచి, చెడులు తప్పవు. అబార్షన్ చేయించడం ధర్మకాదని కొందరు భావిస్తారు. ఇది సామాజిక న్యాయానికి విరుద్ధం అనేవారు ఉన్నారు. అయితే క్లిష్టమైన సమయంలో అబార్షన్ చేయించడం మంచిదని వైద్యులు, విజ్ఞులు అంటారు. ఇప్పుడు అబార్షన్ చేసినా, మళ్ళీ పిల్లలను కనే అవకాశం ఉంటుంది. అయితే కొన్ని జాగ్రత్తలు పాటించవలసి ఉంటుంది. ఆ వివరాలు గైనకాలజిస్టు చెపుతారు. మీ వియ్యపువారు అన్నట్టు తొమ్మిది నెలలు భరిస్తే బిడ్డపుడుతుందనడంలో సందేహం లేదు. పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంటే దానికి మించిన సంతోషం లేదు. అయితే పుట్టేబిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్ని గ్యారంటీ లేదు. గర్భంవల్ల మరింత ఒత్తిడిపెరిగి తల్లిలో రుగ్మతలు తీవ్రం కావచ్చు. ప్రినేటల్ డిప్రెషన్, సైకోసిస్ తలెత్తే అవకాశము ఉంటుంది. దానివల్ల మరిన్ని సమస్యలు ఉత్పన్నం కావచ్చు. అమ్మాయి బరువు తక్కువగా ఉంది. పైగా మానసిక రుగ్మతలతో బాధపడుతున్నందున అబార్షన్ చేయించడమే మంచిదని ఎక్కువ మంది భావిస్తారు. అయితే బయటివారి భావాలు వేరు వైద్య శాస్త్రం చదివిన డాక్టర్ల సలహాలు వేరు. సెంటిమెంట్లకు తావు లేకుండా డాక్టర్ల సూచనలు పాటించడమే శ్రేయస్కరం. ❑

# (అ)ద్వితీయ సాయీ పత్రిక

ఆధ్యాత్మికం



అది మార్చి 1923వ 18వ తారీకు,ఆదివారం, చైత్ర మాసం శుక్ల పక్ష పాడ్యమి-అంటే ఆ దినం ఉగాది. ఆ శుభ దినాన శ్రీ సాయి లీల మ్యాగజైన్ ప్రారంభమైంది. ఇది సాయి పరంగా రెండవ మ్యాగజైన్. మొదటి మ్యాగజైన్‌ను పూనా నుండి విడుదల చేశారు. సాయి భక్తుడైన హరి వినాయక్ సాఠే తదితరులు. అయితే మొదటి మ్యాగజైన్‌ను కొద్ది కాలంలోనే మూసి వేశారు.

ఈ శ్రీ సాయి లీల 2018 నాటికి 95 వసంతాలు పూర్తి చేసుకుంది. శ్రీ సాయి లీలా మ్యాగజైన్‌కు మొది సంపాదకుడు శ్రీ గణేశ్ మహాజని. ఆయనను అందరూ కాకా మహాజని అని పిలుస్తారు. పత్రిక మరాఠీ భాషలో ఉండటం వల్ల, సంపాదకీయం మరాఠీలోనే ఉండేది. మొదటి పత్రిక మాదిరి లేదా నమూనాగా విడుదల చేశారు.



సాయి భక్తులకు ఉచితంగా ఒక కాపీ పంపి వారిని చందాదారులుగా చేర్చి పత్రికను ప్రోత్సహించండి. అని మనవి చేశారు. సంపాదకులు. పత్రిక స్థాపనకు ముఖ్యమైన రెండు ఉద్దేశాలు ఇలా ఉన్నవి. సాయి లీలలను అన్నింటిని పోగుచేసి, ప్రచురించటం కష్టం. కనుక వీలయినన్ని సాయి లీలలను పోగుచేసి, ప్రచురించటం ఇంకా భక్తుల అనుభవాలను భక్తుల శీర్షిక కిందను, శ్రీ సాయి సచ్చరితను ధారావాహికంగా ప్రచురించటం. అలా మొదలైన ఈ పత్రిక ఇంతింతై వటుడింతై నట్లు, అనేక వేల కాపీలతో, అనేక భాషలలో, దేశ, విదేశీ సాయి భక్తుల, ఇతరుల ఆదరాభిమానాలు పొందింది. ఆనాడు హేమాడ్ పంత్ ప్రారంభించిన సాయి సచ్చరిత్ర తరువాత ఆంగ్లంలో కూడా అనువాదమై ప్రచురితమైంది. సాయిలీల సాయీసరస్వతి నుదిటి తిలకం.

- యం.పి.సాయినాథ్

17-08Pg10exHMNWJQEAR:Layout 1 1/1/02 6:13 AM Page 1



# దిగ్గజ ఫుట్‌బాల్ ఆటగాడు హబీబ్ కన్నుమూత



**హైదరాబాద్:** భారత ఫుట్‌బాల్ దిగ్గజంగా పేరున్న క్రీడాకారుడు అర్జున అవార్డుగ్రహీత మహ్మద్ హబీబ్ కన్నుమూసారు. నగరానికి చెందిన 74 ఏళ్ల హబీబ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కొన్నేళ్లనుంచి డిమెన్షియా, పార్కిన్సన్స్ సింద్రోమ్‌తోపాటు వయసురీత్యా వచ్చే అనారోగ్యసమస్యలతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య ముగ్గురు కుమార్తెలున్నారు. 1949 జులై 17న హైదరాబాద్‌లోజనిక్మంచిన హబీబ్ ఫార్వర్డ్ ఆటగాడిగా భారత్‌కు ఆడారు. 1970 బ్యాంకాక్ ఆసియా క్రీడల్లో కాంస్యం గెలిచిన భారత జట్టులో ఆయన ఉన్నారు. మరొక హైదరాబాద్ ప్లేయర్ సయ్యద్‌నయీముద్దీన్ కెప్టెన్‌గాఉన్నారు. దేశంలో తొలి ప్రొఫెషనల్ ఫుట్‌బాలర్‌గా హబీబ్ పేరు తెచ్చుకున్నారు. 1965 నుంచి 1976 మధ్యకాలంలో టీమిండియాలోకొనసాగారు. అత్యుత్తమ మిడ్‌ఫీల్డర్‌గా పేరు సాధించారు. 1980లో కేంద్రం ఆయనను అర్జున అవార్డుతో సత్కరించింది. హబీబ్‌కు కోల్‌కత్తాలో మంచి ఫ్యాన్స్ ఉన్నారు. 1978లో మోహన్‌బగాన్‌జట్టు తరపున క్లబ్‌ఫుట్‌బాల్‌కు తొలిసారి ఆడారు. 1969లో సంతోష్‌ట్రోఫీలో బెంగాల్ తరపున ఆయన బరిలోకి దిగారు. ఈస్ట్‌బెంగాల్, మోహన్‌బగాన్, మహ్మడాన్ స్పోర్టింగ్ క్లబ్‌ల తరపున ఆడారు. కెరీర్‌ముగిసే సమయంలో అంతర్జాతీయ దిగ్గజం పీలే తనను కౌగలించుకుని శుభాకాంక్షలు తెలిపిన అంశాన్ని ఆయన ఎప్పటికీ మరిచిపోలేదు. ప్లేయర్‌గానే కాకుండా కోచ్‌గా కూడా సేవలందించారు. రిటైర్ అయ్యాకా టాటాఫుట్‌బాల్ అకాడమీకి భారతఫుట్‌బాల్‌సంఘానికి చెందిన అకాడమీకి కోచ్‌గా ఉంటూ అనేకమందిని తీర్చిదిద్దారు.

# ఐర్లాండ్ సిరీస్‌కు బుమ్రా టీమ్ రెడీ



**న్యూఢిల్లీ:** ఐర్లాండ్‌తో ఈనెల 18నుంచి జరిగే మూడు టి20ల సిరీస్‌కు జస్‌ప్రీత్‌బుమ్రా కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఆసియాకప్, వన్డేప్రపంచకప్ వంటి టోర్నీల ముందు పొట్టిఫార్మాట్ ఎందుకు అనే సందేహం వస్తోంది. అయితే ఈసిరీస్‌ను భారత జట్టు తన ప్రయోగాలకు వేదికచేసుకుంది. కొందరి ఫిట్‌నెస్‌ను పరీక్షించుకోడానికిసైతం ఉపయోగిస్తోంది. ఆసియాగేమ్స్‌లో పాల్గొనే రుతురాజ్‌గైక్వాడ్ నేతృత్వంలోని జట్టుసభ్యులకు మరింత అనుభవం వచ్చేందుకు ఈ సిరీస్ సహాయపడుతోంది. ఏడాది తర్వాత గ్రౌండ్‌లోకి వస్తున్న బుమ్రాకు ఐర్లాండ్ టి20 సిరీస్‌కు కెప్టెన్సీ అప్పగించారు. ఫిట్‌నెస్ నిరూపించుకునేందుకు ఇదే సరైన వేదిక అని చెప్పాలి. మరో పేసర్ ప్రసిద్‌కృష్ణ కూడా ఐర్లాండ్‌తో సిరీస్‌కుఎంపికైన సంగతి తెలిసిందే. ఆతడూ తన సత్తానునిరూపించుకుంటే ఆసియాకప్ సహా వనేడ ప్రపంచకప్‌జట్టులోకి ఎంట్రీ ఇచ్చేందుకు ఛాన్స్‌ఉంటుంది. విండీస్ సిరీస్‌లో మెప్పించలేకపోయిన సంజూశాంసన్‌కు ఈసిరీస్ మరో ఛాన్స్‌గా వచ్చింది. ఐర్లాండ్‌లో టీమిండియా మూడుసార్లుపర్యటించింది. 2018లో విరాట్‌కోహ్లీనాయకత్వంలో రెండు టి20ల్లో ఐర్లాండ్‌తోపోటీపడింది. రెండింటా భారత్ గెలిచింది. తర్వాత 2022లో హార్దిక్ పాండ్యతో రెండు టి20లు ఆడింది. అక్కడకూడా భారత్‌దే విజయం. ఇపుడు బుమ్రా కెప్టెన్సీలో బరిలోకి దిగుతోంది. ముందు 2009 టి20 ప్రపంచకప్‌లో రెండుజట్లు తలపడ్డాయి. అక్కడా గెలుపు భారత్‌దే అయితే ఐర్లాతండ్‌ఓడినంతమాత్రన తక్కువగా అంచనావేయలేం. టి20ల్లో భారత్‌పైనే 221/5 భారీ స్కోరు సాధించింది.

# సూపర్‌ఫామ్‌లో ఉన్న పృథ్వీషాకు గాయం



**న్యూఢిల్లీ:** టీమిండియా యువ ఓపెనర్ నార్తంప్టన్‌షైర్ స్టార్ క్రికెటర్‌పృథ్వీషా రాయల్ అండన్ వన్డేకప్ 2023నుంచి అర్థాంతరంగా బయటికి రావాల్సి వచ్చింది. టోర్నీలో విధ్వంసకర డబుల్‌సెంచరీతోపాటు సుడిగాలిసెంచరీచేసి భీకరఫామ్‌లో ఉండిన షా దర్హామ్‌తోజరిగినమ్యాచ్ సందర్భంగా ఫీల్డింగ్‌చేస్తూ గాయపడ్డాడు. ముందుగా అనుకున్న దానికంటే గాయం తీవ్రత ఎక్కువ ఉండటంతో తప్పనిసరిపరిస్థితుల్లో షా జట్టునుంచి తప్పుకున్నాడు. నార్తాంప్టన్ యాజమాన్యం షాను అయిష్టంగాజట్టునుంచి విడుదలచేసింద. ఇ జట్టు అధికారిక ట్విట్టర్‌లో ఈ అంశం వెల్లడించింది. రాయల్ లండన్ వన్డేకప్ తదుపరిమ్యాచ్‌లకు పృథ్వీషా అందుబాటులో ఉండడు. దర్హామ్‌తోమ్యాచ్ సందర్భంగా ఫీల్డింగ్‌చేస్తూ షా గాయపడ్డాడు. టోర్నీలో లీడింగ్‌రన్‌స్కోరర్ నాలుగు మ్యాచ్‌ల్లో డబుల్‌సెంచరీ, మరో సెంచరీ సాయంతో 429 పరుగులుచేసాడు. ఆయినా జట్టులోలేకపోవడం ఎంతో లోటు. స్కాన్‌రిపోర్టుల్లో షాగాయం చాలా తీవ్రమైనదని తెలిసింద. ఇత్వరలో లండన్‌లో బిసిసిఐ ఆధ్వర్యంలోని స్పెషలిస్టు డాక్టర్‌ను కలుసుకుంటారు. తక్కువ వ్యవధిలో షా నార్తంప్టన్‌షైర్‌పై తీవ్ర ప్రభావంచూపించాడని జట్టుకోచ్‌జాన్ సాడ్లర్ ట్వీట్‌చేసాడు.

# ఐసిసి ర్యాంకుల్లో సూర్యభాయ్ టాప్‌గేర్!



**ముంబయి:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి విడుదలచేసిన ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు చెలరేగిపోయారు. ఎప్పటిలాగే సూర్యకుమార్‌యాదవ్907 పాయింట్లతో టి20ల్లో తన అగ్రస్థానం నిలబెట్టు కున్నాడు. రెండోర్యాంక్‌లో ఉన్న మహ్మద్‌రిజ్వాన్ 811కకు సూర్యకుమార్‌పాయింట్ల వ్యత్యాసంభారీగానే ఉంది. విండీస్ పర్యటనలో అంతర్జాతీయ కెరీర్‌నుప్రారంభించిన తిలక్‌వర్మ 509పాయింట్లతో 46వ స్థానంలోఉన్నాడు. యువబ్యాటర్ శుభ్‌మన్‌గిల్ ఏకంగా 43స్థానాలు మెరుగుపడి 25వ ర్యాంక్‌లో నిలిచాడు. టాప్10లో సూర్యకుమార్ మినహా మరే భారత క్రికెటర్‌కు చోటు దక్కలేదు. యశస్విజైస్వాల్ 395 పాయింట్లతో 88వ ర్యాంక్‌సాధించారు. ఇక బౌలింగ్‌లో మాత్రం తొలిపదిమందిలో టీమిండియా బౌలర్లులేరు. ఆల్‌రౌండర్ జాబితాలో హార్దిక్ పాండ్య 250 పాయింట్లతో రెండోస్థానంలో ఉన్నాడు. ఇక వన్డేఫార్మాట్‌లోశుభ్‌మన్‌గిల్ 743 పాయింట్లు, ఐదోస్థానంలో ఉన్నాడు. కోహ్లీ 705 పాయింట్లతోతొమ్మిదోస్థానంలో ఉన్నాడు. వన్డే బౌలర్ల జాబితాలో మహ్మద్‌సిరాజ్ 670 పాయింట్లతో నాలుగోస్థానం, కుల్దీప్‌యాదవ్ 622 పాయింట్లతో పదోస్థానంలో కొనసాగారు.

వెస్టిండీస్‌తో టి20 సిరీస్ ఓడినప్పటికీ భారత్‌కు ర్యాంక్‌మాత్రం మారలేదు. 264 రేటింగ్‌పాయింట్లు లభించాయి. ప్రస్తుతం భారత్ అగ్రస్థానంలోనే ఉంది. అయితే ఇంగ్లండ్ 259 పాయింట్లనుంచి గట్టిపోటీ ఉంది. కివీస్‌తో జరిగే టి20 సిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేస్తే స్థానాలు మారతాయి. వన్డేల్లో మాత్రం భారత్ 113 పాయింట్లతోమూడోస్థానంలో ఉంది. అగ్రస్థానంలో ఆస్ట్రేలియా 118, పాకిస్థాన్ 116 తొలిరెండుస్థానాల్లో కొనసాగాయి.

# బిగ్‌మాన్ ఈజ్ బ్యాక్

## జట్టులోకి బెన్‌స్టోక్స్ రీ ఎంట్రీ



**లండన్:** వన్డేక్రికెట్‌కు గత ఏడాది జులైలో గుడ్‌బై చెప్పిన జట్టు స్టార్ ప్లేయర్ బెన్‌స్టోక్స్ మళ్లీ జట్టులోకి వచ్చాడు. వరుసగా స్టోక్స్‌తో చర్చలుజరిపి న్యూజిలాండ్‌తోజరిగే వన్డే సిరీస్‌లో ఆడేందుకు అంగీకరింపచేసింది. దీనితో ఈఏడాది అక్టోబరు 5నుంచి భారత్ వేదికగా జరిగే వన్డేవరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్ తరపున ఈ లెఫ్ట్‌హ్యాండర్ కనిపిస్తాడు. స్టార్ ఆల్‌రౌండర్‌గా కొనసాగుతున్న బెన్‌స్టోక్స్ తన రిటైర్మెంట్‌నిర్ణయాన్ని వెనక్కితీసుకున్నాడు. టెస్టు కెప్టెన్ అయ్యాక ఆ ఫార్మాట్‌పై ఎక్కువ ఫోకస్ పెట్టేందుకు వన్డేలకు తగ ఏడాది స్టోక్స్ రిటైర్మెంట్‌ప్రకటించాడు. అనుకున్నట్లుగానే కోచ్‌బ్రెండన్ మెక్‌కల్లమ్‌తోకలిసి బజ్‌బాల్ ఆటను టెస్టుల్లో పరిచయంచేసి మంచి ఫలితాలే సాధిస్తున్నాడు. కానీ వచ్చే ఏడాదిజనవరివరకూ ఇంగ్లండ్‌క్రికెట్‌జట్టుకు టెస్టుమ్యాచ్‌లు లేవు. అంతేకాకుండా 50 రోజుల్లో భారత్ వన్డే వరల్డ్‌కప్‌ప్రారంభం అవుతుంది. ఇంగ్లండ్ మేనేజ్‌మెంట్ విజ్ఞప్తిమేరకు వన్డేక్రికెట్ ఆడేందుకు స్టోక్స్ అంగీకరించాడు. భారత్‌లోజరిగే వన్డేవరల్డ్‌కప్‌లో కూడా ఆడతానని అన్నాడు. బిగ్‌మాన్ ఈజ్ బ్యాక్ అంటూ స్టోక్స్ ఫోటోను జతచేసి ఈసిబి ట్వీట్‌చేసింది. ఈనెల 30నుంచి న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌ప్రారంభం అవుతుంది.

# పూర్తిఫిట్‌నెస్ దిశగా రిషబ్‌పంత్



**డెహ్రాడూన్:** ఘోరరోడ్డుప్రమాదంలో గత ఏడాది తీవ్రంగా గాయపడిన వికెట్‌కీపర్‌బ్యాటర్ రిషబ్‌పంత్ గాడిలోకి వస్తున్నాడు. మూడు సర్జరీల తర్వాత ప్రమాదంనుంచి కోలుకుని తిరిగి మైదానంలోకి పంత్ దిగేందుకు సిద్ధం అవుతున్నాడు. 18 నెలలు పడుతుందని వైద్యులు చెపుతున్నా తొమ్మిదినెలల్లోనే పంత్ మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టాడు. రిషబ్‌పంత్ బ్యాటింగ్‌చేస్తున్న విడియో ఒకటి సోషల్‌మీడియాలో వైరల్ అయింది. 33 సెకన్ల నిడివి ఉన్న ఈ విడియోలో మైదానాన్ని మొక్కఉతూ బ్యాటుతో అడుగుపెట్టాడు పంత్. చఅంతేకాకుండా తనదైన శైలిలో బ్యాటింగ్ కొనసాగించాడు. ఒప్రాక్టీసు మ్యాచ్‌సందర్భంగా పంత్ బ్యాటింగ్‌కుద ఇగాడు. ఈ దృశ్యాలను నెటిజన్లు సోషల్‌మీడియాలోపోస్టుచేసారు. పంత్ మైదానంలో అడుగుపెట్టింది మొదలు బ్యాటింగ్‌చేస్తున్నంతసేసు అక్కడున్నవారు అరుస్తుండటం ఆ విడియోలో రికార్డయింది. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో పంత్ ఉన్నాడు. ఆతడికోసం ప్రత్యేక ఫిట్‌నెస్‌షెడ్యూలు తయారుచేసారు. పంత్ ఇపుడు బ్యాటింగ్‌తోపాటు వికెట్‌కీపింగ్ సైతంప్రాక్టీస్‌చేస్తున్నట్లు బిసిసిఐ వర్గాలు తెలిపాయి. పంత్ బ్యాటింగ్‌చేస్తున్న విడియో సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో ఆతడి ఫ్యాన్స్ ఫుల్‌ఖుషీలో ఉన్నారు. త్వరలోనే తాము పంత్‌ను టీమిండియా జెర్సీలో చూస్తామని హర్షం వ్యక్తంచేస్తున్నారు.

# వాణిజ్యం

# టిసిఎస్ 'తేజస్'కు రూ.7,492 కోట్ల ఆర్డర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** దేశంలో టెలికం రంగం శరవేగంగా విస్తరిస్తోంది. ఈ క్రమంలో నూతన 5జి సాంకేతికతను కంపెనీలు అన్ని నగరాలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. వీటితో పోటీ పడేందుకు ప్రభుత్వ యాజమాన్యంలోని బిఎస్ఎన్ఎల్ కూడా తన సాంకేతిక పరివర్తనను ప్రారంభించింది. ఈ క్రమంలో నూతన 4జి, 5జి సాంకేతికతతో కొత్త జవసత్వాలు పొందేందుకు బాధ్యతలను టాటాలకు చెందిన టిసిఎస్‌కు అప్పగించింది. అయితే తాజాగా టిసిఎస్ ఇందుకు అవసరమైన టెలికాం పరికరాలకు సంబంధించిన రూ.7,492 కోట్ల విలువైన ఆర్డర్‌ను తేజస్ నెట్‌వర్క్స్ కంపెనీకి అప్పగించింది. దీంతో కంపెనీ షేర్లు బుధవారం మార్కెట్లో రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. టిసిఎస్, తేజస్ నెట్‌వర్క్స్ కంపెనీలు రెండూ టాటాగ్రూప్‌కు చెందినవే. తేజస్ నెట్‌వర్క్స్ అనేది టాటాగ్రూప్‌లోని వైర్‌లెస్ నెట్‌వర్కింగ్ ఉత్పత్తులను డిజైన్ చేసి తయారు చేస్తున్న విభాగం. టిసిఎస్‌తో బిఎస్ఎన్ఎల్ పాన్-ఇండియా 4జి/5జి నెట్‌వర్క్ కోసం దాని రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ (ఆర్ఎఎన్) పరికరాల సరఫరా, మద్దతు మరియు నిర్వహణ సేవలకోసం మాస్టర్ కాంట్రాక్ట్‌ను అమలుచేసినట్లు తేజస్‌తెలిపింది. ఆర్డర్‌లో భాగంగా 2023-2024 కేలండర్‌సంవత్సరాల్లో తేజస్ 1,00,000 సైట్‌లకు పరికరాలను సరఫరా చేయనుందని తెలుస్తోంది. అత్యాధునిక 4జి/5జి ఆర్ఎఎన్ ఉత్పత్తులను దాదాపు 18 నెలల పాటు బిఎస్ఎన్ఎల్ కఠినమైన ఫీల్డ్ టెస్టింగ్‌లకు గురి చేసిందని తేజస్ నెట్‌వర్క్స్ యొక్క సిటిఎ వెల్లడించారు. తేజస్ నెట్‌వర్క్స్ 75 దేశాల్లో టెలి కమ్యూనికేషన్ సర్వీస్ ప్రొవైడర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు, యుటిలిటీస్, డిఫెన్స్ అండ్ ప్రభుత్వ సంస్థల కోసం వైర్‌లెస్, వైర్‌లెస్ నెట్ వర్కింగ్ ఉత్పత్తులను తయారుచేస్తుంది. టాటా గ్రూప్‌లో భాగమైన తేజస్ మెజారిటీ వాటాదారు టాటాసన్స్ అనుబంధ సంస్థ అయిన పనాటోన్ ఫిన్‌వెస్ట్ కలిగి ఉంది.

# ఆప్టెన్ సిఇఒ అనిల్ పంత్ మృతి



**ముంబై, ఆగస్టు 16:** ఆప్టెక్ ఎండి, సిఇఒ అనిల్ పంత్ మంగళవారం కన్నుమూశారు. ఈ మేరకు ఆప్టెక్ కంపెనీ బిఎస్‌ఇ ఫైలింగ్‌లో తెలియచేసింది. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ అనిల్ పంత్ మరణించారని తెలియజేయడానికి కంపెనీ విచారం వ్యక్తం చేస్తోంది. డాక్టర్ పంత్ సహకారం, శక్తిని కంపెనీ కోల్పోతోంది. 'కంపెనీ డైరెక్టర్లు, ఉద్యోగులు అందరూ ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నారు' అని ఆప్టెక్ కంపెనీ పేర్కొంది. గత జూన్ నెలలో అనిల్ పంత్ ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించడంతో నిరవధిక సెలవుపై వెళ్లారు. ఆ సమయంలో తాత్కాలిక సిఇఒను ఎంపిక చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు స్టాక్ ఎక్ఛేంజీలకు కంపెనీ తెలియచేసింది. అనిల్ పంత్ 2016 నుంచి ఆప్టెక్ ఎండి, సిఇఒగా ఉన్నారు. దీనికి ముందు ఆయన సిఫీ టెక్నాలజీస్, టిసిఎస్‌లలో పనిచేశారు. ఐటి, కమ్యూనికేషన్ రంగంలో పంత్‌కు 15 సంవత్సరాలకుపైగా అనుభవం ఉంది. ఆయన సేల్స్, నాణ్యత, డెలివరీ, మార్కెటింగ్, ఉత్పత్తి నిర్వహణ వంటి బాధ్యతలను నిర్వహించారు. పంత్ మలేషియాలోని లింకన్ యూనివర్సిటీ కాలేజ్ నుంచి ఇంజినీరింగ్ డిగ్రీని, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో పిహెచ్‌డిని కూడా పొందారు.

# ఐపిఒల లిస్టింగ్ రూల్స్ మార్చిన సెబి



**ముంబై, ఆగస్టు 16:** స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి ఇటీవల ఐపిఒల లిస్టింగ్ టైమ్‌లైన్‌ను ఇప్పటికే ఉన్న టిప్లస్6 రోజుల నుంచి టిప్లస్3 రోజులకు తగ్గించినట్లు ప్రకటించింది. కొత్తగా తీసుకొస్తున్న ఈ మార్పులు డిసెంబరు 2023 నుంచి అమల్లోకి వస్తున్నాయి. వీటిప్రకారం ఇకపై ఐపిఒ ఇష్యూ ముగింపు తేదీ నుంచి 3 రోజుల తర్వాత ఐపిఒలు తప్పనిసరిగా స్టాక్ ఎక్ఛేంజీల్లో జాబితా చేయబడాల్సి ఉంటుంది. అంటే తక్కువ సమయంలోనే షేర్లు ట్రేడింగ్ కోసం అందుబాటులోకి వస్తాయి. మార్కెట్ పార్టిసిపెంట్లతో విస్తృతమైన సంప్రదింపుల పర్యవసానంగా, పైన పేర్కొన్న సబ్జెక్ట్‌పై సంప్రదింపు పత్రానికి అనుగుణంగా అందిన ప్రజల స్పందనను పరిగణలోకి తీసుకున్నాకనే నిర్ణయం తీసుకున్నట్లు సెబి వెల్లడించింది. దీనికి అనుగుణంగానే పబ్లిక్ ఇష్యూ ముగిసిన తర్వాత పేర్కొన్న సెక్యూరిటీల లిస్టింగ్‌కు పట్టే సమయాన్ని మూడు రోజులకు తగ్గించాలని నిర్ణయించినట్లు సెబి స్పష్టం చేసింది. దీనిని టిప్లస్3 రోజులు అని అంటారు. ఇందులో 'టి' అనేది ఇష్యూ ముగింపు తేదీ. కొత్త నియమాలు సెప్టెంబర్ 1, 2023న లేదా ఆ తర్వాత తెరవబడే పబ్లిక్ ఇష్యూలకు స్వచ్ఛంద ప్రాతిపదికన వర్తిస్తాయి. అలాగే డిసెంబర్ 1, 2023న లేదా ఆ తర్వాత తెరవబడే పబ్లిక్ ఇష్యూలకు స్వచ్ఛంద ప్రాతిపదికన వర్తిస్తాయి. అలాగే డిసెంబర్ 1, 2023న లేదా ఆ తర్వాత తెరవబడే పబ్లిక్ ఇష్యూలకు నిబంధన తప్పక వర్తిస్తుందని సెబి తన ప్రకటనలో స్పష్టంగా వెల్లడించింది. దీనికి ముందు ట్రేడింగ్ సెటిల్‌మెంట్ సమయం తగ్గింపు, ఆప్షన్స్ ఎక్స్‌పెయిరీ రోజుల్లో మార్పులు, కొత్తగా ఏఐ వినియోగం వంటి నూతన మార్పులతో పెట్టుబడిదారుల సంరక్షణపై సెబి అధిక దృష్టిని కేంద్రీకరించింది.

# పాక్‌లో పెట్రోల్‌పై రూ.17.50, డీజిల్ రూ.20 పెంపు



**ఇస్లామాబాద్, ఆగస్టు 16:** ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయిన పాక్ కష్టాలు తగ్గక పోవడంతో దేశ ప్రజలపై మరోసారి ద్రవ్యోల్బణం బాంబు పేల్చింది. షాబాజ్ షరీఫ్ ప్రభుత్వ పదవీకాలం పూర్తయిన తర్వాత, సోమవారం ఆపద్ధర్మ ప్రధానిగా అన్వర్-ఉల్-హక్ కాకర్ నియమితులయ్యారు. అయితే ఆయన మొదటి నిర్ణయం దేశ ప్రజలపై భారాన్ని పెంచేసింది. దీంతో అకస్మాత్తుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి సరికొత్త రికార్డుస్థాయికి చేరుకున్నాయి. ప్రస్తుతం పాకిస్థాన్‌లో లీటరుపై రూ.17.50 రేటు పెరిగిన తర్వాత రూ.290.45కి చేరుకుంది. ఇదే క్రమంలో హైస్పీడ్ డీజిల్ ధర రూ.20 పెరిగి రూ.293.40కి చేరుకుంది. పెరిగిన కొత్త ఇంధన ధరలు 16 ఆగస్టు నుంచి అమల్లోకి వచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లో పెరిగిన రేట్లు దీనికి కారణంగా వెల్లడించింది. కేవలం 15 రోజుల్లోనే పాకిస్థాన్‌లో చమురు ధరలు లీటరుకు దాదాపు రూ.40 మేర పెరిగాయి. ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న ద్రవ్యోల్బణం పాకిస్థాన్‌లో మాత్రం ఆర్థిక విధ్వంసాన్ని కొనసాగిస్తోంది. దాయాది దేశంలో ద్రవ్యోల్బణం జూన్ నెలలో 29.4 శాతం నుంచి స్వల్పంగా తగ్గి, జులై నెలలో 28.3 శాతంగా నమోదైంది. దీనికి ముందు మే నెలలో అత్యధికంగా రికార్డుస్థాయిలో 38శాతానికి ద్రవ్యోల్బణం ఎగబాకింది. ఇలాంటి పరిస్థితుల్లో రాత్రికిరాత్రే ఇంధనధరలను పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంపై సగటు పాకిస్థానీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనవరి 1, 2023 నుంచి ఇప్పటివరకు పెట్రోల్ ధర రూ.75.65 పెరిగింది.

# యుఎఇకి రూపీ కరెన్సీలో భారత్ చెల్లింపులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** భారత ప్రభుత్వం చరిత్రలో మొట్ట మొదటి సారి యుఎఇకి రూపాయల్లో చెల్లింపులు చేపట్టింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ (ఎడిఎన్‌ఒసి)కి చెల్లింపులు చేసినట్లు యుఎఇలోని భారత రాయబార కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. యుఎఇ బంగారం ఎగుమతిదారు నుంచి 25 కిలోల బంగారాన్ని భారతదేశంలోని కొనుగోలుదారునికి సుమారు 128.4 మిలియన్ రూపాయలకు విక్రయించిన తర్వాత ఈ లావాదేవీ జరిగినట్లు తెలిసింది. డాలర్ మార్పిడిని తొలగించడం ద్వారా లావాదేవీల ఖర్చులను తగ్గించుకునే భారతదేశం యొక్క ప్రయత్నాలను పెంచుతూ, డాలర్‌లకు బదులుగా రూపాయలలో వాణిజ్యాన్ని సెటిల్ చేయడానికి అనుమతించే ఒప్పందంపై భారతదేశం జులైలో యుఎఇతో సంతకం చేసిన విషయం విదితమే. భారత ప్రధాని నరేంద్ర మోడీ యుఎఇ పర్యటన సందర్భంగా, రెండు దేశాలు కూడా సులభంగా సరిహద్దు నగదు బదిలీని సులభతరం చేయడానికి రియల్ టైమ్ చెల్లింపు లింక్‌ను ఏర్పాటు చేయడానికి అంగీకరించాయి. దీని ప్రభావంతో ఈ చెల్లింపులు సులభతరం అయినట్లు తెలుస్తుంది.



# కాఫీడే లాభం రూ.24.57 కోట్లు


**ముంబై, ఆగస్టు 16:** ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న కాఫీడే దశ తిరిగినట్లు కనిపిస్తోంది. నష్టాల ఊబిలో నుంచి బయటపడి ఎట్టకేలకు లాభాల్లోకి వచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.24.57 కోట్ల నికర లాభం వచ్చినట్లు ప్రకటించింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో రూ.11.74 కోట్ల నష్టాన్ని కాఫీడే చవిచూసింది. మొత్తంగా యేడాది క్రితం తొలి త్రైమాసికంలో రూ.189.63 కోట్లుగా ఉన్న కంపెనీ ఆపరేషన్స్ ఆదాయం ఈ యేడాది రూ.223.20 కోట్లకు చేరుకున్నట్లు మొదటి త్రైమాసిక ఫలితాల వెల్లడి సందర్భంగా కాఫీ డే పేర్కొంది. సిడిజిఎల్ అన్‌లిస్టెడ్ కంపెనీ కావడంతో దాని మాతృ సంస్థ కాఫీడే ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (సిడిఇఎల్) ప్రతి త్రైమాసికం ఫలితాలను వెల్లడిస్తుంది.



కాగా ఈ త్రైమాసికంలో కంపెనీ మొత్తం ఆదాయం రూ.250 కోట్లు. మరోవైపు ఈ యేడాది జూన్ త్రైమాసికంలో కాఫీ డే దేశవ్యాప్తంగా ఉన్న తమ అవుట్‌లెట్ల సంఖ్యను సీక్వెన్షియల్ ప్రాతిపదికన 467కి తగ్గించింది. గత యేడాది ఇదేత్రైమాసికంలో 493 అవుట్‌లెట్లు ఉండేవి. కానీ వెండింగ్ యంత్రాలను మాత్రం 46,603 నుంచి 50,870కి పెంచుకుంది. ఒక్కో అవుట్‌లెట్‌లో సరాసరి రోజువారీ ఆదాయం రూ.19,537 నుంచి రూ.20,824కి పెరిగినట్లు కాఫీడే కంపెనీ వెల్లడించింది. మొదటి త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో కాఫీ డే షేర్లు బుధవారం లాభాల్లో పయనించాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మర్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు, దేశీయంగా రిటైల్ ద్రవ్యోల్బణం పెరగడమూ నెగిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. చివరికి సెన్సెక్స్ 137.50 పాయింట్లు పుంజుకొని 65,539.42 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 30.45 పాయింట్లు పెరిగి 19,465పాయింట్ల వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు పుంజుకున్నాయి. టాటా, భారతీఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు స్వల్పంగా నష్టపోయాయి. ఇండిగో మాతృ సంస్థ ఇంటర్‌గ్లోబల్ ఏవియేషన్‌లో సహ వ్యవస్థాపకుడు రాకేశ్ గంగ్వాల్ కుటుంబం మరోసారి వాటా విక్రయించనుందన్న వార్తల నేపథ్యంలో ఈ షేర్లు నష్టపోయాయి. సంస్థలో దాదాపు 4శాతం వాటాకు సమానమైన బ్లాక్ డీల్ ద్వారా 450 మిలియన్ డాలర్లు సమీకరించడానికి రాకేశ్ గంగ్వాల్ కుటుంబం చూస్తోందని సమాచారం. ఈ నేపథ్యంలో ఇండిగో షేర్లు బుధవారం 3.57శాతం మేర క్షీణించి రూ.2,458వద్ద నిలిచింది. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ షేర్లు బుధవారం లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.57 కాగా, 44 శాతం ప్రీమియంతో బిఎస్‌ఇలో రూ.81.99 వద్ద లిస్టయ్యాయి. అటే ఎన్ఎస్‌ఇలోనూ 43శాతం లాభంతో రూ.82 వద్ద షేర్లు లిస్టయ్యాయి. ఎన్ఎస్‌ఇలో ఈ షేరు 61.75శాతం లాభంతో రూ.92.20 వద్ద నిలిచింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.